THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES
OFFICIAL REPORT

Thirty eighth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 20th July, 1967.

The House met at Half Past Eight of the Clock.

[Mr. Speaker in the Chair]

ORAL ANSWERS TO QUESTIONS.

CONSTITUTION OF NEW DISTRICTS

481—

*473 Q.–Sarvasri Y. Venkata Rao, (Vemur), P. Narsinga Rao (Huzurabad), R. Mahananda (Darsi), P. Subbaiah —Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether the Government propose to constitute any new districts in the State;

(b) if so, what are they; and

(c) when these new districts will come into being?

The Minister for Revenue and Civil Supplies (Sri V. B. Raju):-

(a) No, Sir;

(b) & (c) Do not arise

(ఎ) లేదండి.

(బి) అండ్ (సి) ఉద్భవించవు.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి) :— నెల్లూరు, విశాఖపట్టణం జిల్లాలు పెద్ద జిల్లాలు కనుక వాటిని విభజన చేయాలనే ఆలోచన ఎందువలన విరమించు కున్నారో చెప్పగలరా?

శ్రీ వి. బి. రాజు :— వేరే కారణం లేదు. విభజనకు అవి యోగ్యత కలిగినటువంటివి. కాని ఖర్చు ఎక్కువ అవుతుంది. డెవలప్‌మెంటులో ప్రయారిటీ వున్నప్పుడు. ఎడ్మినిస్ట్రేషన్‌లో ప్రయారిటీ వుండరాదు.

FOOD SITUATION IN KARIMNAGAR

482—

*94 Q.—Sri Ch. Rajeswara Rao (Sircilla) —Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state.

(a) whether it is a fact that a delegation of the citizens of Karimnagar led by Sri Ranpal Lahoti, the Municipal Chairman, met the District Collector in the second week of March and presented a memorandum on the food situation in Karimnagar, and

(b) what are the steps taken by the Government in this regard?

Sri V B Raju —(a) Yes, Sir,

(b) A paper is placed on the Table of the House indicating the action taken by the Collector, in view of which no action is considered necessary at Government level.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

[VIDE ANSWER TO CLAUSE (b) OF L A Q NO 482 (*94)]

Requests made in the Memorandum dated 16-3-1967 presented by the citizens of Karimnagar led by Sri Ranpal Lahoti Chairman Municipal Council Karimnagar, to the District Collector, Karimnagar.	*Action taken by the District Collector*
( ) In no case should a wholesaler be granted licence for retail business in any of the controlled commodities.	The District Collector has considered that no action is necessary as retail licences can also be granted to wholesalers under the provisions of the Andhra Pradesh Foodgrains Dealers Order, 1964.
(ii) 25 retail shops should be established throughout the town including Vavillapalli and Rampur hamlets and foodgrains be supplied to consumers through the shops and the activities of the shopkeepers supervised by the Civil Supplies authorities.	The District Collector has considered that no action is necessary as the T C M S, Karimnagar has opened 5 more retail shops in various localities in addition to the existing nine shops which are catering to the needs of the public.
(iii) A small Food Advisory Committee consisting of officials may be constituted for Karimnagar town; and	The District Collector has assured the delegation that they can meet him or the District Supply Officer or the Revenue Divisional Officer once in a month for making representations, if any.

(iv) Coarse rice should be supplied to retail shops in order to meet the requirements of labour class

As mostly fine variety of Kichidi paddy is available during the first crop harvests in the district and as coarse varieties are available only during the second crop, the Tahsildar, Karimnagar has been instructed to arrange for supply of coarse variety of rice from second crop, to meet the requirements of the labour population in the district.

STERILISATION WARDS

483—

*600 Sarvasri K Rajamallu (Chinnur), S Jagannadham (Narasannapeta), A Eswara Reddy (Tirupathi), A, Madhavarao (Nellore) —Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether it is a fact that the Government has decided to provide in selected hospitals in city and the districts special sterilisation wards in order to step up the sterilisation and I U C. D. programmes,

(b) if so, what are the places selected so far for opening the new wards therefor,

(c) is there any scheme for mass Family Planning Programme for rural areas in the State during the year, and

(d) will the Government consider to make sterilisation compulsory after two or three issues?

The Minister for Health and Medical (Sri P.V.NarasimhaRao).-

(a) Yes, Sir,

(b) (i) Government Maternity Hospital, Hyderabad.

(ii) Government Hospital, Matwada, Warangal.

(iii) Government General Hospital, Guntur

(iv) S V R. R Hospital, Tirupathi.

(v) King George Hospital, Visakhapatnam.

(vi) Mahatma Gandhi Memorial Hospital Warangal; and

(vii) Government Victoria Hospital for Women and Children, Visakhapatnm.

(c) Yes, Sir.

(d) No, Sir.

శ్రీ జి సి. వెంకన్న (ఉరవకొండ) :— ప్రతి సమితి ప్రాంతంలో ఒక హెల్త్ కేంద్రం ఉంటున్నది. మరికొన్నింటిలో రెండు వుండటంకూడా జరుగుతున్నది. అక్కడ సరైన ఎక్విప్‌మెంట్ లేదు కనుక ఈ ఫామిలీప్లానింగును గ్రామాలవారీగా

తీసుకొని ఇంప్లిమెంటు చేయుటకుగాను, వారికి కావలసిన సిబ్బందిని, ఇన్‌స్ట్రుమెంట్స్ యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ పి. వి. నరసింహారావు :—కావలసినటువంటి సిబ్బంది మొదలగునవన్నీ వున్నాయి కాని ఏ పద్ధతి అవలంబించడంవలన మాస్‌స్కేలులో త్వరలో చేయ గలమనే దానిని గురించి ఆలోచిస్తున్నాము. ఆ విషయం మొన్ననే మనవిచేశాను.

శ్రీ సి వి కె. రావు (కాకినాడ) :—స్టెరిలైజేషన్ మాస్‌స్కేలులో చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యమా? లేనిచో అవసరమనుకున్న వారికి వారి యిష్ట ప్రకారం అవలంబించడం అవసరమా?

Sri P V Narasimha Rao — Mass-scale and indiscriminate కాదండి For those for whom sterilization is desirable is indicated in all such cases on as large a scale as possible.

శ్రీ డి వెంకటేశం (కుప్పం) :— ఫామిలీ ప్లానింగ్ విషయంలో లూప్ సిస్టమ్ ఫెయిల్‌అయినదని చాలమంది డాక్టర్లు చెబుతున్నారు. కనుక లార్జ్‌స్కేలులో చేయుటకుగాను మరొక పద్ధతిని అవలంబించుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—లూప్ సిస్టమ్ విఫలమైనదని చెప్పడంలేదు. అందులో కొంత సాధకబాధకాలున్నాయంటున్నారు ఈ పద్ధతి కొంత సమర్థవంతంగా జరగాలని డాక్టర్లు చెబుతున్నారు. అసలు విఫలమైనదని డాక్టర్లు చెప్పడంలేదు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ చంద్రశేఖర్‌గారు ఒకటి, రెండు కాన్పులు అయినతరువాత తప్పకుండా దీనిని అవలంబించా లన్నట్లుగా మద్రాసులో తెలవిచ్చారు ఆ విధంగా చేయాలని మన ప్రభుత్వంకూడా యోచిస్తున్నదా?

శ్రీ పి. వి నరసింహారావు —తప్పనిసరిగా చేయాలనే ఉద్దేశ్యంలేదు. సలహా మాత్రం యిస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—ఇతర రాష్ట్రాలలో యిచ్చిన యిన్సెంటివ్‌వల్ల 15, 20 సంవత్సరములలోపువారు అక్కడకుపోయి చేయించుకొని యిక్కడకువచ్చి జబ్బుపడడంజరుగుతున్నది కనుకవారిని అక్కడకు పంపించడమా, లేక యిక్కడనే వుంచడమనే విషయం చెప్పగలరా?

శ్రీ. పి. వి నరసింహారావు : —యిన్సెంటివ్ యివ్వడం వాంఛనీయంకాదను కొంటున్నాము యిన్సెంటివ్ అంటే లాస్ ఆఫ్ వేజెస్, మెడిసిన్స్ లాంటివాటికి యివ్వడం అవసరం. కాని యీ మధ్యన లాటరీస్‌ను తయారుచేసి వారికివ్వడం, కమీషన్ ఏజంట్లును పెట్టడం సరైనదికాదు. Undesirable rackets will follow and so it is not desirable.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మనరాష్ట్రంతో చేస్తున్నారనికాదు చెప్పేది ఇతర రాష్ట్రాలలో చేయించుకొని యిక్కడకువస్తే యేమిచేస్తారని అడుగుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—వారు యిక్కడకు రారు. వారు నియమించిన ఏజెంట్సు యిక్కడకువచ్చి మధ్యపెట్టి తీసుకొని వెళుతున్నారు. డబ్బు వారికి దొరకుతున్నది. ప్రాబ్లమ్సు మన నెత్తిపైకి వస్తున్నాయి. But they are our citizens, Sir, and we cannot throw them out. వీలయినంతవరకు దానిని అరికట్టుటకు ప్రయత్నం చేస్తారు.

శ్రీ ఆర్. మహానంద :—ఈ ప్రచార సాధనాలు అధికారపూర్వకంగా, అనధికారపూర్వకంగా ఉపయోగించుకొనుటకు హరిదాసులనుగాని గురువులనుగాని ఎంకరేజ్ చేయుటకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ప్రచారసాధనాలన్నింటినీ ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యం వుంది. హరిదాసులుగాని, గురువులుగాని ఎంతవరకు సహకరిస్తారనే విషయంకూడా ఆలోచనవుండాలి. వారి వ్యూస్ వారికున్నాయి. ముందు వారి వ్యూస్ కన్వర్టు చేస్తేకదా, వారు మనకు సహకరించేది? అలాకాకుండా ముందుగాపోతే అంగీకరించరు. కనుక మనం చేయాలనుకొన్నది కాకుండా మరొకటవుతుంది

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :—ఫామిలీ ప్లానింగు కంపల్సరీగా అమలుపరచే విషయంలో ముగ్గురు పిల్లలకంటె యెక్కువ వున్నవారు తప్పకుండా అంగీకరించాలనీ, దానికి యిన్సెంటివ్‌గా ట్రాన్సిస్టర్ రేడియోలను యివ్వడానికి కేంద్ర ప్రభుత్వంవారు లెజిస్లేషన్‌ద్వారా తీసుకొనిరాబోతున్నదని వింటున్నాము. దానినిగురించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసునా?

శ్రీ పి. వి. నరసింహారావు :—నాకు అలాంటి సమాచారం లేదు. కావాలని గాని వద్దనిగాని చెప్పేట్టుగా లేదు.

ఒక గౌరవ సభ్యుడు :—వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకొన్నవారికి మన ప్రభుత్వం పదిరూపాయలిస్తున్నది మద్రాసు ప్రభుత్వం 50 రూపాయలిస్తున్నది. ఆ డబ్బుకు ఆశపడి అక్కడకుపోయి చేయించుకొంటున్నారు. మన ప్రభుత్వంకూడా ఆ విధంగా యిచ్చే అభిప్రాయం వుందా?

శ్రీ పి. వి. నరసింహారావు :—అది సరైనది కాదు. దానివల్ల అవాంఛనీయమైన పరిణామాలు వస్తాయి.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—ఫామిలీ ప్లానింగ్ కంపల్సరీ అనే విషయంలో కంపల్సరీ కానిదే మన ప్రణాళికలన్నీ తారుమారవుతాయనే విషయం గురించి యీ రోజు పత్రికలలో వచ్చినప్రకారం ముగ్గురుకన్నా యెక్కువ వున్నచో కంపల్సరీ చేయాలనేదానిని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఎంకరేజిమెంటుకోసం ప్రభుత్వం 10 రూపాయలిస్తున్నట్టుగా వుంది. ఆ డబ్బును డాక్టర్లు సక్రమంగా వినియోగించకుండా వారు తీసుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో తీవ్రమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. వి నరసింహారావు :—ఇలాంటి విషయాలు నా దృష్టికి రాలేదు. ఎక్కడయినా జరిగినట్లుగావుంటే తప్పకుండా ఆలోచిస్తాం. అంతేకాకుండా గౌరవ సభ్యులు చెప్పారుకనుక దానినిగురించిన రూల్సు ఏమిటి. ఎలా అమలు జరుగుతున్నవో కూడా తప్పకుండా ఆలోచిస్తాం.

శ్రీ ఎ మాధవరావు (నెల్లూరు) :—దీనినిగురించి ప్రచారం చేస్తున్న డాక్టర్లకు ఎక్కువమంది పిల్లలుంటున్నారు కనుక—They are not in a position to enthuse కనుక ఆపరేషన్ చేసుకొన్న డాక్టర్లనేవేస్తే ప్రజలకు నమ్మకం వుంటుంది కనుక ఆ విధంగా చేస్తారా? ఆ విధంగా చేస్తే ప్రజలకు కొంత శ్రద్ధ యేర్పడుతుంది

శ్రీ పి వి నరసింహారావు :—అలా పెడితే మరీ యిబ్బంది వస్తుంది.

Sri G Sivayya —Miscarriage is an offence under the I P C In view of family planning, will the Government ask the Central Government to amend the provisions?

Sri P V Narasimha Rao — The Central Government has already constituted a committee—Shantilal Committee They have gone into the question and they have made certain recommendations which have been circulated to the State Governments to elicit their opinions Our Government is seized of the matter.

శ్రీ పి గున్నయ్య (పాత పట్టణం) :—ఇప్పుడు ఈ డాక్టర్లు ప్రచారం చేయుటకంటె స్త్రీలకు హెచ్చు ప్రచారం చేయడానికి అక్కడ social workers ఉంటారు. జిల్లాకు ఒక పది మందినిపెట్టి ఒక Van ఇచ్చి అనవసర ఖర్చులు లేకుండా ప్రతిగ్రామం వెళ్లి స్త్రీలలో విరివిరిగా ప్రచారం చేయడానికి బాగా ప్రచారం చేసేటటువంటి కార్యకర్తలు లాంటి వాళ్లనువేసి దానిని గట్టిగా నిరోధించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—చేస్తున్నామండీ అందులో ఏమి ఇబ్బంది వస్తున్నదంటె, మీ workers, అసలు ఇప్పుడిప్పుడే వివాహితులైన వాళ్లయినా, లేక వివాహము కాని వాళ్లయినా దొరుకుతున్నారు పిల్లద్దు చెప్పినా, వాళ్లు అక్కడ convince కావడం లేదు అందువలన సరియైనవాళ్లను చూడవలసి యుంటుంది.

శ్రీ నరసింహారెడ్డి (సంగారెడ్డి) :— ఈ Family Planning కు గత సంవత్సరం అయిన ఖర్చు ఎంత ? మనకు ఉన్న బడ్జెట్ దృష్టిలో దీనిని తగ్గించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—లేదండి This is a centrally sponsored scheme మన డబ్బు ఇందులో ఖర్చు అవుతున్నది అనే దిగులు అనవసరం.

శ్రీ నరసింహారెడ్డి :—ఎంత ఖర్చు అవుతున్నదో చెప్తారా ?

శ్రీ పి. వి నరసింహారావు :— దానికి వేరే ప్రశ్న వేయండి.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) — ఈ Family Planning లో, ఈ loop system లో దానివల్ల pus చెడిపోవడం, దానివల్ల కొంత అనారోగ్యం

కలగడం జరుగుతున్నది. అందువల్ల సాంప్రదాయమైన pills, వాడకాలు తీసుకో డానికి ఏమైనా encouragement ఇస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు — అటువంటివి ఉంటె, లక్ష రూపాయలు prize ఇస్తామని అన్నారు, Government of India వారు, అటువంటివి ఉంటే, వెంటనే చెప్పండి

I. U C D Insertions

484—

*1296 Q.—Sri P O. Satyanarayana Raju (Yemmiganur) — Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) the total number of I U. C. D. conducted in our State during 1966 67,

(b) the number of such cases conducted in Kurnool district during the year 1966-67,

(c) whether any incentives are introduced, and

(d) if so, the kind of incentives introduced?

Sri P V Narasimha Rao —(a) 52,511 I U C. D insertions were conducted in our State during the year 1966-67,

(b) 3,125 I. U. C. D were inserted in Kurnool District during 1966 67

(c) Yes, Sir,

(d) A sum of Rs 12/- is paid to the self-employed (poor) person who undirgoes sterilisation operation (Male and Female) towards compensation for loss of wages and Rs 10/- is given to local bodies panchayat samithis and voluntary organisation who organise the sterilisation camps to meet the cost of drugs, diet and transport. Similarly, a woman is paid Rs 2- for an I U. C. D. insertion towards loss of wages and an amount of Rs 5/- is paid to the executing agency to meet the cost of drugs, diet and transport charges etc.

ఎంత ఖర్చు అయిందని అడుగుతున్నారు. ఇప్పుడు చెప్పుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు .—I.U.C D. అంటె ఏమిటండి.

Sri P V Narasimha Rao — (Intra usterine contraceptive Device

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఒక ప్రశ్న ఉదయిస్తున్నది. దీనికి ఎలా చెప్పుతారో నాకు తెలియడం లేదు. మంత్రిగారు ఏమి సెలవిస్తారని అడుగు తున్నాను. ఈ Family Planning విషయంలో, పుట్టబోయే వాళ్లను పుట్టకుండా ఆపడం అన్నమాట. మనమందరము పుట్టినటువంటి వాళ్లము. కనుక ఈ Family, Planning లో పుట్టబోయే వాళ్లను పుట్టకుండా ఆపడానికి మనకు ఏమి హక్కు ఉన్నది? దానికేమైనా explanation ఉన్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—పుట్టబోయే వాళ్ళకు హక్కులు costitution లో ఏమీలేవండి, నాకు తెలిసినంతవరకు.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం):—అధ్యక్షా, ఈ I U C D. insertions చాలావరకు fail అయినాయని, దానివల్ల bleeding వస్తున్నదని అంతే కాకుండా fail అయిపోతున్నాయని తెలుస్తున్నది దాన్ని గురించి, ఇంత persentage fail అయినట్లుగా information ఏమైనా గవర్నమెంటుకు ఉన్నదా?

Sri P V Narasimha Rao:—Yes, Sir అది failure కాదండి. There is a small percentage of what is called ejection. అది ఉంచడం లేదు, బయటికి వచ్చేస్తున్నదని. అటువంటి కేసులు 2,3 per cent కంటె ఎక్కువ లేవు. 10 to 15 per cent వరకు cases మాత్రం bleeding వస్తున్నదని, ఆ bleeding తప్పకుండా వచ్చే అవకాశం ఉన్నదని experts చెప్పుతున్నారు. కాని దానిని 2,3 రోజులలో అరికట్టడానికి అవకాశము ఉన్నది. ఆ ఇబ్బంది ఏమీలేదండి, ఏమైనా physical deformaties, pecularities వల్ల ఈ ejection వస్తే రావచ్చు గాని, bleeding ను చాలా తొందరగా ఆపవచ్చు, అయితే ఆ programme లో ఏమి జరుగుతుందంటె, I U C D. insertion చేసి ఆ డాక్టరు వెళ్ళిపోతుంది, వెళ్ళిపోయిన తరువాత ఈ bleeding గురించి పట్టించుకోవడం అనేది అక్కడ జరగాలి. దానికొరకు Health Visitor గాని, A N M గాని వాళ్ళుచేయవలసిన పని, దానిమీద సరియైన అజ్మాయిషీ జరగడం లేదు. Generally it is said, Sir, that this follow up programme will have to be continued with certain amount of care for a period of fifteen days after the insertion.

శ్రీ జి. సి. వెంకన్న :—ఇప్పుడు జాతీయ దృక్పథంలో ప్రస్తుత పరిస్థితులలో ఈ Family Planning ను అమలు పరచాలని ప్రభుత్వం ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నది. అయితే ఈ మత సంస్థలు కొన్ని ఉంటాయి. ఆ సంస్థలయొక్క సిద్ధాంతము దీనికి వ్యతిరేకము. కాబట్టి ఆ సిద్ధాంత కర్తలు కొంతమంది దీనికి వ్యతిరేకంగా ప్రచారంచేసే వాళ్ళపైన ఏమైనా action తీసుకొనేదానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా.

శ్రీ పి. వి నరసింహారావు:—దీన్ని గురించి నేను కొన్ని ప్రశ్నలకుకూడా ఇదివరకు సమాధానాలు చెప్పాను. As far as posssble, I would appeal to hon Members not to bring questions on religion into this ఎందుకంటె, మనకు తెలుసు, religion లో చెప్పిన విషయాలన్ని మనము ఎంతవరకూ చేస్తున్నామనేది. కనుక, let us not insist religiosity only in this to the last letter.

శ్రీ టి. సత్యనారాయణ (మహబూబాబాద్) :—ఇప్పుడు ఈ Family Planning programme క్రింద birth rate ఏ మాత్రం తగ్గిందండి, 1966-67లో?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇంకా దీని assessment పూర్తిగా జరగలేదండి. కాని ఆంధ్రప్రదేశ్‌లో దీనివలననని, మరి ఏ కారణాలవల్లగాని, the rate of increase in population has definitely come down.

శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి (అలంపూర్) :—అధ్యక్షా, ఈ loops తగిలించిన తరువాత, భార్యా భర్తల నిత్య జీవితంలో ఏదైనా కొన్ని ఇబ్బందులు కలుగుతాయేమోనని అనుమానం ఉన్నది. దాని విషయంలో మంత్రిగారు ఏదైనా అనుభవంతో చెప్పగలుగుతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఏమిలేదనే చెప్తున్నారండి. అనుభవించినవాళ్లు, అనుభవింపజేసినవాళ్లు డాక్టర్లు, Experts అంతా కూడా చెప్తున్నారు ఏమి అంతరాయం లేదని.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్) :—ఈ loops విషయంలో అనవసరంగా అనుమానాలు కొన్ని ఉన్నాయి. Ten per cent కంటె ఎక్కువ failures లేవు. ఈ penicillin కు ఏ విధంగా అయితే ఏదో కొంతవరకు అక్కడక్కడ bad effect ఉన్నకూడా, మానివేయకుండా ఉన్నారో, అదే విధంగా దీని విషయంలో కూడా ఏదో కొద్దిగా exceptions ఉన్నప్పటికి కూడా, ఇది failure అని చెప్పేటటువంటి ప్రచారానికి లొంగకుండా ఈ loops ను ఇట్లాగే continue చేయడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—చేస్తున్నామండి

PAROLE

485—

*710 Q.—Sri N. Raghava Reddy (Nakrekal) :—Will the hon. Minister for Prisons be pleased to state

(a) whether in view of the fact that it is taking six months and more for the disposal of applications from prisoners for parole and the steps contemplated by the Government to end such delays, and

(b) the number of such applications pending at present in the Central Jails at Hyderabad and Rajahmundry ?

The Minister for Prisons (Sri Md. Ibrahim Ali) :—(a) The Government have issued instructions to the Police to send their reports within fifteen days. The question of amending the rules so as to expedite the disposal of parole cases is under consideration of Government.

(b) Hyderabad......69. Rajahmunrdy... ...51.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు ఈ ఖైదీలను మామూలుగా 2 సంవత్సరముల కొకతూరి 10 రోజులు parole కూడా ఇస్తారు. వాటికి apply చేసుకొంటె పోలీసు నుంచి సమాధానం తెప్పిస్తారు. అట్లాగే Prohibition Officer అని ఇంకొక officer నుంచి తెప్పించి, ఆ రెండువస్తే ఇవ్వడం అనేది జరుగుతుంది. అట్లాకాకుండా వాళ్ల జమానతదార్లను గనుక తెచ్చి ఇచ్చేటట్లయితే, వేరుగా ఈ ఖైదీలు సూపరింటెండెంట్స్ ఇచ్చే పద్ధతి ఏమైనా ప్రభుత్వము ఆలోచిస్తుందా ? అట్లాగే, ఈ delay నివారించడానికి ప్రభుత్వము చేస్తున్నటువంటి ప్రయత్నం ఏమిటి ?

Sri Md Ibrahim Ali :—We are considering to give power to the Superintendents in cases of emergency to release the prisoners for a fortnight

శ్రీ బి విజయకుమార్ రాజు (భీమవరం) —అధ్యక్షా, నేను మొన్న R.T.C సందర్భంలో జైలుకు వెళ్లినప్పుడు, చాలామంది M L As జైలుకు వచ్చారు. మన కష్టాలన్ని చెప్పుకొందామని ఖైదీలందరూ కూడా వారికి ఉన్నటువంటి కష్టాలు తెలియజేసుకొన్నారు Local గా ఆ పోలీసులు డబ్బు తిని, వారు ఆ తరువాత వారు recommend చేయకపోవడంవల్ల, వారికి parole రావడం లేదు కనుక correct గా, ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లు చేసినట్లయితే, వారికి ఉపకారము జరుగుతుంది. అందుచేత నేను ప్రశ్నించేదేమీ లేదు.

Sri Md Ibrahim Ali —Yes Sir, we are considering it

شری ٹی - چندر سیکھر ریڈی (عالم پور):— ابھی جیسا کہ ایک ممبر صاحب نے فرمایا جب پیرول کیلئے درخواستیں پیش کی جاتی ہیں تو جیل سپرنٹنڈنٹ ان کو پولیس کے پاس بھجوادیتے ہیں اور وہی پولیس افسر اس پر اپنی رپورٹ پیش کرتا ہے۔ عرض کرتے کہ وہ قیدی اسی سب انسپکٹر کے توسط سے جیل بھجوایا گیا ہو تو وہ پیرول پر چھوڑنے کی درخواست کو طوالت میں ڈالدیتا ہے۔ اور بعض اوقات قیدیوں سے رشوت مانگتا ہے۔ اس کے پیش نظر کیا منسٹر صاحب پیرول کی درخواستوں کی منظوری جیل سپرنٹنڈنٹ ہی کے اختیار میں دیکر اسطرح سے پیرول پر رہائی کا انتظام کرسکتے ہیں۔

شری محمد ابراہیم علی:— میں نے ابھی عرض کیا ہے کہ یہ زیر غور ہے۔

శ్రీ పి. గున్నయ్య —జైళ్లలో అయిదు సంవత్సరాలు పది సంవత్సరాలు ఉంటున్నారు. మంత్రిగారు వారియందు కనికరించి రెండు మాసాలు సెలవు కూడ యిస్తున్నారు. వారు జైలులో ఉన్నప్పుడు ఆదర్శప్రాయమైన గుణాలు నేర్చుకొనుటకు అక్కడ జైలు సూపరింటెండెంటు ద్వారా గాని యింకెవరి ద్వారానైనా గాని. తగినటువంటి ప్రచారం చేయించి యిక ఎప్పుడు నేరాలు చేయకుండ హృదయ పరివర్తనము కలిగించుటకు ఏర్పాటు చేస్తారా ?

Sri Md Ibrahim Ali .—Separate Question Sir

شری بی - نرسمہا ریڈی (کولہا پور) کیا منسٹر صاحب کو معلوم ہے کہ پیرول کیلئے درخواستیں دینے کے بعد پیرول ملنے کیلئے ایک سال دو سال چھ مہینے کی مدت لگ جاتی ہے۔ اس مدت کو کم کرنے کیلئے کیا منسٹر صاحب کوئی نیا ارینجمنٹ کرینگے۔ ابھی آپ نے امرجنسی کیس کے بارے میں کہا ہے۔ لیکن امرجنسی کیس ایک فیصد دو فیصد ہوتے ہیں۔ میں عام کیس کے بارے میں کہہ رہا ہوں۔ کیا اس پر منسٹر صاحب غور کرینگے ؟

Sri P V. Narasimha Rao :—Sir, that is not correct We have made some study during the last some years The average time taken

between the application for the parole and the grant of parole varies between two and three months We have to get reports I have made a study as Minister in Charge of Jails Therefore, my colleague can confidently say Ofcourse, in some cases it may be more but the average time taken does not exceed two to three months.

(శ్రీ) బి. నరసింహా రెడ్డి - కాదు - మేము జైలులో ఉన్నాము. కనీసం సంవత్సరం, ఆరు నెలలకు తక్కువ టైము తీసుకున్నవి బహు అరుదుగా ఉంటాయి ఆరు నెలలోపున అప్లికేషన్సు dispose of కావడం లేదు.

شری محمد ابراہیم علی:— اگر ایسی کوئی اپیل کی جا رہی ہے تو آئندہ کوشش کیجائیگی کہ ایسا نہ ہو۔

Sri C V K Rao —Mr Speaker, Sir We do not understand that language

شری پی۔ نرسمہا ریڈی ۔۔۔ میں نے کہا تھا کہ پیرول کے لئے درخواستیں دینے کے بعد سکی منظوری کیلئے بڑی مدت لگ جاتی ہے۔

Is the hon Minister aware of the fact ?

Sri P. V Narasimha Rao .—It is not a fact Where is the question of being aware of it ?

Sri R Rajagopal Reddy (Lakkireddipalli) —On a point of order, Sir It looks as though the hon Members and the hon Minister are talking to themselves When they speak in the language which many people cannot understand, it looks as though they are speaking to each other. Let us hear in the language which the larger section of the House can understand

Mr Speaker —That is also my difficulty.

(Laughter)

Sri C V. K Rao —By the side of the Treasury benches, we have better Ministers If they are not suitable .

Mr Speaker —The complaint is that in most cases delays of over 6 months are taking place by the time parole is granted. That is the compliant They do not agree with the opion expressed by Mr. P. V Narasimha Rao who was in charge of the port-folio previously.

Sri C V K Rao :—Mr Speaker, Sir The hon Minister ..

Sri P V Narsimha Rao —I would also submit that there was a question tabled in this Assembly and I answered it regarding the average time taken and obviously in order to answer that question we had got it examined and calculated, Sir

Sri C. V K Rao —The hon Minister for Jails said that 69 parole applications at Hyderabad are pending and 51 are pending at Rajahmundry This is a scandalous state of affairs Would he expedite and immediately order that these people may go on parole ? Now our Jails have become little hells

Sri Md Ibrahim Ali .—We are trying to dispose them of as early as possible.

శ్రీ జి లచ్చన్న (సోంపేట) :—పెరోల్ కొరకు అప్లికేషన్లకు యావరేజ్ మీద రెండు మూడు నెలలకంటె ఎక్కువ టైము తీసుకొనుటలేదని జైళ్లశాఖ మాజీ మంత్రిగారు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రిగారు హైదరాబాదులో 69 రాజమండ్రిలో 51 కేసులు ఉన్నని అన్నారు. నిజ పరిస్థితి తెలుసుకొనుటకు యీ కేసులు ఏ తేదీనుండి పెండింగులో ఉన్నవో చెబుతారా? ఈ పెరోల్ అనేది—ఇంటివద్ద ఏ ప్రమాద పరిస్థితులు ఉన్నప్పుడో పెట్టుకొనడం సహజం. వాటికి రెండు మూడు నెలలు కూడ కాకుండ, అప్లికేషన్ను 15 రోజులలోనే dispose of అయ్యేట్లుగా ఏదైనా procedure formulate చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

Sri Md Ibrahim Ali :—For the very reason we are considering to give powers to Superintendents, in emergency cases, to dispose of the cases at their level itself.

Sri G Lachanna :—The first part of the question is not answered ఇప్పుడు 69, 51 కేసులు పెండింగ్‌లో ఉన్నవని మంత్రిగారు చెప్పారు వాటి dates అవి ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉన్నవో చెప్పగలరా?

Sri Md Ibrahim Ali :—I do not have the details

శ్రీ కె ప్రభాకరరావు :—మంత్రిగారు మొదటి ప్రశ్నకు సమాధానం చెబుతూ జాప్యం జరుగుతున్నమాట వాస్తవమే అది తగ్గించడానికి రూల్సు మారుస్తున్నామని చెప్పారు. తరువాత వచ్చిన ప్రశ్నలన్నీ దానికి lead చేస్తున్నవి కాబట్టి House time వృధా అవుతోంది అంతకంటె ఏమీ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక భాషరానంతమాత్రాన గాని, ఒకే భాష వచ్చినందువల్లగాని, అటువంటివారిని గాకుండ యింకొక better Minister ను వేయమనడం మంచిది కాదు ఒకరికి తెలుగు రాకపోవచ్చును, అంతమాత్రంచేత better Minister ను వేయమనడం మంచిదికాదు. ఏ భాష నేర్చుకొన్నవారైనప్పటికీ సర్వాధికారాలు ఉన్నవని చెబుతున్నాను.

Mr. Speaker :—That information is intended for whom?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది సి. వి కె. రావుగారు అన్నారు. అది శాసనసభలో 'record' అవుతుంది. భాష ఒక్కటే సామర్థ్యానికి నిదర్శనం కాదు. ఇంగ్లీషు భాషరానివారు కూడ మంచి రాజ్యాధినేతలుగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :—ఇక్కడ ఒక difficulty ఉన్నది. ఉర్దూలో ప్రశ్నలు వేస్తే ఉర్దూలో సమాధానాలు చెబుతూంటే నాకు కూడ అర్థం కావడం లేదు. అందరికీ అర్థం కావాలంటే—అటువంటి arrangement సాధ్యం కాదు కాబట్టి, మంత్రిగారికి తెలుగులో ప్రశ్న వేస్తే తెలియదు కాబట్టి ప్రక్కన ఉన్నవారిచేత చెప్పించుకొని సమాధానం చెప్పాలి. అదేవిధంగా మేనేజ్ చేసుకుంటూ పోతున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది చాలు. అంతేగాని—తెలుగు వచ్చినవారే మంత్రి అయితే ఆయనకు ఇంగ్లీషు రాలేదు అంటే ఎట్లా? ఇంకొక భాష రానంతమాత్రాన better Minister ను వేయలంటే ఎట్లా?

Mr. Speaker :—Yes, I agree with him.

డాక్టర్ టి యస్ మూర్తి —అరిమార్కు ప్రొసీడింగ్సులో నుంచి expunge చేస్తే బాగుంటుంది

Sri C V K Rao —I have not meant any thing

Mr Speaker —I will go through it If it is a question of expunging I will have to consider expunging so many things

డాక్టర్ టి యస్ మూర్తి —లేకపోతే ఒకరిమీద నింద మోపినట్లవుతుంది

Sri C V K Rao —Better Ministers from that side, Mr Speaker, Sir Give me a second

Mr Speaker —Let me tell him first what he has said. He looks at things only from one angle He does not look at things from the other angle He must also consider the difficulties of others That is what I am appealing to Mr Rao Unfortunately he does not know the other languages He knows a little of Telugu, but .

Sri V B Raju —What Mr Gopalakrishnayya has actually pointed out is very relevant, Sir. The way how we put things is more important than what we exactly desire The hon Minister could have been asked, if it was possible for him, to say in Telugu Instead of saying so, saying that to speak in Urdu or Hindi is barred here or he shall not do is not good There are so many hon Members who do not know English and they are saying that we should say in Telugu and it is being said That sitting behind it is not appreciated particularly in the context we are, in.

Sri C. V K Rao :—Let me give a little personal explanation, Sir On matters like this every thing should not be taken so seriously as though Heaven in falling down.

Mr. Speaker —All people are not like Mr C V. K. Rao.

Sri C V. K Rao —I want to turn them to myself, Sir, a little bit to put them to my way of thinking Are they afraid that the Ministry is going Why should I make a reflection, if a particular Minister does not know the language ? He should know that it arose from their benches itself that the Ministers chit chat. I said a sort of discipline is needed. In that respect I said it, Sir

Mr. Speaker —Please sit down

ఒక గౌరవ సభ్యుడు:—అధ్యక్షా, ఈ ప్రశ్నల టైమ్ ఒక గంట పెడుతున్నారు దానిలో జనరల్ డిస్కషన్ పెడుతున్నారు ప్రశ్నలన్నీ పోతున్నాయి దయచేసి క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఏదైనా పాలసీఉంటే మాట్లాడితే బాగుంటుందని నా రిక్వెస్టు.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి —అధ్యక్షా. నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారి దగ్గర నుండి సరిగా సమాధానం రాలేదు. ఎమర్జెన్సీ కేసులన్నీ సూపరింటెండెంట్‌కు ఇస్తాము; డిలే కాకుండా చూస్తాము అంటున్నారు ఈ పెరోల్ రెండు సంవత్సరములకు ఒకసారి—పదిరోజులు ఇస్తారు అది పోలీసుకుగాని, ప్రొబేషన్ ఆఫీసరుకు గాని వ్రాయకుండా నేరుగా సూపరింటెండెంట్‌కు బెయిల్ తెచ్చి ఇచ్చేటట్లయితే వారే

రిలీఫ్ చేయటానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా అని అడిగాను. దానికి సమాధానం రాలేదు

మిస్టర్ స్పీకర్ —సాధ్యమైనంత త్వరలో వారికి ఏ విధంగా పెరోల్ ఇచ్చే దానికి సాధ్యమవుతుందో ఆ విషయాన్ని పరిశీలన చేస్తామని చెప్పారు.

శ్రీ బి నరసింహారెడ్డి —ఆ పెరోల్ పద్ధతి పోలీసు ద్వారా కాకుండా

మిస్టర్ స్పీకర్:—ఆ విషయాన్ని గురించి ఆలోచిస్తామంటున్నారు వెంటనే– he cannot announce on the floor of the House before he takes a decision

STATE HOME FOR WOMEN AT KURNOOL

486—

* 195 Q —Sarvasri T C Rajan (Palamanner), B Ratnasambhapathy (Rajampet) —Will the hon Minister for Social Welfare be pleased to state

(a) whether the Government are aware that the Superintent of State Home for Women at Kurnool is guilty of some misbehaviour and the managing committee also made representations to that effect in the year 1966, and

(b) if so, the action thereon ?

The Minister for Social Welfare (Sri A Ramaswamy) —(a) & (b) During Dec. 1965, the Chairman of Managing Committee of the State Home, Kurnool, brought to the notice of the Government that the then Superintendent of the State Home Kurnool, was not found in the State Home at about 4-00 p m on 29-11-1965 The Superintendent stated that she applied for permission to be away from Head Quarters on 28-11-1965 Her application was dated 26-11-1965 She was warned for not having applied for permission sufficiently in advance.

శ్రీ బి రత్నసభాపతి:—అధ్యక్షా, నేను పంపించిన క్వశ్చన్ ఒకటి. ఆన్సర్ ఇంకొక దానికి వచ్చింది. నేను పంపించిన క్వశ్చన్ తమరు ఎడ్మిట్ చేశారు. నా క్వశ్చన్ ఇది :

" (a) whether one Smt Hemalatha was qualified when she was appointed Superintendent of State after Care Home for the first time ,

(b) if not, how was she promoted as Assistant Director ;

(c) was the Andhra Pradesh Public Service Commission consulted in this case, if so, could the Chief Minister be pleased to place the entire correspondence that took place between the Andhra Pradesh Public Service Commission and the Department in this case,

(d) how many relaxations and exemptions in education and other service conditions were given to her ever since her first appointment, and

(e) whether there was any enquiry against her when she was Superintendent State After Care Home Hyderabad and Kurnool, if so, what were the charges and findings ? "

This question has been admitted

ఈ కాపీ తమ ఆఫీసు నుండి వచ్చింది ఈ క్వశ్చన్ కు వారు చెప్పిన ఆన్సర్ కు సంబంధంలేదు ఈ క్వశ్చన్ కు ఆన్సర్ చేయమని త ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

Mr. Speaker —Perhaps Mr T C Rajan has sent a separate question

Sri B Ratnasabhapathy —I don't know, Sir 195 అని ఇక్కడ ఉంది. మీరు ఆఫీసునుండి నాకు పంపించిన దాంట్లో 196 అని ఉంది His name has been added to similar question No 195

Mr Speaker —Both the questions might have been sent to the Minister

Sri B Ratnasabhapathy —Exactly, that is what I am requesting you to get the answer

Sri T Nagi Reddy (Anantapur) —One thing can be done If questions are admitted in relation to another question, some of the important points of this question should be added to the other question to make it comprehensive. Even now the Minister can answer the question, because it relates directly to the question of her misbehaviour and the Managing committee's representations The same thing had taken place in Hyderabad also Was there any enquiry on her in Hyderabad is the question that is now being asked by Mr Ratnasabha pathy And also whether she has been promoted even without consulting the Public Service Commission and if so what are the remarks of the Public Service Commission on that

Mr Speaker —When did Mr. Ratnasabhapathy send his question ? The question sent by Mr Rajan was much earlier That was admitted and sent to the Department So naturally his question also after it was received was admitted and clubbed with the previous question.

శ్రీ జి. లచ్చన్న — అధ్యక్షా, క్లబ్ చేసే విషయంలో అబ్జక్షన్ చెప్పటం కాదు క్లబ్ చేయవచ్చును కాని యీ క్వశ్చన్ లో ఉన్నటువంటి ప్రత్యేక పాయింట్ అందులో చేర్చి ఉన్నట్లయితే పూర్తిగా సమాధానం వచ్చేదానికి అవకాశం ఉండేది.

Mr. Speaker .—I agree with you. ఆ ఇన్ ఫర్మేషన్ ఉంటే చెప్పండి. దయచేసి రత్నసభాపతిగారు, హేమలతదేవి అనే ఆమె క్వాలిఫై అయిఉంటుందా? లేకపోతే ఎట్లా ఎపాయింట్ చేశారు అని అడిగారు.

శ్రీ ఎ రామస్వామి :— దానికి సెపరేట్ క్వశ్చన్ వేస్తే ఆన్సర్ చెబుతాను.

Sri B Ratnasabhapathy :—The question is already there, Sir.

F, F Sri T Nagi Reddy —To simplify matters, my suggestion would be this. After all all the answers can be got in the Directorate itself and this question together with the question which you have admitted previously can be answered tomorrow

మిస్టర్ స్పీకర్ —రత్నసభాపతిగారు ఇదివరకు పంపించిన క్వశ్చన్ ఎడ్మిట్ చేసి డిపార్ట్మెంట్‌కు పంపించారు అయినప్పటికి. ఇక కో కాపి పంపిస్తాము Hon Minister may try to answer that question day after tomorrow.

శ్రీ టి నాగిరెడ్డి – ఈ క్వశ్చన్ కూడ డిపార్ట్మెంట్ వారికి మన ఆఫీసు నుండి పంపించిఉంటే డిపార్ట్మెంట్ వారు దానికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ అంతా ఎందుకు మంత్రిగారికి ఇవ్వలేదు ?

Mr Speaker —Some mistake has been committed in ou Office This question of Mr Ratnasabhapathy was not sent to the Department Now it will be sent to that department and then it will be answered day after tomorrow

ముఖ్యమంత్రి (శ్రీ కె బ్రహ్మానందరెడ్డి) —ఆ రెండు క్వశ్చన్స్ ఇవ్వమనండి. ఆ రెండు క్వశ్చన్స్ ఇస్తే—ఎల్లుండి ఆన్సర్ చేయవచ్చును

శ్రీ ఆర్ మహానంద:—అధ్యక్షా, నా మనవి ఏమిటంటే - ఇలాంటివే వచ్చినపుడు అవన్నీ మంత్రిగారికి పంపిస్తే వారు రిలవెంట్ ఇన్‌ఫర్మేషన్ తీసుకువచ్చి ఇవ్వటానికి వీలుంటుంది క్లబ్డ్ ఆన్—అంటే, తర్వాత పంపినవి ఇంకా కొన్ని విషయాలకు సంబంధించే ఉంటుంది. మొదలు పంపించిన దానికి అసలు ఇన్‌ఫర్మేషన్ రావటంలేదు ఆ విధమైన ఏర్పాట్లు చేయించాలని నా మనవి

మిస్టర్ స్పీకర్ తప్పకుండా చేయిస్తాము.

Old Age Pensions

487—

*543 Q —Sarvasri A Easwara Reddy, P Subbaiah (Yerragondi Palem):— Will the hon Minister for Social Welfare be pleased to state

(a) the sum allotted and sanctioned for the old age pensions in in the year 1966,

(b) whether it is a fact that there is much delay in payment o old age pensions in all districts in general and Chittoor district in particular, and

(c) if so, the reasons for the abnormal delay?

Sri A. Ramaswamy.— (a) An amount of Rs one crore was allotted in the Budget for 1966-67. But an amount of Rs 80 laks only was released to the Collectors surrendering the remaining amount of Rs 20 lakhs as a measure of economy.

(b) & (c) There was a huge demand from the Collectors to the extent of Rs 2,25,61,942. But, having regard to the resources of the State Government, the Government were able to sanction only Rs. 80 lakhs. In view of the large scale irregularities involved in the

implementation and the huge demand put-forth over and above the provision intended for the scheme, the old age pension cases had to be re-examined before the payments are made.

శ్రీ బి నిరంజనరావు —అధ్యక్షా, ఓల్డేజ్ పెన్షన్స్‌కు బాగా డిమాండ్‌గా ఉన్నదని, ఇరెగ్యులారిటిస్ ఉన్నవని, తగ్గిస్తున్నామని చెప్పారు. ఆ ఇరెగ్యులారిటీస్ ఎక్కువగా మునిసిపల్ ఏరియాల్లో జరుగుతున్నాయని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? అసలు యీ స్కీము పెట్టినపుడు దీనిని ఎలా అమలు జరపాలో—దానికి కావలసిన స్టాఫ్‌ను ఎందుకు వేయలేదు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి·—మునిసిపాలిటీలనే ఏమీ లేదు, మునిసిపాలిటీలలో కూడ ఉన్నది ఉదాహరణకు హైదరాబాద్ సిటీలో కొంచెం ఎక్కువగా ఉన్నది. అది కొంత కనిపెట్టటం జరిగింది అందువల్ల కొంత అమౌంట్ తగ్గించటం జరిగింది. దానికికూడ శాసనసభా వేదికనుండి ఇదివరకు మనవి చేశాను. ఇది ఇచ్చేటపుడు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌ను కూడ వెరిఫై చేసి ఇప్పించవలసింది అని చెప్పాము ఇప్పటికీ సఫిషియంట్ ఎమౌంట్-అంటే కలెక్టర్ కోరినంత లేకపోయినా-8 లక్షల చిల్లర ఇపుడు కలెక్టర్‌కు డిస్ట్రిబ్యూట్ చేయటం జరిగింది.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు _Pensions ఒకసారి యివ్వాలని నిర్ణయించిన తరువాత financial position వల్ల అపుతున్నారా? లేక యివ్వాలని నిర్ణయించి అంగీకరించినవారికి continuous గా యిస్తున్నారా·

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఆపడం question కాదు. ఇదివరకు మనం ఏమి అనుకున్నామో తమకు తెలుసు మొట్టమొదట స్కీము పెట్టిన తరువాత చాల మందకొడిగా జరిగింది Few lakhs ఖర్చు పెట్టడం, ఖర్చు పెట్టకపోవడం. ఇక్కడ శాసన సభలో చాల ప్రశ్నలు వచ్చినాయి. చాల తక్కువ ఖర్చు పెడుతున్నారు. Allotment కు కూడ చాల తక్కువ ఖర్చు పెడుతున్నారు అని వచ్చిన తరువాత మనం ఆ rules అన్నీ dilute చేసి, చేయడం జరిగింది పంచాయితీ సమితి B D O s యివ్వవచ్చునని, కలెక్టరు sanction అవసరంలేదని, ఏ డాక్టరు పడితే ఆ డాక్టరు యివ్వవచ్చునని కొన్ని rules ఆ విధంగా సడలించినాము. ఇక్కడ ఉన్న గౌరవ సభ్యులు చెప్పిన తరువాత యివన్నీ సడలించడం జరిగింది. ఎప్పుడైతే యివన్నీ సడలించడం జరిగిందో, malpractices, large scale లో బైలుదేరినాయి. ఇది ఒక patronage గా తీసుకొని, సమితులలో, హైదరాబాద్‌లో యితరచోట్ల ఈ కార్యక్రమం మొదలు పెట్టడంతో demand naturally undue proportion లో పెరిగింది. అప్పుడు మళ్ళీ కొన్ని complaints వచ్చినాయి. దానిని examine చేసి కొన్ని పట్టుకోవడం జరిగింది. కొన్ని discontinue చేస్తారు. ఇంక దానికి ఒక check పెట్టి న్యాయమైన కేసులలో యివ్వాలని ప్రభుత్వ నిర్ణయం.

ASSIGNMENT OE PATTAS TO THE LANDLESS POOR

488—

*239 Q.— Sri P. S Venkata Subbaiah (Sullurupet)·— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) the number of applications received for the assignment of pattas to the landless poor in Gudur taluk of Nellore district from 1962 up to date

(b) how many are pending disposal, and

(c) what are the reasons for delay?

Sri V B Raju — (a) 2706

(b) 317

(c) The applications are under enquiry by the subordinate officers.

ఎ) 2,706

బి) 317

సి) ఈ దరఖాస్తులన్నీ క్రింది ఉద్యోగస్తుల పరిశీలనలో ఉన్నాయి

శ్రీ పి. గున్నయ్య ·—బంజరు భూముల సమస్య చాల తీవ్రంగా ఉన్నది. మూడు వేల ఎకరాలనో 3 వేల దరఖాస్తులనో ఏదోచెప్పారు మరచేపోయాను మొత్తం మీద 67-68 సంవత్సరం అఖరునాటికి బంజరు భూములన్నీ పంచిపెట్టడానికి ఏదైనా పథకం ఉన్నదా ? ఉంటే తెలవిస్తారా ?

శ్రీ వి. బి. రాజు —అనేకసార్లు యిక్కడ మనవిచేశాను ఈ సంవత్సరం లోపల పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. Additional staff ను కూడ యిస్తున్నదని నేను మనవిచేసి ఉన్నాను

REDUCTION IN SUGAR SUPPLY

489—

*529 Q — Sri A Bhagavantha Rao (Kuchinapudi) — Will the hon, Minister for Revenue and Civil Supplies be pleased to state

(a) whether the supply position of sugar in our State would be affected consequent on the reduction of sugar quota of the Central Government to the State; and

(b) if so, what steps the Government propose to take to restrict the increase in prices of sugar?

Sri V. B Raju — (a) Yes, Sir

(b) The District Collectors and the Chief Rationing Officer, Hyderabad, have been instructed to adjust the quotas allotted to their areas in such a manner as to see that sugar is supplied to the consumers at reasonable prices. They were also instructed to intensify inspections and control over the activities of the traders

శ్రీ జి. లచ్చన్న ·— Sugar quota distribution చేయడంలో మిగతా జిల్లాలో position ఏమిటోగాని, శ్రీకాకుళం జిల్లాలో R D.O , Assistant Collector కే authority యిచ్చినందువల్ల ఆ division లోకుగ్రామంలో ఉన్నవ్యక్తికూడ 10 Kg ల కోటా గురించి దరఖాస్తు పెట్టుకొని Divisional headquarters కు

వచ్చి చాల యిబ్బందులు పడుతున్నారు. ఇటువంటి instructions గవర్నమెంటు నుండి ఉన్నదా ? లేనప్పుడు గవర్నమెంటు తాలూకా level లో ఆ పద్ధతి అమలు పరచమని సలహాయిస్తున్నదా ?

శ్రీ వి. బి రాజు — ఇది పరిశీలించడం కోసం ప్రయత్నం చేస్తుంది ? Necessary instructions యిస్తాము

Sri C V. K Rao —I want to put a supplementary question, Sir.

Mr. Speaker —It is not once but 3 or 4 times this question came up before the House and the Minister made a statement also under Rule 74 Short Notice questions on a number of occasions also were answered No, I am sorry I cannot allow

Sri C. V. K Rao —Mr Speaker, Sir

Mr Speaker —No, excuse me. I have got only 15 minutes and another 10 questions The other members who have sent questions are also anxious to see that their questions are answered in the House

AUSTRALIAN WHEAT

490—

*1373 Q — Sri Ch Rajeswar Rao — Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) whether Australian wheat is supplied to twin cities,

(b) if so, whether it is supplied to all the Ration Shops in twin cities, if not, the reasons therefor, and

(c) whether it is also a fact that this variety of wheat is supplied to only a few, if so, the reasons therefor?

Sri V B Raju.— (a) Imported wheat is being supplied to the ration shops in the twin cities It is not however known whether this wheat is from Australia or any other foreign country

(b) All ration shops in the twin cities are being supplied imported wheat according to the requirements as per the prescribed quantun

(c) imported wheat is supplied to all the Ration shops and it is not a fact that it is supplied to only a few shops

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు — Imported wheat అనేది వాస్తవమే. మన దగ్గర wheat పెద్దగా లేదు. Imported wheat లో చాల varieties ఉన్నాయి. ఇవన్నీ తెలుసుకోవడం కొరకే ఈ ప్రశ్న ఉద్దేశించబడింది Imported wheat లో ఆస్ట్రేలియా wheat, యితర దేశాల wheat చాల తేడాలు ఉన్నాయి. అందుకొరకు ఆ సమాచారం తెప్పిస్తారా ?

శ్రీ వి. బి రాజు :—ఇప్పుడు మనకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా ఈ మూడు దేశాలనుండి గోధుమలు వస్తున్నాయి ఒక్కొక్కసారి inferior quality

వస్తుంది Superior quality వస్తుంది. ఏ దేశంనుంచి ఏ quantity వస్తుందో యిక్కడ state level లో తెలుసుకోవడం కష్టం రెండే భాగాలు 1) Indigenous wheat స్థానికమైన wheat దేశంలోనిది. 2) Imported wheat Controlled wheat అది ration shops అన్నిటికీ యివ్వబడుతున్నది

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అమెరికావి, కెనడావి, ఆస్ట్రేలియావి యివన్ని వచ్చినప్పటికి వేరు వేరు bags లో వస్తాయి తప్పకుండా ఏది ఏ దేశానిది అనేది తెలుస్తుంది నేను చెప్పేది quality గురించికాదు Inferior ఉండవచ్చు, Superior ఉండవచ్చు, ఏ దేశంనుంచి వచ్చినదనే విషయం కూడ చాల అవసరం

శ్రీ వి బి. రాజు — ఈ level లో అటువంటి statistics ప్రభుత్వం maintain చేయడంలేదు అది అవసరం ఉన్నదని అనుకుంటే ప్రయత్నంచేస్తుంది దాని అవసరం ఏమి కనబడడంలేదు

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు — చాల అవసరం.

శ్రీ వి. బి రాజు ·— ఈ విషయం మీద ప్రభుత్వం పరిశీలిస్తుంది

MOSQUITO MENACE IN TWIN CITIES

491—

*606 Q — Sri K Rajamallu — Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether the Government have received complaints from the public about the increasing menace of mosquitoes in twin cities;

(b) whether it is a fact that the department which is incharge of Malaria eradication campaign have not continued the operations, and

(c) if so, what are the reasons therefor?

Sri P V Narasimha Rao — (a) Yes Sir,

(b) No, Sir Necessary remedial measures are being taken by way of tightening up of anti larval operations and spray wherever considered necessary

(c) Does not arise

MOSQUITOES IN PALAMANER

492—

*165 Q — Sri T C. Rajan — Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether the Government are aware that mosquitoes are multiplying in Palamaner taluk, Chittoor district in spite of spraying D D T in that area, and

(b) if so, the action proposed to be taken by the Government in this respect?

Sri P V Narasimha Rao – (a) Yes, sir,

(b) Instructions have been issued by the Director of Public Health to District Health Officer, Chittoor to contact all the Panchayats and Panchayat Samithis and implement the remedial measures, such as, eliminating Physical and structural defect in villages, eliminating water stagnation and to carry out weekly oil treatment of all breeding places in their respective jurisdiction at their own cost to abate mosquito nuisance in Palamaneru Taluk

శ్రీ జి లచ్చన్న — ఇప్పుడు twin cities, చిత్తూరు గురించి చెప్పారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న problem - ఆ instructions ఒక్క చిత్తూరు జిల్లా అధికారులకే యివ్వడం అయిందని అర్థం చేసుకోవలెనా? అన్ని జిల్లాల అధికారులకు, filaria problem తో పాటు ఈ చర్య కూడ తీసుకోమని instructions యిచ్చి ఉన్నారా? లేకుంటే యివ్వడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ పి వి నరసింహారావు — అన్ని జిల్లాలకు instructions ఉన్నాయి.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు .— ఫైలేరియా గ్రామాలలో ఈ మధ్యన తగ్గినట్టుగా ఉన్నది Hyderabad Cityలో మాత్రం దోమలు ఎక్కువ ఉన్నాయి.

శ్రీ పి. వి నరసింహారావు — ఫైలేరియా question కాదు. దోమల question

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు ·— దోమలకు ఫైలేరియాకు దగ్గర సంబంధం ఉన్నది

Sri P V Narasimha Rao —This question directly relates to eradication of mosquitoes ఫైలేరియాకు technical aspects వేరే ఉన్నాయి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— గ్రామసీమలలో దోమల బెడద ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ మధ్య eradication programme వల్ల తగ్గినట్టుగా కనబడుతున్నది. కాని twin cities లో మరీ విపరీతం అవుతున్నది అది మంత్రిగారికి తెలుసునా?

శ్రీ పి వి. నరసింహారావు — రాజమల్లుగారి ప్రశ్న twin cities ను గురించే Twin cities లో దోమలు ఎక్కువ అవుతున్నాయి. దాని సంగతి ఏమిటి? అన్నారు. డా. దిలీప్‌సింగ్ అనేవారు యిక్కడికి వచ్చి దోమలు eradicate చేయడానికి ఒక ప్రత్యేకమైన scheme యిచ్చారు. మలేరియా eradication కు దోమలు eradication కు సంబంధం లేదు. ఇవి బ్రీడింగ్ ప్లేసెస్‌లో ఉంటాయి. మలేరియా మన యిండ్లలో ఉంటాయి. Surface spray యిక్కడ చేస్తారు. బ్రీడింగ్ ప్లేసెస్‌లో oil spraying చేస్తారు. రాత్రి మనకు సంగీతం వినిపించే దోమలవల్ల మలేరియా రాదు. వాటికొరకు programme ఒకటి వేసి యివ్వడం జరిగింది. కాని corporation వారు, మా దగ్గర డబ్బులేదు అన్నారు. రెండవసారి Dr Ray అనే వారు వచ్చినప్పుడు మేయర్ గారితో సంప్రదించి అంతకన్న తక్కువ ఖర్చుతో ఒక programme యివ్వడం జరిగింది. దానికి దాదాపు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి. వారి పరిశీలనలో ఉన్నది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) —Spray విషయంలో corporations instructions యివ్వాలి. దోమలు చాల పెరుగుతున్నాయి. ఈ దోమలు మలేరియా దోమలా ఏమిటి ?

శ్రీ పి. వి. నరసింహారావు — మలేరియా దోమలకు indoor spraying చేస్తారు. తక్కిన దోమలు, breeding places లో stagnation of water ఉన్నచోట D D T కొడితే అది అందులో కరిగిపోతుంది. It won't be effective Therefore it is anti larval measure ఒక oil ఉంటుంది. ఆ oil ను అక్కడ spray చేయాల్సి ఉంటుంది.

శ్రీ జి. లచ్చన్న —మలేరియాగాని ఫైలేరియా గాని దోమలవల్లనే వచ్చేది. Breeding centres లోనే action తీసుకోవడం జరుగుతున్నది. ఫైలేరియా సమస్య వచ్చినప్పుడు process ఎక్కువ ఉండవచ్చు. కాని దానికి కూడ main source దోమలే. కాబట్టి దానికి సంబంధించి ఏమైన instruction ఉన్నదా ?

శ్రీ పి. వి నరసింహారావు — అదే మనవి చేశాను. ఒక దోమే మలేరియా, పైలేరియా తీసుకురాదు దోమల్లో రకరకాలైనవి వున్నాయి అవి వుండే ప్రదేశాలు కూడా వేరు అందువలన, వాటికి సంబంధించి తీసుకునే మెజర్స్ కూడా వేరుగా వుంటాయి.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) ـــ جناب اسپیکر صاحب کارپوریشن میں اور یہاں بھی یہ بات کہی گئی ہے کہ ملیریا کیلئے جو دوا دیجاتی ہے اس سے اثر نہیں ہو رہا ہے۔ کوئی فائدہ نہیں ہو رہا ہے۔ کوئی دوسری دوا استعمال کی جانی چاہئے۔ جس طریقہ سے بمبئی کارپوریشن میں ہورہا ہے۔ کیونکہ یہ مسئلہ کارپوریشن میں بھی آیا تھا۔ اور اسے یہ رپورٹ آئی تھی کہ یہ دوا موثر نہیں اس سے اسٹرانگ دوا ہونی چاہئے۔

شری پی۔ وی۔ نرسمہا راؤ:—میری اطلاع میں ایسی کوئی بات نہیں ہے۔ بمبئی میں کیا ہو رہا ہے میں نہیں جانتا۔ اگر ضرورت ہو تو اس پر غور کیا جائیگا۔

REPRESENTATION FROM RYOTS OF BONDEPALLY, ETC., VILLAGES

495—

*895 Q—Sri S. Vemayya [Put-by Sri Ch Rajeswar Rao].—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) whether the Government are in receipt of the representation dated 24-3-1967 from the Ryots of Bondepally, Jetlakomduru; Kudithipally villages of Nellore taluk and district regarding the postponement of collection of loans and penal interest because of the

---

L. A. Questions No. 493, 494, 496, 497, 498, 499 and 500 were not put and answered; hence included under 'written Answers to Questions

heavy hail storm havoc occurred on 18-3-1967, and representation dated 17-3-1967 for remission of penal interest on loans, and

(b) if so, the action taken thereon?

Sri V B Raju - The Collector, Nellore received the representation dated, 24-3-67

(b) Postponement of loans collections in deserving cases is under consideration of the Collector

శ్రీ జి శివయ్య (పుట్టూరు) ·—వెల్స్‌కు సంబంధించిన లోన్స్ పోస్ట్‌పోన్ చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు అవిగాక, పంప్‌సెట్స్‌పై, యితరత్రా అనేక రకాలైన లోన్సుకూడా వున్నాయి వాటినికూడ తాత్కాలికంగా పోస్ట్‌పోన్ చేస్తారా ?

శ్రీ వి బి రాజు— జనరల్‌గా అన్నీ పోస్ట్‌పోన్ చేయడంకంటే, ప్రభుత్వం ఆలోచించినదేమంటే—వెల్స్‌విషయంలో చేస్తే బాగుంటుంది. తక్కిన తక్కావీ మొదలైనవాటికి సంబంధించి పోస్ట్‌పోన్ చేయడం మంచిదికాదు అని. ఎందుకంటే యివ్వగలిగిన ప్రదేశాలు వున్నాయి. యివ్వగలిగినవారు కూడా వున్నారు కాబట్టి కలెక్టర్సుకు ప్రభుత్వంనుండి ఉత్తర్వులు యివ్వబడుతున్నవి, ఎక్కడయినా డ్రాట్ కండిషన్స్, క్రాప్ ఫెయిల్యూర్స్, యివ్వలేని పరిస్థితులూ వుంటే అక్కడ మటుకు తొందరపెట్టవద్దని యిన్‌స్ట్రక్షన్స్ యివ్వబోతున్నాము.

శ్రీ జి. శివయ్య — ఒక సంవత్సరంకైనా అన్నింటినీ పోస్ట్‌పోన్ చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వి. బి. రాజు — ఈ రకంగా పోస్ట్‌పోన్ చేసుకుంటూ రావడంవలననే యీనాడు యీ యిబ్బందులు వస్తున్నాయి అదంతా ఎక్యూములేట్ కావడం, వత్తిడి పెట్టడం, దానివలన వారు ఆస్తులు అమ్ముకోవలసిరావడం యిదంతా జరుగుతున్నది. అందువలన, అట్లాగాకుండా, యివ్వలేని ప్రదేశాలలో కలెక్టర్సును వత్తిడి చేయవద్దంటున్నాం. ఆ రకంగా యిండివిడ్యువల్ కేసెస్ దృష్టిలోకి తీసుకుని వారు యివ్వగలరా, లేదా అనేది చూడడం జరుగుతుంది అంతేగాని, జనరల్‌గా అందరికీ సంబంధించి యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం మంచిదికాదు.

శ్రీ జి. శివయ్య: — ఆ విధమైన యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారా ?

శ్రీ జి. లచ్చన్న :—అక్రమంగా వసూలుచేసినది, ముదరాయివ్వవలసిన డబ్బు ప్రభుత్వంవద్ద వుంది కాబట్టి అది ముదరా యిచ్చేంతవరకూ వీటిని పోస్ట్‌పోన్ చేయడానికి అంగీకరిస్తారా ?

శ్రీ వి. బి. రాజు.—అది వేరే విషయం, యిది వేరే విషయం. అది శిస్తులకు సంబంధించినది ఇది వేరు.

శ్రీ జి. లచ్చన్న :— రెండూ డబ్బే. అదనంగా, అక్రమంగా వసూలు చేసినడబ్బు ముదరా వారికి యివ్వాలి. ముదరా యివ్వకుండా. అప్పు వున్నావు అని వారినుండి వసూలుచేయడం అధికార దుర్వినియోగం అవుతుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ వి బి రాజు :— గౌరవసభ్యులకు నేను సవినయంగా మనవిజేస్తున్నాను యీ సంవత్సరం శిస్తులు వసూలు చేయిడంలేదు

శ్రీ జి. లచ్చన్న — అది వారి దయవల్లకాదు. వారికి అధికారం లేకపోవడంవల్ల

శ్రీ వి బి రాజు — ప్రభుత్వంయొక్క యిబ్బందులనుకూడా శాసనసభ్యులు గమనించాలిగదా జనరల్‌గా పోస్టుపోన్ చేసి ఎరియర్స్‌ను ఎక్యూములేట్ చేయడం గాకుండా. ఇండివిడ్యువల్ కేసెస్‌ను దృష్టిలోపెట్టుకుని. ఆయా ప్రాంతాలలో యివ్వగలిగిన వారినుండి తీసుకుని. యివ్వలేని వారిని యిబ్బందిపెట్టవద్దని అంటున్నాం అంతేగాని. శిస్తుకలెక్షన్‌కు. దీనికి ముడిపెట్టవద్దు.

శ్రీ జి. శివయ్య. — మంత్రిగారు తమ సమాధానాలను చాలా జాగ్రత్తగా యిస్తున్నారు. కనీసం ఇండివిడ్యువల్ కేసెస్‌ను దృష్టిలో పెట్టుకుని. యివ్వలేని వారిని యిబ్బందిపెట్టవద్దని ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారా?

శ్రీ వి బి రాజు. — నేను చెప్పాను ఆ ప్రకారంగా బాధ్యతతో ప్రభుత్వం తప్పకుండా చేస్తుంది

శ్రీ జి శివయ్య — ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారా! యివ్వకపోతే ఎప్పుడు యిస్తారు?

శ్రీ వి. బి. రాజు —తప్పకుండా యీ విషయమై ప్రభుత్వం యిన్‌స్ట్రక్షన్స్ యిస్తుంది

శ్రీ చౌదరి సత్యనారాయణ(పొందూరు). — కనీసం పంటలువచ్చే తరుణం—జనవరి—వరకైనా యీ ఋణాలవసూళ్ళు వాయిదా వేయవచ్చునుగదా శిస్తులు వసూలుచేయము అన్నారు. పూర్తిగా వసూలుచేసిన తరువాతనే హైకోర్టు తీర్పు వచ్చినది. ఇప్పుడు కొత్త ఫసలీ ప్రారంభం ఆయింది. అందువలన యీ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని పంటతరుణంవరకైనా యీ వసూళ్ళను వాయిదా వేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వి. బి. రాజు — అధ్యక్షా, నేను చాలాసార్లు చెప్పాను, యిప్పుడుకూడా రిపీట్ చేశాను. ఇవ్వగలిగిన శక్తి వున్నచోటునుండి వసూలుచేయమని, యివ్వలేని చోట్ల వత్తిడి చేయవద్దని ప్రభుత్వం ఉత్తర్వులు యివ్వబోతున్నదని మనివిజేశాను.

శ్రీ చౌదరి సత్యనారాయణ:— అంతటా యివ్వలేనివారు వున్నారు కాబట్టి అంతటికీ సంబంధించి పరిశీలిస్తారా?

శ్రీ వి బి. రాజు:—ఇవ్వలేనివారిని ప్రభుత్వం బాధపెట్టదు

శ్రీ యం వీరరాఘవరావు (ప్రత్తిపాడు). — రైతులవద్దనుండి రావలసిన బాకీవసూళ్ళ గురించి మంత్రిగారు చెబుతూ కరవుప్రాంతాలలోవున్న వారి వద్దనుండి వసూలు చేయకుండా వుండేట్లు ఇన్‌స్ట్రక్షన్స్ పంపించబోతున్నామని అన్నారు. జిల్లాలవారీగా కరువుప్రాంతాలు ఏవో ప్రకటించారా? ఆ రకంగా ప్రకటించిన తరువాత యిన్‌స్ట్రక్షన్స్ పంపిస్తారా?

శ్రీ వి. బి రాజు — నేను ఫామిన్ డిక్లేర్డ్ ఏరియాస్‌గా చెప్పలేదు ; డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్, ఆ విలేజెస్‌లో యివ్వడానికి శక్తిలేనివారినుండి వసూలు చేయవద్దని, కలెక్టరు, తహసిల్దార్లు, ఆర్ డి ఒ. వారంతా వుంటారు వారు ఇండివిడ్యువల్ కేసెస్ చూసి వారిని బాధపెట్టకుండా చూడమని ప్రభుత్వం యిన్‌స్ట్రక్షన్స్ యిస్తుంది.

శ్రీ డి. వెంకటేశం.— ఈ అప్పులకంటే పీనల్ యింటరెస్టు మించిపోయింది. దానికి సరియైన సమాధానం రాలేదు

శ్రీ వి బి. రాజు·— ఇంటరెస్టుకు రెమిషన్ యివ్వడం లేదు. నేను పీనల్ యింటరెస్టు గురించి చెప్పడంలేదు, ఎరియర్స్ గురించి చెబుతున్నాను. అయితే, పూర్తిగా గనుక కట్టేస్తే సగం పీనల్ యింటరెస్టు వదిలిపెట్టడం జరుగుతుంది. దానికి సంబంధించి యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది

వంశధారా ప్రాజెక్టు శ్రీకాకుళంలో చాలాముఖ్యమైనది. చాలాకాలంగా representations చెయ్యడం జరుగుతుంది ప్రభుత్వం దాన్ని పూర్తిచెయ్యాలనే అనేక కార్యక్రమాలు చేపట్టి Buildings కట్టించడం జరిగింది కానీ దురదృష్టవశాత్తు inter-state తగాదాలు వచ్చి దానికి permission దొరకలేదు ఏమైనప్పటికీ నేరడి ఆనకట్ట Mediam irrigation క్రింద తీసుకోవాలని 2 కోట్ల scheme Central Government Water Commission కు పంపించారు వీలైనంత తొందరలో మంజూరు అవుతుంది అది రాగానే దాన్ని ప్రారంభించడం జరుగుతుంది దానికోసం 4 వ ప్రణాళికలో కొంత కేటాయించడంకూడా జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(Mr Speaker in the chair)

ఏలూరు reservoir నిమిత్తం plan లో ఏమీ provide చెయ్యకపోయినా అక్కడి రైతులు advance betterment levy యిస్తామని ముందుకువచ్చి వాగ్దానం చేశారు Plan లో వున్నా లేకపోయినా ఆ విధంగా వసూలుచేసి పూర్తిచెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని మనవిచేస్తున్నాను కృష్ణా canals చాలా ముఖ్యమైన విషయం వరదల సంగతి చాలామంది సభ్యులు చెప్పారు అది యథార్థమే. 8 ఏళ్ళ కోసం కాలువ design చెయ్యబడింది కానీ 12 ఏళ్ళలో సాధ్యం అవుతుందా అని

చెప్పారు అది పొరపాటు. 8, 9 ఏళ్ళ వరకు చెయ్యడం జరిగింది. ఇదివరకు capacity ఎంత వున్నప్పటికిగూడా ఆనకట్ట పరిస్థితులనుబట్టి ఎక్కువ యిబ్బందులు రాలేదు కాల్వలు పెంచినప్పటికీకూడా మనం సేద్యం చెయ్యడానికి వీలుండే పరిస్థితులు వున్నాయి నాగార్జునసాగర్ వచ్చినతరువాత ఆ యిబ్బంది లేదని, కాల్వలు పెంచాలనే ప్రయత్నం జరుగుతుంది Main canal లో lining చెయ్యాలని కొంతమంది సలహా యిచ్చారు silt ను remove చెయ్యాలని చెప్పారు. వాన్నిగురించి ప్రభుత్వం ఆలోచిస్తోంది Special staff ను వేసి సర్వే చేయించడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని మనవిచేస్తున్నాను.

Flood Control Drains problem చాలా ముఖ్యమైన విషయం. మిత్రా కమిటీవారు recommendations కూడా చేశారు వాటిని ప్రారంభం చెయ్యాలంటే ఈనాటి రేట్లప్రకారం దాదాపు 27 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఇప్పుడు రు 27 కోట్లు ఖర్చుపెట్టగలమా అంత సామర్థ్యం వుందా లేదా అని చూస్తున్నాం. దీన్ని 2 stages గా చెయ్యవచ్చు ఒక stage లో 15 కోట్ల 60 లక్షలు అవుతుంది Central Government కు పంపించి revise చేయించబడుతుంది. Revise చేసిన stage కి కూడా రు 10 కోట్లు 66 లక్షలవరకు అవుతుంది వచ్చిన చిక్కు ఏమిటంటే widening క్రిందివైపునుంచి రావలసిన కార్యక్రమం. ఈ drains ను తగ్గించాలంటే ఉప్పుటేరును వెడల్పుచేయడం లోతు చేయడం అవసరమని మనవిచేస్తున్నాను. మనుషులతో జరిగే వ్యవహారం కాదు డ్రెడ్జర్సు కావాలి. వాటికోసం కేంద్రప్రభుత్వం దగ్గరకుపోతే Forign Exchange కావాలి అన్నారు కేంద్రప్రభుత్వం అంగీకరించలేదు. మనదేశంలోనే ఎక్కడైనా దొరుకుతాయేమో చూడమని చెప్పారు. శ్రద్ధ తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను Flood control కి మన ప్రణాళికలో provision వుంది. 3 కోట్లు allot చేశాం డ్రెజర్సు తీసుకొని సాధ్యమైనంత తొందరలో పూర్తిచేస్తామని మనవిచేస్తున్నాను.

Tube wells ను గురించి చెప్పారు. దాదాపు 88 experimental wells ను త్రవ్వాలని మా Agriculture Department వారు ప్రయత్నం చేస్తున్నారు. అది successful ఐతే programe వేసుకొని ముఖ్యంగా agriculture lands కానియ్యండి లేక delta కానియ్యండి వీలైనంత ఎక్కువగా బావులను త్రవ్వే కార్యక్రమం సాగిస్తాం. ఇదివరకు కట్టిన పెద్దపెద్ద ప్రాజెక్టులవిషయంలో అనేకమందిమిత్రులు సలహాలుచెప్పారు. రాజోలుబండ గురించి చంద్రశేఖరరెడ్డిగారు చెప్పారు, field channels పూర్తికాలేదు అనుకున్నంత develop కాలేదు. కేటాయించిన డబ్బు చాలలేదు అని చెప్పారు. ప్రభుత్వం దృష్టిలో వున్నాయి. వాటిని పూర్తిచేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. 10 లక్షలు చాలకపోతే వీలైనప్పుడు మంజూరుచెయ్యడానికి ప్రయత్నిస్తామని చెపుతున్నాను. తుంగభద్ర లోలెవెల్‌కాలువ కానీయండి హైలెవెల్ కెనాల్ కానీయండి, మైసూరుకు సంబంధించిన విషయం ఆనకట్ట కానీయండి Headworks కానీయండి అన్ని మైసూరుకు సంబంధించిన విషయాలని మనవిచేస్తున్నాను విజయభాస్కరరెడ్డి గారు statement యిచ్చిన ప్రకారంగా అనేక యిబ్బందులు వస్తున్నాయి, అంతేకాకుండా canal capacities కూడా సరిగా లేవు. ఆరంభంలో కొన్ని యిబ్బందులు వస్తాయి.

వచ్చినవాటిని తొలగించుకొనడానికి ప్రయత్నం జరుగుతుందని మనవిచేస్తున్నాను. తరువాత గౌరవసభ్యులు శ్రీ నర్సారెడ్డిగారు ఎత్తుతూను Upper Pennar project కట్టాలని దాని ఎత్తు తగ్గిస్తున్నారని చెప్పారు ఒక call attention notice తీసుకు వస్తే అధ్యక్షా! తమరు సమాధానంలో చెప్పుతున్నాను కట్టడంమాత్రం మనం అనుకున్నట్లు కట్టడం జరిగింది Sea level నుంచి 1763 level దాకా మనం కట్టాం. అయితే అప్పుడు మద్రాసుగవర్నమెంటులో ఉండగా దానిని కట్టడం జరిగింది. ఆనాడు మద్రాసు, మైసూరు అనే తగాదాలు లేవు కాని యిప్పుడు 1760—63 మధ్య ఉండే extra submergence area మైసూరు చేతుల్లో వుంది అందువల్ల వాళ్ళు కొన్ని పేచీలు పెడుతున్నారు దానికి correspondence జరుగు తున్నది కాని project కట్టడంమాత్రం complete గా కట్టాం కాని 1763 level దాకా నీళ్ళు నిల్వచేయాలంటే ఈ compensation సమస్య వచ్చిసందువల్ల నీళ్లు నిల్వచేయలేకపోతున్నాం ఇప్పుడు 1760 level వరకు నీళ్ళు నిల్వచేస్తున్నాం మన engineers చెప్పేదానినిబట్టి ఈ level వున్నప్పటికీకూడా యిప్పుడు develop చేసినటువంటి ఆయకట్టుకు నష్టం లేకుండావుంటుందని మనవిచేస్తున్నాను ఏమైనప్పటికి మైసూరుప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. వీలైనంత తొందర లోనే పరిష్కారం అవుతుందని మనవిచేస్తున్నాను. General గా చాలామంది సభ్యులు అనేక సలహాలు యిచ్చారు returns విషయంలో, రాయలసీమకానీయండి, తెలంగాణాలో కానీయండి, లేక uplands కానీయండి, చాలా వెనుకబడ్డాయి. అక్కడ ఏమైనా చస్తే ఎక్కువ ఖర్చు అవుతుంది, మరి ఈ 15% కూడా చాలా ఎక్కువగా వుంది, యింకా తక్కువ వచ్చినప్పటికీ, ఏరు schemes ప్రారంభం చేయాలి, ఆనకట్టలు కట్టాలి, చెరువులుపోయాలి అని చాలా మంది సభ్యులు చెప్పారు ఎక్కడైతే అత్యవసరం అవుతుందో, తప్పనిసరి అవుతుందో అక్కడ చేస్తూనే వున్నామని మనవిచేస్తున్నాను. కాని ముఖ్యంగా గౌరవసభ్యులు గుర్తించవలసింది ఏమంటే, normal గా return 3 per cent వస్తేనేగాని యే scheme అయిన మనకు remunerative కాదు 15% areas లో ఎక్కువగా కరువు వచ్చే ప్రాంతాలలో వుండేది. కొన్ని areas కు మాత్రమే limited గా వుండేది. అట్లాంటి దానిని మన ప్రభుత్వమే సడలించి. upland areas కు వున్నటువంటి 3 per cent restrict చేయకుండా 15% వస్తే చాలు అని చెప్పి యిదివరకు మనం చర్య తీసు కోవడం జరిగింది. కాని ముఖ్యమైనదేమంటే return కావాలంటే. యిదివరకు maintenance ఎకరానికి $1\frac{1}{2}$ రూపాయి మాత్రం పడేది మన minor irrigation లో అది చాలదంలేదని చాలామంది గౌరవసభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. అందువల్ల maintenance కు రూ. $1\frac{1}{2}$ నుండి రూ 3 దాకా పెంచడం జరిగింది. Delta లో 4 వరకు పెంచడం జరిగింది. ఈ విధంగా maintenance ఖర్చులు పెరుగుతూనే వున్నాయి. మరి యిక్కడ ఈ return తగ్గిస్తే అసలు maintenance ఖర్చులకుకూడా సరిపోవేమో. అందువల్ల యింకా తగ్గించడం సాధ్యంకాదు. ప్రత్యేకంగా ఎక్కడైనా యే అవకాశం లేకుండా, అది ఒక్కటే గత్యంతరం అయితే అప్పుడు ప్రత్యేక పరిస్థితుల్లో తగ్గించడం సాధ్యం అవుతుందని మనవిచేస్తున్నాను. Investigation విషయంలో కొంతమంది సభ్యులు

మనవి చేసారు. ఇదివరకు మనం చాలా ఉద్ధృతంగా సాగించాం. అనేక schemes తీసుకున్నాం. దాదాపు 100 వేల పైచిలుకు spill over schemes ఉన్నాయి. మనం sanction చేసిన 700 పైచిలుకు schemes దాదాపు 5 కోట్ల రూపాయల ఖరీదుగల schemes ఉన్నాయి. వీటన్నింటిని పూర్తి చేయాలంటే ఈ సంవత్సరం వచ్చే సంవత్సరం sanction చేసిన schemes సరిపోతాయి. అందువల్ల investigation పూర్తిగా తీసివేయలేదు. ఈ Department క్రింద కొంతమందిని తగ్గించడం జరిగిందని మనవి చేస్తున్నాను. అయితే ఇదివరకు statement లో చెప్పినట్లుగా master plan తయారుచేయడం జరుగుతున్నది. ఇదివరకు ఎవరయినా ఒక దరఖాస్తు పెడితే ఒక చెరువుగా, ఇంకొకటో. ప్రాజెక్టో పెట్టడం జరిగేది. అట్లా కాకుండా మొత్తం మన resources ను దృష్టిలో పెట్టుకుని economical గా, wastage లేకుండా, మొత్తం river basins survey చేసి, ఎక్కడ ఏ project కడితే ఎట్లా వుంటుంది అని ఒక master plan తయారుచేస్తున్నాం. దాదాపు సగం staff దానికోసం investigation లో పనిచేస్తున్నారు. అంతేకాకుండా మిగతా సగం staff, అవసరం అయినచోట క్రొత్త schemes ను survey చేయడానికి వుందని నేను మనవిచేస్తున్నాను. కొంతమంది గౌరవసభ్యులు విమర్శలు చేశారు. విమర్శలు చేయడం మంచిదే, నేను బాధపడటంలేదు. శ్రీ పాపిరెడ్డిగారు గుంటూరు channel విషయంలో lowest tender ఎస్తే యివ్వడంలేదని చెప్పారు. బహుశః వారికి వచ్చిన information తప్పని మనవిచేస్తున్నాను. కృష్ణారావుగారనే contractor వున్నాడు. ఆయన అసలు tender పెట్టలేదు. Within the time ఆయన tender కొనలేదు. Tenders యింకా మంజూరు కాలేదు. ఆ వేళలో ఆయన నా దగ్గరకు వచ్చారు. నేను tenders time పొడిగిస్తారనుకున్నాను. కాని ఆ విధంగా పొడిగింపబడలేదు, tender time అయిపోయింది. నాకు ఫలానా work యిస్తే—ఎవరో రూ. 2 లక్షలకు tender పెట్టారు—నేను యింకా తక్కువకు చేస్తానని చెప్పారు. మీరు అక్కడ పెట్టినా పెట్టకపోయినా మీరు తక్కువకు చేస్తామంటే నాకు అభ్యంతరం లేదు అన్నాను. ఆయన అట్లా చెప్పిన తరువాత కొంతమంది అన్నారు ఈయన యిట్లాగే అంటాడు—మనం వున్న tenders ను తీసివేస్తే, మరల tenders పిలిస్తే, వచ్చిన tender కన్నా ఎక్కువ పెడతారో ఏమో అని కూడా కొంతమంది అనడం జరిగింది. అప్పుడు నేను మీరు ఒక 25 వేల రూపాయలు deposit చేయండి, పిలిచిన tender ను postpone చేసి మరల కొత్త tenders పిలుస్తామని చెప్పాను, ఆయన deposit చేశారు. చేసిన తరువాత, ఎవరైతే tenders పెట్టారో, వాటిని అంగీకరించవద్దని fresh tenders పిలవమని order చేశాను. అందువల్ల ఆ fresh tenders పిలిచేముందు అక్కడ జరిగిన వ్యవహారం ఏమిటో అని పిలిపించానుతప్ప. అందులో ఏమి వున్నదో నాకు అర్థం కాలేదు. పాపం వారికి చెప్పినవారు సరియైన information యిచ్చి వుండరు. మేము కృష్ణారావుగారు చెప్పిన దానిని బట్టి, out of the way పోయి—అసలు ఎవరైతే lowest tender వేసారో వారికి యివ్వాలి—అట్లా యివ్వకుండా tenders పిలవడంలో లోపం ఉన్నదని మేము అనుకుని, ఆయన యిచ్చిన దరఖాస్తును ఆధారం చేసుకుని, వచ్చినటువంటి tenders ను ఆపుచేశాము. అది investigation జరుగుతున్నది. మరల tenders

పిలుస్తాం, పిలిచిన తరువాత lowest tender వారికి యిస్తాం. తరువాత ఒక estimate ను మధిర తాలూకాలో 2 లక్షలు చేశామన్నారు అది పొరపాటని మనవి చేస్తున్నాను కాని జరిగిందేమంటే, ఆ ఊరిలో labour ఎక్కువ అక్కడ fire accident జరిగి, అందరి యిండ్లు, ధాన్యం పూర్తిగా కాలిపోయాయి నేను వెడితే మాకు కూలి చూపించమన్నారు నేను నా వెంట వున్న engineers ను అడిగాను—వారు చెప్పిందేమంటే, యిక్కడ ఒక scheme వున్నది. అది చాలా కాలంగా pending లో వున్నది దాదాపు sanctioning stage లో వుంది, కాకపోతే land compensation ఎంతఉంటుందో మనం Revenue Department కు వ్రాశాం ఆ stage లో వున్నదని అంటే, tenders పిలిచి పనిచేయమని చెప్పాను. Tenders పిలిచారు ఒక Contractor వచ్చాడు వాళ్ళకు పనికివచ్చేవరకు 10 వేలు, 20 వేలు ఖర్చుపెట్టమని చెప్పారు ఆ విధంగా పనిచేశారు, అంతే తప్ప అది ఏదో డబ్బును పెంచి చేసింది మాత్రం కాదని మనవిచేస్తున్నాను. తరువాత గౌరవ సభ్యులు నిరంజనరావుగారనుకుంటాను, ఈ statement సక్రమంగా లేదు, ఏదో spill over work ఒకచోట ఒకటి వున్నదని, యింకోచోట 6 వున్నాయని అన్నారు. The spill-over scheme which comes in the fifth plan is Pochampad Project అంటే గత plan నుంచి ఈ plan కు spill over అయివచ్చింది 3rd plan లో start చేయబడి, 4th plan లోకి వచ్చి, 5th plan లోకి పోయేది, ఒక్క పోచంపాడు ప్రాజెక్టు మాత్రమే కాని 4th లో start అయ్యేవి కొన్ని వున్నాయి. వాటిగురించి వేరే paragraph లో చెప్పడం జరిగింది The remaining 6 new schemes will not be spill-over schemes 4th plan లో start చేయబడి. 5th plan లోకి పోయేవి 6 వున్నాయి 3rd plan లో start చేసినవి అన్నీ complete అవుతాయి. ఒక్క పోచంపాడు తప్ప అది 4th plan దాటి 5th plan లోకి పోతుందని దీని అర్థంతప్ప మరొకటికాదు. ఈ statement లో తప్పు ఏమీలేదు కొంతమంది సభ్యులు నేను యిది చదవలేదు, చూడలేదు అని చెప్పారు. అది సరిగాదని మనవిచేస్తున్నాను. ఒక గౌరవసభ్యుడు ఈ చంద్రశేఖర రెడ్డిగారనుకుంటాను. పక్షపాతం చూపించి, ఖమ్మానికి డబ్బు ఎక్కువ allot చేసానని అన్నారు అది నేను allot చేసింది కాదు Allot చేసేపుడు ఈ జిల్లాకు యింత పెట్టమని నేను అడగలేదు. అయితే general గా instructions యిచ్చాం యే scheme అయితే తక్కువ డబ్బుతో తొందరగా పూర్తి అవుతుందో, వాటికి ఎక్కువ డబ్బు allot చేయమని order చేసారు. అది ఈరోజున వేసిన order కాదు ముఖ్యమంత్రిగారు వారి చేతిక్రింద వున్నపుడు చేసిన వ్యవహారం, కొత్త schemes ను take up చేయవద్దు, వున్న schemes లో తక్కువ డబ్బుతో ఈ సంవత్సరం తీసుకురావడానికి యేవి సాధ్యం అవుతాయో వాటిని తీసుకోవలసిందని చెప్పారు. మరి new schemes list వున్నాయి New schemes అని, restoration schemes అని రెండురకాలుగా వున్నాయి. అంటే యిదివరకు ఏమీ లేకపోతే కొత్తగా చేసేవాటిని new schemes అంటారు. యిదివరకు చెరువు తెగిపోతేనో, లేక under storage గా వుండేవాటిని బాగుచేయడానికి ఉద్దేశించినవాటిని

ఇందులో కొత్తగా యీ సంవత్సరం ప్రారంభించే స్కీమ్సు లేవు. ఇంతకు పూర్వం ప్రారంభించిన వాటిని గురించి యిందులో వ్రాయడం జరిగింది. ఆ విధంగా చూసినప్పటికీ చంద్రశేఖరరెడ్డిగారు చెప్పింది న్యాయంగా లేదు. ఇదివరకు చేసిన దానికి నేను బాధ్యుడను కాను. ఏ జిల్లాలో యెన్ని స్కీమ్సు శాంక్షన్ అయినాయి, వాటికి ఖర్చు యెంత, ఇంతవరకు యెంత ఖర్చు చేశారు, ఖర్చు చేయవలసిన దెంత, ఎంత ఖర్చు చేస్తే త్వరగా ఆయకట్టు అభివృద్ధిలోకి వస్తుందనే విషయం యింజనీర్లు పంపించారు. కాబట్టి నాకు బాధ్యత లేదు. ఖమ్మంమెట్ జిల్లాలో వున్నటువంటి స్కీమ్సు పూర్తి చేయుటకు కావాలన్న దానిలో 1/4 వంతు శాంక్షన్ చేయడం జరిగింది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— ఎంజినీర్లు చేసినపుడు, దానిపై బాధ్యత మంత్రిగారికి లేదా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— నాకు సంబంధం లేదు, బాధ్యత లేదనడం లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సంబంధంవున్నా, బాధ్యతవున్నా — దీంట్లో తప్పేమీ జరగలేదు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఆ విధంగా చేసినపుడు ఖమ్మంలో వున్నవాటిని పూర్తి చేయుటకుగాను కావలసిన మొత్తంలో నాలుగవ వంతు, మహబూబ్‌నగర్ జిల్లాలో వున్నవాటిని పూర్తి చేయుటకు కావలసిన దానిలో మూడవ వంతు మొత్తమును కేటాయించడం జరిగింది. ఆ విధంగా చేస్తున్నప్పటికీ, వారు చేసిన రిమార్కు న్యాయంగా లేదని మనవిచేస్తున్నాను.

ఒక గౌరవసభ్యుడు :— మహబూబ్‌నగర్ జిల్లాలో యీ రకంగా వున్నటువంటి ప్రాజెక్టులన్నింటినీ యీ బడ్జెట్‌లో చేర్చాలని మనవిచేస్తున్నాను. అక్కడ పని యెక్కువ వుంటే డబ్బు యెక్కువ యివ్వవలసి వుంటుంది. కాదని చెప్పడం లేదు. ప్రోగ్రెస్‌లో వున్నటువంటి చెరువులకు సంబంధించిన బిల్లులు యివ్వడానికి ప్రభుత్వం డబ్బు లేక అలాగనే వున్నటువంటి వాటిని యీనాడు బడ్జెట్‌లో చెప్పలేదని నేను మీ దృష్టికి తీసుకుని వచ్చాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— అధ్యక్షా, లక్ష రూపాయలకు మించి ఖర్చు చేసే స్కీమ్సు గురించి బడ్జెట్‌లో చేర్చడం జరిగింది. 20, 30 వేల రూపాయల స్కీమ్సు చాలా వున్నాయి. వాటికి కొంత లంప్‌సమ్ ఎమౌంటు వుంది. వాటికి ప్రత్యేకంగా ఎలాట్‌మెంటు జరుగుతుంది. మైనర్ ఇరిగేషన్ అనేక ఏజెన్సీలక్రింద వుండడం, దానివల్ల అనేక చిక్కులు వస్తాయని కూడా అనేకమంది గౌరవసభ్యులు చెప్పారు. స్థానికంగా వుండే పంచాయతీలకు, సమితులకు వొప్పగించితే మంచిదనే అనుకొన్నాము. తెలంగాణాలో 100 ఎకరాలకు లోపుగా వున్నవాటినీ, ఆంధ్రలో 300 ఎకరాలకు లోపుగా వున్నవాటిని స్థానిక సమితులకు, పంచాయతీలకు వొప్పగించితే మంచిదని మనవిచేస్తున్నాను. ప్రతి స్కీము గురించిన వివరాలు చెప్పవలసిన అవసరం లేదనుకొంటాను. తమ తమ నియోజకవర్గాలలోని స్కీమ్సును త్వరగా

పూర్తి చేయాలనీ, కేటాయించిన డబ్బును సద్వినియోగం చేయాలనీ, సభ్యులందరూ మనవిచేశారు. ఆ విధంగా చేస్తానని మనవిచేస్తున్నాను. దానికి సభ్యుల సహకారం యివ్వాలని కోరుతున్నాను. సభ్యులందరు యిచ్చినటువంటి సూచనలు, చిన్న చిన్న స్కీమ్సు విషయం నోట్ చేయడం జరిగింది. వ్యక్తిగతంగా కలుసుకొన్నపుడుగాని, ప్రత్యేకంగాగాని కలుసుకొని నా దృష్టికి తీసుకొని వస్తే, ఒక్కొక్క స్కీము గురించిన వివరాలను పరిశీలించి, అక్కడున్నటువంటి ఉద్యోగస్థులతో కూడా మాట్లాడి అన్ని విధాలా వాటిని పూర్తి చేస్తానని మనవిచేస్తూ, మరొకసారి సభ్యులు చేసిన సూచనలకు కృతజ్ఞత తెల్పుతూ ఈ డిమాండును అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. శివయ్య :— అధ్యక్షా, ఇది చర్చ అనుకొంటున్నారేమో మంత్రిగారు- ఇది చర్చ మాత్రంకాదు; మా మొర. అక్కడున్నటువంటి ప్రజల కష్టాలను మీకు విన్నవించడంకాని వేరేగా కనపడటంలేదు. మంత్రిగారు మాస్టర్ ప్లాన్ అంటున్నారు. ఊహా ప్రపంచం మాత్రం వద్దని చెబుతున్నాను. వున్నటువంటి ప్రజానీకను పూర్తి చేయుటకు, వున్నటువంటి డబ్బును యే విధంగా ఉపయోగించాలనే విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

ఒక గౌరవసభ్యుడు :— మంత్రిగారిచ్చిన సమాధానం గురించి ఒక చిన్న వివరణ అడుగుతున్నాను. వరద నివారణ పథకాలను అమలుపరచే సందర్భంలో క్రిష్ణా జిల్లాలో ఉప్పుటేరును ప్రారంభించాలనే అభిప్రాయం వ్యక్తమైనది. వరద నివారణ కోసం క్రిందనుండి పని ప్రారంభించే కంటే, ఎగువనున్నటువంటి బుడమేరు లాంటి కొన్ని ప్రాజెక్టులు ఇదివరకే చేపట్టబడినాయి. అక్కడ వరద నివారణచేసి, మిగిలిన నీరు క్రిందికి వస్తే ఉప్పుటేరు ముంపు కూడా తగ్గడానికి సావకాశముంటుంది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలో వున్నటువంటి ఎర్రకాల్వ, తమ్మిలేరు కాల్వల విషయంలో కూడా మిత్రా కమిటీవారు ఎగువన రిజర్వాయరు కట్టినందువలన కొంత వరదముంపు తగ్గే సూచనలు కూడా చేసి వున్నారు. ఎగువనుండి ప్రారంభించినందువలన యెక్కువ భూమి సాగవడమే కాకుండా, వరదలు కూడా తగ్గడానికి సావకాశముంటుంది. ఆ విషయం వారి వివరణలో లేనందువలన ఆ విషయం మనవిచేయాలని కోరుతున్నాను.

శ్రీ టి పాపారావు :— అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ప్రతి సంవత్సరం కొంత మొత్తమును కేటాయిస్తూ వుండేవారు. ఈ సంవత్సరం అది కూడా లేకుండా చేశారు. అక్కడున్నటువంటి రైతులు కంట్రిబ్యూషన్సు యిచ్చుటకు కూడా సిద్ధంగా వున్నారు. ప్రభుత్వం కొంత అప్పు రూపేణా గనుక యిచ్చినట్లయిన దానిని తిరిగి వాయిదాలపై చెల్లించుకొనుటకు సిద్ధమవుతారని మనవిచేస్తున్నాను. ఆ విధంగానైనప్పటికీ యీ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయత్నం చేస్తారని మనవి చేస్తున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— వరంగల్ జిల్లాలోని సానివాగు ప్రాజెక్టు పూర్తయినది. దానికింద యింతవరకు కాంపెన్సేషన్ యివ్వడం జరగలేదు. దానిని గురించి కూడా ఆలోచిస్తారా ?

ఒక గౌరవసభ్యుడు — కృష్ణానది నీటికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం లీగల్ నోటీసు యిచ్చినట్లుగా మనకు తెలిసినది. దానిపై సమాధానం యిచ్చినపుడు దానిపై స్టేట్‌మెంటు యివ్వవచ్చని తెలియజేశారు. ఆ రోజు ముఖ్యమంత్రిగారు కూడా లేరు. ఆ ప్రశ్నాపని ఈ రోజు చేయలేదు? సుకి దాని విషయంలో ఫోగట్టా యేమైనా వచ్చిందా? వస్తే మన ప్రభుత్వంయొక్క స్టాండ్, అభిప్రాయం చెప్పగలరా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి — ఇంటర్ సేట్ విషయాలు ముఖ్యమంత్రిగారు చెప్పగలరు. వరదలకు సంబంధించి గౌరవసభ్యులు అనేక సలహాలు చెప్పారు. దీని నిమిత్తం ప్రభుత్వం కేటాయింపు చేసిన డబ్బు, అక్కడి దే విధంగా ఉపయోగపడుతుందో ఆ విధంగా ఆలోచిస్తారు. కాని క్రిందినుండి మొదలు పెట్టమని చెప్పినప్పుడు దానికి డ్రెడ్జర్సు కావాలని మనవి చేశాను. మరొకటి కాదు. వంశధార ప్రాజెక్టు గురించి పాపారావుగారు చెప్పారు. ప్లానింగు కమీషన్‌నుండి గి క్లియరెన్సు పి సి నుండి యింకా మంజూరు కాలేదు. అయినప్పటికీ నాలుగవ ప్రణాళికలో మనం ఒక 20 లక్షల రూపాయలను ప్రొవైడ్ చేయడం జరిగింది. ఇప్పుడు ... చెప్పినపుడు దానికి ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఎన్వెస్టిమెంటు లెవి, యేలేశ్వరం రిజర్వాయర్‌లాగా యివ్వడం గురించి ఆలోచిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానిని గురించి కూడా ఆందోళనపడవలసిన అవసరంలేదు. బి. యస్. మూర్తిగారు సానివాగు ప్రాజెక్టు గురించి చెప్పారు. ఆ ప్రాజెక్టుతో ల్యాండ్ కాంపెన్‌జేషన్‌కు ప్రొవైడ్ చేశారనుకొంటాను. లేనిచో, దాని విషయం ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

ఒక గౌరవసభ్యుడు — కామ ప్రాంతమైన చిత్తూరు జిల్లాలోని పడమటి తాలూకాలలో యిన్‌వెస్టిగేటు చేయబడినటువంటి మైనర్ యిర్రిగేషన్ స్కీములు

అన్నీకూడా రెమ్యూనరేటివ్ కాదనిచెప్పి, దేనినీకూడా తీసుకోవడం లేదు. దానినిగురించికూడా మంత్రిగారికి అనేకసార్లు విజ్ఞప్తులు చేశాము. ఆ విషయం గురించి మంత్రిగారు చెప్పలేదు, కనుక ఆ విషయంగురించి చెప్పగలరా?

Mr Speaker —May I suggest one thing to the Members? Hereafter, instead of the Minister giving an exhaustive reply, as soon as the discussion is over, I will ask the members to put questions and ask the the Minister to answer them. That will solve the whole difficulty, I suppose, because even after the Minister giving an exhaustive reply for one hour if the members' doubts are not cleared and if the same thing happens on every Demand, the best thing will be not to ask the Minister to give a reply, but to ask the members to put questions and ask the Minister to reply to them I think that will solve the whole difficulty, is it not so? I think we will adopt that method hereafter.

Sri C. V K. Rao .—That cannot be the proper thing.

Mr Speaker —I have been telling the House that the practice and the conventions followed in the various Legislatures in this country are that after the Minister gives his reply the Minister is expected to reply only to the points which he considers important as it is not possible for him to answer all the points raised during the course of the discussion, if the members are not satisfied with the reply by him, the only remedy available to the members to vote down the Demand , that is all Now, if they simply ask the Minister to answer all the questions, the best thing is to ask him not to reply to the questions Please choose one of the two methods

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, నాగార్జునసాగర్ water దాని సందర్భం ఇప్పుడే మనము అనుకొన్నాము 26వ తారీఖున సాయంత్రం 4 గంటలకు కూర్చొని 2 గంటలుగాని, కొంచెము ఎక్కువగాని కూర్చొని చర్చ చేసిన తరువాత 27 వ తారీఖున దానికి సమగ్రమైన సమాధానము చెప్పుతాను.

Mr Speaker —Mr Vavilala Gopalakrishnayya is giving notice under Rule 70 that this is a matter of urgent public importance and then asking the House to discuss it for two hours I will admit that and it will be taken up on the 26th evening from 4 to 6 or 6 30 P M according to the convenience of the members

Sri C V K Rao ,—Yesterday, the hon Chief Minister stated that he would enlighten us regarding the date when the Pay Commission report would be ready

Mr Speaker —The hon Member has not chosen a very opportune moment to raise it

Sri C. V K Rao —I am raising it now because he is present in the House He was not present earlier

Mr Speaker —Now, we are considering the Irrigation Demand Members are getting up and putting questions or asking clarifications. Now, he is asking what has become of the Pay commission Report

Sri C V K Rao —The whole question is this because the Chief Minister is present now, I am raising it

Mr Speaker —He must ask at the appropriate time Now comming to the other point, I would appeal to the members to avoid this practice hereafter That is all, beyond that I have nothing to say.

Sri T Chandra Sekhara Reddy — Only one information, Sir, ఇప్పుడు మంత్రిగారు సెలవిచ్చారు, ఈ రాజోలుబండ స్కీము విషయంలో, రోడ్లు విషయంలో ఏదో ఆలోచన చేస్తామని, కాని ఒకచిన్న విషయం ఏమిటంటె, లోగడ ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారంగా అక్కడ ఉండేటటువంటి Executive Engineer గారు Project Development, Road works లో దాదాపు మూడు లక్షల రూపాయలు పని పూర్తి చేయించారు. కాని ఇదివరకు డబ్బులేక contractors ప్రతి

రోజూ ఇంజనీరుగారి చుట్టూ తిరుగుతున్నారు. దానికి మాత్రం కనీసం వెంటనే ఏదైనా payment చేయించే దానికి ప్రయత్నం చేస్తారేమో, దాన్ని గురించి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్ సిద్దారెడ్డి — ఈ projects లో రోడ్సు, ఆయకట్టు development వారు చేస్తున్నారండి దానికి ప్రత్యేకంగా Commissioner వారు ఉన్నారు దానిని వారి దృష్టికి తీసుకొని వస్తాను ముఖ్యంగా Agricultural Demand లో ఆ సమస్య వస్తుందని అనుకొంటాను. ఒకటి చెప్పడం మరచిపోయాను. C V K రావు చెప్తూ ఏదో Public Accounts Committee Report ఒకటి చూపించారు దానికి, irrigation కు, ఏమీ సంబంధంలేదు. ఎవరో buildings కట్టుకొంటూ Nagarjunasagar Dam నుంచి iron and steel కొన్నారు, అధ్యక్షా కొంటే, వాళ్ళమీద విమర్శవస్తే అది తీసుకొనిపోయి irrigation కు అంటగట్టారు. అదేమో నాకు అర్థం కావడంలేదు తరువాత నేను చూశాను అసలు ఈ schemes పూర్తి చేస్తున్నారా లేదా అంటె నిన్న చెప్పాను. కాని irrigation అనేది సంవత్సరం సంవత్సరానికి ఉంటుంది. Minor irrigation అనేది two seasons ఉంటుంది, medium irrigation 3 seasons, 4 seasons కు పోతుంది. Major irrigation లోనే పోతుంది అందువల్ల ఇవి ఒక plan లో పూర్తి కాలేదని వారు ఏదో చెప్పారు దానికి దీనికి సంబంధంలేదని మనవిచేస్తున్నాను.

Mr Speaker — I am now putting the cut motions to vote. The question is ·

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

Inasmuch as the Government inspite of having good water supply is not allowing the ryots to utilise it on the pretext of rules, but allowing it to go waste

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

కావలి తాలూకా కామిదతవాగు స్కీము పని ఆగిపోయినందున యీ సంవత్సరం సాగుకు నీరు సరఫరాచేయలేనిస్థితిలో వున్నందున ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

కృష్ణాజిల్లాలో పూలరాజు డ్రైనువల్ల అపార నష్టము పొందుచున్న మండవల్లి సమితి గ్రామముల వారికి సహాయపడుటకుగాను సదరు కాలువను పూర్తిగా త్రవ్వించనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs. 100

కృష్ణాజిల్లాలో నీటిపారుదల సౌకర్యములు మురుగునీరు కల్పించుటలో శ్రద్ధ వహించక అదనముగా పంపించుటకు రైతులకు నిరుత్సాహము కల్పించుచున్నందులకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

బందరు, కైకలూరు తాలూకాలోను మురుగు వనరు అభివృద్ధిపరచనందువలన ప్రతి సంవత్సరము వేలాది ఎకరముల వరిపంట మునిగిపోయి లక్షలాది రూపాయలు నష్టము కలుగుచున్నప్పటికి ప్రభుత్వము శ్రద్ధ తీసికొననందుకుగాను ప్రభుత్వమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

Failure of the Government to supply water to crops at the time of necessity

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

To criticise the Government on the step-motherly attitude towards the Vamsadharba project in Srikakulam district

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

Failure of the Government to take up the Nagirikatakam channel extension scheme in Narasannapet tlauk, Srikakulam district.

The cut motions were negatived

Mr. Speaker :—The Question is

To reduce the allotment o Rs 12,89,25,400 for Irrigation by Rs 100

Failure to release water to the seed beds under Krishna delta for the Guntur district, till last week of June

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

As the Public Works Department failed to offer repairs to the Drains in Guntur district as a consequence of which crops were submerged and great loss incurred.

To reduce the allatment of Rs. 12,89,25,400- for Irrigation by Rs. 100

for failure to construct Vemsadhara Project in Srikakulam district

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs. 100

to criticise the Government for not finalising the Krishna Godavari Water Dispute according to 1951 agreement.

The cut motions were negatived

Mr Speaker —The question is,

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

గోదావరి బ్యారేజి ప్రారంభించనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

The cut motion was declared negatived

Sri Vavilala Gopala Krishnayya demanded division and the House divided

Ayes 42 Noes . 102

The cut motion was negatived

Mr Speaker :—The question es,

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

to criticise the Government in delaying the Nagarjunasagar.

The cut motion was declared negatived.

Sri Vavilala Gopala Krishnayya demanded division and the House divided.

Ayes : 43 Noes. 103.

The cut motion was negatived.

Mr. Speaker —The question is :

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

To cricise the Government for stopping the Guntur Channel work in Guntur district.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

To criticise the Government for not taking up No 1 Tallavagu drainage scheme under Uppapuram Channel in Guntur District.

The cut motions were negatived

Mr Speaker —The question is:

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs. 100

మైనరు ఇరిగేషన్ పథకములు తగినంతగా చేయనందున నిరసన తెలియజేయుట గురించి.

To reduce the allotment of Rs.12,89,25,400 for Irrigation by Rs. 100

For not providing more funds under Demand XXX for new irrigation schemes in the State

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of buchireddy kandriga reservoir in Puttur taluk Chittoor District in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Nettikuppam tank scheme in Puttur taluk, Chittoor District in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by 100 Rs.

For not including the works of Koonepalli Anicut scheme in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Pullutla tank scheme in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Yagappareddy Kandriga New Tank Scheme in Puttur taluk, Chittoor district, in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Patagunta Muthyalanaidu tank scheme in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Marsicheru tank scheme in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

For not including the works of Gundupalli tank scheme in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Srirangarajapuram Anicut scheme in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Ammapalli reservoir in Puttur taluk Chittoor district in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Kotha Neunoor Anicut scheme in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of Eswarapuram tank scheme in Puttur taluk Chittoor district in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

For not including the investigation of the proposed Nandimangalam tank scheme in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not settling the dispute between the ryots of Subommarajupuram and Taduku area regarding Gulluru tank in Puttur taluk, Chittoor Dist

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs 100

For not taking up the works of Rayalacheruvu tank sluice (leakage) in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

For not including the works of Damodaramaharajapuram tank breaches in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation for Rs. 100

For not including the investigation of the proposed tank at Surandranagaram village in Puttur taluk, Chittoor district in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

For not taking up the investigation and finalisation of the proposed satravadi anicut on Kusastaleriveri in Puttur taluk, Chittoor Dist and including in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

For not including the works of extending the ayacut of Araniar project to sivagiri, Vengalattur, Ramapuram, Chenchuraju kandiga, Govardanagiri revenue villages in Satyavedu taluk, Chittoor district, in the budget estimates for 1967-68

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs. 100

For not including the works of Sivagiritank breach in Satyavedu taluk, Chittoor district in the budget estimates for 1967-68.

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs. 100

For not taking up the works of supply channels (to feed and to supply to the lands) of Sivagiri New Tank in Satyavedu taluk, Chittoor district in the budget estimates for 1967-68

The cut motions were negatived.

Mr. Speaker .—The question is

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

That all the minor irrigation projects be completed early.

The cut motion was negatived

Mr Speaker:- The question is.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

Government failed to provide adequate funds to Panchayat Samithies of Tarlupad and Tallur in Nellore district to close the breaches of the breached tanks of Ramapuram, Vaddipad, Kocharlakota etc., villages. Secondly Government failed to sanction a new tank at Nagambhatlcpalem of Darsi taluk, Nellore district, where then is no tank.

The cut motion was negatived.

Mr. Speaker :— The Question is.

To reduce the allotment of Rs 12,89,25,400 for Irrigation by Rs. 100

To criticise the Government for its failure to provide funds for construction of Vamsadara project in Srikakulam district

The cut motion was negatived.

Mr. Speaker – The question is:

To reduce the allotment of Rs. 12, 89,25,400 for Irrigation by Rs. 100

కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకాలో గాజులదిన్నె ప్రాజెక్టు, హంద్రినది పొడవున లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 12,89,25,400 for Irrigation by Rs 100

To criticise the Government in not taking up cement lining for cumbum tank channels,

(b) net cement lining Markapur town supply channel,

(c) not executing Salakalavedy Tank, and for not giving preference to the works which were sanctioned long back.

The cut motions were negatived

Mr. Speaker —The question is

"That the Government be granted a sum not exceeding Rs 12,89,25,400 under Demand No XXX - Irrigation "

The motion was adopted

Mr Speaker —I now request the Minister for Agriculture to move his Demands

Demand No. XX - Agriculture - Rs 5,80,60,000

Demand No XXII - Animal Husbandry - Rs. 3,59,71,300

Deman No XXI - Fisheries - Rs. 86,06,000

Demand No XXXVIII - Forest Department - Rs. 2,45,22,200

Sri P Thimma Reddy .—Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs 5,80,60,000 under Demand No XX - Agriculture ".

"That the Government be granted a sum not exceeding Rs. 3.59,71,300 under Demand No. XXII - Animal Husbandry."

(Sri P Thimma Reddy) — Sir, on behalf of the Minister for Panchayat Raj :—I also beg to move .

"That the Government be granted a sum not exceeding Rs 86,06,000 under Demand No XXI - Fisheries "

The Minister for Municipal Administration and Forests (Sri N. Chenchurama Naidu) —Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs 2,45,22,200 under Demand No. XXXVIII - Forest Department."

Mr. Speaker :—Motions moved

Notes on Demands Nos. XX, XXII, XXI and XXXVIII are printed as Appendices.

DEMAND No XX – AGRICULTURE Rs 5,80,60,000

Sri A Madhavarao
Sri V. Ramarao
Sri C Jangareddy
} Sir, I beg to move

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

In as such as the Government failed to collect the loans from rich and well to do persons, to whom it was advanced, as laid down under the conditions

To reduce the allotment of Rs 5,80 60,000 for Agriculture by Rs. 100

Since the Government is not able to supply fertilizers even according to the minimum needs of a Ryot

To reduce the allotment of Rs 5 80,60,000 for Agriculture by Rs. 100

Since the Government is not able to supply tractors for the farmers for hire at cheap rates and also because the common farmer is not able to get at it without exerting influence

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs 100.

Since the Government failed to take any steps for introducing crops insurance, though the crop in Nellore District is failing often

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs. 100.

Since Ryots are troubled by the Government by calling upon them to maintain the registers under the Minimum Wages Act, which ordinary Ryot is not able to do because he is illiterate.

Mr. Speaker .—Cut motions moved.

Sri Kaza Ramanatham
Sri B Niranjana Rao
} Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs. 100.

రైతులకు సకాలములో ఎరువులు, క్రిమి సంహారక మందులు సరఫరా చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

రైతులకు మేలురకమైన విత్తనములు సకాలములో సరఫరా చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs. 5,80,60,000/— for Agriculture by Rs· 100

ఎరువులు, విత్తనములు నిలవచేయుటకు సరియైన ఆధునిక పద్ధతులలో గోడౌన్సు నిర్మించనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

Mr Speaker —Cut motions moved

Sri K Krishnamurthy
Sri N Ramulu
Sri S Jagannadham } Sir, I beg to move

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs. 100

Failure of the Government to provide improved seeds to the ryots, and also non-supply of fertilizers in time

Mr Speaker —Cut motion moved

Sri Y Venkatrao —Sir, I beg to move.

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs 100

for failure to distribute chemical fertilizere to the Ryots in time, faulty distribution

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

for not raising the restrictions on plying of Tractors by owners,

for not allowing the owners of tractors to use it for any purpose of their own

Mr. Speaker — Cut motions moved

Sri Ch Rajeswara Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs 100

for enhancing the prices of Fertilizers and for the repeated failure of the Government in supplying the fertilizers to the ryots in time

Mr Speaker —Cut motion moved

Sri C V. K Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs. 100 to demand the Government that corruption and blackmarketting in the distribution of fertilizers be put an end to and to demand an agricultural College be set up near Kakinada.

Mr Speaker —Cut motion moved.

Sri P Seshavataram —Sir, I beg to move

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs. 100

రైతులకు సకాలములో విత నములు, ఎరువులు, క్రిమి సంహారక మందులు సప్లయిచేయక పంటలు పూర్తిగా దెబ్బ తినుచున్నవి

Mr. Speaker —Cut motion moved

Sri R Satyanarayana Raju }
Sri U Malsoor } Sir, I beg to move

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

వ్యవసాయాభివృద్ధికి పంటలు యితోధికంగా పండించుటకు తగిన విధంగా ఎరువులు సరఫరా కావడంలేదు - ఎరువులు బ్లాకు మార్కెటు ఎక్కువగా వుంది. అదికట్టడంతో పూర్తిగా విఫలమయినందుకు చర్చించుటకుగాను

Mr. Speaker — Cut motion moved

Sri T Satyanarayana —Sir, I beg to move

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs 100

To criticise the Government for its failure to protect the Plants and crops.

Mr Speaker .—Cut motion moved ·

Sri R Satyanarayana Raju }
Sri U Malsoor } Sir, I beg to move .

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs. 100

ఆధునిక వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుటకుగాను ట్రాక్టర్లు-బుల్ డోజర్లు రెంట్లు తగించాలి - ప్రతి రైతుకు ఉచితంగా సప్లయి కావాలి — యిందు తగిన చర్యలు లేనందున

Mr. Speaker .—Cut motion moved

Sri K Krishnamurthy }
Sri M. Ch Nagaiah } Sir, I beg to move .

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs 100

to criticise the Government for not helping the tobacco ryots of Guntur District to sell that Country tobacco damaged by recent rains

Mr Speaker :—Cut motion moved,

Sri C Vengaiah —Sir, I beg to move ·

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

to criticise the Government in not improving agricultural production in the State and in not supplying fertilizers to ryots

Mr. Speaker — Cut motion moved.

DEMAND NO XXI - FISHERIES·—Rs 86,06,000

Sri Kaza Ramanatham — } Sir, I beg to move .
Sri B Niranjanarao:— }

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

కొల్లెరులో చేపలు వృత్తి మీదనే బ్రతికే అనేకవందల కుటుంబాలు వున్నప్పటికీ వారి పురోభివృద్ధికి ఏ విధమైన ఆధునిక సౌకర్యములు కలిగించనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

కొల్లేరులో వున్న గ్రామాలకు విషరీస్ గ్రాంట్సు నుండి రహదారి సౌకర్యములు కల్పించనందుకు గాను ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 86,06,000 for Fisheries by Rs. 100

బంటుమిల్లి ప్రాంతములో చాపల అభివృద్ధికి అవకాశము వున్నప్పటికి ప్రభుత్వము సరియైన సహాయము చేయక రవాణా సౌకర్యములు కల్పించనందుకు ప్రభుత్వమును విమర్శించనందుకు గాను.

Mr. Speaker —Cut motions moved.

Sri C Vengaiah — Sir, I beg to move

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

to criticise the Government in not leasing out P. W. D., tanks, and for introducing license system which is uneconomical under

Mr. Speaker —Cut motion moved

Sri P. Seshavataram .—Sir, I beg to move :

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

మత్స్య పరిశ్రమ యితర రాష్ట్రములలో పోల్చి చూసిన మన రాష్ట్రములో చాలా తక్కువగా అభివృద్ధిచెందినది

Mr Speaker .—Cut motion moved.

Sri C V K Rao — Sir, I beg to move.

To reduce the allotment of Rs 86,06,,000 for Fisheries by Rs 100

to urge the Government that a master-plan for fisheries for the entire sea and inland fisheries of the State be evolved and implimented and the conditions of fishermen be improved by social and economic security measures

Mr Speaker — Cut motion moved.

Sri R Satyanarayana Raju —
Sri U Malsoor — } Sir, I beg to move

పశ్చిమ గోదావరి నర్సాపురం నియోజకవర్గంలో పేరుపాలెం—కె. పి. పాలెం తూర్పు తాళ్ళు, వేములదీవి, ముత్యాలపల్లి, కాళీపట్నం, వెంప గ్రామాల్లో సుమారు 35 వేల మంది మత్స్య పారిశ్రామికులకు ఏ విధమైన సౌకర్యములు లేవు కనీసం మంచినీటి సౌకర్యాలు కూడా కల్పగచేయలేదు దీనికి సత్వర చర్యలు తీసుకొనందున.

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

• మత్స్య పారిశ్రామికుల కలకట్లుపై పన్నులు విధించినందుకు నిరసనగా.

Mr Speaker — Cut motions moved

DEMAND NO XXII - ANIMAL HUSBANDRY Rs. 3,59,71,3000

Sri Kaza Ramanatham:—
Sri B Niranjana Rao — } Sir, I beg to move :

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry Rs 100

కృష్ణా జిల్లా కైకలూరులో బాతుల విస్తరణ కేంద్రం స్థాపించి దానిని అభివృద్ధి పరచకుండా సదరు కేంద్రములను స్థాపించే వారికి నిరాశను కలిగించినందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs 100

To criticise the Government for not supplying medicines and modern scientific equipment needed for the hospitals

Mr. Speaker:- Cut motions moved.

Sri T. Satyanarayana —Sir, I beg to move·

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs. 100.

To criticise the Government as there is no sufficient provision for improving milk production in the State.

Mr. Speaker — Cut motion moved .

Sri R Satyanarayana Raju —
Sri U Malsoor — } Sir, I beg to move

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs 100

యానిమల్ హస్బెండరీ పేరుతో కోట్ల పరిశ్రమ నిరుపయోగంగా వుంది దీని విషయం చర్చించుటకు గాను.

Mr Speaker :— Cut motions moved

Sri C V K Rao —Sir, I beg to move·

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs 100.

To urge that Governmental Milk Projects be set up at Kakinada

Mr Speaker — Cut motion moved

Sri R Mahananda — Sir I beg to move:

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs 100

Government failed to start a sheep breeding unit in Vallela Reserve Forest area in Darsi Taluk Nellore District, as there is ample area and as there are thousands of sheeps in the Taluk.

Mr Speaker .— Cut motion moved

DEMAND XXXVIII - FOREST DEPARTMENT
Rs. 2,45,22,200

Sri Kaza Ramanatham — Sir, I beg to move

To reduce the allotment of Rs 2,45,22,200 for Forest Dept by Rs 100

నెల్లూరు జిల్లా కావలి గ్రామస్థులు గత 15 సంవత్సరముల నుండి అటవీశాఖ వారి భూమిలో నివాసమేర్పర్చుకొని వుంటున్నప్పటికీ వారికి ఆయాస్థలములు మంజూరు చేయుటలో ఆలస్యము చేసినందులకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను

To reduce the allotment of Rs, 2,45,22,200 for Forest Dept by Rs 100

అడవులలో దొంగతనముగా కొట్టుకొనిపోవుచున్న వారిని అరికట్టలేకపోవుటయు తగినంత ఆదాయము రావటంలేనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

Mr. Speaker :— Cut motions moved ;

Sri G. Sivaiah :—Sir, I beg to move :

To reduce the allotment of Rs 2,45,22,200 for Forest Dept by Rs 100

To criticise the Government for not taking steps to order for resurvey of forest in Chittoor District as there are not sufficient forests for grazing purposes and in particular the Puttur Taluk is worst affected

To reduce the allotment of Rs 2,45,22,200 for Forest Dept by Rs 100

to criticise the Government as the Forest department included the fertile land in the reserve forest and refuses to deforest the same in Puttur Taluk

Mr Speaker —Cut motions moved.

Sri C Vengaiah — Sir I beg to move

To reduce the allotment of Rs 2,45,22,200 for Forest Dept by Rs 100

To criticise the Government in not stopping pilferage of timber etc, from Reserve Forests of Nallamala Hills in Kurnool District

Mr Speaker — Cut motion moved

శ్రీ ధనేకుల నరసింహం (ఉదయగిరి) —అధ్యక్షా, వ్యవసాయశాఖ డిమాండు పైన తదితర డిమాండ్లపైన యీ ప్రభుత్వ ప్రతిపాదనల గురించి బలపరచలేకుండ ఉంటున్నాము-ఆంధ్ర రైతాంగానికి యీ ప్రతిపాదనలు ఏ విధమైనటువంటి ఆశలు కల్పించేవిగా లేవు. పైగావారికి నిస్పృహ నిరాశలతో కృంగతీసేవిగా ఉన్నందువల్ల యీ డిమాండును బలపరచలేకుండ ఉంటున్నాము. 1964-65 పరిపాలన నివేదిక మాత్రం సప్లయి చేశారుగాని 1965-66 జరిగినప్పటికీ కూడ యీనాటివరకు పరిపాలనా నివేదికలు యివ్వలేక పోతున్నారు అందువల్ల వారి పరిపాలనలో ఏ విధమైనటువంటి లోటుపాట్లు ఉన్నవో తెలుసుకొనుటకు అవకాశం లేకుండ ఉన్నది. అందువల్ల యీ బడ్జెటు విషయంలో మేము ఏకీభవించలేకపోతున్నాము. 1966-67 సం॥లో కేటాయింపు-రూ 8,66,22,000, ఖర్చు - రూ 8,35,65,500 లు; మిగులు రు 30,56,500 లు. అంటే ప్రభుత్వం కేటాయించిన డబ్బు నుంచి మళ్లీ 30 లక్షలకుపైన ప్రభుత్వం రైతులకు సప్లయి చేయలేకపోయింది, వ్యవసాయ పద్దుపై ఖర్చుపెట్టలేకుండపోయింది అంటే ప్రభుత్వంయొక్క నిర్లిప్తత నిస్సహాయత-యిందులో ఋజువు అవుతోంది. ఈ సంవత్సరం 1967-68కి రు 5,80,60,000 మాత్రమే కేటాయింపు చేశారు. అంటే దాదాపు రు. 2,85,62,000 యీ సంవత్సరం వ్యవసాయ పద్దునుంచి తగ్గింపుచేయడం జరిగింది. ఎందువల్ల ? రైతాంగం సమస్యలు పరిష్కారం కావడం వల్లనో, లేక రైతాంగం సర్వసంపూర్తిగా, వారి యొక్క వ్యవసాయ విధానాలను సక్రమంగా కొనసాగిస్తున్నందు వల్ల రైతులు ఈ దేశంలో ఆహారం సంతృప్తికరంగా వున్నందువల్ల రైతులు సుఖంగా కాలక్షేపం చేస్తున్నారని భావించినందువల్ల యీ విధంగా మూడుకోట్లు తగ్గించడం జరిగిందా-అనేది ప్రభుత్వం సమాధానం చెప్పాలి. Non-plan లో వ్యవ

వ్యవసాయ ప్రదర్శన ప్రచారానికి 67-68లో కేటాయించింది రూ 46,31,600 లు అందులో రైతులకు చెందవలసినవి-ప్రత్తి, పచ్చిరొట్టకు, వ్యవసాయ పనిముట్లు, నూనె విత్తులు మొదలగునవి కొనుటకు రు. 12,94,200 మాత్రమే పోతే ఉద్యోగస్థులకు చెందినది రూ 33,37,400 లు అంటె రైతు శ్రేయోజనాభిలాషులు రైతు జనోద్ధారకులైన మీరు యింత తక్కువ మొత్తాన్ని రైతులకు కేటాయించడం, ఉద్యోగస్థుల యొక్క జీతభత్యాలకు పెద్ద మొత్తం కేటాయించడం చూస్తే, మీరు రైతుజనోద్ధరణకు ఏ విధంగా కృషి సలుపుచున్నదీ అర్థం అవుతుంది వ్యవసాయ ఇంజనీరింగు పథకాలకు 67-68 కి ఉద్యోగస్థుల ఖర్చుకు మాత్రమే కేటాయించిన మొత్తం రు 71,25,300 లు, బోరింగ్ కార్యక్రమాలకు 67-68 సంవత్సరానికి ఉద్యోగస్థుల ఖర్చుకు మాత్రమే కేటాయించింది-రూ 8,76,600 లు వ్యవసాయ మార్కెటింగ్ ఉద్యోగస్థులకు మాత్రమే కేటాయించింది-రు. 13,07,500 లు వ్యవసాయ ప్రయోగ పరిశోధన పథకాలకు ఉద్యోగస్థుల ఖర్చుకు మాత్రమే కేటాయించిన మొత్తం రు 41,35,700 గ్రాంట్సు 67-68కి కేటాయించిన మొత్తం రు 83,62,100, అందులో పంచాయితీ సమితులకు రు 7,00,100 లు, వ్యవసాయ విద్యాలయానికి రు 76,62,000 లు, ఉద్యోగస్థులకు యిందులో చూపించలేదు Non-plan schemes క్రింద కొన్ని కోట్లు కేటాయించారు గాని అందులో రైతులకు అందుతున్నది-రు 19,94,300 లు మాత్రమే అంటే కోటానుకోట్లు ఖర్చుపెటితే రైతులకు 20 లక్షలు మాత్రమే అందుతున్నది అంటే రైతులపైన ప్రేమ మమకారం ఏ విధమైనటువంటిదో అర్థం అవుతుందని మనవి చేస్తున్నాను-Non plan schemes క్రింద 1965-66 నుంచి కొన్ని పద్దులకు కేటాయింపు చేయడంలేదు. రాజేంద్రనగర్ సాయిల్ సర్వే లేబరేటరీకి యివ్వలేదు విశాఖపట్టణం నూనె అభివృద్ధి పథకానికి యివ్వలేదు. Mass scale plant production scheme కు యివ్వలేదు మిలైటు స్పెషలిస్టు గుంటూరుకు లేబరేటరీ సౌకర్యాలకు యివ్వలేదు. సంగారెడ్డి మిర్చి అభివృద్ధికి, రుద్రూరులో చెరుకు పరిశోధనా కేంద్రమునకు, ప్రత్తి పరిశోధన, పండ్ల పరిశోధన, మేలైన చిరుధాన్యాలు, సిమ్మ, కొబ్బరి, పసుపు, చెరుకు, తెగుళ్లు, తోటల పెంపకం, ప్రత్తి తెగుళ్లు, దేశప్రత్తి, ఆదిలాబాదులో వరి, కరుబూసకాయ, వరి తెగుళ్లు, రుద్రూరులో చెరుకు పరిశోధన, తెలంగాణాలో వ్యవసాయ క్షేత్రములకు, అనకాపల్లి చెరుకు పరిశోధన కేంద్రం, డిండి చెరువు క్రింద వ్యవసాయ క్షేత్రమునకు, రాజేంద్రనగర్‌లో కూరగాయల పెంపక కేంద్రము, పశ్చిమ గోదావరిలో లోతు నీటివరికి-వీటన్నింటికి చల్లగా నీళ్లువదలటం జరిగింది ఎందువల్ల వదిలేశారో ప్రభుత్వం సంజాయిషీ చెప్పవలసిన అవసరం ఉన్నది. మీరు సాధించిన ఉత్పత్తి ఈ క్రింది విధంగా ఉన్నది 1964-65 లో వరిపంట ఎకరం 1కి 1291 పౌన్లు పండితే 65-66 లో 1125 పౌన్లు పండింది-అంటే తగ్గుదల 166 పౌన్లు 1964-65లో జొన్నపంట ఎకరం 1కి 407 పౌన్లు, 65-66లో 369 పౌన్లు మాత్రమే-తగ్గుదల 38 పౌన్లు. 1964-65 సజ్జ ఎకరం 1కి 428 పౌన్లు పండితే 65-66లో 406పౌన్లు మాత్రమే తగ్గుదల 22 పౌన్లు. 1964-65లో రాగి ఎకరం 1కి 768 పౌన్లు పండితే 65-66లో 648 పౌన్లు మాత్రమే. తగ్గుదల 120 పౌన్లు. మొక్కజొన్న ఎకరం

1కి 64-65లో 1,110 పౌన్లు పండితే 65-66లో 755 పౌన్లు పండించారు—అంటే 355 పౌన్లు తగ్గింది ఈ పంటలు ఏ విధంగా తగ్గినవి అంటే మంత్రులు చెప్పే సమాధానాలు ఏమంటే—జనాభా పెరుగుతోందంటారు దానికి దీనికి సంబంధం ఏమిటో? గోకులాష్టమికి పీర్ల పండుగకూ వ్యత్యాసం తెలియనివిధంగా పరిపాలన చేస్తున్నారనేది అర్థం అవుతుంది. పంటలు ఉత్పత్తి కాకపోవడానికి జనాభా పెరిగిందనే కారణం చెప్పడమేమిటో తెలియదు వ్యవసాయాభివృద్ధికి ధనంలేదని, రైతులు పన్నులు చెల్లించలేదని, రాబడిలేదని, దివాళాతీసే పరిస్థితులలో ఉంటున్నాము అంటే ఎందుకు దివాళాతీయం? ఈ ఉదాహరణలు చూస్తే ప్రభుత్వం దివాళా తీసిందని, దేశాన్ని దివాళా తీయిస్తోందని చెప్పడానికి అనేక అవకాశాలు కనిపిస్తున్నవి 1966వ సం ఆడిట్ రిపోర్టులో భాగం చూస్తే—1960వ సంవత్సరంలో గోశాలలకు ప్రభుత్వము 26,000 రు.లు డబ్బు ఇచ్చినది 1965 సం లో ఆ డబ్బు ఎవరికిచ్చారో తెలుసుకొందామంటే ఆ ఫైల్సుయే కనబడటం లేదని తెలుస్తున్నది ఈ గోశాలలకు తెనాలి, మచిలీపట్టణం, మేడిచర్ల, శ్రీశైలం, యాదగిరిగుట్ట, సింహాచలం—వీటికి 35,140 రు లు ఖరీదుచేయు ఆవులు, కోడెలు సబ్సిడీగా ఇవ్వబడినవి కాని, 1964-65 సం. అవి మూసివేయబడినప్పటికి ఆ సబ్సిడీ క్రింద ఇచ్చిన ఆవులను, కోడెలను ప్రభుత్వం తిరిగి ఇంతవరకు వెనుకకు తీసుకోలేదు. ఆ శక్తి యీ ప్రభుత్వానికి లేదని ఇందులో రుజువు అవుతున్నది. కారెంపూడిలో 1957-58 సం లో గోసదనమునకు ఖర్చు రు 30,270, చర్మాలయానికి రు 14,400 1965 వరకు ఉద్యోగస్థులకు రు 46,812 మిగత ఖర్చులు 14,988 రు ఖర్చు చేయటం జరిగినది కాని, ఖర్చు పెట్టునపుడు ఉద్యోగస్థుల జీతభత్యాలకైనా రాబడి వస్తుందేమోనని ప్రభుత్వం ఆశించారు. కాని, ఆ వచ్చిన రాబడి 3,300 రు. ఇది చూస్తే ప్రభుత్వము యొక్క వ్యాపారము, ప్రభుత్వము యొక్క వ్యవసాయమునకై చేసే అభివృద్ధి ఎలా ఉన్నదో అర్థం అవుతుంది. మంథని దగ్గర రొయ్యచాపలను పెంచాలని 1961 సం లో పథకం మొదలు పెట్టబడింది. రు 39,058 లు ఖర్చుచేసిన తరువాత అది పనికిరాదని వదలి వేయబడినది అందులో రు 19,529 లు రాష్ట్ర ప్రభుత్వము ఖర్చు పెట్టింది తతిమ్మాది కేంద్రం సబ్సిడి క్రింద ఇచ్చింది, అంటే ప్రభుత్వం ఎంత గట్టిగా నిద్ర పోతున్నదో యీ లెక్కల వల్ల మనకు అర్థం అవుతుంది విశాఖపట్టణం జిల్లాలో చింతపల్లి, సబ్ డివిజన్‌లో 25 ఎకరాలు, కాంటూరి బండింగ్ (గట్లు) వేయ డానికి 1963 సం టెండర్లు పిలువకనే ఎకరాకు రు 44.86 పై. వంతున ఒకరికి కాంట్రాక్టుకు ఇవ్వబడినది దానిని బట్టి సాయిల్ కన్సర్వేషన్ వారు తామే స్వయముగ చేసినపుడు అయ్యే ఖర్చు కంటె రు. 23,300 లు కాంట్రాక్టర్‌కు హెచ్చుగ ఇచ్చారు ఆ విధముగ కాంట్రాక్టుకు ఇచ్చినందుకు అసిస్టెంట్ సాయిల్ కన్సర్వేటరు ఆఫీసర్ పైన ఎటువంటి చర్య యీనాటివరకు ప్రభుత్వము తీసుకోలేదని తెలుస్తున్నది. తెనాలి వ్యవసాయ డిపోలో 1966 జనవరిలో వుండిన సామాగ్రి అంతా సరి చూడబడినది. అపుడు రు 95,190 లు అమోనియం సల్ఫేటు రు 13,473 లు విలువగల ప్రత్తిగింజలు కనబడలేదు ఇది ఇంకా పోలీసు దర్యాప్తులో వున్నది అని ప్రభుత్వం చెబుతున్నది. బోధన్‌లో ఉండిన వ్యవసాయ

గోదాములో 1964 మే నెలలో చేసిన ఆడిట్ వలన రు. 6,57,215 లు నిలువ సరుకులు కనబడుటలేదని తేలినది. అంతకు ముందు పది సం॥లుగా ఏ ఒక్క అధికారి యీ విషయమై చూచుకొనియుండలేదు తెలిసిన మూడు సం ల తర్వాత బోధన్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు దాఖలు చేయబడిందట మూడు సంవత్సరాలు ప్రభుత్వం ఎందుకు నిద్రపోయింది అన్నది దేశానికి సంజాయిషీ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. 1961 వ సంవత్సరము పెదవేగిలో ఒకటి, నర్సంపేటలో ఒకటి పశుగణపాల ఉత్పత్తి కేంద్రాలు పెట్టారు వాటిలో రెండేండ్లలో ఒకదానికి రు 2,46,000 లు. మరొక దానికి రు, 2,25,000 లు నష్టం వచ్చిందిట. ఈ వ్యాపారం భలేగా ఉంది, చూడండి కామారెడ్డిలో నున్న వ్యవసాయ గోదాములో 1964 నవంబర్‌లో తనిఖీ చేస్తే రు 77,390 లు సరకులు మాయమైనట్లు తేలినది. ఆ కేసును ఇంకను దర్యాప్తు చేస్తున్నామని మన పోలీసులు తెలిపినట్లు 1966 లో వ్యవసాయ శాఖాధికారి తెలిపియున్నారు. దొంగలు పోయిన ఆరు మాసాలకు కుక్కలు మొరిగినట్లుగా ఉన్నది యీ లెక్కల పరిస్థితి చూసినపుడు. 1947 వ సం. నుండి 1957 వ సం వరకు సిద్దిపేట వ్యవసాయ గోదాములో రు 51,645 లు అపహరించబడినదని 1963 వ సం లో పోలీసులకు వ్యవసాయ శాఖవారు తెలియజేశారు ఈ దొంగతనము హైదరాబాద్ అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ 1950 వ సం లో కనుగొన్నారు గాని, 13 సం లు ఎందుకు ఆలస్యము జరిగినది? 1967 జులై నెల జరుగుతున్నప్పటికీ కేసు దర్యాప్తులోనే ఉంది. కడప జిల్లా రాజంపేట వ్యవసాయ డిపోలలో దొంగతనము జరుగుచున్నదని 1964 వ సం లో ఒక ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది అపుడు వాటిని తనిఖీ చేయగా, రు. 1,02,000 ల విలువ చేసే సరుకు లేదని, వ్యవసాయ శాఖ డైరక్టర్ వారు అంచనా వేశారు. ఇప్పటికీ అది పోలీసుల దర్యాప్తులోనే ఉంది. పండ్ల అభివృద్ధి పథకం క్రింద 1957 సం. నుండి 1960-61 వరకు 2033 మందికి, రు 32,00,000 రుణం క్రింద ఇవ్వబడింది. అందులో రు. 13,00,000 దీర్ఘకాలిక రుణాల క్రింద కూడ ఇచ్చారు. కాని ఏ ఒకరు కూడ వ్యవసాయ అభివృద్ధి కోసం కృషి చేయటం కాని, పండ్ల తోటలు వేయటం కాని, చెట్లు నాటటం కూడ జరగలేదు. దానినిగురించి ప్రభుత్వం ఏ విధమైన దర్యాప్తు చేసినట్లుకూడ కనబడటంలేదు. 1955 సం. ఒక వ్యక్తికి ట్రాక్టర్ కొనుగోలు కొరకు రు. 27,840 లు ఇవ్వడం జరిగింది. కాని వారు ట్రాక్టర్ కొన్నట్లు లేదు. ప్రభుత్వం తిరిగి ఆ డబ్బు వాపసు తీసికొన్నట్లు కూడ లేదు. 73,57,403 ఎకరాలు యీ రాష్ట్రములో నీటి సాగు చేయబడుచున్నది తతిమ్మా భూమి అంతా మెట్ట సాగు గానే ఉన్నది. మెట్ట భూములకు జలాధారము కల్పించుటకు, ఇంతవరకు ప్రభుత్వము ఎటువంటి చర్య తీసుకోలేదు పాతాళగంగను సర్వే చేయించి రైతులు బావులు త్రవ్వకునేందుకు తగు సలహాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేనట్లు కనుపిస్తుంది. కరువులు వస్తే వాటినుండి తప్పించుకోటానికి వర్షం లేదని, వాతావరణం సరిగా లేనందువల్ల యీ కరువు వస్తున్నదని చెబుతున్నారు. కాని మన మేథస్సు, మనయొక్క శక్తి మన సామర్థ్యం ఏమైపోయినట్లు ? రైతులకు తగు సలహాలు ఇచ్చి, వారివల్ల యీ దేశానికి కావలసిన అవసరాలు తీర్చుకోటానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని యీ

విషయాలవల్ల అర్థం అవుతున్నది హైదరాబాద్ చుట్టూ పెద్ద జలాధారము లేమియు లేవు, అయినప్పటికి ప్రయివేటు సంస్థలు వచ్చి అనేక మంది ద్రాక్ష తోటలు పెంచి హైదరాబాద్ నగరానికే కాదు, మొత్తం ఆంధ్రావనికి వారు ఆదర్శ ప్రాయంగా ఉంటున్నారు కదా అటువంటప్పుడు ప్రభుత్వం ఎందుకు యీ తోటల పెంపకానికి, వ్యవసాయ అభివృద్ధికి చేయూత ఇచ్చి వారికి సలహాలు ఇచ్చి, తోడ్పడటానికి సిద్ధంగా లేదని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అనంతపురం, కదిరి పట్టణాల మధ్య పండ్ల తోటలు విపరీతంగా పెంచుతున్నారు అందువల్ల ఆంధ్ర రాష్ట్రం ధాన్యాగారంగానే గాక-ఫలాగారంగా ఉండటానికి కూడ అవకాశము ఉన్నది కాని మన రాష్ట్రానికి, మన దేశానికి అన్నీ ఉన్నప్పటికీ—అన్నీ ఉన్నవి గాని అల్లుడి నోట్లో శని వున్నదన్నట్లు—మంత్రుల హృదయాలలోనే మార్పు ఏ మాత్రం కనబడేటట్లు లేదు. ఎన్నికలొస్తే కరువు కనబడుతుంది ఎన్నికలముందు అనేక రకాలైన వాగ్దానాలు చేస్తూ ఉంటారు. ఎన్నికలైపోగానే గాఢ నిద్రపోతారు. తర్వాత యీ రైతులు ఏమవుతారు, యీ దేశం ఏమవుతుంది, ప్రజలు ఏమవుతారు—అన్న విషయాన్ని మన మంత్రులు మరచిపోవటం జరుగుతుంది. కరువు నివారణకు కేంద్రం 12 కోట్ల రులు కేటాయించింది మరి, మనం కేంద్రంలో తగిన పలుకు బడి కలిగినవారము కదా అటువంటప్పుడు ఏ నాలుగైదు కోట్ల రులో తెచ్చి యీ రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చి, రైతులకు సబ్సిడీలు ఇచ్చి, బావులు త్రవ్వించటానికి మీరు చేయూత ఇచ్చేటట్లయితే యీ దేశంలో కరువును చిన్న చిన్నగా పోగొట్టటానికి అవకాశం ఉన్నది కదా. మీరు ఎందుకు చేయలేకపోతున్నారని అడుగుతున్నాను. పంటల భీమా పథకం, పశువుల భీమా పథకం అమలు జరపవలసిందిగ ప్రభుత్వానికి పదే పదే విజ్ఞప్తి చేసుకొన్నప్పటికీ ప్రభుత్వం రిపోర్టు వస్తుంది, ఆ రిపోర్టు అందగానే యీ పథకం అమలు చేస్తామని వారు ఒకప్పుడు సెలవిచ్చారు. కాని ఆ రిపోర్టు ఇచ్చి సంవత్సరం దాటిపోయింది. అయినప్పటికీ ఆ పథకం గురించి ఆలోచించకపోగా, పైగా కేంద్ర ప్రభుత్వం యీ పథకం అమలు జరిపేందుకు ఆలోచిస్తున్నదని సెలవిస్తున్నారు. శ్రీ ఓమండూర్ రామస్వామిరెడ్డియార్ మన మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా యున్నప్పుడు చెఱకు ఉత్పత్తిదారులమధ్య, చక్కెర ఫ్యాక్టరీ యజమానుల మధ్య ఉన్న తగాదాలను పరిష్కరించుటకు వారు ఒక శాసనం చేసి దానిని కేంద్రం చేత ఒప్పింపగలిగారు. అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా వారు రూపొందించివారు అలాగే యీనాడు మన వ్యవసాయ శాఖా మాత్యులు గౌ. తిమ్మారెడ్డిగారు ఇప్పటికి మూడు పర్యాయములు మంత్రిత్వము స్వీకరించారు. వారు మన ఆంధ్ర దేశములోనే గాక, యావత్ భారతావనిలోనే రైతు పెద్దలని పేరు గణించిన పెద్దలు. అటువంటి వారు మన రైతులకు, మన రాష్ట్రానికి, మన పల్లె ప్రజలకు ఆదర్శమైనటువంటి ఒక శాసనాన్ని తీసుకువచ్చిపెట్టి ఆ శాసనాన్ని కేంద్రం చేత ఒప్పించగలిగిన శక్తి వారికి ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. కాని ఎందుకో వారు పై వారి యొక్క కనుసన్నలలో ఉండి, ఇట్లాంటి శాసనాలు తీసుకురావటానికి జంకుతున్నారని వారిపైన నేను ఫిర్యాదుచేస్తున్నాను. ఎరువుల కేటాయింపు విషయం చూస్తే ఇంతవరకు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలద్వారా ఎరువుల పంపకం చాలా అధ్వాన్నంగా జరిగింది. రైతులకు సరిగా పంపకం జరగలేదు, అన్యాయం జరిగింది అని

మీరు కూడ ఒప్పుకొంటున్నారు అటువంటప్పుడు మళ్లీ రైతులచేత పంపకం చేయిస్తామంటున్నారు అంటే రైతులు ఎవరు? మీ కనుసన్నలలో మెలిగేటటువంటి వారా? లేక, దేశానికి యీ ప్రజలకు ఉపయోగించే రైతులా? అన్నది కూడ తేలవలసిన అవసరం ఉన్నది ఈ రైతులని, యీ ప్రభుత్వం అని, యీ సొసైటీలని, అట్లాంటి సందిగ్ధత కల్పించే దానికంటె జిల్లాకు ముఖ్యమైన అధికారిగా ఉన్న కలెక్టర్ ద్వారా ఎరువులు పంపిణి చేయించటానికి మీకు ఏమీ అభ్యంతరం? ఇపుడు ఎందుకు యీ సొసైటీల ద్వారా, రైతుల ద్వారా పంపకం చేయించాలని అంటున్నారు? దేశంలో ఆహార కొరత విపరీతంగా పెరిగిపోతున్నది మీరు పంటలు పండించాలని, పంటలు పండించాలి అని రైతులకు సలహాలు ఇస్తున్నారు. పంటలు పెంచాలి అంటున్నారు ఎలా పెంచాలి? నాకు శక్తి లేదు నేను ఎకరానికి పది బస్తాలే పండిస్తాను. ఎకరానికి 15 బస్తాలు పండించమంటే ఏలా పండించగలను? నేను ఎరువులు అడిగినపుడు, నాకు సహాయం చేయమని కోరినపుడు యీ ప్రభుత్వం మూగపోతుంది ఈ ప్రభుత్వం చెవులకు వినిపించదు; చూపు కనుపించదు నోట్లో మాటలు రావు. అటువంటి పరిస్థితిలో రైతుల దగ్గరకు వెళ్ళి మీరు 15 బస్తాలు పండించండి, 20 బస్తాలు పండించండి అని కేకలు వేసినందువల్ల వేదిక నెక్కి ధర్మోపన్యాసాలు చేసినందువల్ల రైతు ఎలా పండిస్తారు? రైతుకు ఆ శక్తి లేదు మీరు నాకు ఏదైనా సహాయం చేయగలిగితే నాకు శక్తిని ప్రసాదించగలిగితే నేను చెప్పిన ప్రకారం మీరు చేయగలిగితే నేను హెచ్చు పంట పండించటానికి సిద్ధంగా ఉన్నాను కాని మీరు వట్టి కబుర్లు చెప్పి, మీ వెనకాల మమ్మల్ని తిప్పుకొని, ఎరువులు కావాలన్నా, వ్యవసాయ రుణాలు కావాలన్నా, విత్తనాలు కావాలన్నా ప్రొద్దుస్తమానం మీ వెనకాలే త్రిప్పుకొంటూ కాలాన్ని వృధా చేసినపుడు ఎట్లా ఉత్పత్తి పెరుగుతుంది. ఎలా దేశంలో కరువు నివారణ అవుతుంది? అన్నది తెలియ జేయాలని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. రైతుల వెనకాలమీరు తిరగాలి రైతులయొక్క వ్యవసాయాభివృద్ధిని బలపరచాలంటే రైతులకు కావలసిన అవసరాలు తెలుసుకొని వారి పశువులకు జాడ్యాలురాకుండా వారి యొక్క పంటలకు చీడలు, తెగుళ్ళురాకుండా, వారి భూములు మరమ్మతులు కావడానికి వ్యవసాయ ఋణాలు ఎరువులు యిలాంటివి యిచ్చి సహాయంచేసే స్థితిలో రైతుల వెనకాల మీరు తిరగగలిగే పరిస్థితివచ్చినప్పుడు దేశంలో కరువు నివారణ జరుగుతుంది, దేశంలో ఆహారోత్పత్తి పెరుగుతుందిగాని అలాకాకుండా ప్రొద్దస్తమానము రాజకీయవేత్తల చుట్టూ, మీ వ్యాపారస్థులచుట్టూ, మీ అధికారులచుట్టూ, మీ రైతుల చుట్టూ తిరుగుతూ కాలాన్ని దుర్వినియోగం చేస్తూ ఉంటే ఉత్పత్తి ఎలా పెరుగుతుంది, ఎలా పెంచుతారు అని అడుగుతున్నాను

శ్రీమతి టి. ఎన్. అనసూయమ్మ (తంబళ్లపల్లె) :—అధ్యక్షా, వ్యవసాయ శాఖ మంత్రులు ప్రతిపాదించిన Agriculture Demand ను నేను బలపరుస్తున్నాను. ఆంధ్రరాష్ట్రం యావద్భారతదేశానికి అన్నదాత అయినా ఈ రాష్ట్రంలోనే అన్నమో రామచంద్రా అని అలమటించే ఆర్తనాదులు, కరువు కాటకాలతో కుమిలిపోయే క్షామ ప్రాంతాలు కలవని తమదృష్టికి తెచ్చే బాధ్యత నాపైన ఉన్నది. ఆంధ్రదేశంలో

ఎన్నెన్నో మహానదులు ఉన్నా అవన్నీ మాకు ఆకాశగంగవలె అందుబాటులో లేవు వాటి విషయం పురాణాలలో చరిత్రలో చదువుకొని ఊహించుకోవలసిందేగాని కను చూపుమేరలోకైనా తెచ్చుకోలేని అభాగ్యులము మేము. కేవలం చెదురు మదురుగా కురిసే చినుకులపైనా భూగర్భంలో అంతరాంతరాళలలోనుంచి పైకి తెచ్చుకొనే జల వసతులపైన మేము ఆధారపడవలసి యున్నది. కాని యిలాంటి underground వసతులకైనా చేయవలసిన hydro-graphic survey కు కూడ మా ప్రాంతం నోచుకోలేదని ప్రభుత్వదృష్టికి తెచ్చుకుంటున్నాను క్రిందటి సంవత్సరం Prime Minister కడపకు వచ్చినప్పుడు రాయలసీమలో క్షామదేవత కలకాలం కాపురం ఉండుట గ్రహించి శాశ్వత కరువు నివారణ పథకం కోసం దాదాపు 40 కోట్లు దాకా సహాయం చేయగలమని ప్రైమ్ మినిష్టర్‌గారు చెప్పారు. కాని యిప్పుడు అది రూ 10 కోట్లకే దిగ జారిపోయిందని, అదికూడ State సగం Share చేస్తేనేగాని మనకు అది రాదని చెప్పారు. మన State Government ఎలాగైనా దీనిని బాగా Press చేసి ఈ funds ను Central Government నుంచి తెస్తారని, శాశ్వత కరువు నివారణ పథకాలను వెంటనే అమలు పరుస్తారని నేను ఆశిస్తున్నాను P L 480 funds కూడ ఎన్నోవందల కోట్లు Centre లో గడ్డ కట్టి మురిగిపోతున్నాయి Agricultural improvement కొసం యివ్వాలని వీటి ఆశయము. మన గవర్నమెంటు వాటినితెచ్చి మా backward area అభివృద్ధికి వెచ్చించడం అత్యవసరమని మనవి చేసుకుంటున్నాను. Deep well boring sets ను కూడ అమెరికా మన State కు అప్పుడప్పుడు యిచ్చినట్లు తెలియవస్తూ ఉన్నది. అవికూడ మనగవర్నమెంటు తెప్పించి మా ప్రాంతాలకు పంపించాలని నేను మీద్వారా వ్యవసాయశాఖ మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను. మాది rocky area ఎక్కడచూసినా కొండలు, గుట్టలు, కటికరాతి నేలలు బీటలువారిన భూములుతప్ప వ్యవసాయానికి అనువైన భూమి చాల తక్కువ. ఆ ఉన్న కొద్ది భూమికి నీటి వసతి అసలే తక్కువ మొన్న elections లో రైతులందరికి చెరువులకు repairs చేయిస్తామని, బావులకు కరెంటు తెప్పిస్తామని ఎన్నెన్నో ఆశలుపెట్టి సభ్యులందరు ఇక్కడికి వచ్చిన సంగతి మన కందరకు తెలిసిన విషయమే. ఇప్పుడు ప్రతి చిన్న విషయానికి డబ్బులేదని వట్టి చేయి చూపిస్తే యింక మా ప్రాంతానికి ముఖ్యమంత్రిగారు గాని వ్యవసాయ మంత్రి గారు గాని వస్తే మా రైతులందరు ఘేరావో చేస్తారని మాకు భయంగా ఉన్నది అయితే మా రైతులందరు చాల సాత్వికులు, చాల ఓర్పుగల పెద్దమనుష్యులు అలాంటి భయం వారికిరాదని చెపుతున్నాను. Fertilizers లేవు current లేదు ఏమి లేదని అంటూ ఏ సదుపాయము యివ్వకుండా మన తాతల కాలంలో మాదిరే వాళ్ళను సేద్యం చేయమనిచెపితే వారి సహనానికికూడ హద్దులు ఉంటాయని గవర్నమెంటును హెచ్చరిస్తూ ఉన్నాను, ఇప్పుడు ఉండే సభ్యులలో చాలమందిమి రైతు కుటుంబాలనుంచి వచ్చినవారమే. స్వంతంగా నాగళ్ళు కొడవళ్ళు పట్టకపోయినా అంతో యింతో వ్యవసాయంపైన జీవించే వాళ్ళమే. మన మినిష్టర్‌గారుకూడ పెద్ద రైతు. రైతు బాంధవుడు కూడ. రైతుల కష్టసుఖాలు స్వయంగా అనుభవించి తెలుసుకొన్నవారే. పైగా మా జిల్లా నాయకులు. మా రైతాంగాన్ని పాలముంచినా

నీట ముంచినా వారిదే భారం మాకు ఏమి projects లేవుగదా? బావులతో సేద్యానికి current యిప్పించకుంటే ఎలా చెప్పండి Electric pump తో సేద్యం చేస్తే ఎకరానికి 60 రూపాయలు అవుతుందని, డీసెల్ ఆయిల్‌తో ఆ పంపునాడితే దానికి double—120 రూపాయలు అవుతుందని అదే ఎకరా ఎద్దులతో సేద్యం చేయాల్సి ఉంటే దానికి నాలుగింతలు ఖర్చు అవడమే కాకుండా పదింతలు శ్రమ కలుగుతుందని మీకు మనవి చేస్తున్నాను. మొన్న కొత్తగూడెంలో power వచ్చినది. ఇంక surplus ఉన్నదని చెపుతూ ఉన్నారు నిరాధారులైన మాకు ప్రతి పల్లెకు power యిప్పించి బావికి electric pump వేసుకొనే సౌకర్యం కల్పించే భారము బాధ్యత అంతా మేము, మెంబర్లందరము మినిష్టర్ గారిపైననే ఉంచేస్తున్నాము మరి వారు ఏమి చేస్తారో! గట్టిగా వారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. అన్ని రాష్ట్రాలకు rice supply చేసే ఈ ఆంధ్ర రాష్ట్రంలో యిప్పటికి కూడ ఒక్క fertilizer factory లేకపోవడము ఏమిటి అని నేను వారిని నిలదీసి అడుగుతున్నాను. ఇంత leading agriculture state అయిన ఆంధ్రప్రదేశ్‌లో fertilizer factory లేకపోవడం చాల విషాదకరము, ఆశ్చర్యకరంగాను ఉన్నది మద్రాసులో 3, 4 factories ఉన్నాయి. మైసూరులో మూడు fertilizer factories ఉన్నాయి కేరళలో ఒక బ్రహ్మాండమైన F A C T. ఉండగా మనం మాత్రం ఏమి పాపం చేసుకున్నామో ఎవరెవరినో దేబిరించాలని బిచ్చమెత్తుకోవాలని ఆ states లో వాళ్ళ needs fulfill అయిన తరువాతనే వాళ్ళకు extra ఉంటేనే మనకు పంపిస్తూ ఉన్నారు ఆ fertilizers మనకు ఎంతో late గా చేరడం, మన రైతులకు సకాలంలో అవి అందకపోవడం, ఇది మన మందరము అనుభవిస్తున్న దుఃస్థితి ఇక insecticides and pesticides. ఇవి ఎంతో late గా వస్తున్నాయి. తెగుళ్ళు పంటలను సర్వనాశనం చేసిన తరువాతనే యివి మన చేతికి అందుతూ ఉన్నాయి. జబ్బు ముదిరిన 6 నెలలకు మందుపోస్తే ఏమి లాభం? అదేమంటే imports లేవని, foreign exchange లేదని అంటారు ఒక్క tobacco లోనే మనం రు 25 కోట్లు foreign exchange earn చేస్తున్నామని ఈ report లోనే చెప్పి ఉన్నారు ఆ foreign exchange తో నైనా fertilizer factory యిప్పించ కూడదా అని నేను మనవి చేసుకుంటున్నాను. మేత వేయకుండా పాలు పిండే ధోరణి Central Government మానుకోవాలని, మన State Government మెతకదనం మొగమాటదనం తగ్గించాలని నేను మనవి చేసుకుంటున్నాను Fertilizers మనకు చేరే సరికి ప్రతిమూటలోను weight కొంచెం తగ్గుతూ వస్తున్నది. మరి pilferage ఎక్కడ జరుగుతూ ఉన్నదో విచారించాలని కూడ ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నాను. సరైన సమయానికి అవసరాలకు రానందువల్ల రైతులకు black market లో కొనడం పరిపాటి అయిపోయింది. ఈ pinch మనమందరము అనుభవించి ఉన్నవాళ్ళమే. మన needs లో 1/5 మాత్రమే centre, fertilizers యిస్తూ ఉన్నదని ఈ report లో యిచ్చి ఉన్నారు. Rice మాత్రం కావాలని urgent telegrams పంపిస్తూ ఉంటుంది, Central Government. కేరళకు పంపించండి. West Bengal కు పంపించండి అని telegrams యిస్తుంది. మనకు కావలసిన సహాయం చేయకుంటే ఎలా వస్తుంది rice? ఇప్పుడు acute

shortage of rice వచ్చింది. Coromandel Fertilizer factory వస్తుందని ఈ report లో యిచ్చి ఉన్నారు అది production లోకి ఎప్పుడు వస్తుందో తెలియదు Fertilizer factory యింత ఆలస్యంగా మనకు రావడం దప్పిగొన్నప్పుడు బావులు త్రవ్వకొన్నట్లు ఉన్నది రైతులకు మంచి seeds యిచ్చి సకాలంలో loans యిప్పించాలని ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను జాయింటు పట్టాదారులు loan కు పోయినప్పుడు owners అందరి సంతకాలు ఉంటేనేగాని loan యివ్వమంటున్నారు. వీరందరు ఒకరిలో ఒకరు తగవులు పెట్టుకొని ఉంటారు వీళ్ళందరి సంతకాలు వచ్చేసరికి చాల delay అవుతుంది కనుక యివి devide చేసి separate పట్టాలు చేస్తే త్వరగా loans తెచ్చుకోడానికి ఉంటుందని మనవి చేసుకుంటున్నాను. ఈ report లో Fourth Plan కి addition targets క్రింద 67-68 కి agricultural Commodities పెంచబోయేవి 10 60 lakhs tons of food grains 50 lakhs tons of oil seeds 12 lakhs Bales of Cotton and three lakhs tons of sugar cane అని యిచ్చి ఉన్నారు. ఈ మూడు హంస పాదులతో మొదలు పెట్టారు. "If the fertilizers are supplied in time, if the high yielding variety responds అని యిన్ని 'ifs' లోను 'buts' తో యీ figures యివ్వడం దేనికి. మమ్ములను మభ్యపెట్టడం ఎందుకు? The word impossible is not my dictionary అని నెపోలియన్ చెప్పాడు. చరిత్రలో చిరంజీవి అయినాడు. We should also be able to say that we double our efforts come what may, but not give targets and water them down with 'ifs' and 'buts' in half a dozen places. మొన్న బడ్జెటులో State Trading essential articles గూర్చి చెప్పారు. అది ఎప్పుడు అమల్లో పెడతారో గుంటూరు మిరపకాయలు, చిత్తూరు చింతపండు యీ నాడు గగన కుసుమాలై పోయినాయి.

షుగర్ కేన్ విషయమైనకూడా ఒక మాటచెప్పాలి. మన చక్కెర ఫ్యాక్టరీస్‌లో ఎంతో విలువైన మొలసెస్‌ను పారేసుకుంటున్నాము. ఇది టన్ను ఒకటికి 120 రూపాయల కంటే ఎక్కువ విలువచేస్తుందని తెలుస్తున్నది. మన ఫ్యాక్టరీస్‌లో పదిరూపాయలకు లోపలనే యిస్తున్నారు ఈ మొలాసెస్‌ను పవర్ ఆల్కహాల్‌గా, స్పిరిట్‌గాగాని తయారుచేసుకున్నట్లయితే మనము రైతుకు మంచిధర యివ్వడమేగాకుండా చక్కెర ధర కూడా తగ్గించగలము. "If the Government feels we should not consume liquors, we can certainly export them and earn foreign exchange

I plead that Agriculture too should be treated as an industry as here also there is investment and labour is involved We are spending so much on industry and we should spend more to give better facilities to our agriculturists who form 85% of the total population Here in our country, 80% of the population produces for the remaining, where as in foreign countries like the United States only 15% are dependent on agriculture and they not only produce for the remaining 85% of their own country but also supply to other countries

This is possible because of mechanisation and modern methods of agriculture మొన్న పులివెందంలో 1400 ఎకరాల నారింజతోట ఎండిపోయిందని వ్యవసాయమంత్రి చెప్పారు తుంగభద్ర కెనాల్‌నుండి పులివెందల ఛానెలుకు డబ్బు కేటాయించి ముందే యీ పని తీసుకుని చేసివున్నట్లయితే యీ ఘోరము సంభవించేది కాదు. రాయలసీమ డెవలప్‌మెంటుకు డబ్బు యివ్వమంటే యీ ప్రభుత్వము కొసరి కొసరి యిస్తుందని మనవిజేస్తున్నాను. మన ఆదాయములో పెద్దభాగము 30 కోట్ల వరకూ, కేంద్రానికి అప్పుయొక్క వడ్డీగా చెల్లించడానికి సరిపోతున్నది. ఎంత చెల్లించినప్పటికీ హరిశ్చంద్రుడు ఋణగ్రస్తుడుగావున్నట్టే మనముకూడా తరతరాలుగా చెల్లించినప్పటికీ యీ అప్పునుండి విముక్తి పొందలేమేమో మేము ఆఫీసర్సుచుట్టూ అయిదేళ్లతిరిగి ఏదైనా ప్రాజెక్ట్సు సర్వే చేయించుకుని ఎస్టిమేట్సు తీసుకుని గవర్నమెంటు దగ్గరికి వచ్చేటప్పటికి అన్-రెమ్యూనరేటివ్ అని త్రోసిపారేస్తారు. అత్యవసరముగా పనికివచ్చే చిన్నచిన్న ప్రాజెక్ట్సు విషయంలోకూడా అన్-రెమ్యూనరేటివ్ అనడము మానవత్వముకాదని మనవిచేస్తున్నాను మనుషులకొరకు డబ్బువుందా? డబ్బుకొరకు మనుషులున్నారా? అని ప్రశ్నించుకుంటే- I here and now insist that no project is unremunerative in the larger sense. దీనిక్రింద వచ్చే కేవలము రెవిన్యూ టాక్సెస్ మాత్రం లెక్కవేసుకుంటే రెమ్యూనరేటివ్‌గా కనబడకపోవచ్చునేమోగాని, ఆ ప్రాజెక్టుక్రింద భూములు సారవంతమై పదింతలు ఫలితాన్నిస్తే సన్నరైతులు పచ్చపచ్చగా పైకివస్తే వారు గవర్నమెంటుకు direct taxes, indirect taxes లెక్కలేనన్ని కడతారుగదా? ఎన్నో పారిశ్రామిక వస్తువులు, రేడియోలు, గుడ్డలు, చెప్పులు తదితరమైన వెన్నో కొనుక్కొని గవర్నమెంటుకు taxes కడతారుగదా' Adding to the national wealth, how can it be unremunerative? చెప్పండి. బ్రిటిష్‌వారి పెత్తనంలో షయిలాక్స్ లాగా, money-lender mentality తో unremunerative అని ప్రజాస్వామిక ప్రభుత్వము, రైతుబంధువనే ప్రభుత్వం అనవచ్చా? అంటే మనం సహింపగలమా? Money-lender attitude తో కాకుండా human angle నుండి, modern and progressive affect తో యీ వ్యవసాయశాఖను తీర్చిదిద్దుతారని ఆశిస్తూ నేనీ డిమాండును బలపరుస్తున్నాను.

శ్రీ టి నాగిరెడ్డి —అధ్యక్షా! ఈ డిమాండు చాలముఖ్యమైనది అయితే, ఇందులో నాలుగు వున్నాయి. ఒకటి అగ్రికల్చరు, రెండు యానిమల్ హజ్‌బాండరీ, మూడు ఫిషరీస్, నాలుగు ఫారెస్టు ఈ అడవిలోనుంచి నేను దేనిని కోరుకుందామా అని బయలుదేరాను. అగ్రికల్చరుగురించి చాలమంది మాట్లాడతారు, ఎట్లాగూ నేను జనరల్ డిబేటులో ఎంతబ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించారో చెప్పనేచెప్పాను, కాబట్టి నేను దానిని గురించి యిప్పుడు ఎక్కువగా చెప్పదలచుకోలేదు తిమ్మారెడ్డిగారు చాల తెలివైన మంత్రి అందుకని, వారు నాలుగవప్లాను టార్గెట్సు యిచ్చారుకాని మనము ఆచీవ్ చేసినది చెప్పలేదు. He believes only in targets and not in speaking of what we have achieved so far Therefore, I leave the targets to themselves and wait for my chance after about 3 years to tell him that what he has planned for is not going to be achieved under him or his policies Therefore, I leave it at this Then let

me take up the question of animal husbandry ఇదికూడ చాల సదుద్దేశంతో ప్రారంభించారు. మనదేశంలో మనం చాల తక్కువ పాలు, మాంసం, గుడ్లు తింటున్నాము అని, ఎంత తింటున్నామో లెక్కవేసి, యీనాడు పర్ డె కన్సూమ్ చేసేది 0 026 కోడిగుడ్లు తింటున్నాము అన్నారు. దానిని పెంచడానికి ఈ డిపార్టుమెంటు వుంది అని వ్రాశారు. ఈ డిపార్టుమెంటుమీద నేను విమర్శ చాలసార్లు పెట్టాను. మనం ప్రాథమికమైన కర్తవ్యాలు నెరవేర్చక యీ కర్తవ్యానికి పూనుకుంటే పది సంవత్సరాలకుపైగా ఖర్చుచేస్తూనే వుంటాము, దీనివల్ల సామాన్యమానవునికి కలిగేఉపయోగం గుండుసున్న అని చెప్పినా వారికి తట్టలేదు. వారు చెబుతూనే వుంటారు, పౌల్ట్రీ డెవలప్‌మెంటు కావాలి, పిగ్గరీ డెవలప్‌మెంటు కావాలి, పిగ్స్ డెవలప్ చేస్తాము తినండి అని ఇప్పుడు నేను దానిని గురించికూడ చెప్పడంలేదు అనవసరమైన ఖర్చు, అసమర్థంగా ప్రభుత్వం అనాలోచితముగా పెట్టుతున్న దండుగ మారి ఖర్చు అని చెప్పి ఆ విషయం విరమిస్తాను ఈనాడు ఫిష్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నాము, అది చేతికి అందదు తప్పించుకుతిరగడం దానికి చాల అలవాటు నాచేతినుంచి తప్పించుకు తిరుగుతుంటే ఆ చేపలను పట్టాలనే పెద్ద ప్రయత్నంలో వున్నాను నేనిప్పుడు. This demand has been one of the worst demands దీనిని నేను వరసగా చదువుతూ వుంటే ఆశ్చర్యం వేసింది. ఈ రిపోర్టు చదువుతూ వుంటేనే—అసలు యీ డిపార్టుమెంటును ఇప్పుడు వుండే అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లోనే వుంచేటట్లయితే దీనినసలు రద్దు చేయవచ్చునని నేను వ్యాఖ్యానిస్తున్నాను. దీని ప్లాన్ స్కీమ్స్, నాన్ ప్లాన్ స్కీమ్స్ అన్నీ యిచ్చారు, వీరు యిచ్చిన మోతాదులోనే చూచి, అభివృద్ధి ఎందుకు చూపించలేదు అనేది నేను క్లుప్తంగా ప్రస్తావిస్తాను మనకు ఇన్‌లాండ్ ఫిషరీస్ వున్నాయి. బహుశః మన దేశంలో, మన రాష్ట్రంలో ఇన్‌లాండ్ ఫిషరీస్ ప్రధానమైనదని చెప్పవచ్చు, సీ బోరన్ ఫిషరీస్ కాక, దానిని గురించి వ్రాస్తూ మొత్తం ఎంత ఇన్‌లాండ్ ఫిషరీస్‌లో డెవలప్ చేయగలిగాము అనే విషయం ప్రస్తావించలేదు. ఇప్పుడు రానురాను చేపలు తక్కువైపోతున్నాయి. అనంతపురంలో ఎట్లాగూ లేవు ఆ డిపార్టుమెంటు ఒక ఆఫీసు ఎక్కడైనా ఆ కొండలలో ఉత్పత్తి చేద్దామని పెట్టుకుందేమో నాకు తెలియదు

శ్రీ జి సి వెంకన్న :— అనంతపురం జిల్లాలో కావలసినన్ని చేపలు వున్నాయి.

శ్రీ టి. నాగిరెడ్డి — పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలనుంచి వచ్చే మిత్రులు చెప్పిన దానినిబట్టి అక్కడ చేపలు దొరకడం లేదని తెలుసు. హైదరాబాదులో కూడ చేపలు సప్లయి చేస్తుంటే మరి అవి మంత్రులకు, పెద్ద పెద్ద ఆఫీసరులకు ప్రతి రోజూ దక్కుతున్నాయేమో కాని సామాన్య మానవునికి యిక్కడ ఎక్కువగా దొరుకుతున్నాయని నేను అనుకోవడం లేదు. చేస్తున్నారా లేదా అనేది విచారించుకోడానికి తగిన స్టాటిస్‌టిక్స్ కూడ యివ్వలేదు, వీరూ తెలివైనవారే, ఏమి యివ్వాలో, ఏమి యివ్వకూడదో జాగ్రత్తగా ఆలోచించి లెక్కలు పెడుతూ వుంటారు కాబట్టి యీ విధంగా చేశారు లెక్కలు యిచ్చినవి చూదాము. సీడ్ కలెక్షను చాల ముఖ్యమైనది, ప్రాథమికమైనది. సీడ్ కలెక్ట్ చేస్తేనే చేపలు పెరుగుతాయని, సీతి

బోధ చేస్తుంటారు. లెక్కలు చూస్తే ఎస్టిమేటెడ్ ప్రొడక్షనుకు, యాక్చువల్ ప్రొడక్షనుకు లెక్కలు చూస్తే—1964–65 లో 93 లక్షల సీడ్‌లింగ్స్ తీసుకు వచ్చారని, 1965–66 లో 151 లక్షలు సంపాదించారనీ, 66–67 లో 140 లక్షలు సంపాదించారని వుంది అంటే 140 లక్షలకు దిగిపోయిందన్నమాట దీనిని లెక్క పెట్టలేము ఎన్ని చేపలు వచ్చాయో తెలియదు, మనం వేసిన వాటిలో నుంచి చచ్చినవి చస్తాయి, బ్రతికినవి బ్రతుకుతాయి, వాటిని ఎక్కడ లెక్కపెడతాము వారి లెక్క ప్రకారము తగ్గింది వెదర్ కండిషన్స్ బాగా లేవు అని కారణం వ్రాశారు 1965–66 లో వెదర్ కండిషన్స్ 1966–67 కంటె స్టిల్ వర్స్ అని,— బ్రహ్మానందరెడ్డిగారు బడ్జటు ఉపన్యాసములో కూడ 65–66 కంటె 66–67 కొంత మెరుగు అనీ చెప్పారు. మరి, వీరికి మాత్రం ఆ మెరుగు కనుపించలేదు కాబట్టి తగ్గిపోయింది. ఇక్కడనే యింకొకటి కూడ వ్రాశారు. ఈ సీడ్ అమ్మినందువల్ల 3.17 లక్షల రూపాయలు వచ్చాయని వ్రాశారు. ఇక్కడ యీ మాట వ్రాశారు అయితే, ఎక్కడ అమ్మారని చూస్తే పుస్తకంలో యింకొకచోట వున్నది. డెవలప్‌మెంట్ ఆఫ్ ఫిషరీస్ ఇన్ బ్లాక్స్ అనేదాంట్లో యీ 3 17 లక్షలు వుంది ఒక్కొక్క బ్లాకుకు 15 వేల రూపాయల సబ్సిడీ యిస్తాము, గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ యిస్తాము ఈ సీడ్ వారికి యిచ్చినందుకు కొన్ని రూపాయలు మినహాయిస్తాము, ఆ మినహాయించుకున్న డబ్బు యీ 3.17 లక్షలు అని వుంది అది అమ్మినట్లు లెక్క ఇట్ యీజ్ ఎ బుక్ అడ్జస్ట్‌మెంట్ ఇది తెచ్చి ఇంత సీరియస్‌గా అసెంబ్లీ ఫ్లోర్‌మీద రిపోర్టు మాదిరిగా పెట్టి ఇట్లా అమ్మినదాని ఫలితం 3 17 లక్షలు ఇది సంపాదించామని చెప్పడం—దీనిని ఏమనాలో నాకు అర్థం కావడం లేదు At least some of us who are experienced in all these things cannot be deceived కనుక యీ పద్ధతి చాల దుర్మార్గమైనదని చెప్పదలచుకున్నాను. అంతకంటె ఎక్కువ చెప్పదలచుకోలేదు వారి అసమర్థతవల్ల వారి డిపార్టుమెంటులో ఈనాడున్న లంచగొండి తనం ఎంత దూరం వచ్చిందంటే నేడు ఈ లెక్కలు ఈ రూపంలో ఇవ్వడంలోనే అర్థమవుతోంది. మరొకటి తీసుకుందాము. లైసెన్సింగ్ స్కీము అన్నారు. లైసెన్సులు పెరిగాయి బ్రహ్మాండంగా, ఇపుడు ఉన్న administrators వచ్చిన తరువాత బాగా పెరిగాయి డబ్బు ఏ మోతాదున పెరిగింది ? ఎందుకు పెరుగలేదు ? కారణం నాకు తెలుసు, అందుకే కాబోలు Fisheries department చర్చకు రాకముందే నేను 1, 2 short notice questions ఇస్తే వాటికి సమాధానం చెప్పడానికి డిపార్టుమెంటు వారికి సాధ్యం కాకపోయింది. నేను ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు డిపార్టుమెంటు హెడ్‌క్వార్టర్సులోనే దొరుకుతాయి, నేను అదే రోజున ఇచ్చిన ప్రశ్నలకు విజయభాస్కరరెడ్డిగారు కవిరి నుండి సమాధానం తెప్పిస్తే బ్రహ్మానందరెడ్డిగారు అనంతపురం నుంచి పశ్చిమ గోదావరి జిల్లానుంచి ఖమ్మంమెట్టు నుంచి సమాధానాలు తెప్పించుకోగలిగితే అసమర్థులైన మంత్రులు Fisheries department ను చేతులలో పెట్టుకుని నేను వేసిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం తెప్పించలేదు. అందులో గూడుపుఠాణీ ఉందనా ? అసలు ఈ Fisheries department తిమ్మారెడ్డిగారి చేతులలో నుంచి ఎందుకు జారిపోయింది ? Agriculture తోను animal husbandry తోను సరిసమానంగా అక్కడే ఉండడానికి

బదులు నేరుగా వచ్చి వీరి చేతులలో ఎందుకు పడింది ? వారి బుట్టలో ఎందుకు పడింది ఈ fish ? అక్కడే ఉంది fishy development ! ఈ డెవలప్‌మెంట్ ఎక్కడకు తెచ్చింది ? ఇది చాలా dangerous game ఆడుతున్నారు. నేను ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను ఈ సంవత్సరమే చిన్న ప్రశ్న పంపాను వారు ఎప్పుడు దీనికి సమాధానం ఇస్తారో, ఇవ్వరో నాకు తెలియదు. ఈ ప్రశ్నలో ఉన్న ఒక విషయాన్ని గమనించాలని కోరుతున్నాను Wether it is a fact that the department has issued licences to catch fish in Mungalur in Kollair lake in West Godavari District, wether it is a fact that an offer of Rs 40,000 - was rejected and wether the amount for which licence was granted was less than Rs 10,000 - and if so what are the reasons for the same ? నేను ప్రశ్న వేసాను. ఎందుకు రాలేదు సమాధానం ? I am charging that there is such an amount of currption going on in your department ఇంతకు ముందు charges ఉన్నవారిని విచారణ పూర్తి కాకముందే తీసుకువచ్చి డైరక్టరుగాను అసిస్టెంటు డైరక్టరుగాను నియమిస్తే ఏ డిపార్టుమెంటు అయినా బాగా నడుస్తుందా ? దానికి answer ఇవ్వడానికి ధైర్యం చాలక డిమాండు అయిపోయిన తరువాత ఎప్పుడో అందరు ఇంటికి వెళ్ళిపోయేటప్పుడు సమాధానం ఇస్తే కడపట ఎవరూ శ్రద్ధ జూపరులే అనే psychological ఆలోచన వల్ల మొత్తం ఈ లైసెన్సింగ్ స్కీము నాశనం చేస్తున్నారు అని మంత్రిగారికి సవినయంగా చెప్పదలచు కున్నాను. ఇక mechanization—we are in the field of mechanization nowadays, మెషినరీ సంగతి మనకు తెలుసు, Fisherman కు 220 పడవలు ఇచ్చారట, ఇచ్చిన మాట చెప్పారు కాని అవి ఏమి చేస్తున్నాయో చెప్పలేదు ఎందుకు? చెబుతారా? ఏదైనా రిపోర్టు మాముందు పెడితే అర్థం చేసుకో డానికి వీలైనట్లు ఉండాలి, ఒక్కొక్క పడవ దినానికి రు. 500 లు విలువగలిగిన చేపలు పట్టగలుగుతుందట. పట్టగలుగుతుందని చెప్పారు కాని ఎన్ని పట్టారో చెప్పరేమి? పట్టినవన్నీ చేతులలో నుంచి జారిపోయినాయా అని అడుగుతున్నాను. ఈ పడవలలో ఎన్ని మీ చేతులలో ఉన్నాయి? ఎన్ని సక్రమంగా పని చేస్తున్నాయి? ఎట్లా పని చేస్తున్నాయో చెప్పడానికి ఒక దృష్టాంతం చెబుతాను 120 పడవలలో నలుగురు పడవల వాళ్లు మాత్రమే వారికి ఇవ్వవలసిన డబ్బు చెల్లించగలుగుతున్నారు కాని మిగతా వారు చెల్లించడం లేదు. ఆ పడవలు ఎక్కడ ఉన్నాయో తెలుసునా—తెలియదు ఎందుకు చెప్పరు ఆ మాట. 3-3½% మాత్రమే successful. అయిన ఈ విషయాన్ని దాచి పెట్టడానికి చేసిన ప్రయత్నం ఏమీ బాగాలేదని చెప్పాలి. సొసైటీని గురించి చెప్పారు. కోనసీమ మాస్టర్ ప్లాన్‌లో వ్రాస్తూ బ్రహ్మాండమైన సొసైటీలు డెవలప్ చేస్తున్నామని దానికి 25 లక్షలు ఖర్చు చేసామని అది బ్రహ్మాండంగా అభివృద్ధి అయిపోతూనే ఉందని చెప్పారు. కడపట వదిలారు—చావు సంగతి చల్లగా చెప్పాలట లేకపోతే గుండె పగిలి చస్తాడు. The Society has earned a profit of Rs 1 222/-plus 25 nP. ఇదీ సాధించింది ; ఇదీ రిపోర్టు. చేపలు పట్టే వారికి మనం ఇవ్వవలసిన నైలాన్‌నెట్లపై రిబేటు ఇవ్వకుండావారి నుంచి దోపిడీ చేసిన లాభాలుగా చెబుతున్నామా? ఇన్ని లక్షలు ఖర్చు చేసినది ఎందుకు? ఇందులో జరిగే కుంభకోణం ఏమిటి? దానిని గురించి విచారించే వారు ఎవరు? అత్యాశ్చర్యకర

మైన విషయం. చేపలు transport కావాలి కదా, చచ్చిపోయిన చేపలను ఎవరూ కొనరు. బ్రతికి ఉండగా తీసుకురావాలి లేదా fresh గా ఉండాలి Transport కు 17 vehicles పెట్టారుట, 78 tons transport చేసారుట, సంవత్సరంలో ఒక vehicle కు 10 టన్నులు చొప్పున transport చేసారన్న మాట దినానికి ఒకటన్ను మోసినది అంటే ఒక్కొక్క vehicle సంవత్సరంలో పని చేసినదని అర్థం, బ్రహ్మాండమైన achievement? అయితే ఈ 17 vehicles ఈ సంవత్సరంలో 8079 మంది మనుష్యులను మోసినాయట, అది కూడా లెక్కకట్టాను, దినానికి 5 మంది ఒక్కొక్క vehicle లో ప్రయాణం చేస్తే 475 మంది ఒక్కొక్క vehicles లో సంవత్సరంలో తిరిగారు అన్నమాట, అంటే ఒక్కొక్క vehicle 95 రోజులు పని చేసినది అన్నమాట అటువంటప్పుడు ఆ vehicles చేపలను ఎప్పుడు మోసి చస్తాయి? vehicles పెట్టింది ఎందుకు? Why deceive the Assembly and the people of this country that we are going to mechanise the whole thing and transport—నరసాపురం నుంచి హైదరాబాదు తెస్తారుట? కాకినాడ నుంచి హైదరాబాదు తెస్తారుట ఈ స్టేటుమెంట్సు పత్రికలలో చదువుతూంటే నాకు నోరు ఊరుతుంటుంది, నేను చేపలు ఎక్కువగా తినను. నాకంటె ఎక్కువగా మా సత్యనారాయణ రాజుకు ఊరుతుంటుంది, చేపలు మాత్రం దొరకవు. ఆ vehicles లో మనుష్యులే తిరుగుతూంటే ఆ మనుష్యులను చూచి చేపలు అనుకుంటామా? ఇది చాలా ఘోరమైనదని నేను అంటున్నాను, ఈ డిపార్టుమెంటుకు క్రొత్తగా వచ్చిన డైరక్టరును ఆయన మీద charges ఉండగానే డైరక్టరుగా చేసారు ఈ డిపార్టుమెంటు సర్వనాశనమైపోతోందిసుమా! నెపం మీ మీదే వేయాలి కాని మరెవ్వరిమీద వేస్తే న్యాయం కాదని ఈ charge మంత్రిగారి మీదనే వేస్తున్నాను. He will have to give answer for that మరొక విషయం Ice plant తెచ్చారుట. Cold storage పెట్టారుట, మంత్రి గారిని ఒక్కమాట అడుగుతాను. ఎన్నడైనా Public Accounts Committee రిపోర్టును చదివారా? ఒక్కసారి, చదవకపోతే పోనీ, చూడనైనా చూచారా? 10 లక్షలు రూపాయిలు ఖర్చు చేసి నాలుగు refrigerators plants తెచ్చారు, ఎమి చేస్తున్నాయో చెబుతారా? ఒక్కరోజునైనా ఉపయోగించారా? అందులో నుంచి ఎంత fish బైటకును తెచ్చారో చూచారా? అవి పనిచేయలేదు. ఆ విషయం మా ముందు ఎందుకు పెట్టలేదని ఆడుగుతున్నాను, ఈ line లో మీరు సక్రమంగా పని చేసారా దయచేసి వివరించాలని కోరుతున్నాను, అందుకే చెప్పాను. ఈ డిపార్టుమెంటు fishery department అని. నేను మీ ముందు ఈ విషయమే పెట్టదలచుకున్నాను. మరొక విషయం గురించి చెప్పి పూర్తి చేస్తాను. ఈ డిపార్టుమెంటులో ఉన్నటువంటి పెద్దవారి మీద డైరుక్టరుగారి మీద యీనాడు యాంటీకరప్షను యొక్వయిరి జరుగుతున్నది ఇది ప్రప్రథమంకాదు, అధ్యక్షా, 1961 లో His case was referred for enquiry అప్పుడు గవర్నమెంటు సివియరు వార్నింగు యిచ్చినది. అయినా 1965 లో యీయనగారు డైరెక్టరు ఆయ్యారు అయిన తరువాత కూడా యిన్యూమిరబులు యిరెగ్యులారిటీను, సిస్పిషను ట్రాన్సాక్షన్సు మీద చార్జెను వచ్చాయి. వచ్చిన తరువాత ఐ.యే.యస్. ఆఫీసరును చేసి డైరెక్టరు పదవి నుంచి దించి, He wes transferred as the Principal of the Fisheries Training

Centre at Kakinada ఇక్కడ ఉంటే యెంక్వయిరీ సక్రమంగా జరగకుండా అడ్డుపడగలుగుతాడనే భయం చేత. కాని ఆయనకున్న పొలిటికలు యిన్ఫ్లుయన్సు వల్ల యిమ్మీడియటుగా ఆర్డరును కాన్సిలు చేయించుకుని He continued to be the Deputy Director ఒక సంవత్సరం డైరక్టరుగా ఉన్నప్పుడు యాంటి కరప్షను యెంక్వయిరీ జరుగుతూ ఉంటె He became the Director again యెట్లా సాధ్యమైనదని అడుగుతున్నాను Why this shady transaction has taken place in this department? What is the answer for that? ఈ షెడీడిల్సు ఉండబట్టి ఫిషరీస్ డిపార్టుమెంటు చాలా అఘోరమైన పరిస్థితిలో ఉన్నది ఇలాంటి ప్రశ్న వేస్తే దానికి కూడా సమాధానం చెప్పలేదు Whether an enquiry was conducted into the misappropriation charges against Sri M Lakshmanaswamy in 1964-65, whether the enquiring officer has submitted his report as early as October, 1965, whether any action has been taken on this report, whether in the meanwhile Sri Lakshmanaswamy has been promoted as Assistant Director of Fisheries డైరెక్టరుగా ప్రొమోటు చేయండి, అసిస్టెంటు డైరెక్టరుగా ప్రొమోటు చేయండి మొత్తం యీ ఫిషరీసు డిపార్టుమెంటు అంతా కరెప్టు అండ్ యినెఫిషియంటు అఫిషియల్సుచేత డామినేటు చేయించండి

Unfortunately is what we see in what is known as the report on this Demand I demand, Sir, that an enquiry by the M L. As and non-officials be immediately conducted into what has been happenning in the department during the past few years so that the truth will be out and corrupt officials will be dealt within a proper manner.

శ్రీమతి డి ఇందిర (తెనాలి) —అధ్యక్షా, మన దేశంలో ఆహార సమస్య అతి క్లిష్ట సమస్యగా రూపొందిన ఈ తరుణంలో రైతుకి ప్రోత్సాహం ఇవ్వడం యెంత అవసరమో గమనించినవారు దేశంలో యెవరూ కనిపించడం లేదు ప్రభుత్వంవారు వ్యవసాయంకొరకు యెన్నెన్నో క్రొత్త ప్రణాళికలను చేపట్టారు, యెన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు తలపెట్టారు యే నోటవిన్నా అధికోత్పత్తి అనే నినాదం వినిపిస్తోంది యే గోడమీద చూచినా ప్రకటనలు కనిపిస్తున్నాయి కాని ఆచరణలోకి వచ్చేటప్పటికి ప్రాక్టికలుగా యెంతవరకు యింప్లిమెంటు చేశామా అని చూస్తేమాత్రం యెక్కడ ఉన్నావే గొంగళీ అంటే వేసినచోటనే ఉన్నానన్నట్లు అన్నామనిపిస్తున్నది కోస్తా తీరం అనగానే సారవంతమైన భూములు, సంపన్నులైన రైతులు మీ అందరి హృదయాలలో మెదులుతూ ఉంటారు. కాని ఆ రైతు పండించే పంట వెనుక యెంత శ్రమ ఉందో, రైతు చిరునవ్వు వెనుక యెంత విషాదం ఉందో ఆలోచించేవారుగాని వారికి కావలసిన సదుపాయాలను గురించి తలచేవారుగాని కనిపించలేదు మొన్న మా తాలూకాలో దాళవా పంటకు నీరు యిచ్చారు. తీరా గింజ పాలు పోసుకుని గట్టిపడే సమయంలో కాలువలు కట్టేశారు. రైతు నోటి దగ్గరగా వచ్చిన ఫలాన్ని తన్నుకు పోయినట్లయినది పరిస్థితి. ఎరువులకొరకు, నీరుకొరకు అధికారులచుట్టూ తిరిగితిరిగి రైతు ప్రాణం సగం పోతుంటే దాళవా పంటకు వచ్చిన దోమకాటువల్ల మిగతా సగం పోయేటట్లు ఉంది సరే అయిపోయిన తరువాత జూను ఫస్టుకి నీరు యిస్తామంటే యెంతో సంతోషించారు, రైతులు నారు మళ్ళు పెరిగిపోయాయిగాని నీరుమాత్రం అందలేదు.

జూలై 11 వ తేదీన అధికారపూర్వకంగా వదిలినట్లు ప్రకటించారు. 11న వదిలిన మాట వాస్తవము 18కి కృష్ణా జిల్లాకి చాలినంత పారినమాట వాస్తవమే మధ్యలో నీరు ఏమయినదో భగవంతునికి తెలియాలి ఆ విధముగా పనికిరాని నారుమళ్లు పశువుల మేతకు ఉపయోగిస్తూఉంటే రైతులు ఆందోళనతో విత్తనాలకొరకు ఆఫీసర్ల దగ్గరకు పోతూఉంటే విత్తనాలు లేవన్న సమాధానం వినిపిస్తూంది అటువంటి పరిస్థితులలో యేమి పంట పండుతుంది, రైతు యేమి పండించగలుగుతాడని ఆలోచించేవారు కనిపించడం లేదు ఆ పంట అలా పాడైపోతూఉంటే యీ పంటకు పురిట్లోనే సంధికొట్టినదా అనిపిస్తున్నది. తరువాత రైతు పడ్డ శ్రమ మరచిపోయి ధాన్యం యింటికి చేర్చుకునే సమయానికి ప్రొక్యూరుమెంటు అంటూ హాజరవుతున్నారు అధికారులు. చిన్న రైతు, పెద్ద రైతు అనే తారతమ్యం గమనించకుండా వసూలు చేస్తున్నారు రైతుల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న యీ సమయంలో ధాన్యంమాత్రం కంట్రోలుకు యిచ్చి యే విధముగా బ్రతుకగలరు? భార్య, బిడ్డలను యెట్లా పోషించగలుగుతాడని ఆలోచించేవారు కనిపించడం లేదు తరువాత, రైతు పండించే ధాన్యానికి గరిష్ట ధర నిర్ణయించవలసినదిగా లేకపోతే నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోలులో పెట్టవలసినదిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తరువాత, అగ్రికల్చరు డెమాన్‌స్ట్రేటర్సును, యెక్సుటెన్షను ఆఫీసర్లను చాలా మందిని ప్రభుత్వం నియమించింది. వారు టెక్నికలుగా జ్ఞానం ఉన్నవారు. వారి టెక్నికలు నాలెడ్జి ఉపయోగించడం లేదని చెప్పడానికి విచారిస్తున్నాను పర్మిట్సుకి విత్తనాలకు వెళ్ళేవారికి సంతకాలు పెట్టడానికి పనికివస్తున్నారు గాని ప్రత్యక్షంగా రైతుతో సంబంధం పెట్టుకొనివారు కనిపించడం లేదు. సస్యరక్షణకొరకు, చీడలను అరికట్టడం కొరకు యెన్నో పథకాలను రూపొందించారు. చాలా దళాలను ఏర్పాటు చేశారు. విమానంద్వారా మందులను చల్లుతున్నారు. రైతు చీడపట్టిన సంగతి అధికారికి తెలిపి అధికారి ప్రభుత్వానికి మనవిచేసి ప్రభుత్వం మళ్ళీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరి విమానం వచ్చేలోపల ఆ అవసరమే లేకుండా పోతుంది. అంటే తెగులు తగ్గిందని భావించ కూడదు. తెగులుతోపాటు పంటకూడా పోతుంది అప్పటికి. కాబట్టి యీ ప్రభుత్వం కూడా రెండు మూడు హెలికాప్టర్లను యెందుకు పెట్టుకోకూడదని అడుగుతున్నాను. మానవ జీవితం క్షణికమైనది. మానవ జీవితంనుంచి జీవం యేమాత్రం లేని వస్తువు వరకు యిన్సూరెన్సు స్కీమ్సు ఉన్నాయి కాని రైతు యే పాపం చేశాడు అతను పండించే పంటకుమాత్రం క్రాపు యిన్సూరెన్సు స్కీము లేదు ఇంతవరకు యెప్పటి కప్పుడు అడుగుతూ ఉంటే రేపు మాపు అనే పదం వినిపిస్తున్నది గాని అమలులోకి రావడానికి చాలా జాప్యం జరుగుతోంది అధ్యక్షా. మా తెనాలి తాలూకాలో మేము భారీ పరిశ్రమలు కోరడంలేదు ఇచ్చినా నిర్మించడానికి మా వన్నీ పంటభూములేగాని తగిన తావుకూడా లేదు. మేము కోరేదల్లా సరియైన విత్తనాలు, సకాలంలో నీరు, ఎరువులు, మురుగు సౌకర్యములు మురుగు సౌకర్యాలు అంటే మా డ్రెయిన్సు గుర్తుకొస్తున్నాయి మాకు తుంగభద్ర డ్రెయనేకాదు, నాగార్జునసాగరులో చాలా వేల యెకరాలు సాగుకు పోతున్న నీరు మెరక ప్రాంతంనుంచి వచ్చే మురుగువల్ల మా భూములు మునిగిపోయే పరిస్థితికూడా యేర్పడుతుంది కాబట్టి ప్రభుత్వం యోచించి వాటికి సరియైన పథకాన్ని రూపొందించాలని కోరుతున్నాను. ఈ మధ్య పేపర్సులో

కొండ ప్రాంతమైన యేమాత్రం పంట భూములు లేని వైజాగు దగ్గర అగ్రికల్చరు రిసెర్చి యినిస్టిట్యూటు పెట్టబోతున్నామని ప్రకటించారు అక్కడ బంజరుభూములు విస్తారంగల సముద్ర తీరంలో భారీ పరిశ్రమలు నిర్మించి డెల్టా ప్రాంతంలో అటువంటి యినిస్టిట్యూటు యిస్తే రైతులకు యెంతో మేలుచేస్తారని మనవి చేస్తున్నాను రైతులకు అధికారులు యే తరుణంలో యే విత్తనం వేయాలో, యే విత్తనంవల్ల యెక్కువ పంట వస్తుందో యెటువంటి యెరువులు యీ భూములు తీసుకుంటాయో సలహాలు యిస్తే దేశానికి అధికాహారోత్పత్తిద్వారా రైతులకు తోడ్పడగలరని మనవిచేస్తూ యీ డిమాండును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్ సిద్దారెడ్డి — వాటరు లేదని చెబుతున్నారు. వాటరు బాగా వచ్చింది. కృష్ణా ఆనకట్టదగ్గర స్పర్ల్పస్సు అయిపోతూఉంది. రెండు కెనాల్సు ఫుల్లుగా ప్రవహిస్తున్నాయి. ఇబ్బంది లేదు.

శ్రీమతి డి. ఇందిర·— సంతోషకరమైన విషయం శలవిచ్చారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— నాగార్జునసాగరు రిజర్వాయరు దగ్గర నీటి మట్టం గురించి శలవిస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి:— 448 అడుగులో యేమో వచ్చింది అన్నారు అది క్రిందికి వదిలిపెడతారు. నిన్నటికి 8 అడుగులు పెరిగింది.

श्री रामचन्द्रा रेड्डी (ओगोल) —अध्यक्ष महोदय । हमारे जिरात के मत्रीजी के प्रस्तुत किये हुअे डिमाडस् की मै ताअीद करता हू । मै समझता हू कि जिरात के लिये जिस अनुभवी व्यक्ति की आवश्यकता थी वैसे ही व्यक्ति का जिरात का मत्री बनना कास्तकारो के लिये और हमारे देश के लिये सौभाग्य की बात है । सब ही जानते है कि हमारा देश कृषि प्रधान देश है। हमारी ७५% आबादी जिरात पर निर्भर है। लेकिन अफसोस की बात है कि आजादी को हासिल किये हुअे २० साल गुजरजाने के बावजूद हम आज भी अपनी अनाज की जरूरत को पूरा नही कर पा रहे हे और पेट भरने के लिय दूसरे मुलको पर निर्भर है । हम जो प्लान्स बनाते है अगर बुरा न माने तो मै यह कहूगा कि वे अैसे है जैसे कि किसी राजा महाराजा के दस्तरखान पर एटम्स होते है । इस म बडी बडी बाते है और हमको छोटे छोटी योजनाओ की जरूरत है यदि हम एग्रिकलचर पर ज्यादा पैसा खर्च करे तब ही हम आगे बढसकते है और हमारा किसान सुखी होसकता है। इसपर विचार करना चाहिये । हमे पैदावार बढाने के लिये सबसे पहले यह देखना चाहिये कि हमको किस जमीन पर क्या फरटलाइजर देना चाहिये। और साथ ही soil test भी जरूरी है । लेकिन इसके लिये जैसा काम किया जाना चाहिये नही किया जारहा है। मैं कहूगा कि इस मकसद के लिये हर जिले मेsoil test के लिये केन्द्र खोले जाये । दूसरा नबर मेतुल्म को देता हू। कास्तकारो को पैदावार बढाने के लिये वक्त पर बीज सरबराह करना जरूरी है। लेकिन हम देखते है कि इसके लिये हुकूमत के जो प्लान है वे सिर्फ कागज पर रहते है । मै समिति अध्यक्ष रहचुका हू और अच्छी तरह जानता हू कि

काश्तकारो को बीज बोने के जमाने मे उनको बीज नही मिलता। फरट्लाइजर बारिश से पहले नही मिलता। उस समय मिलता है जब कि उसको लाने के लिये रास्ते नही रहते। काश्तकार उनको नही लेजासकते। मै कहूगा कि जून के महीने से पहले फर्टलाइजर्स और बीज काश्तकारो के घरो पर पहुचजाने की जिम्मेदारी महकुमे जिरात और हम लोगो को लेनी चाहिये। आपको यह सुनकर ताज्जुब होगा कि फर्टलाइजर्स के रेट्स २५ फीसद बढगये है। अफसोस की बात है कि हुकूमत इस ओर कोओी ध्यान नही देरही है। इस साल एक और बात यह हुओी कि आई एम एस लोन जो समितियो के जरये काश्तकारो को मिलता था वह भी नही मिला है। जो गरीब काश्तकार पैसा न होने की वजह से खाद नही खरीदसकते वे तडप रहे है। उन्हे यह लोन देने की आवश्यकता है। जो लोग यह लोन लेकर वापस नही किये है आप उनका लोन रोकसकते है लेकिन जो लोग तकावी वापस करदिये है उनको तो यह मिलना चाहिये। तकावी के प्रोसीजर के बारे मे भी मै यह कहूगा कि इसका प्रोसीजर बहुत लबा चौडा है। इसको कम किया जाना चाहिये ताकि काश्तकारो को आसानी हो। कपोस्ट की भी वही हालत है। यह सिर्फ कागजो पर है वहा जाकर देखे तो कुछ भी नही। इसी तरह से हरी खाद भी वक्त पर सपलाई नही होती। इस तरफ भी ध्यान देना चाहिये।

मै एक और बात यह कहूगा हमारा एग्रिकल्चर का स्टाफ यही बैठकर काम करता है। मै कहूगा कि जिरात के डाइरेक्टर, जाइट डाइरेक्टर, असिसटेंट डाइरेक्टर, डी ए ओज सब के सब जून में और पैदावार के जमाने मे फील्ड वर्क करें। वहा जाकर काम करे ताकि लोगो की रहबरी हो। काश्त के जमाने मे यहा बैठकर मीटिंग करने से क्या फायेदा।

एग्रिकलचर बढाने के लिये इरिगेशन की अहमियत को सब ही जानते है। हमारे पास कई पेरीनियल सोरसेस है जिनसे हम लिफ्ट इरिगेशन और अनिकट्स बनासकते हैं। इस के लिये ज्यादा फड देना और इसपर ध्यान देना जरूरी है। मै आशा करता हू कि हमारे मुख्यमत्रीजी और सिद्दारेड्डी साहब इसपर जरूर ध्यान देगे। और छोटी छोटी स्कीम्स लेगे ताकि काश्तकारो की भलाओी होसके। बावलियो में भी पानी कम होता जारहा है। उनमे से पत्थर निकालने की जरूरत है। इसके लिये बोरिंग सेट्स का इतेजाम करना चाहिये।

मै यह कहूगा कि जिसके पास जमीन है उसको काश्त के लिये पानी अवश्य मिलना चाहिये। मै कहूगा कि श्री ब्रह्मानन्द रेड्डी के जमाने मे हम जमीन रखने वाले कुटुम्ब को कम से कम दो तीन एकड पर पानी मिलने का प्रबन्ध अवश्य किया जाना चाहिये। ताकि आध्र प्रदेश की जनता श्री ब्रह्मानन्द रेड्डी को हमेशा हमेशा याद रखसके। और अब जो अन्न दाता का नाम मिला है वह नाम महान दाता के रूप मे जिन्दा रहे। मै भगवान से भी इस की प्रार्थना करता हू।

శ్రీ కె. విజయనరసింహారాజు (అత్తిలి):—అధ్యక్షా, వ్యవసాయశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు యిస్తున్నాను మన దేశానికి చాలా ముఖ్యమైన అంశాలలో వరి చాలా అవసరం వ్యవసాయ శాఖామాత్యులు తిమ్మారెడ్డిగారు రైతు పక్షపాతి అని గర్వపడుతున్నాము అందరు మంత్రులు రైతులని చెబుతున్నారు కాని తిమ్మారెడ్డిగారు ప్రత్యేక రైతు. రైతు పక్షపాతి కనుక ఆయనను రైతాంగం కొనియాడక తప్పదు. ఇదివరకు కర్నూలులో ఉండగా రైతు పక్షపాతి అని సెంట్రలు గవర్నమెంటు నిందావాక్యాలు చెప్పడం జరిగింది రైతు పక్షపాతి తిమ్మారెడ్డిగారు అని గర్వపడ్డాము గర్వపడుతున్నాము రైతుకు కావలసినది నీరు, విత్తనాలు, యెరువులు యెరువుల విషయంలో ప్రభుత్వం లోటు లేదని అంటారు కాని డిస్ట్రిబ్యూషను చేయడంలో చాలా పొరపాట్లు జరుగుతున్నవని మనవిచేస్తున్నాను దాన్ని గురించి శ్రద్ధ చేయాలని కోరుచున్నాను ప్రత్తి, పొగాకు వాణిజ్యపు పంటలు. అన్నింటికి నీరు అవసరమని ప్రత్యేకముగా చెప్పనక్కరలేదను కొంటాను మా జిల్లాలోని కాల్వలను సరిగా త్రవ్వడములేదు మురుగు కాల్వలను బాగుచేయడములేదు కాల్వలను త్రవ్వించి, మురుగు కాలువలను బాగుచేయించి వ్యవసాయాన్ని ఎక్కువగా ప్రోత్సహిస్తే ఆంధ్ర రాష్ట్రము అన్నదాత, అన్నపూర్ణ అని పేరు నిలపడానికి తోడ్పడుతుందని మనవిచేస్తున్నాను. మనము ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని పంపించేటప్పుడు అయినకాడికి ఇస్తున్నాము. కాని మనకు కేంద్రము సరఫరా చేసేవి మాత్రము ఎంత ధరవుంటే అంతధరకు కొనుక్కోవాలని అంటున్నారు మన రాష్ట్రానికి కావలసిన ధాన్యమునువుంచి మిగిలిన ధాన్యాన్ని సేకరించి చాల ఎక్కువ ధరకు అమ్మి లాభాలు తీయగలిగితేనే మనము అంటే కేంద్ర ప్రభుత్వమువారు జడుస్తారని మనవిచేస్తున్నాను భాక్రాడామ్‌వంటి వాటికి కేంద్ర ప్రభుత్వము పూర్తి సహాయము ఇచ్చి నాగార్జున సాగర్ విషయము వచ్చేటప్పటికి మన రైతులనుంచి డబ్బు ప్రోగుచేయాలనడము అన్యాయము దీనిని అరికట్టడానికి ఏ చర్య తీసుకోవాలో ఆ చర్య మంత్రిగారు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. మన ప్రభుత్వము వెనుక అసెంబ్లీ అంతా ఏకముగా support చేస్తుంది

చెఱుకు విషయములో చాల శ్రద్ధ చేయాలి చెఱుకునుంచి తయారయ్యే పంచదారనుంచి ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము వస్తున్నది ఒక ఎకరము వరి సాగుకు ఏ రు. 30 లో రు 40 లో పన్ను వస్తుంది చెరుకునుంచి కేంద్ర ప్రభుత్వానికయితేనేమి, రాష్ట్ర ప్రభుత్వానికయితేనేమి దాదాపు రు. 1,400 ల వరకు ఆదాయము వస్తోంది. ఒక టన్ను చెరుకు నుంచి ఒక టన్ను చక్కెర వస్తుంది ఆ చక్కెరకు రు 37 లు కేంద్ర ప్రభుత్వము, రు. 5 లు మన రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయము వస్తుందీ మనం ఇక్కడ పండించిన దానికి మనము రు 37 లు, కేంద్ర ప్రభుత్వము రు. 5 లు పుచ్చుకొంటే న్యాయముగా వుంటుంది. అందువల్ల ఈ చెఱుకు పంటను వృద్ధి చేయడానికి మన ప్రభుత్వము కృషి చేయాలి. ఆ చెఱుకు నుంచి చక్కెర తయారుచేస్తే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము వస్తుంది పోయిన సంవత్సరము చెఱుకు ధర చాల తక్కువగావుంది. బెల్లానికి ఎక్కువగా ఈ చెఱుకును ఉపయోగించారు. అందుచేత చక్కెర ఉత్పత్తికి చెఱుకు దొరకలేదు. చెఱుకు

దొరకాలి అంటే చెఱుకు ధరను ఎక్కువగా పెంచవలసి వుంటుంది బెల్లం ధర ఎక్కువ అయిపోయింది చెఱుకు ధర ఇలా తక్కువగానే వుంటే చక్కెర దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల చెఱుకు ధర పెంచడానికి ఆంధ్ర ప్రభుత్వము గట్టిగా కృ చేయాలని మనవిచేస్తున్నాను. చెఱుకు ధర పెంచకపోతే ఫ్యాక్టరీలకు చెఱుకురాదు చెఱుకు రాకపోతే పంచదార ఉత్పత్తి ఉండదు మేము ఏదో బెల్లం వాడుకొంటామనుకోండి టౌన్సులో వున్నవారికే పంచదార వుండదు ఇక్కడ తయారయిన చక్కెర మన ప్రభుత్వము ద్వారానే distribute అవాలి కేంద్ర ప్రభుత్వము ద్వారా distribute అవడము న్యాయము కాదని మనవిచేస్తున్నాను ధాన్యము మన అవసరాలుపోను ఇతర రాష్ట్రాలకు ఎలా ఎగుమతి చేస్తున్నామో అలాగే పంచదారకూడ మన అవసరాలు తీరిన తరువాత మిగిలినది ఇతర రాష్ట్రాలలో distribute చేయడానికి ఆలోచించాలి దీనిని గురించి తిమ్మారెడ్డిగారు, చాల తెలివిగల ముఖ్యమంత్రి గారు శ్రద్ధ తీసుకొంటారని అనుకొంటున్నాను. ముఖ్యమంత్రిగారు ఏదో మెత్త మెత్తగా మాట్లాడుతారు కాని తగువు పెట్టడము లేదని అనుకొంటువ్నాము ఇప్పుడు అన్ని రాష్ట్రాలలోకి మన రాష్ట ప్రభుత్వమే బలముగావుంది అందుచేత కేంద్రములో దెబ్బలాడి అయినా మన రాష్ట్ర అవసరాలు తీరేదానికి కృషి చేయాలి అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ భాస్కరరావు(కంకిపాడు) —అధ్యక్షా, సభ్యులముందు వుంచబడిన ఈ రోజు డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలిచాను మనది వ్యవసాయ రాష్ట్రము అన్న విషయము అందరికి తెలిసినదే అయితే దీనిని ఒక పరిశ్రమగా ఇంతవరకు ప్రభుత్వము గుర్తించినప్పటికి ఒక పరిశ్రమగా అవసరమైన అంగాలు ఏవయితే వున్నవో వాటిని సమకూర్చడానికి తయారుకాలేదనే విషయము కూడా స్పష్టమవుతోంది. ఉన్న నీటి వనరులను వినియోగించుకొంటున్నాము. భూమిలోపల ఎక్కడో వున్న నీటిని పైకి తీసుకుని రావడానికి వున్న పరికరాలు చాల పరిమితము Power drill గాని, hand drill గాని బహు తక్కువగా వున్నవి. వాటిని హెచ్చుచేస్తేనే తప్ప భూజలము పంటలకు ఉపయోగపడడానికి తగిన సావకాశము కన్పించడము లేదు. వ్యవసాయానికి కావలసిన, అవసరమైన ఎరువులు ఇతరదేశాల మీద ఆధారపడ్డము ఎంత తొందరగా విరమిస్తే అంత మంచిది ప్రభుత్వరంగములో ఎరువుల ఫ్యాక్టరీలు నిర్మిస్తేతప్ప ఎరువుల కొరతతీరదు, ఎరువుల సరఫరా సరిగావుండే తప్ప పంట దిగుబడి జాస్తిగా రావడానికి అవకాశములేదు పంట దిగుబడి ఎంత హెచ్చు అయితే మన రాష్ట్రము ఆదాయము అంత హెచ్చుగా వుంటుందనేది వేరే చెప్పనక్కరలేదు ప్రతి పంటమీద ఒక రకమైన కేంద్రీకరణ వుంటే తప్ప అన్నిపైర్లు సక్రమముగా అభివృద్ధి చెందడానికి తగిన సావకాశములేదు ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెరుకు విషయము మనవిచేశారు ఒక ఎకరము చెఱుకుమీద రైతు తీసే రాబడికంటె ప్రభుత్వానికి యిచ్చే రాబడి హెచ్చుగావుంది అనేది వారి అభిప్రాయములో వ్యక్తమైనది. ఇది వాస్తవము. ఒక ఎకరము చెరుకువేస్తే రు. 1300/-, రు. 1400/- లు ప్రభుత్వానికి పన్నుగా కడుతున్నారు. రైతు రు. 800/-,

రు 900/- ల వరకు పెట్టుబడి పెడుతున్నారు పెట్టుబడి. ప్రభుత్వానికి కట్టే పన్నులతో పోల్చిచూస్తే రైతుకువచ్చే ఆదాయము చాల తక్కువగా వుందనే విషయం గమనించాలని. ఈ సందర్భములో ప్రభుత్వము ఎందుకు మెత్తగా వుంటున్నదో అర్థము కావడములేదు మన మంత్రిగారు రైతు ప్రతినిధులు. కేంద్రాన్ని ఒప్పించ లేకుండా వున్నారు మన మెత్తతనము వారిని ఒప్పించడానికి వీలులేని పరిస్థితులలో వున్నదా అనేది జాగ్రత్తగా ఆలోచించాలి అవసరమయితే శాసనసభనుంచి రైతుల ప్రతినిధి వర్గాన్ని కేంద్రానికి పంపించి అయినా చెరుకుధర పెంచితేతప్ప రైతుకు ఏ మాత్రము గిట్టదని స్పష్టము చేయవలసిన అవసరమువుంది. ఇక మొలాసిస్ విషయము. ఎందుకయినా కొనుక్కొని వెళ్ళనివ్వండి సారా ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడుతుంది. మొలాసిస్ పాడిని అభివృద్ధిచేయడానికి ఉపయోగపడే వస్తువు రైతులు తమ పాడిని అభివృద్ధిచేసుకోడానికి వీలుఅయిన పదార్థాన్ని సారాకోసమో, మరొక దానికోసమో ఉపయోగించడము క్షంతవ్యమైన విషయముకాదు రైతులకు ఇచ్చేదానికి ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను.

వ్యవసాయము తరువాత పశుసంవర్ధకశాఖ చాల ముఖ్యమైనది. వ్యవసాయము కల్పతరువు లాంటిది అయితే పాడిపరిశ్రమ కామధేనువు వంటిది. ఇది రైతులకు ఉపవృత్తిగా వుంటున్నది రాష్ట్రవ్యాప్తముగా అన్ని గ్రామాలలోను విస్తరించివున్న శాఖ ఇది. దానికి అవసరమయిన సిబ్బందిలేదని మనవిచేస్తున్నాను ఇంకా ముందు ముందు అభివృద్ధి చెందవలసిన శాఖ ఏదైనావున్నదంటే అది ఈ పశుసంవృద్ధిశాఖ అని అందరూ గమనించాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే పశువులకు వైద్యం ఇచ్చే విషయంలో కాని, పశువులకు సంపూర్ణమైన ఆహారంఇచ్చే విషయంలో కాని, పశువులకు రోగనివారణ చేసే విషయంలో కాని, పాడిపరిశ్రమను అభివృద్ధిచేసే విషయంలో కాని, కోళ్ళ పందులు వీటి అభివృద్ధి విషయంలో కాని ఈ శాఖ ప్రధానమైన బాధ్యత వహించవలసివుంటుంది. అందుచేత ఈ శాఖయొక్క విస్తృతాన్నిబట్టి ఈ శాఖకు జరుగవలసిన న్యాయాన్ని హెచ్చుగా చేయాలని కోరుతున్నాను. ఈ శాఖ చాలా కీలకమైన శాఖ. దీనిలో వెటర్నరి లైవ్ స్టాక్ ఇన్స్పెక్టర్స్ దాదాపు 1100 మంది వున్నారు. వారికి ప్రమోషన్స్ లేవు. ఎప్పుడో బి. వి ఎస్. సి వారు తక్కువగా వున్నారనే కారణంతో ఈ శాఖకు ఎమర్జన్సి కోర్స్ క్రింద 1100, 1200 మందిని రెండు సంవత్సరాల కోర్సుపెట్టి వారిని తయారుచేసి ఆ తరువాత అవసరం తీరిందని అది మానేయడం జరిగింది. ఆ కారణంచేత వారికి ప్రమోషన్స్ మృగ్యమయ్యాయి. అందుచేత వారి అభివృద్ధిని కాంక్షించడానికి, వారికి హెచ్చుగా సౌకర్యాలు కలుగచేయడానికి ఏదైనా డిప్లొమాకోర్సు కాని, డిగ్రికోర్సుకాని వారికి ఏర్పాటుచేసి వారిని అభివృద్ధిచేస్తే తప్ప లేకపోతే గ్రామాలలోని రైతులకు, పశువులకు న్యాయంచేసిన వారం కాము అని మనవిచేస్తున్నాను. కీలక కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలలో వచ్చే సెమన్ సజీవంగా వున్నదో నిర్జీవంగా వున్నదో తెలుసుకోడానికి మైక్రోస్కోప్ వంటి పరికరాలు కూడా ఈ వి.ఎల్.ఎస్.ఐ.ల వద్ద వుండటంలేదు అటువంటి పరిస్థితులు వుండటంవల్ల సెమన్ ద్వారా హెచ్చు పర్సెంటేజ్ రావడంలేదు. చాలా తక్కువ ఫలితాలు లభిస్తున్నాయి. అందువల్ల మైక్రోస్కోప్‌వంటి పరికరాలను

వారికి సప్లయిచేస్తే పశుసంపదను అభివృద్ధిచేయడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి జంగారెడ్డి — అధ్యక్షా, వ్యవసాయ డిమాండు, ఇర్రిగేషన్ డిమాండు వచ్చినప్పుడే వర్షాలు పడ్డాయి బహుశా డబ్బు కొద్దిగా వుందని బడ్జెటు ప్రారంభం కాకముందు వర్షంపడింది తరువాత ముఖ్యడిమాండులు వచ్చినరోజున అన్నదాతకు మంచి అవకాశం కలిగించడానికి వర్షాలు వచ్చాయి. ప్రకృతిని సరైన పరిస్థితుల్లో పెట్టుకోడానికి ప్రభుత్వమేదైనా చేయాలి నేనిప్పుడు వ్యవసాయ డిమాండును గురించి మాట్లాడేటప్పుడు రెండు విషయాల గురించి మనవిచేయదలచుకొన్నాను. ఎరువులు విత్తనాలు ఇచ్చేటప్పుడు హై ఈల్డ్ వెరైటి అని హై బ్రీడ్ మొక్కజొన్న, ఒక బస్తా యూరియా ఇచ్చారు. అయితే రైతులు హైబ్రీడ్ మొక్కజొన్నను తీసుకువెళ్లి పారబోయడమో, నాలుగైదుసార్లు బాగా ఉడకపెట్టి తినడమోచేస్తూ వారి దగ్గర మామూలుగా వుండే మొక్కజొన్నకు ఆ యూరియాను వాడుతున్నారు ఈ సంవత్సరం హై ఈల్డ్ వెరైటిక్రింద తైచుంగ్ నేటివ్ మా తాలూకాకు మూడువేల బస్తాలు మంజూరుచేశారు మూడువేల బస్తాల యూరియా ఇచ్చారు ఈ విత్తనాలు మంచి విలువైనవని గవర్నమెంటు ధర 10, 12 రూపాయిలు వుంటే రైతులు 6, 7 రూపాయలకు తిరిగి అమ్ముకొంటున్నారు లేదా తింటున్నారు. వారు కేవలం ఎరువుల కోసం ఈ విత్తనాలు కొంటున్నారు చేపఎరను చూసి గాలం దగ్గరకు ఎలావస్తుందో అలాగే రైతులు ఎరువుకోసం ఆ విత్తనాలు కొంటున్నారు బ్లాక్ మార్కెటులో కొనడం కంటె ఇది నయం అని వారు ఎరువులకోసం విత్తనాలు కొంటున్నారు. అందువల్ల రైతులకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఎరువులకు విత్తనాలకు ముడిపెట్టకుండా వారికి ముందు ఎరువులు సప్లయిచేసి ఈ విత్తనాలు వాడితే మంచి పంట పండుతుంది అని వారికి తెలియపరచి, డిమాన్‌స్ట్రేషన్ జరిపి చూపించి, వూరూరా పదిఎకరాలలో గవర్నమెంటు తరపున ఆ విత్తనాలువేసి అక్కడ బాగా పండించి ఇదిగో ఈ విత్తనాలు వేస్తే బాగా దిగుబడి వస్తుంది అని వారికి ప్రోత్సాహం ఇస్తే వారు ఆ హై ఈల్డ్ వెరైటి వాడుతారు ఎరువులకు లింక్‌పెడితే రైతులు బాధ పడతారు విత్తనాలు వృథాపోతాయి. గత సంవత్సరం 12 రూపాయలకు 6 కెజిల హై బ్రీడ్ మొక్కజొన్న అమ్మితే రూపాయికికూడా కొనని పరిస్థితులు వున్నాయి. విత్తనాలకు ఎరువులకు అప్పులకు సంబంధించి కార్డు సిస్టమ్ ప్రవేశ ప్రవేశపెట్టాలని ప్రభుత్వ ఆలోచనలో వున్నట్లు పేపర్లో చదివాను.

ఇక మార్కెట్స్ విషయం వుంది. వరంగల్లు మార్కెటుకు పోయే రోడ్డు అంత రేగడి నేల వుంది. అక్కడ ఎడ్లు త్రాగటానికి నీరు వుండదు. డైరెక్టర్ గారికి, కమీషనర్‌గారికి మాత్రం ఎయిర్ కూలర్స్ పెట్టారు. అది ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఒక ఎయిర్ కూలర్ బయట 400,500 రూపాయలు వుంటే వరంగల్లు మార్కెట్ కమిటివారు 7,000 రూపాయలు పెట్టుకొన్నారు. వరంగల్లు మార్కెటులో వర్షంవస్తే మిరపకాయలు తడిసిపోతాయి, ఎడ్లు తడిసి పోతాయి, ఎడ్లు తడిసిపోతాయి. అప్పుడుకొనేవాడుకూడ కొనడు. మా మార్కెటింగ్ కమిటీ వారు యింకో ఘనకార్యం చేశారు. కోడిగుడ్లు, చేపలు, కూరగాయలు ఫ్రెష్

వెరైటీస్ చెడిపోకుండా వుండటానికి ఒక కూలర్ ఏదో కొన్నారు దానికి 50 వేల రూపాయలు ఖర్చుచేశారు అలాంటిదే కరీంనగర్‌లో కూడా ఒకటి కొన్నారు వీటికి సంబంధించి మూడు బోగస్ కంపెనీలు వున్నట్లు వింటున్నాము ఎప్పుడు కొటేషన్ వచ్చినా ఆ మూడు కంపెనీలనుండే వస్తున్నాయట ఆ కంపెనీలు మూడు ఎరుకా ఇంజనీరింగ్ కార్పొరేషన్, హాల్ ఇంజనీరింగ్ ఖైరతాబాద్, స్టీల్ ఇండస్ట్రీస్ హైదరాబాద్, చివరి రెండు కంపెనీలు హైయస్ట్ పెట్టడం ఎరుకా ఇంజనీరింగ్ కార్పొరేషన్‌నుండి కొంటున్నట్లు. దానికి డైరెక్టరుగారికి సంబంధం వున్నట్లు యాంటి కరప్షన్ పేపర్లో చదవడం జరిగింది. భువనగిరిలో ఒక కూలర్ 4,500 లకు గుడ్‌విల్ కంపెనీది కొని ఇక్కడ 7,500 కొన్నారంటే ఆ డబ్బు ఏమైనదో ఆలోచించాలి ఇవన్నీ ఎంక్వయిరీ చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. కరీంనగర్ మార్కెట్‌కు సంబంధించి ఇన్‌స్ట్రుమెంట్స్ రాకముందే కొటేషన్ రాకముందే డబ్బు ఇవ్వడం జరిగింది దీని ప్రొప్రయిటర్ రహెమాన్ వున్నారు వారి యొక్క మోటార్ డ్రైవర్‌కు కన్‌స్ట్రక్షన్స్ జరపవలసిందని వారికి 2,500 ఎడ్వాన్స్ ఇచ్చారు కాని ఇంతవరకు ఇటుక, సున్నం, రాతూ ఏవీరాలేదు దానిగురించి కూడా ఎంక్వయిరి చేయించాలని కోరుతున్నాను. కరీంనగర్ మార్కెటింగ్ యార్డుకు గవర్నమెంటు ఎకరం మూడువేల రూపాయలకు అమ్మినప్పుడు ఇంజనీర్ ఆ స్థలం బాగున్నదన్నప్పటికీ డైరెక్టరుగారు అది వినక ఆరు మాసాల తరువాత మూడు వేల ఖరీదు వున్న స్థలాన్ని 30 వేలు పెట్టి కొన్నారు ఇంకాకొన్ని రూపాయలు చెల్లించాల్సికూడా వుంది కోపరేటివ్ సొసైటీనుండి వసూలుచేసిన 15 వేలు ఇంకా అమ్మినవారికి ఇవ్వలేదు. కనుక ఏ రైట్స్ వున్నాయో అవి ఇంకా మార్కెటింగ్ సొసైటీకి ఇవ్వలేదు. మార్కెటింగు కమెటీకి యివ్వవలసిన హక్కులు దానికి యివ్వలేదు టైములేదు కాబట్టి ఆ వివరాలు నేను చెప్పదలచలేదు. 5 నిమిషాలు టైముయిచ్చి, 5 డిమాండ్ల మీద మాట్లాడమంటే ఎట్లాగ? సవినయముతో నేను మనివిచేసేది, ఆ విషయంలో ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను

మత్స్య పరిశ్రమ ఉంది, తాలూకాలెవెలులో Fisharmen Co operative Societies ఉన్నాయి అక్కడ చిన్నచిన్న కుంటలు చెరువులు ఉన్నాయి. వీటి మీద గ్రామ పంచాయతీలకు అధికారం యిచ్చారు వాటిని వేలం వేసి ఆదాయం సమకూర్చుకోవాలని, గ్రామపంచాయతీలకు అధికారం యిచ్చారు. చాపలు అంటే తెలియని వాళ్లు దానిని వేలంలో పాడుతున్నారు. కొన్నిచోట్ల వేలంలో ఎవరురాక, తరువాత సీజనులో ఆ చేపలను పట్టుకొంటున్నారు దున్నేవాడిదే భూమి, గీసే వాడిదే చెట్టు అన్నట్లు, చేపలు పట్టేవారిదే చెరువులు-కుంటలు అనే సూత్రాన్ని అమలు జరపాలని కోరుతున్నాను. అలా చేయకపోతే డబ్బువున్న వారిదే రాజ్యం అయిపోతుంది

సకాలంలో మందులు సప్లయి చేయనందున పశువులు చనిపోతున్నాయి. జిల్లా ఆసుపత్రులకుకూడ మందులు సప్లయిచేయడం లేదు మేలిరకం పశువులు ఉత్పత్తి ఎలా ఉన్నా, ఉన్న పశువులు చనిపోతున్నాయి. వర్షాలు పడకముందే, ఈ మందులు సప్లయి చేయాలని కోరుతున్నాను. ఎందుచేతనంటే ఆ గడ్డి తింటే జబ్బులు

వస్తున్నాయి పశుసంపదే దేశసంపద కాబట్టి దీని విషయమై శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి సూర్యనారాయణ (పాయకరావుపేట) —అధ్యక్షా, మనదేశంలో వ్యవసాయం చాలా ప్రధానమైన స్థానం వహించింది వ్యవసాయానికి, నీటిపారుదల సౌకర్యాలు చాలా అవసరం ఈ నాడు మనం నాగార్జునసాగర్ మొదలైన ప్రాజక్టులను కడుతున్నాం చాల సంతోషం కాని గ్రామాలు అభివృద్ధికావాలంటే చిన్న చిన్న ప్రాజెక్టులను కట్టవలసి ఉన్నది. వ్యవసాయకూలీలకు భూమిలేనివారికి రెండేసి ఎకరాలు యిస్తామని అన్నారు. ఇంకా అది అమలు జరుపలేదు. ఎక్కడ యిచ్చినచోట్ల వారికి సేద్య సౌకర్యాలులేవు ఉమ్మడిగా పది ఎకిరాలు ఉన్న చోట్ల కూడ ఒక బావి త్రవ్వించి, వారికి Pumping set యిప్పించాలని కోరుతున్నాను. అలా నీటిపారుదల సౌకర్యాలు కలిగించి, సకాలంలో ఎరువులు సప్లయిచేసిననాడు, ఆహార కొరత ఉండదు మా జిల్లాలో వ్యవసాయ తరుణం దగ్గరకు వచ్చినప్పుడు ఎరువులు యిస్తున్నారు జూన్ మొదటి వారంలోనే, యిట్టి ఎరువులు యిచ్చినట్లయితే బాగుంటుందని, అది చాలా ఉపయోగకారిగా ఉంటుందని మనవిచేస్తున్నాను. పంటలు పాడైన ప్రాంతంలో అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు విత్తనాలు యిస్తున్నారు. మా నెల్లిమర్ల బ్లాకుకు తడుపు ధాన్యాన్ని, తూర్పుగోదావరి జిల్లానుంచి 100 బస్తాలు పంపారు ఇందులో ఒక్క నారుకూడ రాలేదు తడుపు ధాన్యంవలన ఉపయోగం లేదు. నేరుగా రైతులకే ఆ అవకాశం యిస్తే వారే మంచి విత్తనాలను సేకరించు కొనుటకు వీలు ఉంటుంది. ప్రభుత్వం May నెలలో ఆ విత్తనాలు కొనుక్కోవడానికి పర్మిషన్ యిస్తే బాగుంటుందని, నా మనవి. మొలాసిస్ Permits ఉన్నాయి. ఆ పెర్మిట్సు ఇండస్ట్రియల్ లెవెలులో పోతున్నది. భూసారాన్ని రక్షించడానికి మొలాసిస్‌ను ఎరువుగా ఉపయోగించవచ్చు. అందుచేత దానిని రైతులకు యిప్పించాలని కోరుతున్నాను మాదగ్గర ఏటికుప్పాక ఫ్యాక్టరీ ఉంది. ఆ ఫ్యాక్టరీలోని మొలాసిస్‌ను, ఆ ప్రాంత రైతులకు యిప్పించాలని కోరుతున్నాను. ఈ మొలాసిస్‌ను ఇండస్ట్రియల్ లెవెలులో పోకుండా చేయాలని కోరుతున్నాను అగ్రికల్చరల్ లేబరుకు కనీస వేతనాల చట్టం ఉంది అందులో పురుషునకు 1-4-0. స్త్రీకి 0-12-0 ఉంది. బయట 3 రూపాయిలు, రెండు రూపాయిలు యిస్తున్నారు అందుచేత ఆ Minimum Wages Act ను సవరించాలని కోరుతున్నాను యాక్టులో ఉన్నకనీస వేతనాలకంటె బయట ఎక్కువ వస్తున్నాయి. అందుచేత యాక్టును సవరించాలని కోరుతున్నాను. బావులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలని కోరుతున్నాను. Pumping sets కూడ సప్లయిచేయాలని కోరుతున్నాను. మెరక ప్రాంతాలకు ముందు యివ్వాలని కోరుతున్నాను. వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి, Pumping sets చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. వెంకటరత్నం (సాంపర) .—అధ్యక్షా, వ్యవసాయశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను మొత్తం 584 54 లక్షలు, ఈ డిమాండుకు కేటాయించారు. ఈ మొత్తం చాలదని నా అభిప్రాయం ఉద్దేశించిన ఉత్పత్తిని, లక్ష్యాన్ని సాధించాలంటే మేలురకం ఎరువులుసప్లయిచేయడం,

మేలురకం బీజసేకరణ, సస్యానికి తరుణంలో నీరు పెట్టడం, సస్యసంగ్రహణ, సస్యమును నిల్వచేయుట, దానిని సేకరించుట ఈతి బాధలను నివారించుట మొదలైన విషయాలపై శ్రద్ధవహించాలని కోరుతున్నాను ఆధునిక పద్ధతులపై వ్యవసాయాన్ని పెంపొందించాలి.

"ధరవుస లావునన్ కృషిక వేయి విధంబుల
కల్గినన్ దొరకునే ఫలంబు ?
తిరితోన తిగుపక్షంబులేక"

అన్న భారతసూక్తి ఉన్నది. తగిన సమయానికి నీరులేకపోతే ఏమీ చేయలేము. ఇది నగ్న సత్యము వ్యవసాయాభివృద్ధికి మేలు రకాల విత్తనాలను సేకరించడం, నూతన పరిశోధనలను చేయడం జరగాలి. ఇదేగాక రైతుకు ప్రోత్సాహం యివ్వడానికి, demonstration చేసి చూపించడానికి farms చాలా కావాలి మనం చేసే సహాయం మీదనే ఆధారపడి వుంటుంది తైచింగునేటివ్, అనేక రకాల హెచ్చు దిగుమతి అయ్యే రకాలు రావాలి. అన్ని ప్రాంతాలకు సరిపోయేటటువంటి సరియైన అభివృద్ధి కనుపించడం లేదు పంచదార మిల్లుకు పనికివచ్చే చెఱకు జబ్బులకు లోనౌతున్నాయి కొత్త రకాలను కనిపెట్టవలసిన అవసరం వుంది కొబ్బరి తోటలు చాలా అవసరం coconuts are the currancies of the East అన్నారు మామిడి, సపోటాలు మొదలైన వాటిని అభివృద్ధి పరచాలి అరటి తోటలు చాలా అవసరం ఆహారంగా ఎంతో ఉపయోగకారి. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం Crop pattern మార్చాలి వాణిజ్య పంటలను ఎక్కువగా పండిస్తే ఆహార పంటలను పండించడానికి తగినంత భూమి వుండదనే నా అభిప్రాయంన వాణిజ్య పంట పండించే చోట్ల ఆహార ధాన్యాలను కూడా ఇన్ని ఎకరాలలో పండించాలని నిర్భంధాలు పెట్టాలని మనవిచేస్తున్నాను. ఇది చాలా అవసరం, ఎరువులు రసాయనికి ఎరువులు ముఖ్యంగా రావాలి. బ్లాకు మార్కెట్టుకు పోతుంది హెచ్చు భాగం ప్రజానీకంలో పాదుకుపోయింది రసాయనిక ఎరువులుభూమికి ఏ మాత్రం లాభం లేదు Physical condition of the soil will be completely destroyed in altrenative year in due course అందుకని ముఖ్యంగా Green-Mamue నిర్భంధంగా ఉపయోగించేటట్లు department ద్వారా ప్రవేశ పెట్టాలి. ఏ అవాంతరం అయిన వచ్చి ఎరువులు తయారు కాని పక్షంలో ప్రతి సం॥రం రైతు కష్టపడవలసివస్తుంది పోగాకు బాగా develop అయిన వాణిజ్య పంట. ఎరువుల సప్లై విషయంలో కావలసినన్ని ఎరువులు supply కావడంలేదు Demand హెచ్చుగా వుంది Production తక్కువుగా వుంది. సక్రమ పంపిణికి పూనుకోవలసి వుంది Market facilities కావాలి. తాలూకా కేంద్రాలలో Marketing Facilities ఏర్పాటు చెయ్యాలి రైతుకు పండిన పంటకు సక్రమమైన రేటు రావడం లేదు Marketing Facilities యివ్వడం అవసరం పశు సంపద అభివృద్ధి చేస్తున్నారు చాలా సంతోషం. పాల పరిశ్రమ అభివృద్ధి చెందాలి ముర్రాజాతి గేదెలు చాలా మంచివి. పుంగనూరు ఆవులు చాలా తక్కువ ఖర్చుతో పెంచవచ్చు. బర్కీ

crossbread చాలా పాలిస్తాయి. మేకలు, గొర్రెలు పెంపకం అవసరం బళ్ళారి " రాం మరియు యిమ్ " ఉన్నికి ప్రశస్తమైనవి. వాటిని కూడా ఎక్కువగా పెంచాలి. కోళ్ళ పెంపకం అత్యవసరం లెన్‌హారన్, రోడ్ఐలెండ్, బ్లాక్ మోనార్కు రకాల కోళ్ళను పెంచుతున్నారు వాటికి తెగుళ్ళులోను కాకుండా చేయవలసిన అవసరం వుంది ముఖ్యంగా కావలసిన వ్యవసాయ విజ్ఞాన శాస్త్రం, సారస్వతం ప్రజలకు అందచెయ్యాలి ఎక్కువగా అచ్చు వేయించి ప్రజలకు అందచెయ్యాలి. స్వర్గీయ గోటేటి జోగి రాజు పంతులుగారు వ్యవసాయ గ్రంధాలు అచ్చు వేయించారు వాటిని రివైజు చేయించి ప్రత్యేకంగా ఆంధ్ర గ్రంధాలయంవారి ద్వారా పంచిపెట్టవలసిన అవసరం వుంది భూసార సంరక్షణ గురించి శ్రద్ధ వహించాలి వ్యవసాయ విత్తనాల సేకరణలో-సరియైనవి యివ్వడానికి డిపార్టుమెంటు వారు Seed farum ను ఏర్పాటు చెయ్యాలి. సామాన్య రైతు నిల్వ చేసుకొనుట లేదు Agriculturist కి supply చేసే పద్ధతి అమలు జరపాలి భూసంస్కరణ విధానంలో consolidation of holdings economic units అన్నింటిని కానీ, fragmented holdings అయినటువంటి పరిస్థితి ఏర్పడినది అటువంటి పరిస్థితి వల్ల un-economical aspect వస్తూ ఉంటుంది. కనుక వాటిని దృష్టిలో పెట్టుకొని పని చెయ్యాలి. రైతు బాంధవుడు మన వ్యవసాయ శాఖామాత్యులు రైతుల దిన దినాభివృద్ధికి పాటు పడదారని నమ్ముతున్నాను ముఖ్యంగా చెప్పవలసింది. "పూత గిల్లిన జోడుగిత్తలు, పైడినాగటి కర్రులో, జావాల జీవిత మొందెనోరా" అన్నాడు ఒక మహాకవి అందుకని మనం ఎప్పుడూ కూడా కాడి జోడు గిత్తలను మరచి పోకూడదు

శ్రీ డి వెంకటేశం.—అధ్యక్షా! వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండులో grow more food compaign అంటుతల పెట్టారు. దానికి కావలసిన Basic Needs ఏమి, implementation లో వున్న defects ను చాలా మంది ప్రస్తావించారు Grow more food ప్రకృతి సిద్ధంగా రాలేదు దానికి Seeds fertilizers and loans సకాలంలో రైతులకు అందచెయ్యాలి ఇవి సకాలంలో అందటం లేదు High yielding variety కి 400 రూ॥లు loans యిస్తున్నారు. 120 రూ.లు cash మిగిలినది. ఎరువుల రూపంలో తీసుకోమంటున్నారు. ఎరువులు సకాలంలో supply చెయ్యాలి Bills produce చేసిన తరువాత cash అవుతాయి. ఇట్లా చేస్తే కావలసిన ఎరువులను సూపర్ ఫాస్పేటు, మ్యూరాపొటాటోను బ్లాక్ మార్కెట్టులో కొనుక్కోమని ప్రోత్సహించినట్లు ఔతుంది. ఇటువంటి అవకాశాలు యివ్వకుండా సమితుల ద్వారా సకాలంలో రైతుకు సంక్రమించడానికి వీలు కల్పించాలని మనవిచేస్తున్నాను కరీఫ్ లోన్సు యిస్తున్నారు. ఏప్రియల్ నుంచి సెప్టెంబరు వరకు. ఆగస్టులో చివరి భాగంలో యిస్తున్నారు. సెప్టెంబరులో వసూలు కొరకు demand చేస్తారు ఫిబ్రవరిలో వసూలు చెయ్యాలి. Central Bank Agency ద్వారా loans distribute చెయ్యాలి అన్నారు. నా వుద్దేశం ఏమిటంటే Bank defaulter గా వుంటే రైతు, pay చేసే రైతుగా వుంటే

అప్పులు పుట్టడం లేదు Co-operative Society ద్వారా బట్వాడా చెయ్యాలని చెప్పడం ఆ Society defaulter గా వుంటే ఆ Society గా రైతుకు ఏమీ రావు కాబట్టి ఈ పద్ధతి మార్చాలని కోరుతున్నాను Grow more food compain క్రింద అందరికీ common గా ఒక wells ప్రభుత్వం త్రవ్వి తద్వారా రైతులకు వుపయోగపడాలి రైతు విషయంలో ఒక చిన్న మనవిచేస్తున్నాను. వ్యవసాయం అభివృద్ధి చెయ్యాలి అట్లా చేస్తున్నవాడు రైతు ఆ రైతును మనం ఏ మాత్రం గుర్తిస్తున్నాం? మాట్లాడటానికి కూడా మనం సిగ్గుపడతాం. అటువంటి రైతు సరియైన గుర్తింపు వుండాలని, farmes farms పెట్టారని కోరుచున్నాను తాలూకా level లో కూడా సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను రైతు పండించే పంటకు assured rates లేవు మార్కెట్టు fasilitis, Housing Corporation చాలా దూరంలో వుంటాయి వాళ్ళు సకాలంలో purchase చెయ్యరు రైతుకు assured rates లేనందున రైతుకు ఒక విధమైన నిస్పృహ ఏర్పడుతోంది. రైతులు యమయాతనలు పడుతున్నారు పూర్వంలో కూడా చెప్పాను రైతుకు ఆస్తిపాస్తులు లెక్కకట్టి ఒక pass book దయచేసి యివ్వాలని Bank లో పెట్టి ఋణాలు తీసుకొంటారని సకాలంలో లోన్సు తీసుకోడానికి అవకాశం వుంటుందని చెబుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలని మనవిచేస్తున్నాను

పశుసంపదగురించి చాలామంది మిత్రులు మాట్లాడారు. దానిలో fisheries అన్నారు. ఈ fisheries లో dam fish అంటే గొడ్డుచేపలంటారు. అన్ని ముళ్ళే, కాల్చినా ముళ్ళే, ఉడకపెట్టినా ముళ్ళే కనీసం ఆ department ను పంచాయితీలకు ఇవ్వాలని కోరుతున్నాను. Key Village Centres పెట్టారు. అవి బాగా పనిచేస్తున్నాయి. దానికి 6 sub centres వుంటాయి. కనీసం మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రకారంగా 10 sub centres పెట్టాలని కోరుతున్నాను ఈ report లో sheep and goat development అన్నారు. కాని goat development గురించి ఏమీ చెప్పలేదు sheep development గురించి చెప్పారు కాని, దీనిగురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. ముఖ్యంగా ఈ key village Centres గురించి మంత్రిగారికి మనవిచేసేదేమంటే ఈ sub centres ఎక్కువచేయాలని కోరుతున్నాను ఇక ఈ అటవీశాఖగురించి గాని, ఉద్యోగస్తులగురించి గాని prohibition staff గురించిగాని, ఎక్కువగా చెప్పవలసిందిలేదు. వాళ్ళు అడిగివచ్చిన department లు. ఆ department మీద ఈ రోజున మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన Censes ప్రకారంగా 66 లక్షల మేకలు వున్నాయి మన రాష్ట్రంలో అవి ఎక్కడ మేస్తున్నాయో ప్రభుత్వానికి తెలియదా? ఆ మేకలకు లంచాలుపుచ్చుకుని ప్రతి forestor, watcher, ranger రైతాంగాన్ని నలిపేస్తున్నారు గాని Forest department వారు ఈ రోజు యింకోటి చెప్పారు—The panchayats continued to be incharge of selling green manures leaves permits అన్నారు. మొన్న మొన్ననే Conservator గారు orders యిచ్చారు. ఈ leaves permits యిచ్చే విధానాన్ని, మరల department కు transfer చేసారు. నేను మంత్రిగారికి మనవిచేసేది ఏమంటే, మరల ఈ పంచాయితీలకు permits యిచ్చే అధికారాలు ఇవ్వాలి అని కోరుతున్నాను.

Free grazing concessions originally allowed from 1st September 1965 అన్నారు. and that it has been extended to 1967 అన్నారు ఆ permits కూడా పంచాయితీలద్వారా రైతాంగానికి యివ్వాలని మనవిచేస్తున్నాను. ఈ forest reserve lines గ్రామాలకు అనుకుని వున్నాయి ఇంటినుంచి ఈ పశువులు బయట పడితేనే ఈ reserxe line లో పడతాయి ఈ రైతాంగం forest వారి మేర్బాణీలో బ్రతుకవలసిందేగాని, వారిని రక్షించేవారు లేరు. అందుచేత ఈ reserve line ఉన్నచోట separate staff ను వేసి, విచారణ జరిపి, reserve lines మారిస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఈ మేకల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, ఒక fixed rate పెట్టాలని కోరుతున్నాను. లేకపోతే ఎవరో petition పెట్టడం, compound లో వేయడం, వారే మేపుకోవడం జరుగుతుంది. Petition పెడితే 1000 మేకలనో, 2000 మేకలనో charge ఇవ్వడం, compound rate 5 రూపాయలు వసూలుచేయడం, ఈ విధంగా రైతాంగాన్ని లూటీ చేయడం జరుగుతుంది ఈ విషయం ప్రభుత్వానికితెలుసు. అందుచేత మంత్రిగారు ఈ విషయాలను గమనించాలని మనవిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను

శ్రీ పి గోవర్ధనరెడ్డి (మునుగోడు) .—అధ్యక్షా: Agriculture and Animal husbandry మొదలైన ఈ 5 demands పైన 5 నిమిషాలు మాకు దొరకడం మా దురదృష్టం అనుకుంటాను మేము agriculture family నుంచి వచ్చాం. Agriculture is a very important subject. ఈ పద్దులకు ఈ budget లో మొత్తం రూ 5 కోట్ల, 80 లక్షలు మాత్రమే కేటాయించారు. ఇంత తక్కువ ఖర్చుపెడితే ఈ agriculture ను సాగించడం చాలాకష్టం రైతులకు సహాయం చేసే పథకాలు యేమాత్రం యిందులో ప్రవేశపెట్టలేదు. ఇప్పుడు వ్యవసాయదారులకు ఉత్పత్తిలో ఎక్కువ ఖర్చులు అవుతున్నాయి 1952 నుంచి యిప్పటివరకు పోల్చి చూస్తే diesel oil ధర 3 రెట్లు పెరిగింది, Oil engines ధర 3 రెట్లు పెరిగాయి. Agriculture manus, యింకా యితర సామానులు medicine లు కూడా దాదాపు రెండు రెట్లు పెరిగాయి. ఆ ప్రకారం చూస్తే ఈ రోజు రాయలసీమలో గాని, తెలంగాణా జిల్లాలలోగాని, మెట్టప్రాంతాల్లో ఈ oil engines తో సేద్యం చేస్తే దాదాపు 300 నుంచి 400 దాకా ప్రతి ఎకరానికి ఖర్చు అవుతున్నది సరియైన credit facilities లేనందువల్ల, marketing facilitjes లేనందువల్ల proper fixation of prices to paddy and all these things— గవర్నమెంటు సరిగా చేయనందువల్ల ఎకరానికి దాదాపు రూ 400 నుంచి, రూ. 500 దాకా మాత్రమే రాబడి వస్తున్నది అందువల్ల రైతుకు 6 నెలలు, కష్టపడి పండించిన తరువాత 100 నుంచి 200 లు మాత్రమే లాభం వస్తున్నది విత్తనాల విషయంలో High brand జొన్న 10 రూపాయలకు చేస్తున్నారు ఇతర విత్తనాలుకూడా costly గా supply చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. వీటికి కొంత subsidy యిచ్చి, loans యిచ్చినట్లుగా విత్తనాలుకూడా supply చేస్తే బాగుంటుంది. అట్లా చేస్తే ఎక్కువ పంట పండించడానికి, సకాలంలో రైతులు విత్తనాలు వేయడానికి అవకాశం వుంటుంది. ఈ credit facilities విషయంలో Co-operatives Societies, Land Mortgage Banks పూర్తిగా fail అయినాయి. రైతులు apply చేస్తే,

వారికి అవసరంలేనప్పుడు మాత్రం ఈ Credit facilities దొరుకుతున్నాయి. ఇది చాలా అన్యాయం అవసరంలేనప్పుడు supply చేసినందువల్ల అది దుర్వినియోగం అవుతుంది గాని, సద్వినియోగం కాదని మనవిచేస్తున్నాను. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి ఇక agriculture loans పంచాయితీలద్వారా supply చేస్తున్నాం ఇవి చాలా అన్యాయంగా supply చేయబడుతున్నాయి. బీదలకు, మధ్యతరగతి కుటుంబీకులకు ఏ మాత్రం supply చేయబడడంలేదు ఎంతసేపూ ధనవంతులకు, influencr వున్న వ్యక్తులకు మాత్రమే దొరుకుతున్నాయి. వాటిని దుర్వినియోగంకూడా చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు మెట్ట ప్రాంతాలు గ్రామాలు దూరంగా వుండడంవల్ల, బావులు దూరంగా వుండడవల్ల electricity schems unremunerative అని గ్రామాలకు గ్రామాలు తోసిపారేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. కనుక ఈ ప్రాంతాల్లో rural electrification, unremunerative అయినా, కనీసం 10 per cent యిచ్చినా, వాటికి remunerative చేస్తే బాగుంటుంది. ఈ మెట్ట ప్రాంతాల్లో, rural elecirificatlon కు, rural co-operatives కు, minor irrigation కు, subsidy wells కు, minor tanks repairs కు ప్రాముఖ్యం ఇస్తే మెట్ట ప్రాంతాల్లో వున్నటువంటి రైతులు, వేరే forward ప్రాంతాల్లో వున్న రైతులతో సమానంగా రాగలుగుతారని, ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను Mechanisation of agriculture విషయంలో, కొనుగోలుకు loans యివ్వడంలో ప్రత్యేకమైనశ్రద్ధ తీసుకోవలసివుంది ఈరోజు tractor కొనుక్కోవాలంటే, ఒకటి, రెండు సంవత్సరాలు wait చేయవలసి వుంది అదికూడా ఎక్కువ ధరకు దొరుకుతున్నది. Mechanisation of agriculture చేయకుంటే వ్యవసాయ అభివృద్ధిని సాధించడం చాలా కష్టం తరువాత ఈ E O Agriculture, V L Ws ఈ విషయంలో ప్రత్యేకమైనశ్రద్ధ వహించడం లేదు. ఈ E O. agriculture కు administrative matters లో యే విధమైన పని కల్పించకుండా, గ్రామాలకు వెళ్ళి రైతులనుకలిసి, ఈ agriculture ను develop చేయడానికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని నేను ఆశిస్తున్నాను Horticulture development విషయంలో, priority గాని, యే విధమైన కేటాయింపు గాని లేదు ఈ రోజున రైతులు ఒక్క వ్యవసాయంమీదనే ఆధారపడాలంటే చాలా కష్టం. అందుచేత ఈ horti-culture విషయంలో, ఈ limes కు. బత్తాయిలకు కొంత loans యిచ్చి encourage చేస్తే రైతులకు అదనంగా రాబడి రావడానికి అవకాశం వుంటుంది రైతు ఉత్సాహంగా వ్యవసాయం చేయడానికి అవకాశం వుంటుంది. రైతులకు side income పెంచడం చాలా ముఖ్యం. అందుచేత ఈ poultry కి, fisheries కు, dairy farms కు గొఱ్ఱెల పెంపకానికి ఎక్కువగా loans grants యిచ్చి encourage చేస్తే బాగుంటుంది ఈ agriculture families నుంచి వచ్చిన చదువుకున్న యువకులు, graduates, ఈ రోజు గ్రామాలకు వెడుతున్నారు, ఉద్యోగాలు దొరకక. అందుచేత వారికి ఒక short course, ఈ hart i culture లో అయితేనేమి, dairy farms లో అయితేనేమి, poultty లో అయితేనేమి, agriculture లో అయితేనేమి, fisheries లో అయితే

నేమి. ఇస్తేబాగుంటుందనిమనవిచేస్తున్నాను నా ప్రాంతంలో ఒక సర్వేల గ్రామం ఉన్నది. అక్కడ ఒక 100 ఎకరాలు. కొన్ని buildings వున్నాయి. ఈ ప్రాంతంలో agriculture రైతులకు, వారి పిల్లలకు. ఉపయోగపడే విధంగా ఒక short course కు institute స్థాపిస్తే బాగుంటుందని, ఆ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను ముఖ్యంగా నా ప్రాంతం చాలా వెనుకబడ్డ ప్రాంతం. అక్కడ ఒక 10 గ్రామాల belt వుంది. వెయ్యి రూపాయలతో ఒక బావి త్రవ్వకుంటే, 18. 20 ఎకరాలు సాగుచేయడానికి అవకాశం వుంది. ఆ ప్రాంతంలో 1952లో ఒక్క 5 ఎకరాలు మాత్రమే తరి వుండేది. ఇప్పుడు దాదాపు ఒక వెయ్యి ఎకరాలు ఈ బావుల క్రింద సేద్యం చేస్తున్నారు. ఆ ప్రాంతానికి ప్రభుత్వం శ్రద్ధవహించి, ఎక్కువ loans యిచ్చి, current supply చేసి, వారికి లాభం చేకూరిస్తే యింకా 10 వేల ఎకరాలు, ఈ 5 సంవత్సరాల్లో సాగుచేయడానికి అవకాశం వుంటుంది. ఈ విషయంలో agriculture శాఖ శ్రద్ధ వహించాలని కోరుతూ నాకు ఈ అవకాశాన్ని యిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను—జై హింద్.

శ్రీ యం సుబ్బన్న (కొత్తూరు) — అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును బలపరుస్తూ, తమ ద్వారా కొన్ని విషయాలను చెప్పుటకు ప్రయత్నం చేయగలను మా ఏజన్సీ ప్రాంతంలో వున్నటువంటి కొద్ది నీటి వనర్ల సాధారంగా చేసుకొని వ్యవసాయం చేసుకొంటున్నాము. మా గిరిజన ప్రాంతంలో సర్వే సెటిల్‌మెంటు అయినది. మాలో వున్నటువంటి వారిలో చాలామంది 3.4 ఎకరాల భూమి వున్నటువంటి, వ్యవసాయం యెంతో కష్టంగా చేస్తున్నప్పటికీ మాకు తగినటువంటి నీటి వనర్లు, యెరువులు లేవు అందినప్పటికీ సకాలంలో అందడం లేదు. ఎరువులను సప్లయి చేయవలసిందిగా సమితులను కోరినప్పటికీ ఫలితముండడం లేదు. వారికీ orders లేనందువలన యేమి చేయగలమని సమితులవారు చెప్పడం జరుగుతున్నది. సమితులకు orders యిప్పించాలని మనవి చేస్తున్నాను. అక్కడున్నటువంటి కొండవాగుల నుండి నీరు రావడం లేదు. మా ప్రాంతంలో యిప్పుడు బాగా వర్షాలు పడినందువలన ఊడ్పులు ప్రారంభిస్తున్నాం గనుక మంత్రిగారితో మాట్లాడి యెరువుల సప్లయి అగునట్లుగా చేయవలసిందిగా మా ప్రాంత ప్రజలనుండి యీ రోజునే జాబు వచ్చింది ఈ ప్రాంతంలో కొండల ప్రక్కన నీరు వుంది. ఆ నీరు దిగువనున్నటువంటి గోపన్న కాపురం యేటికిపోవడం వలన అక్కడున్నటువంటి ప్రజలు లాభపడుతున్నారు. దానివలన మాకు నీరు లేకుండా పోవడం జరుగుతున్నది. వ్యవసాయ వనర్లు లేనందువలన ప్రజలు రొడ్డ. రోడి, దొంకలు, తుప్పలు, దుంపలు, మొదలగు వాటిని తినడం జరుగుతున్నది ఈ విధంగా బ్రతికేవారు నూటికి 90% గలరని చెబుతున్నాను. అక్కడున్నటువంటి కార్యంగడ్డ రిజర్వాయరును వెంటనే నిర్మించాలి రైతులకు తగినంత రుణ సహాయం చేయాలి మెరక భూములను పల్లపు భూములుగా చేయించాలి. కార్యంగడ్డ రిజర్వాయరు కుడిప్రక్క 5 ఫర్లాంగుల, ఎడమ ప్రక్కన 4 ఫర్లాంగుల కాల్వను రెండు సంవత్సరాల క్రిందట జరిగింది కాని యింత వరకు దీని పని పూర్తి చేయించలేదు దానికి కారణం తెలియదు దానిని త్వరలో పూర్తి చేసినచో 575 ఎకరాలు సాగవుతుందని మనవిచేస్తున్నాను. వ్యవసాయ

శాఖామాత్యులు, ముఖ్యమంత్రిగారు దానిని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయించగలరని మనవిచేస్తున్నాను. ప్రజల తరపున మాట్లాడుతున్నాను కాబట్టి దానిని బలపరుస్తున్నాను.

శ్రీ వి. రామకృష్ణ చౌదరి(గూడూరు) —అధ్యక్షా, ఈ బిల్లుపై మాట్లాడుతూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలని అనుకొంటున్నాను ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధి కావాలంటే, ఆహార ధాన్యాల ఉత్పత్తి అధికం కావాలంటే భూసమస్యలు పూర్తి చేయించాలి. ఇది జరగనంతవరకు ఆహారోత్పత్తి పెరగదని నా అభిప్రాయం భూ సమస్యను పరిష్కరించలేక పోయామని మొన్న పార్లమెంటులో వ్యవసాయ శాఖామాత్యులు అంగీకరించారు. దాని ఫలితంగా యితర దేశాలను భిక్షమెత్తుకొనే పరిస్థితి వస్తున్నదని మాత్రం ప్రభుత్వం గమనించాలి. 20 సంవత్సరముల పరిపాలన తరువాత కూడా భూసమస్యలు పరిష్కరింపబడలేదనే విషయం యెంతో శోచనీయమైన విషయం 17, 18 సంవత్సరముల పూర్వం హైదరాబాద్ స్టేట్‌లో లంగాదారీ ఖానూన్ తీసుకుని రావడం జరిగింది. దాని నింత వరకు అమలులోనికి తీసుకొని రాలేకపోయాం ఈ రోజువరకూ అనేక విధాలుగా భేదఖళ్లు జరుగుతున్నాయి అదిలాబాదు జిల్లాలోని యిజురాం గ్రామంలో 50,60 కుటుంబాలవారు వుంటే, వారందరినీ అక్కడనుండి భేదఖల్ చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంతవరకూ యిలాంటి అన్యాయాలు భూస్వాములు చేస్తున్నారంటే, యెంతవరకు యీభూసమస్యలను పరిష్కారం చేయగలమనే విషయం ఆలోచించాలి అత్తను అమ్మకోమన్నట్లు, కోడలును కొనుక్కోమన్నట్లుగా యీ సమస్యను తయారుచేశారు ప్రభుత్వ భూముల విషయంలోకూడా అదే విధంగావుంది. ప్రభుత్వ భూములను పంచాలనీ, వాటికి పట్టాలివ్వాలని ఉత్తర్వులు పంపించినప్పటికీ, సక్రమంగా జరుగుతుందనే నమ్మకం లేదు భూమికి ఎలింగు విధించి మిగిలిన దానిని వ్యవసాయదారునికి పంచాలనే చట్టాన్ని తీసుకొని రావాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ లెక్కల ప్రకారం అదిలాబాదు జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నట్లుగా లేదు. అదిలాబాదు జిల్లాలో కడెం, స్వర్ణ ప్రాజెక్టులపైన కొంత ధనం వెచ్చించినప్పటికీ, మిగతా చిన్న నీటి వనర్ల విషయంలో యే రకమైన సౌకర్యాలు కలుగచేయలేదు. వెనుకబడిన ప్రాంతమని తెలిసినప్పటికీ, యింత నిర్లక్షం చేయడం చాలా విచారకరమైన విషయం. యెరువుల వాడకంతో అక్కడ యిదివరకు శ్రద్ధలేదు. శ్రద్ధ యిప్పుడేర్పడినదని చెబుతున్నాను. అయినప్పటికీ రైతులకు సకాలంలో అందడంలేదు ఈ జిల్లా అంతా అడవిప్రాంతం. అచ్చట 7,8 సంవత్సరముల క్రితం ట్రాక్టర్లు మొదలగువాటిని పంపించి కొన్ని స్కీమ్సు అమలు పరచడం జరిగింది. దానివలన రైతులు చాలామంది బాగుపడడం జరిగింది. అలాంటి స్కీమ్సు యిప్పుడు కూడా అమలు పర్చినచో దానికయ్యే ఖర్చు రైతులు భరించుటకు సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను.

ప్రతిసంవత్సరం ఈ పంటలకు రోగాలువచ్చి చెడిపోతున్న విషయం అందరికీ తెలిసినదే. కాని ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా ప్రత్తి, జొన్న ఎక్కువ పండే ప్రదేశం. అటువంటి పత్తిపండే ప్రదేశాన్ని కూడా ప్రభుత్వము మరచిపోతుంది అంటె విచారకరమైన విషయం. ఎందుకంటె పత్తి దాదాపు 10 నుంచి 20 దాంట్ల

వరకు ఉత్పత్తి అవుతుంది అక్కడ అటువంటి ప్రదేశాన్ని మనము నిర్లక్ష్యం చేస్తున్నాము అంటె అది ఎంతవిచారకరమో ప్రభుత్వము ఆలోచించాలి. ముఖ్యంగా నేను చెప్పే విషయం ఏమిటంటె ఈ Demands అన్నీ చూస్తే, ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నదని ప్రభుత్వము అనుకొంటున్నట్లు నాకు కన్పడడంలేదు ఈ market ను గురించి మాట్లాడుతున్నప్పుడు, ఆదిలాబాద్ market చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది అది పెద్ద grain market, cotton market కూడాను అక్కడ ఇప్పుడు మహారాష్ట్ర గవర్నమెంటు మన ఆదిలాబాద్ నుంచి పత్తిని రానివ్వడంలేదు వాళ్ళు వేసే విత్తనాలలో మనము వేసే విత్తనాలలో. difference ఉన్నవి అందువల్ల ఆదిలాబాద్ రైతులు అక్కడనే అమ్ముకోవలసియుంటుంది. ఆదిలాబాద్‌కు, మహారాష్ట్రకు ప్రతి క్వింటాలుకు 10 నుంచి 20 రూపాయలు వరకు తేడా ఉంటుంది అక్కడ తక్కువ ధరకు దొరుకుతుంది Market ధరకు వొత్తడిచేస్తే వ్యాపారస్తులు కొనడానికి మాత్రం సిద్ధంగాలేమని చెప్పుతున్నారు ఈ విధంగా రైతులకు ఎక్కువగా నష్టము వస్తుందని మనవిచేస్తున్నాను అంతే కాకుండా, మహారాష్ట్ర గవర్నమెంటు కూడా ఏదైతే policy అవలంబించిందో అటువంటి policy మనమూ అవలంబించాలని ప్రార్థిస్తున్నాను అంటె అక్కడ Marketing Society తరఫున ప్రత్తిని ఖరీదుచేస్తారు. అంటె పత్తినిమాత్రం అక్కడ రైతులుదగ్గరే ఉంచుకొని వాళ్ళకు సరిపోయినంత కొంతడబ్బు అవసరం ఉంటే ఇచ్చి దానినిమాత్రం ఒకేసారి అర్డంచేస్తారు అంటె మొత్తం దేశాలనుంచి కూడా అక్కడ ఖరీదుదారులు వచ్చి ఆ పత్తిని ఎక్కువ ధరకు కొంటారు. దానివలన ఆ ప్రజానీకానికి, ఆ రైతులకు ఎక్కువ లాభము వస్తుందని నేను అభిప్రాయపడు తున్నాను. అటువంటి స్కీమును మన ఆదిలాబాదులో, ఆంధ్రప్రదేశ్‌లో కూడా చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ టి చంద్రశేఖరరెడ్డి.—అధ్యక్షా, రైతుబిడ్డ సమర్థులైన వ్యవసాయా మాత్యులు, అనుభవజ్ఞులైనటువంటి Agricultural Director, ఇతర అధికారులతో సంప్రదించి ఎంతో కృషిచేసి కూడా ఈ వ్యవసాయానికి తగినంత బడ్జెటును కేటా యించలేక పోయినందుకు నేను కూడా విచారపడుతున్నాను ముఖ్యంగా మనదేశంలో, మన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం, తరువాత irrigation, ఈ రెండు సమస్యలు ఎట్లా ఉన్నాయంటె, ఒకదానికొకటి చాలా సంబంధం గలిగిఉన్నాయి వ్యవసాయా మాత్యులు భూమిని మాత్రం చూస్తూ irrigation చూసేదానికి అవకాశం లేకపోయి నప్పుడు, కొన్ని చిక్కులు ఏమి కలుగుతున్నాయి అంటె, నీటిని ఏ time కు, ఏ పంటకు ఎప్పుడు విడుదల చేయించాలనే సమస్య ఉత్పన్నం అవుతుంది. దానివలన ఒకేచేతిలో ఇవి రెండూ లేకపోయినట్లయితే, ఆ వ్యవసాయం కుంటుపడేటటువంటి ఇబ్బంది ఉన్నది. Irrigation projects ఉన్నాయనుకోండి ఇప్పుడు కొన్ని కాలవలు silt తీయడం, ఇతరత్రా పనులు ఏవైతే జరగవలసియుంటుందో, అవి Engineering Department చేసిన తరువాత మాత్రమే నీరు భూములకు లభ్యం అవుతుంది. ఎటువంటి plans తయారుచేసినప్పటికీ, వ్యవసాయామాత్యులు ఆశాఖను నిర్వహించేదానికి కొన్ని ఆటంకాలు కలుగుతాయి కాబట్టి ఈ విషయంలో మన మంత్రి

గారు తప్పకుండా పరిశీలిస్తారని నేను ఆశిస్తున్నాను సస్య సంరక్షణార్థం శ్రీమతి ఇందిరాగాంధి గారు చెప్పినారు దీంట్లో ఏమిజరుగుతూ ఉన్నదంటె, మనదేశంలో ఎప్పుడైతే కొన్ని చీడ పురుగులు మన పైరులను పాడుచేయడం మొదలుపెడతాయో, ఆ పరిస్థితులలో మనము మన ప్రభుత్వానికి వ్రాయడం, మన ప్రభుత్వము ఢిల్లీకి వ్రాయడం, ఢిల్లీ ప్రభుత్వం నుంచి విమానాలు ఇక్కడికివచ్చి మందులు చల్లేటప్పటికి కొంతవరకు ఈ పురుగుకూడా పోతూఉన్నది దానివలన విపరీతమైన నష్టము కలుగుతున్నది 1967-68 కి ఆ మధ్యలో నిర్ణయంచేసిన ప్రకారంగా మనదేశంలో ఒక లక్ష ఎకరాలకు మాత్రం ఈ మందులు aerial spraying ద్వారా చేసేదానికి అవకాశం కల్పించారు కాని, ఇది చాలదు ఇది చాలా ముఖ్యమైన విషయము మా స్వానుభవంతో మేము చెప్పగలిగింది ఏమిటంటె, దాదాపు 25 percent అయినా మనకు రాబడే పంట, మనము సరియైన time లో మనము మందులు కొట్టలేకపోయినందుకు దేశానికి నష్టం కలుగుతుంది ఈ నష్టాన్ని మనము నివారించాలి అన్నట్లయితే, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు ఒక ఎక్కువ unit, ఏదైతే మన అవసరాలకోసం కావాలో, అటువంటి unit ను భారత ప్రభుత్వంపైన వొత్తిడి తీసుకువచ్చి అయినా సరే లేక ఇంకొక రూపేణా అయినాసరే, ఒక unit ను హైదరాబాదు ప్రాంతములో ఏర్పాటుచేసేటట్లయితే, ఆయా ప్రాంతాలకు ఎంత తొందరగా అవసరము ఉంటె, అంత తొందరగా ఈ మందులు చల్లించి, ఆ మందులకు అయ్యే ఖర్చును విమానానికి అయ్యే ఖర్చును రైతు ద్వారా ఎట్లాగైతే పన్నులు వసూలుచేస్తామో, అదేప్రకారంగా వసూలుచేయవచ్చు ఆ విధంగా చేసినట్లయితే మన దేశానికి చాలా క్షేమకరము పంటలు కనీసం 25 per cent అభివృద్ధిచెందేదానికి అవకాశం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. తరువాత విత్తనాల విషయంలో, ఇదివరకు ఏమి జరుగుతూవచ్చిందంటె, మేము ఇదివరకు పంచాయితీ సమితులలో ఉండి అనుభవించిన విషయమే కాని రైతులకు విత్తనాలు ఇవ్వాలంటె ప్రభుత్వం తరఫుననుంచి ఎంతో ద్రవ్యము Blockwise గా, జిల్లాపరిషత్తువారీగా ఇవ్వబడుతూ ఉన్నది విత్తనాల రూపేణ ఇచ్చేదానికి మనదగ్గర తగినంత విత్తనాలులేవు ఎట్లాగైతే భారత ప్రభుత్వము National Seed Corporation ఒకటి ఏర్పాటుచేస్తూ భారతదేశంలో చాలా ప్రాంతాలలో విత్తనాలు supply చేస్తున్నదో. అదే ప్రకారంగా మనముకూడా ఆంధ్రప్రదేశ్‌లో state level లో Andhra Pradesh Seed Corporation అనే పేరుతో ఒక విత్తనాల సంస్థను నెలకొల్పి, ఈ సంస్థద్వారా, విత్తనాలు సేకరించి, మనకు ఉన్నటువంటి పెద్ద పెద్ద ప్రాజెక్టు, నాగార్జునసాగర్ లాంటి ప్రాజెక్టు ప్రాంతాలలో కొంత భూమిని ప్రభుత్వము స్వయముగా తీసుకొని, ఈ seed corporation ద్వారా విత్తనాలు అభివృద్ధిచేయించి దేశానికి గనుక మనము supply చేయగలిగితే, ఒక ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా యావద్భారతదేశానికి కూడా విత్తనాలు supply చేయగలిగిన సమర్థత మనకు కలుగుతుంది. కాబట్టి ఈ విషయం గురించికూడా నేను మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక machinery విషయంలో లోగడ కొన్ని విషయాలు జరిగినాయి కాని ప్రతిజిల్లాలో tractor units, buldogers units ఇవన్నీ కలిపి కొన్ని units ఉన్నాయి కాని, మన దురదృష్టవశాత్తు ఏమిటంటె, ఇప్పుడు కొంత కాలంనుంచి, మనము parts ఇతరదేశాల నుంచి తెప్పించుకొనే అవకాశాలు

సన్నగిల్లిన తరువాత, ఈ రోజు అక్కడ ఉండేటటువంటి tractors, buldozers పరిస్థితి ఎట్లా ఉన్నదంటె, ఒకరోజు కదిలితే, కొన్ని గంటలుకంటె ఎక్కువ పని చేసే పరిస్థితిలోలేవు దానికోసం, వీటిస్థానే, కొత్త machines గనుక మనము ఇక్కడ తెప్పించేదానికి అవకాశం కలిగిస్తే, భూమిని చాలా తొందరగా అభివృద్ధి చేసుకొనేడానికి అవకాశం ఉంటుంది ఇంకొక చిన్న విషయం, మన projects లో కొన్ని లోపాలు ఏమి జరుగుతున్నాయంటె, పైబంది అని ఒక కొత్త విధానము అమలుపెట్టి, ఇప్పుడు ఏయే project క్రింద ఎన్నివేల ఎకరాలు, ఏ చెరువుక్రింద ఎన్ని ఎకరాలు సేద్యంలోకి వస్తూ ఉంటాయో, వాటి విషయంలో, కొన్నిసార్లు ఏమి జరుగుతుందంటె, పైబంది అనే విధానం ప్రకారంగా ఏర్పాటుచేసి ఆ కాల్వలలోనుంచి వచ్చే నీళ్ళను తమ దానికేకాకుండా ఇతర ఎక్కువ పొలాలకుకూడా ఇచ్చి, న్యాయంగా ఏరైతులకు అయితే నీరు అవసరంఉన్నదో ఆ రైతులకు కొన్నిసార్లు నీరుసక్రమముగా అందక పైర్లుకూడా నష్టపడి కొంతదేశానికి అరిష్టం కలుగుతూ ఉన్నది అటువంటిది ఇకముందు జరగకుండా, చక్కటి design చక్కటి plan ప్రకారం ఏదైతే మన ఇంజనీర్లు తయారుచేశారో దానిని వ్యవసాయదారులు పరిశీలించి పని విషయములో మున్ముందు అటువంటి అవకతవకలు జరగకుండా చేస్తారని నేను మనవిచేస్తున్నాను తరువాత మన ప్రాంతాలలో ఎన్నోచోట్ల oil engines, pumps ఈ నాడు పని చేస్తున్నాయి కాని ఈనాడు వాటి repairs కోసం ప్రతిరైతు హైదరాబాద్ కేంద్రానికి వచ్చి ఇక్కడనుంచి repair చేయించుకొని పోవాలెనంటే చాలా ఇబ్బంది కలుగుతుంది దానికోసం, కనీసం ప్రతిజిల్లా level లో ఒక చిన్న workshop, దానికి అవసరమైన spare parts ఏర్పాటుచేయించగలిగితే, ఆ ప్రాంతాలలో ఉండేటటువంటి రైతులు ఏవైనా oil engines, electric motors అక్కడనే repair చేయించుకొనే దానికి అవకాశం కలుగుతుంది కాబట్టి ఈ విషయంకూడ మనవిచేయదలచుకొన్నాను ఇంకొక చిన్న విషయము. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఆముదాలు భారతదేశంలో అన్ని ప్రాంతాలకంటె కూడా చాలా ఎక్కువగా పండుతున్నాయని సగర్వంగా మన మంత్రిగారు తమ రిపోర్టులో ఉదహరించారు కాని వారితో నేను మనవిచేసేది ఏమిటంటె, ఇన్ని ఆముదాలు మనదేశంలో పండినప్పటికీ, ఇంకా ఏయే machines పెట్టి ఆముదాల నూనె అదంతాతీసి మనదేశానికి ఉపయోగపడే దానికోసం, మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రజానీకానికి సౌకర్యం కలిగించి మన యొక్క produce ను ఇక్కడనే మనము ఎక్కువ ధరకు అమ్మకొనేదానికోసం అవకాశం కలిగించాలని, ఆ విషయంకూడా పరిశీలించ గలుగుతారని వారికి మనవి చేసుకొంటున్నాను.

(The House then adjourned for lunch till Four of the Clock)

(The House reassembled after lunch at Four of the Clock.)

[Sri P Gunniah in the Chair.]

శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి :— అధ్యక్షా, వేరుసెనగ పంట విషయంలో వ్యవసాయ శాఖామంత్రిగారు భారతదేశంలో మన ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానం ఆక్రమిస్తుందని చెప్పారు ఇంతవరకు రసాయనిక ఎరువులు వేరుసెనగ పంటకు

ఇవ్వటానికి వీలులేకుండా—వట్టి తిండి పదార్థాలకు మాత్రమే ఇస్తున్నారు. ఒక పేకేజ్ స్కీముక్రింద మాత్రం కొద్దికొద్దిగా ఇస్తున్నారు అది సరైన పద్ధతి కాదు. కొన్ని ప్రాజెక్టులలో ఇసుక భూములు ఉన్న ప్రదేశంలో యీ రసాయనిక ఎరువులు ఎంతవరకు అయితే వేయమో, అంతవరకు అక్కడ వేరుసెనగ పంట సమృద్ధిగా పండటానికి అవకాశం లేదు. వేరుసెనగవల్ల మనకు ఇతర దేశాలనుండి ఎక్స్చేంజ్ వచ్చేదానికి అవకాశం ఉంది ముందు ముందు వేరుసెనగ పంటకు రసాయినిక ఎరువులు ఇచ్చేదానికి ఏర్పాట్లు చేయించాలని మనవిచేస్తున్నాను మనదేశంలో ఉత్పత్తి అవుతున్న రసాయినిక ఎరువులకొరకు ఇతర దేశాలనుండి రాక్‌ఫాస్ఫేటు తదితర వస్తువులన్నీ తెప్పించుకొంటున్నాము. సెంట్రల్ గవర్నమెంట్‌నుండి రాక్‌ఫాస్ఫేటు తదితర అవసరమైన వస్తుసామగ్రి కోసం మనం ఎక్స్చేంజ్ ఇస్తున్నాము షావాలీస్ అండ్ కంపెనీ మద్రాసు ప్రాంతంలో ఉంది ఆ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయినటువంటి మొత్తం సూపర్‌ఫాస్ఫేట్ ఆ ఎరువులు, ఆ ప్రభుత్వం వారికి అవసరం అయినదంతా ప్రత్యేకంగా అక్కడ ఉంచుకొని, తర్వాత ఏదో కొద్దోగొప్పో మిగిలితే మాత్రమే మనకు ఇస్తున్నారు మనం యీ షావాలీస్ కంపెనీకి వాళ్ల మిక్స్చర్‌కోసం కొన్ని వేల టన్నుల నైట్రోజన్ ఫర్టిలైజర్ మనం మన కోటాలోంచి ఇస్తున్నాము దానివల్ల ఆ కంపెనీ ఎంతో లాభపడుతున్నప్పటికీ—యీ సూపర్‌ఫాస్ఫేట్ మనకు అవసరమైనంత ఇవ్వలేకపోయినా, కొంత భాగమైనా — యీ ప్రాంతీయత దృష్టిలో పెట్టుకోకుండా మనకు సప్లయి చేయటానికి, సెంట్రల్ గవర్నమెంట్‌నుండి మన కోటా ఏదైతే ఉన్నదో అది తప్పకుండా తీసుకురావటానికి ఏర్పాటు చేయించాలి. ఫుడ్ కార్పొరేషన్‌ద్వారా మనం ధాన్యం ఖరీదు చేసేదానికి లోగడనుండి ఏర్పాటు జరుగుతున్నది కాని యీ ఫుడ్ కార్పొరేషన్ యీ ప్రాజెక్టు ఏరియాలోపల సక్రమంగా వచ్చి సరైన టైమ్‌కు ఖరీదు చేయటంలేదు. దానివల్ల రైతులకు ఏమి ఇబ్బంది జరుగుతున్నదంటే, ఫుడ్ కార్పొరేషన్ రాక, తమ ధాన్యం ఇతర ప్రాంతాలకు తీసుకుపోయే దానికి వీలులేక—మన కర్నూలు జిల్లానుండి ప్రక్క జిల్లాకు కూడ తీసుకుపోయే దానికి అవకాశం లేకుండా కొన్ని ఇబ్బందులు పెడుతున్నారు. అందువల్ల రైతులకు చాలా బాధగా ఉన్నది. మార్కెటింగ్‌శాఖ కూడ వ్యవసాయ శాఖా మంత్రిగారికి సంబంధించినదే కాబట్టి వారితో మనవిచేస్తున్నాను. రైతుల యొక్క కష్టసుఖాలు తెలిసినటువంటి వ్యక్తిత్వం కలిగినవారు అదృష్టవశాత్తు ఎగ్రికల్చర్‌శాఖకు మంత్రిగా వచ్చారు. వారు ఏ విధంగా అయినాసరే మార్గం చూపించి, రైతులకు సహాయం కలుగజేస్తారని ఆశిస్తూ యీ బడ్జెట్‌ను నేను మన స్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎం బాగారెడ్డి (జహీరాబాద్) :—అధ్యక్షా, వ్యవసాయశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండ్‌ను నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను తిమ్మారెడ్డిగారు వ్యవసాయశాఖకు మంత్రి అవటం యీ రాష్ట్రంలో ఉన్న రైతులకు చాలా సంతోషమైన విషయము. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం అయితేనేమి, ప్లానింగ్ కమీషన్ అయితేనేమీ అక్కడ ఉన్న పెద్దలైతేనేమి అందరు కూడ వ్యవసాయము అతి ముఖ్యమైనది, ఫుడ్ ప్రొడక్షన్‌కొరకు ఎంతైనా డబ్బు

కేటాయించి అన్ని వసతులను పూర్తిగా వినియోగించాలని దృఢనిశ్చయపడినట్లు కనబడుతున్నది కాని అక్కడ ఉన్న పెద్దపెద్ద థియరిటీషియన్స్ వాళ్ల స్కీమ్సు అన్నీ—ప్రాక్టికల్‌గా వచ్చేసరికి వాటికి డబ్బు ఇవ్వటం కనబడటంలేదు మైనర్ ఇర్రిగేషన్‌కు, కోపరేటివ్ సెక్టార్‌కు చాలా లిమిటెడ్‌గా డబ్బు ఇస్తున్నారు నిజంగా చూస్తే ప్లానింగ్ కమీషన్‌లో మంచి ఎగ్రికల్చర్ బాక్‌గ్రౌండ్ ఉన్న వ్యక్తి ఒకరు కూడ లేకపోవటం మన దేశముయొక్క దురదృష్టకరమని నేను భావిస్తున్నాను. ఫుడ్ ప్రొడక్షన్‌కు, ఎగ్రికల్చర్ డిపార్టుమెంట్‌కు ఎంత ఇంపార్టెన్స్ ఇవ్వాలో అంత ఇవ్వబడటంలేదు ఈనాడు — ఎగ్రికల్చర్ అంటే ఒక్క ఎగ్రికల్చరే కాదు; ఎగ్రికల్చర్ అంటే, మైనర్ ఇర్రిగేషన్, కో-ఆపరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ ఇవన్నీ కలిస్తేనే ఎగ్రికల్చర్ అవుతుంది. మన రాష్ట్రంలో యీ మైనర్ ఇర్రిగేషన్ కో-ఆపరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్-యీ డిపార్టుమెంట్స్ అన్నీ ఒక మంత్రి క్రిందనే ఉంటే బాగుంటుంది ఆ విధంగా వీలుపడనట్లయితే యీ మూడు డిపార్టుమెంట్స్‌కు సంబంధించిన మంత్రులు చాలా దగ్గరగా ఉండేటట్లు, కో-ఆపరేషన్ ఉండేటట్లు—కేబినెట్ సబ్‌కమిటీ తీరుగా ఏర్పాటై ఏక్టివ్‌గా పనిచేసేటట్లుగా చూసుకొంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఎక్కువ పంట పండించాలంటే కావలసినంత క్రెడిట్ ఫెసిలిటీస్ రైతులకు కల్పించాలి ఎరువులు, నీటిపారుదల ప్రభుత్వంవైపు నుండి చాలా బాగా మంచిగా సప్లయి అయితే పంట కూడ అభివృద్ధి అయ్యేదానికి అవకాశం ఉంది ఈ క్రెడిట్ ఫెసిలిటీస్ విషయం చూసినపుడు 120 కోట్ల రు.లు రిజర్వుబాంక్‌నుండి ఇపుడు సప్లయి అవుతున్నది. కాని అదెంత మాత్రం సరిపోదు. మన రాష్ట్రంలో ఒక మంచి స్కీము—పాస్‌బుక్ స్కీము అని ఇదివరకు విని ఉంటిమి. రైతులు చాలా సంతోషించారు. ఇపుడు ఉన్నది చాలా లెంగ్దీ ప్రొసీజర్—రూల్సు రెగ్యులేషన్స్ చాలా ఉండి—లాండ్‌మార్టుగేజ్ బ్యాంక్స్‌నుండి రైతులకు సమయానికి దొరకటంలేదు. మెదక్ జిల్లాలో కొన్ని ప్రాజెక్టులు కంప్లీట్ అయినవి ఆయకట్టు డెవలప్‌మెంట్ కావాలి రైతులు చేసుకోటానికి తయారుగా ఉన్నారు. లాండ్ మార్టిగేజ్ బాంక్ యీ స్కీము శాంక్షన్ కూడ అయినది అని చెబుతున్నారు కాని ఇప్పటికీ క్రెడిట్ దొరకలేదు ఇప్పటికి ఒక పంట అయిపోయింది రెండవ పంటకు వచ్చినా, ఆ అప్లికేషన్స్ అట్లాగే ఉన్నవి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని ఏవైనా మంచి పనులు చేయాలనుకొన్నప్పటికీ ఆ రూల్సు రెగ్యులేషన్స్ అడ్డము వచ్చి మంచి పనులు కూడ చేయలేనటువంటి ఇబ్బంది కలుగుతున్నది. ఒక్కొక్కప్పుడు మంత్రిగారు కూడ బాధపడే పరిస్థితి మనం చూస్తున్నాము ఈ క్రెడిట్ విషయంలో కొంత రూల్సు రెగ్యులేషన్స్ తగ్గించి, సమయానికి యీ క్రెడిట్ దొరికే ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది. మైనర్ ఇరిగేషన్ విషయంలో చెరువులు కుంటలే కాకుండా—ఎక్కువ నీటి వసతులుగల మన రాష్ట్రంలో కూడ ఎక్కువ భాగం బావులమీద ఆధారపడి ఉన్నది. కొన్ని రోజులనుండి ఎలక్ట్రిసిటీ ఎక్కువ సప్లయి చేయబడిన తర్వాత, బావులు ఎక్కువ త్రవ్వించిన తర్వాత బావులలో వాటర్ టేబుల్ చాలా క్రిందకు పోయింది బావులలో నీరులేక, ఎండా కాలంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అటువంటప్పుడు మన ఎగ్రికల్చర్ డిపార్టుమెంట్‌నుండి బోరింగ్ సెట్స్‌గాని, బోరింగ్ మిషన్స్‌గాని

ఎగ్రికల్చరిస్ట్సుకు సప్లయి చేయాలి రెండేళ్లు, మూడేళ్ళనుండి డిపాజిట్ కట్టి పదిసార్లు, ఇరవై సార్లు తిరిగినా కూడ బోరింగ్ సెట్స్ దొరకటంలేదు. డిపార్టుమెంట్ లో ఉన్నవి కూడ మంచిగా సరిగా పనిచేయటంలేదు కాబట్టి డిపార్టుమెంట్ వారు యీ బోరింగ్ సెట్స్ పైన ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కువ సప్లయి చేయాలని నేను మనవిచేస్తున్నాను ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ ప్రారంభమైన తర్వాత హైదరాబాద్ సిటీ చుట్టూ, ఇంకా ఇతర పెద్ద పట్టణాలలో పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ వస్తున్నాయి. రూరల్ ఏరియాస్ నుండి చాలా మంది లేబరర్స్ యీ ఇండస్ట్రీస్ లో పనిచేయటానికి వసతులు దొరుకుతున్నాయి ఆ రూరల్ ఏరియాలో కంటె ఇక్కడ రూపాయి రెండు రూపాయలు ఎక్కువ సంపాదించుకొనే అవకాశం ఉంది. దాని ఎఫెక్టు ఎగ్రికల్చర్ మీద కూడ పడుతున్నది. అక్కడ అర్బన్ ఏరియాలో ఎగ్రికల్చర్ లేబర్ తక్కువ అవుతున్నది.

అటువంటప్పుడు మనం mechanisation చేయవలసి వస్తుంది ఎక్కువ tractors ఎక్కువ machines వాడుకొనేఅవసరం ఉంటుంది ఈరోజులలో చేతిలో పైసలుపెట్టుకొని తిరిగినాకూడ tractors దొరకడంలేదు నేను ఒక suggestion చేస్తున్నాను మైసూరు గవర్నమెంటు ఏతీరుగా hire purchase మీద tractors కొనేటందుకు ఒక scheme approve చేసినదో అలాగే మన గవర్నమెంటుకూడ hire purchase మీద tractors యిప్పించే అవకాశము ఏర్పాటుచేస్తే చాలమంది రైతులు tractors కొనేటందుకు వీలువుంటుంది మనవిచేస్తున్నాను బావుల subsidy కొరకు కొంత amount యిస్తున్నారు దానివల్ల కొందరికి లాభము అవుతున్నమాట నిజమే సమితులలో land mortgage bank ద్వార వచ్చినడబ్బు కంటె పదింతలు applications వస్తున్నాయి కాబట్టి subsidy యిచ్చినా యివ్వక పోయినా అది పెద్ద సమస్యకాదు బావులకొరకు ఎన్ని applications వచ్చినా proper గా ఉంటే బావులు త్రవ్వించుకొనేటందుకు డబ్బు దొరికే పరిస్థితి, agricultural development కొరకు, food production కొరకు, ఏర్పాటుచేయవలెనని నేను మనవిచేస్తున్నాను Food Corporation వారు బియ్యము వడ్లు Districts లో ఖరీదుచేస్తున్నారు. ఆ ధర చాల తక్కువఉన్నది తినే ధాన్యాలకు cash crop కు compare చేసిచూస్తే యిక్కడ బియ్యంధర వడ్లధర చాల తక్కువఉన్నది కాబట్టి వచ్చేరోజులలో ఈ area తగ్గిపోయే అవకాశము ఉన్నది. కాబట్టి దాని ధరను కొంచెము పెంచవలసి ఉన్నది ఈ ధరకు మాత్రము ఏమి గిట్టుబాటు కావడములేదు. ఇప్పుడు ఉన్న ఖర్చులనుబట్టి చూసినా ఇప్పుడున్న wages ను బట్టి చూసినా వరిపంట పెట్టడములో ఎటువంటిలాభము కన్పించడములేదు. మహారాష్ట్రలో మనకంటె ఎక్కువపెడితే మనరాష్ట్రము అంతతక్కువ పెట్టడము న్యాయముకాదు కేరళలో last year పోయినప్పుడు చూశాను వరిపంట పండే భూములు ఉన్నాయి, కాని వారు పెట్టడములేదు. నేను కొందరిని అడిగినాను, వరి ఎందుకు పెట్టడంలేదు మీకు కావలసిన తిండి ధాన్యాలు లేవు వేరే రాష్ట్రాలనుండి తెప్పుకోవలసి వస్తున్నది అంటే వారు ఏమన్నారు మాకు cash crop పెడితే ఎక్కువలాభము వస్తుంది కాబట్టి మేము food grains పెట్టము అంటున్నారు. మనదగ్గర cash crop పెట్టే భూములలోకూడ

వరిపంటలు పెడుతున్నారు కేరళకు పంపించేటందుకు వారు తెలివిగలవారు cash crop పెడతారు ఆంధ్రవాళ్ళు తెలివిలేనివాళ్ళు అందువల్ల food grains పెడతారు అని చాలరోజులు అనుకునేటందుకు వీలులేదు కాబట్టి వడ్లకు, తిండిధాన్యాలకు కొంచెంధర పెంచితే future లో security ఉంటుంది. వరిపంట ఎక్కువ అయ్యే టందుకు వీలుఉంటుంది మహారాష్ట్ర యింక వేరేరాష్ట్రాలకంటె ధర తగ్గించడము న్యాయముకాదని మనవిచేస్తున్నాను లారీలు మొదలగునవి hire purchase మీద యిచ్చినట్లుగానే oil engines, boring sets, tractors, hire purchase పద్ధతిన రైతులకు యిప్పించే సౌకర్యము కలిగించాలని నేను మనవిచేస్తున్నాను మెదక్ జిల్లా జహీరాబాద్ తాలూకాలో, హైదరాబాద్‌లో కొంతప్రాంతములో జింజర్ పండుతుంది కేరళలో క్రొత్త variety of ginger, Brazelian variety అని introduce చేసినారు అదికూడ తెచ్చి కొంత వేయబడ్డది అది మంచి yield వస్తుంది. Department వైపునుంచి వచ్చేసంవత్సరమైనా దానిని తెప్పించేటందుకు ప్రయత్నము చేయాలి. దానికొరకు research ఏర్పాట్లుకూడ చేస్తే బాగాఉంటుందని మనవిచేస్తు న్నాను ఖండసారి యూనిట్స్‌పైన కొద్దిగా tax వేసేటందుకు అవకాశము ఉన్నది. ప్రభుత్వము ఆలోచించి గవర్నమెంటుకు income వచ్చేటందుకు వేయాలని మనవి చేస్తున్నాను

శ్రీ ఆర్ మహానంద (దర్శి) — అధ్యక్షా' వ్యవసాయమంత్రిగారియొక్క తయారీలోనే లోగడ తయారు అయినాము అప్పుడు "రైతుపైన అనురాగము చూపని రాజు ఉండగానేల" అనే పద్యాలు వారిద్వారానే నేర్చుకున్నాము. వారి అధ్వర్యాననే తయారుఅయ్యాము కాని అది యిప్పుడు ఆచరణలో పెట్టడానికి రైతులు ఆ అదృష్టాన్ని నోచుకోలేకుండా పోతున్నారు అయితే అది పూర్తిగా వారి తప్పు అని అనడానికి నాకు శక్తిలేకపోయినా రైతుకు సంబంధించి రైతుబిడ్డగా ఉండేవాడు వ్యవ సాయశాఖకు, ఇరిగేషన్ శాఖకు విద్యుచ్ఛక్తి శాఖకు, రెవెన్యూ శాఖకు మంత్రిగా ఉండక పోయినట్లయితే, నిత్యకృత్యంలో రైతు ఎదుర్కొనే కష్టాలు, అందులో తరతరాల నుంచి వందలు వేల సంవత్సరాలనుంచి పరాయి ప్రభుత్వాలవల్ల దాపురించిన విషయాలు పోగొట్టుకోడానికి ముడిరైతు తత్వము గలిగినవాడు లేకపోతే మోక్షము లేదు అని నేను మరొకసారి మనవిచేస్తున్నాను. ఇది ప్రభుత్వపెద్దలు గమనించాలి వ్యవసాయ శాఖ ద్వారా మంచిరకాలైన విత్తనాలు తయారు చేసియిస్తున్నారు సమితులలో ఈ విత్తనాలు అన్నీ తీసుకువచ్చి యిస్తున్నా ఎంతవరకు ఫలితానికి వస్తున్నాయి అనేది సమితి ప్రెసిడెంటుగా నాకు 8 సంవత్సరాల అనుభవము ఉన్నది మాకు ఒక సామెత ఉన్నది "విత్తనపుగింజలేనివాడు రైతుకాడు, ఆడపిల్ల లేనటువంటిది యింటిక్రింద లెక్కకాదు" అని పల్లెలలో ఒక సామెత ఉన్నది రైతుఅనేవాడు తనకు సంబంధించిన విత్తనపుగింజలను అమిత జాగ్రత్తగా పోషించుకొని జాగ్రత్తగా కళ్ళంలోనే కంకులు ఏరి పెట్టుకుంటాడు అలాంటితత్వము, అలాంటి ఉద్దేశ్యము సేకరించే అధికారులకు తక్కినవారికి ఉంటేనే సత్ఫలితాలు వస్తాయి. కొన్నిచోట్ల వేసినటువంటివి పండకుండాపోయి నానాఅవస్థలు పడినస్థితి ఉన్నదని మనవిచేస్తున్నాను. ధాన్యము ధరల విషయములో బస్తీలలో consumers, చాల ఎక్కువగా ఉన్నాయని

గోలపెడుతూ ఉంటారు అది రైతేగాని రైతు ఎంత కష్టపడుతున్నాడో, అతనికి చాలినంత అయిన భార్య పసిపిల్లలకు ఆకలికి నల్లమందు మాత్రలువేసి యింట్లో బిగించి పెట్టిపోయిపని చేస్తూ తనభర్తకు, అన్నకు, తమ్ముడికి వ్యవసాయములో తోడ్పడి ఎంతకష్టపడుతున్నాడనే విషయాన్ని గమనించడము లేదు అయితే consumer కు న్యాయముగా ధర్మముగ కలిగించాల్సినదే. దానికి లోగడ ప్రకాశం పంతులుగారు ఉండగా ధాన్యానికి subsidy యిచ్చి consumer కు భారం పడకుండా చేశారు. ఇప్పుడు ఢిల్లీ గవర్నమెంటువారు కొన్ని రాష్ట్రాలకు subsidy యిస్తున్నారు 18 కోట్ల రూపాయల దాకా యిస్తున్నారు. అని చెప్పారు. అది తీసివేసే ఉద్దేశ్యం లేదని చెప్పారు మనం ధాన్యాగారం అని పేరు పెట్టుకొని కొన్ని లక్షల టన్నులు యితర రాష్ట్రాలకు supply చేసే పరిస్థితులలో అలాంటి subsidy మనం పొందే భాగ్యం లేకుండాపోవడం యిది supply చేయడంలో ఉండే లోటా, ఏమిటి? దానికోసం ప్రయత్నం చేసి consumer కు ఎక్కువ బాధ లేకుండా, producer కు ఎక్కువ లాభం చేయమని నేను మనవి చేస్తున్నాను సహకార సేద్యం ఈ వ్యవసాయ demand లో లేదు. అది Co-operation లోకి పోయిందట. ఈ శాఖలో ఈ మంత్రిగారి అధ్వర్యం క్రింద లేకుండా పోవడం కొంత సంతోషంగానే ఉన్నది పల్లె ప్రాంతాలలో గొఱ్ఱెలు, మేకలు ధనం క్రింద లెక్క డబ్బుకూడ బెట్టుకున్నట్లే అతనికి ఈ ఎరువుల వగైరాల వల్ల ఈ గొఱ్ఱెలకు రకరకాలైన జబ్బులు వస్తూ ఉంటాయి పారుడు జబ్బులు వస్తే ఫినైయిల్ అనే మందు వాడతారు అది foreign నుంచి import చేసుకోవలెనట అది తెచ్చుకుంటే రు. 0-4-0 అవుతుంది బ్లాక్ మార్కెట్‌లో మూడు రూపాయలు నాలుగు రూపాయలు యిచ్చి తెచ్చుకొనే స్థితిలో లేరు. గవర్నమెంటువారు యిలాంటివి ముందుగానే ఆలోచనచేసి రైతుకు ఏది అవసరం ఉన్నదో దాని విషయంలో ముందుగానే తెప్పించి నిలవచేస్తే బాగా ఉండేది. B Sc Agriculture Graduates జాస్తి అయిపోయినారు. Technical education వల్ల లాభం ఉన్నదో లేదో ఆచరణలో కనబడుతున్నది. మళ్ళీ V L Ws selection పెట్టారు ఒక ఆయన చెపుతున్నాడు 18 మంది వస్తే యిద్దరు pass అయినారట written test లో. సంఖ్య ఎక్కువ చేసినందువల్ల లాభం ఉన్నదా అనేది ఆలోచించాలి. డాక్టర్లకు లాభం ఉన్నది. బజారులో పెట్టుకుంటే ఏదైన మందు 4 మాత్రలు యిస్తే 4 రూపాయలు వస్తున్నాయి Holland Denmark దేశాల మాదిరి మనదేశం develop కాలేదు కాబట్టి అది చిక్కు అయినటువంటి విషయం గమనించమని మనవి చేస్తున్నాను. Forest విషయాలకు వస్తే వెంకటగిరి estate లో ఉండే forests చాల లోపభూయిష్టంగా ఘోరంగా ఉన్నాయి. ఆ estate పరిపాలనలో కంచెలు అనేవి యిజారాదారుకు యిచ్చేవారు ఇజారాదారు వచ్చినప్పుడు ఆ యింటిదగ్గర పోయిచూచి, వాడు ఎండపూట కట్టేసుకోడానికి రెండు గుంజలు పాతి రెండు ఎద్దులు కొట్టంలో కట్టేస్తాడు, సాయంత్రం పూట కట్టేయడానికి రెండు గుంజలు ఆరు బైటపెడతాడు, నీకు 4 గుంజలు ఉన్నాయి కాబట్టి 4 గుంజలకు 4 పశువులను కడతావు, 4 పశువులకు నాలుగు రూపాయిన్నరలో నాలుగు రెండు రూపాయలలో పుల్లరి యివ్వమని బాధ పెట్టేవాడు, ఇప్పుడు జమీందారి పరిపాలన పోయిందని అనుకుంటూ ఉంటే unreserved forestను

reserved forest గా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటూ ఉన్నది ముఖ్యంగా వెంకటగిరి estate లో అలాంటివి take up చేయాలనే ఉద్దేశ్యం గవర్నమెంటుకు కలిగినట్లుగా ఉన్నది ఏర్పాటు చేస్తున్నారు అది వద్దని నేను మనవి చేస్తున్నాను రైత్వారీ ప్రాంతాలలో అన్ని అనాధీన ప్రాంతాలలో ఉచితంగా మేపుకోడానికి హక్కు ఉన్నది. మాకేమో దురదృష్టం, జమిందారీ పాలనలో ఉండి, అది లేకపోయింది, మీలో కలిసిన తరువాత మాకలాటి సదుపాయం కలిగించమని మనవి చేస్తున్నాను. Plantations యివన్నీ అడవులు పెంచడానికిగాను కావలసినంత ఖర్చు పెడుతున్నారు దున్నడానికి గరిక తీయడానికి ఒక్కొక్క plant కు మూడు రూపాయలు, 4 రూపాయలు ఖర్చు పెడుతున్నారు ఇలాంటివి ఎందుకు ? Assistant Conservator of Forest ఒక్కొక్క range కి ఒక్కొక్క tractor పెట్టి దున్నిస్తే యివన్నీ బాగా పెంచడానికి అవకాశం ఉండేది గడ్డి తీయడానికి వీటికి ఉండే దుబారా ఖర్చు ఒక్కొక్క plant కు మూడు, నాలుగు రూపాయలు ఖర్చు లేకుండా పోతుంది దానిని కూడ ఆలోచించమని మనవి చేస్తున్నాను. Plantations పెంచే దానిలో అనేక కష్టాలు ఉన్నాయి దానిలో ఉండే యిబ్బందుల వల్ల కాఫీ, టీ plantations యితరులకు యిస్తాము అంటున్నారు రైతులకు దీర్ఘకాలికంగా lease యిచ్చి, ఈ భూములలో వారే మామిడి, చెక్కలి మొదలైనవి పెంచే ఏర్పాటు చేసినట్లయితే గవర్నమెంటుకు ఎక్కువ కష్టము నష్టము లేకుండా పోతుంది ఆ విషయము ఆలోచించమని మనవి చేస్తున్నాను ఇదివరకు మాకు వెంకటగిరి estate లో మూడు రూపాయలకు జవాన్ ఉండే వాడు. ఇప్పుడు 30 రూపాయలకు వాచర్‌గా ఉండి వాడు అష్టకష్టాలు పెట్టడం, పోయినవాడి కల్లా నెత్తిన చెయ్యి పెట్టడం జరుగుతూ ఉంటే ఈ మంత్రిగారు వచ్చిన తరువాత 50 రూపాయలు చేశారు. 50 రూపాయలు ఏమి చాలుతాయి అని నేను అడుగుతున్నాను. 50 రూపాయలకు మాకు ½ బస్తా జొన్నలు వస్తున్నాయా ? మిరపకాయల స్థితి ఏమిటి ? ఇవన్నీ ఆలోచించాలి. వాడు నీతి నిజాయితిగా ఉండాలంటే వీరి విషయంలో కూడ కొంత ఎక్కువ చేసినట్లయితే చాల బాగా ఉంటుందని, కొంత న్యాయం జరిగడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను ఈ విషయాలలో వ్యవసాయ శాఖ మంత్రిగారు ఎక్కువ శ్రద్ధ తీసుకోవలెనని మనవి చేస్తున్నాను వారిపేరు వినంగానే ప్రజలు వారి నుండి ఎక్కువ ఆశించారు. వారిపైన ఆశ పెట్టుకున్నారు యావద్భారతంలో జమీందారీ విధానం పోవాలనే కేక వారి ద్వారానే వచ్చింది రైతులు ఉద్ధరింప బడాలనే కేక వారి ద్వారానే వచ్చింది. 'అంగట్లో అన్నీ వున్నాయిగాని అల్లుడినోట్లో శని వుంది' అన్నట్లుగా వుంది యీనాడు మన ప్రభుత్వం రైతు యీనాడు తనకు కొంతయినా లాభం వీరి ద్వారా చేకూరుతుందని ఆశిస్తున్నాడు కనుక ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని రైతు యొక్క పరిస్థితిని మెరుగు చేయడానికి కొత్త పద్ధతులనేమైనా యోచించ వలసిందిగా నేను యీ సందర్భంలో మీ ద్వారా వారిని కోరుతున్నాను ఆ విధంగా యోచిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ అహమద్ (జనగామ్) :—అధ్యక్షా, ఈ డిమాండ్సును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను.

మన రాష్ట్రంలోని ముఖ్యమైన పంటల్లో పొగాకు ఒకటి. ప్రత్యేకంగా, నా నియోజకవర్గంలో దీని వుత్పత్తి బాగా వున్నది పెద్ద ఏరియాలో రైతులు ఎంతో కష్టపడి పండిస్తున్నప్పటికీ, ఆ తరువాత వస్తున్న అవకతవకలు మాత్రం చాలా ఘోరంగా వున్నాయి మార్కెటింగ్ ఫెసిలిటీస్ లేక యీ వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీకి మొనాపోలీ అయిపోయింది. ఈ చిక్కు రెండు నెలల క్రిందట మళ్లా వచ్చినది. గత సంవత్సరం వీళ్లకు పోటీగా నేషనల్ టొబాకో కంపెనీవారు వచ్చి యీ సరుకు కొనడంతో రైతులకు కొంత ధర గిట్టింది. కాని, యీ సంవత్సరం మాత్రం యీ రెండు కంపెనీలమధ్యా ఏమి understanding కుదిరిందో గాని, ఏమి కుట్ర జరిగిందో గాని, యీ సంవత్సరం వారు రావడానికి సిద్ధపడలేదు. అప్పుడు యీ సంగతి నేను మంత్రిగారికి చెప్పాను. మంత్రిగారు శ్రద్ధ తీసుకుని డైరక్టరుగారి ద్వారా వారిని కాంట్రాక్టు చేసి మళ్లావారు వచ్చేట్లు చేశారు కాని, వారు వచ్చినప్పటికీ గత సంవత్సరం పెట్టిన ధర మాత్రం పెట్టలేదు. వజీర్ సుల్తాన్‌వారు పెట్టిన ధర కంటే వీరు యింకా తక్కువకు అడగడం వల్ల రైతులు వారికి సరుకులు యివ్వలేక పోయారు కోట్ల రూపాయల పంట. కాని, మార్కెటింగ్ ఫెసిలిటీస్ మాత్రం లేవు. ఇది ఎంత దురదృష్టకరమైన విషయమో చూడండి. Foreign companies వారి ఆరగైజు దోపిడీ జరిగిపోతూ వున్నది ఈ విషయంలో నేను రెండు సూచనలు చేయదలచుకున్నాను ఒకటి—రైతులు పండించిన సరుకును వేర్‌హౌసెస్‌లో తాత్కాలికంగా పెట్టి, దీనిపై 70% 80% దాని ధర వచ్చేట్లు చేయాలి రెండు—వీళ్లకు ప్రత్యేకంగా మొనాపోలీ లేకుండా పోటీగా foreign companies రాక పోయినా యిక్కడ S T C. వారియొక్క branch పెట్టి export చేయాలని మనవి జేస్తున్నాను మంత్రిగారికి యీ విషయంలో శ్రద్ధ వున్నదని తెలుసు. కాబట్టి వారు తప్పకుండా యీ చర్య తీసుకుంటారనే విశ్వాసం నాకు వుంది మా జిల్లాలో యింజినీరింగు సెక్షన్, వ్యవసాయశాఖ సరిగా పని చేయడం లేదు. అక్కడ వున్న మూడు బోరింగ్ మెషీన్స్, మూడు నాలుగు బుల్‌డోజర్స్ అవి చెడిపోయిన వంటారు వాటి పార్ట్సు యింపోర్టు కావాలి అంటారు దాదాపు ఆరు నెలలనుండీ ఏ పని జరగడం లేదు. ట్రాక్టర్సు గూర్చికూడా ఒక విషయం చెబుతాను మనవద్ద మధ్య తరగతి ట్రాక్టర్సు—రష్యన్ ట్రాక్టర్స్, 14 H. P, 16 H P ఏదైతే వున్నవో వాటి డిమాండు చాలా పెరిగింది. మామూలు రైతులు 10, 12 ఎకరాలు వున్నవారు కూడా యీ ట్రాక్టర్సు కావాలని కోరుతున్నారు. సప్లయ్ పరిస్థితి మాత్రం చాలా ఘోరంగా వుంది. పదివేల రూపాయలు డిపాజిట్ చేసినప్పటికీ ఆ ఏజెన్సీవద్ద సంవత్సరం, సంవత్సరంన్నర తరువాతగానీ వారు సప్లయ్ చేయలేకపోతున్నారు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి పబ్లిక్ సెక్టర్‌లోనో, లేక కోఆపరేటివ్ సెక్టర్‌లోనో యీ ట్రాక్టర్సు తయారీకి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని నేను ఆశిస్తున్నాను ఇంక ఫెర్టిలైజర్స్ గూర్చి ఆ సెంబ్లీలో చాలాసార్లు చర్చ జరుగుతూనే వున్నది కోఆపరేటివ్స్‌కే యివ్వడంవల్ల సరిగా పంపకం జరగడం లేదని మనకు తెలుస్తున్నది.

ఈ విధమైన complaint రాకుండా చూడాలి ఎందుకంటే—యీనాడు చిన్న రైతుకు ఎరువు లేవీ అందడం లేదు అందువల్ల యీ పంపకంలో అవకతవకలు లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను మనవద్ద L M B ద్వారా oil engines, motor sets supply కాబడుతున్నాయి కాని వీటిలో standard machinery దొరకడం లేదు Approved list Department వారు పెట్టారు Approved list వుండి కూడా చాలా క్రింది తరగతిది, చాలా తక్కువ ధరది supply చేస్తారు. Bills పెంచి వ్రాస్తారు. ఈ అవకతవకలు జరగకుండా శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను మా జిల్లాలో ఫిషరీస్ డిపార్టుమెంటు వుంది నరసంపేట ట్రైబల్ సమితి వుంది. 1964 లో ఒక మెకనైజ్డు బోట్ కొరకు ఆర్డర్ యిచ్చారు 7 వేలు చెల్లించారు నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ, యింతవరకు ఆబోట్ వారికి supply చేయలేదు ఈ విషయంలో కూడా ప్రభుత్వం తప్పనిసరిగా శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

Smt. J Kumudini Devi (Wanaparthi) — Mr Speaker, Sir, While supporting the budget presented by the hon Minister for Agriculture, I take this opportunity to congratulate the Government and the people of this State on the inauguration of the Nagarjunasagar canals I sympathise with the Government's difficulty in securing funds for its completion The hon Finance Minister of the Union Government, when approached recently for funds, was not only content with refusing this reasonable request but even went to the extent of suggesting a very original idea of collecting funds The hon. Union Minister suggested that the Government should collect money from those who are benefiting from the project. I would ask the hon Minister, Sir, how we are to collect money from the ryots when, on one hand, we have distributed hundreds of rupees per acre to them to make their lands fit to receive the waters of the Krishna. It should be realised that Nagarjunasagar Project is a great boon for the people of those areas benefited and for the State's long term agricultural production

Let me also say that our agricultural problem is pressing and we must do something to show it in the immediate future Such projects will yield returns late What I feel the Government must concentrate on the small irrigation project that yield returns within a year or two I need not tell this House, which, for the main part, consists of agriculturists, of the benefits of minor irrigation schemes These small projects are cheaper, irrigated land averages low costs, effects more people and the benefit is more broad-based and less localised We have seen from our experience in Telangana how beneficial minor irrigation projects are The people of Telangana have no large projects except for the Nizam Sagar which is fast silting up. Our dependence is more on smaller tanks which dot the countryside and are the main support of agriculture in this area

Considering all this, need I say how astonished and surprised I am to find that in this years's budget there is absolutely no provision for minor irrigation, and what is worse, no provision for resto-

ration of breached tanks and silted canals Understanding too well that the Government is in no position to take up any new minor irrigation projects with the giant Nagarjuna Sagar eating up its already slender resources, I put forth a plea for at least restoration of these breached tanks Unless this is done, this year's monsoon which augurs so well for the country and the State will be useless I ask this House, Sir, to imagine the piteous sight of water rushing through these damaged tanks carrying away all the precious silt and the hopes of the ryots for a good crop this year Two years they have suffered from lack of rain and now when it comes, are they to suffer, because the Government has no money to give them

These breached tanks are Government tanks The ryots have been paying land revenue year after year and the Government is responsible for repairing their tanks

I, on behalf of my constituents and on behalf of the whole State, in particular the Telangana region, ask the Government, the Minister of Agriculature and the P W. D , to do everything possible to restore these tanks and thereby ensure that our food production will not suffer

With the advent of Kothagudem thermal complex the power needs of Andhra will be solved for ever It is now upto the Government to lay the requisite power lines and electrify as many villages as possible This will not only benefit them sociologically but more important, will increase agricultural production by casting aside the antiquated methods of lift irrigation in favour of power pumpse Agriculture will then get a great fillip

The whole nation looks to Andhra for food and thus our responsibility is not only to Andhra but the whole country By our indifference millions may starve and by our action millions may bless Andhra and its Government

Thank you

శ్రీ సి వి కె రావు: —అధ్యక్షా, నాలుగవ జనరల్ ఎన్నికల తదుపరి నూతనంగా ఏర్పడిన యీ శాసనసభలో డిమాండ్సుమీద చర్చలో ఇది 16వ రోజు ఈ శాసనసభలో పాల్గొనే భాగ్యం కలిగినమీదట నా అనుభవం తమకు వివరించవలెనంటే కొంత నిరాశాజనకంగా వుందని చెప్పవలసి వుంటుంది. ఈ డిపార్టుమెంటుకు బాధ్యులగు, హైయస్ట్ పాలసీ మేకర్స్ అగు మంత్రులు సహజంగా సభలోవుండి పాల్గొనవలసిన బాధ్యతవుంది ఒక డిమాండు కాదు. సామాన్య ప్రజానీకానికి సంభంధించిన వ్యవసాయం, వ్యవసాయ మార్కెటింగు గిడ్డంగులు, పశు సంవర్ధనశాఖ, అటవీశాఖ, మత్స్య పారిశ్రామికశాఖ—వీటిని గురించి చర్చించేటప్పుడు, దురదృష్టవశాత్తు, ఉదయం నుంచీ కూడ మన మత్స్య పారిశ్రామిక శాఖామాత్యులు హాజరు కాలేదు.

విద్యాశాఖ మంత్రి (శ్రీ టి. వి రాఘవులు) :— వారికి జ్వరంగా వుంది.

శ్రీ సి. వి కె రావు —వారికి జ్వరంగావుంది. మా మాటలు విన్నట్లయితే ఆ జ్వరం ఎక్కువ అవుతుంది. అందులో ఏమీ సంశయం లేదు. నేను ఆయనను

యిటువంటి సమయంలో హాజరు కావాలని కోరను. అటువంటి పరిస్థితులలో యీ డిమాండును వాయిదా వేసివుండవలసింది ఈనాడు మేము యీ సభలో పాల్గొనేటప్పుడు మా ఉపన్యాసాలు అంతా వినాలనే వుద్దేశం కాదు ప్రజల కష్టాలను ప్రతిబింబించడమే మా ఉద్దేశం ఈనాడు హైయస్ట్ పాలసీ మేకర్స్ మంత్రివరేణ్యులు నిర్వహించిన పాలసీ అమలుతో ఎంతమట్టుకు పెట్టబడిందనేది-వారు సమర్పించిన నివేదికలపైన మా అభిప్రాయాన్ని మా అనుభవం దృష్ట్యా తెలియజేస్తాము మేము ఈ కొలత బద్దతో పరీక్షించి చూస్తే మన మంత్రివరేణ్యులు సమగ్రంగా తమ డిపార్టుమెంటు విధానాన్ని అవగాహన చేసుకొని ఆ కార్యక్రమాలగురించి యిక్కడ ప్రవేశపెట్టారా అని అడుగుతున్నాను నా శక్తి కొద్దీ, నా అనుభవం కొద్దీ యీ డిమాండుపైన యిచ్చిన వివరాలను పరిశీలించిన మీదట అది చాలా లోటుగా వున్నదని నేను భావిస్తున్నాను ఇప్పుడున్న పరిస్థితులలో ప్రజాస్వామిక శాసన సభలద్వారా జరిగే చర్చలద్వారా-ఇక్కడ యీనాడు తప్పులు వున్నట్లయితే దిద్దుకోడానికి, రాబోయే కాలంలో సక్రమంగా పనిచేయడానికి ఉపయోగపడాలని వుద్దేశం ఇందులో లోతుగా వెళ్లడానికి నాకు ఇప్పుడు టైమ్ లేదు అందువల్ల బాహ్యంగానే వివరిస్తాను వ్యవసాయంకోసం ఎంతో కృషిచేస్తున్నామని చెప్పే వ్యవసాయ మంత్రివరేణ్యులు జీవితమే ఒక కల్తీ అనేశారు జీవితం కల్తీ అని నిర్వచించారు. ఒక కల్తీ జరిగినప్పటికీకూడ అదిపోయి ప్యూరిటీ అయిపోతుందని నిర్వచించారు వారు. ఇందులో చాలభాగం లోపభూయిష్టంగా వుంది. ఈ లోపభూయిష్టానికి కారణం సరైన శక్తిని ఉపయోగించుకొని యీనాడు వ్యవసాయంగాని, పశుసంవర్ధనశాఖగాని, అటవీశాఖగాని మత్స్య పారిశ్రామికశాఖ గాని అభివృద్ధి చేయడానికి తగిన కృషి చేయలేదు. దానిపైననే మా విమర్శలన్నీ కేంద్రీకరించామని తమకు విన్నవిస్తున్నాను. నాకు యీ అన్నిటిని గురించి చెప్పడం సాధ్యంకాదు. నేను నా అనుభవములో ఎక్కువగా అట్టడుగునవున్నవారి మధ్య జీవించడం, అట్టడుగునవున్నవారి సమస్యల గురించి కృషి చేయడం వుంది. నేను యీ మత్స్య పారిశ్రామిక డిమాండుపైన మాట్లాడాలని అనుకుంటున్నాను ఆంధ్ర ప్రదేశ రాష్ట్రానికి సుదీర్ఘమైన తీరరేఖే కాకుండా సంవత్సరం పొడవునా ప్రవహించే నదులు, పెక్కు రిజర్వాయరులు, అనేక చెరువులు వున్నాయి. అందుచేత మత్స్య పరిశ్రమను భారీ ఎత్తున అభివృద్ధి పరచడానికి మన రాష్ట్రానికి సావకాశాలు వున్నాయని వారు నిర్వచించారు మనసారా దీని అభివృద్ధికి కృ చేస్తున్నారా అని గవర్నమెంటువారిని అడుగుతున్నాను. అది నిజమైతే, లక్షలకొలది వున్న మత్స్య పారిశ్రామికులు, అత్యవసరమైన ఆహారాన్ని సరఫరా చేయడానికి తండ్రి, తల్లి బిడ్డ అందరూ కూడ కృషి చేసేవారికి-వారి సమస్యలను పరిష్కరించి వారిని అభివృద్ధి పరచడానికి కోట్లు లక్షలకొలది రూపాయలు ఖర్చుచేసి ఏమి చేశారనేది ఇప్పుడు మనకు సమర్పించిన వాటిలో చూస్తే కంచుకాగడా వేసినప్పటికీకూడ సరైనదేమీ లేదని నేను చెప్పాలి. ఈ పరిస్థితులలో మనం మత్స్య పారిశ్రామికుల మధ్యకు వెళ్లి యీ కార్యక్రమం జరుగుతోందని చెప్పినట్లయితే వారు సహజంగా, పరిహాసం క్రింద తీసుకుంటారు. నా ముందు మాట్లాడిన గౌ. నాగిరెడ్డిగారు వివరంగా చెప్పారు. ఈ డిపార్టుమెంటు ఎక్సిక్యూషనుకోసం-ఎక్సిక్యూటివ్ డిపార్టుమెంటులో ఎంతమట్టుకు తగిన ఆఫీసరులను పెట్టి పని చేస్తున్నారనే అంశం అడిగినప్పుడు అందులో సరైన సమాధానం యివ్వ

వలసివుంటుంది ఇక్కడ ఒక విషయం చదువదలచుకున్నాను ఇందులో ఉన్న కరప్షన్, రోటుపాటు విషయాలలో ఎంతవరకు దీనిని పరిష్కరించడానికి పూనుకున్నారో ఈ రిపోర్టులో ప్రతిబింబించవలసి ఉంటుంది Assistant Director M L Swamy gave an application to the Director stating that he had already started some works at Balabhadrapuram and requested the Director to ratify his action and also to accord sanction for Rs 40,000 By 6th June, he managed to take the Director's sanction and left for Balabhadrapuram on the following extraneous circumstances The Director, Fisheries is not competent to give technical sanction for more than Rs 10 000 If it exceeds than more Rs 10,000, the estimates should be sanctioned by the P W D authorities కనుక ఇది గవర్నమెంటు వారిముందు ఉన్నది ఇటువంటి లోపభూయిష్టమైన పనులు చేసినప్పుడు highest executive ను order లో పెట్టలేని policy makers నిజంగా ప్రజలకు సరియైన కార్యక్రమాన్ని నెరవేర్చలేరు. అదే రీతిగా డైరెక్టరు విషయంలో కూడా చాలా విమర్శలు వచ్చాయి మిస్టర్ రామ్మోహన్, Fisheries Director 175 వేల worth nylon nets కంపెనీనుంచి కొనడం విషయం ఆక్షేపణీయమైనది. ఇటువంటి సందర్భాలలో direction చేసే అధికారాన్ని సరియైన ఆర్డరులో వాడుకోవాలి. ఇదంతా లోపభూయిష్టంగా ఉండడంవల్ల మత్స్యపారిశ్రామికులు అధోగతికి పాలవుతున్నారు. ఈనాడు administration లో purity ఉంచేనేకాని ప్రజలకు తగిన సేవచేయలేమని విన్నవిస్తున్నాను. ఫారెస్టులలో లక్షల ఎకరాలు సాగుకు లాయకీ అయిన భూములున్నాయి వాటిని పేద ప్రజానీకానికి ఇచ్చి సాగుచేయడము అవసరం. ఈ పరిస్థితులలో ప్రధానమైన అంశాలు మంత్రులదృష్టికి తెచ్చాను. దానిని గమనించి ఆర్డరులో పెడతారని ఆశిస్తూ నేను seat తీసుకుంటున్నాను

శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి:—అధ్యక్షా, మా వెనుకబడిన ప్రాంతాలగురించి మాట్లాడేముందు మంత్రివర్యులకు కృతజ్ఞత తెలుపుతున్నాను ఇంతవరకు ఆంధ్ర రాష్ట్రము గురించి మాట్లాడుతున్నాము ఇప్పుడు మాత్రము రాయలసీమ వ్యవహారాలు మా నియోజకవర్గం వ్యవహారాలు మాట్లాడదలచుకున్నాను. రాయలసీమకు మాకు వర్షపాతము 20 అం. లో వున్నది ఇంతవరకు 20 సంవత్సరాలలో రెండుమూడు లక్షల ఎకరాలకు మాత్రము నీటిపారుదల సౌకర్యాలు కలిగించారు పెన్నకాని, కృష్ణకాని మరే పుణ్యనదులలోని నీరు మేము తెచ్చుకోడానికి అవకాశములేని మెట్ట ప్రాంతాలున్నాయి రాయచోటి, వాయల్పాడు, కదిరి, తంబళ్లపల్లి, మదనపల్లి తాలూకాలు పూర్తిగా మెట్టప్రాంతాలు, ఏనీటి సౌకర్యానికి అవకాశములేదు వర్షపాతం 20"-25" ఉంటుంది. అయిదు సంవత్సరాలకు ఒకసారి 50% deficit కూడా ఉంటుంది. ఒక్కొక్క సంవత్సరములో సరాసరి వర్షపాతముకూడా లేకుండా 15"-16" లోపల ఉంటుంది. అటువంటప్పుడు అక్కడ ఏవిధముగా అభివృద్ధి చేయాలో దిక్కుతోచకుండా ఉన్నది రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. 1952లో బ్రహ్మాండమైన కరువువచ్చినపుడు రాయచోటి తాలూకాలో త్రాగేనీరు లేకుండాపోయింది పండిట్ నెహ్రూగారు వచ్చి మాకష్టాలను సానుభూతితో పరిశీలిస్తాం అన్నారు. మొన్న ముఖ్యమంత్రిగారు ఇందిరాగాంధీగారిని

తెచ్చి మా ప్రాంతాలను చూపించారు సానుభూతితో పరిశీలిస్తామని శాశ్వతముగా కరువు నివారించడానికి పథకాలు వేస్తామని చెప్పారు ఇంతవరకు ఏమీ జరుగలేదు. మేము మరల ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాము. మేము బాగా వెనుకబడినవారము వర్షపాతములేదు ఎన్నిదినాలైనా మేము ఈ విధంగానే ఉండవలసి వస్తుంది అమెరికా వంటి సౌభాగ్యవంతమైన దేశాలు మనదేశం కష్టాలకు సహాయ సానుభూతులను చూపిస్తున్నపుడు మనరాష్ట్రములోనే ఉంటున్న సౌభాగ్యవంతమైన ప్రాంతాలవారు మాయెడల సానుభూతి చూపించాలని కోరుతున్నాను అక్కడ పోయిన తూరి బ్రహ్మాండమైన కరువు వచ్చింది. ప్రభుత్వము సహాయము చేయలేకపోయినా అమెరికాకు సంబంధించినవారు ఎన్ సి సి వారు అన్నం, గోధుమలు పంపారు మూడునాలుగు సంవత్సరాలకు ఒకసారి కరువుకాటకాలు వస్తూనే ఉన్నాయి ఆ ప్రాంతాల విషయము ఆలోచించకపోతే శాశ్వతంగా వెనుకబడిపోతాము. ఏమీ అభ్యుదయం ఉండడానికి వీలులేదని చెబుతున్నాను మనరాష్ట్రంలో 30% అంటే 170 లక్షల ఎకరాలు సాగుకు అనువుగా ఉంటే 70 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యము కలిగిన భూములున్నాయి రాయచోటి తాలూకాలో రెండులక్షల ఎకరాలుంటే రెండు మూడు వేల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలున్నాయి పింఛా ప్రాజెక్టు కట్టిన తరువాతనే ఈ రెండు మూడు వేల ఎకరాలు సాగులోనికి వచ్చాయి 20" వర్షపాతంతో పంటలు ఏవిధముగా పండించుకోవాలి, ఎట్లా బ్రతకాలి అనేది ప్రధాన సమస్య అక్కడ underground water కొద్దిగా ఉంటుంది Intensive hydrographic survey చేయించి ఎక్కడైనా అమలుచేయడానికి వీలుంటుందేమో పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ మధ్యలో ఒక పథకము రాయచోటి తాలూకాలో మంజూరుచేశారు గంగనూరు ప్రాజెక్టు అయిదారు సంవత్సరాలుగా కడుతున్నారు. 10, 12 లక్షల రూపాయల పథకము. నీరు ఉండే వంకకే కడుతున్నారు వెయ్యి ఎకరాలు సాగుకువస్తుంది. మంచి return వచ్చే ప్రాజెక్టు ఈ సంవత్సరము పూర్తిచేయడానికి లేదు. 20 వేలు మంజూరుచేశారు ఇంకా రెండు లక్షలైనా ఖర్చుచేస్తేకాని పూర్తికాదు. మరొక ప్రాజెక్టు 1956లో సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జె వి నరసింగరావుగారు మంత్రిగా ఉండగా కుశావతినదికి ఒక పథకము తయారుచేశారు. అది పెన్నానదికి ఉపనది పాపాఘ్ని నదికి కూడా ఉపనదే. మరల అది reinvestigate చేయాలని మూలపడవేశారు. Chief Engineer Office కు పెడితే దానికి return తక్కువ అంటున్నారు. మెట్ట ప్రాంతాలలో return 15 కావాలంటే చాలా కష్టము అభివృద్ధి చెందినచోట్ల తేలికగా కట్టవచ్చును కాని వెనుకబడిన ప్రాంతాలలో 15 ఉంటేనే కాని పనికి రాదంటే ఎప్పటికి అక్కడ అభ్యుదయము సాధించడానికే వీలుండదు. ఈ విషయంలో సానుభూతి చూపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దేశములో ఒక అలవాటు అయిపోతోంది. ఉద్యోగులు నోరుఉందికదా అని గవర్నమెంటును బెదిరించి వారు సౌకర్యాలు తెచ్చుకుంటున్నారు. ఎందుకంటే స్థంభింపచేస్తున్నారు గవర్నమెంటునుగాని, ఇండస్ట్రీస్‌గాని, వారికి నోరు ఉంది కాబట్టి. వారికి సమ్మెచేయడానికి వీలుంది కాబట్టి ప్రభు

త్వాన్ని ఎదిరించి ఏమయినా తెప్పించుకుంటున్నారు. కాని వ్యవసాయ దారులు ఎవరిని ఎదిరించాలి వారికి సౌకర్యములు లేవు. పంటల ధరలు పెరుగుతున్నాయి అనేది వాస్తవమే పంటలు తగ్గించాలనే ఆలోచన వచ్చినప్పుడు వ్యవసాయపంట తగ్గించాలంటారుగాని మిగతా పంటల విషయం వేరు. రైతుకి ఒక్కొక్క ఎకరానికి 500 రూపాయలు ఖర్చవుతుంది.

శ్రీ ఎస్. ఎ ఎస్. అప్పలనాయుడు (పర్వాడ):—అధ్యక్షా, గౌరవనీయులైన వ్యవసాయశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన యీ డిమాండును బలపరుస్తూ కొద్ది విషయాలు మాత్రమే తమ ద్వారా మనవిచేయాలని అనుకుంటున్నాను అధ్యక్షా, మీకు తెలియనటువంటి విషయం కాదు. విశాఖపట్టణం జిల్లా మన ఆంధ్రప్రదేశ మొత్తం మీద వెనుకబడిన ప్రాంతం అని దానిని గురించి తగిన శ్రద్ధ తీసుకొనేవారు లేరనేటటువంటి విషయం తమకు తెలియదనుకుంటాను ఉదాహరణకు ఒక చిన్న విషయం మనవిచేస్తున్న అందరికంటె ముందున్న నాపేరు ఉండగా ఇద్దరికి అవకాశం వచ్చి నా పేరు వెనుకకు వెళ్లిపోయింది అదే విధముగా మా జిల్లా అనేక రకాలుగా అటడుగున పోవడం తప్పితే మా గురించి తగినటువంటి శ్రద్ధ తీసుకునే పరిస్థితి మాత్రం మాకు కల్పించక పోవడం చాలా శోచనీయమైన విషయం అదే విధముగా ప్రపంచంలో ప్రతిజీవి బ్రతకాలంటే ఆహారం ముఖ్యమైనది ఆహారాన్ని ఎవరైతే సమకూరుస్తారో అటువంటి రైతాంగానికి తగిన ఆహారం లభ్యం అవడం లేదు వారి పిల్లలూ, వారు కూడా అనేక రకాలైన యీతి బాధలకు లోనై కడుపులు మండించుకుంటూ యితరుల పొట్టలు నింపడానికి కృషి చేస్తున్నారు వారు చేసే కృషి ఇతరులకోసం పనికి వస్తుంది తప్ప వారు ఏ మాత్రం పైకి రావడానికి అవకాశం లేకుండా పోతున్నది నూటికి 70 మంది వ్యవసాయం మీద బ్రతికే యీ ప్రజలయొక్క అభ్యున్నతి కోసం మనం ప్రయత్నం చేయకపోతే మనం ఎన్నడూ ముందుకు పోలేము అనేటటువంటి విషయాన్ని మనవిచేస్తున్నాను. రైతు కుటుంబంలో ఉండే సభ్యులందరూ వ్యవసాయం కోసం పోయి చంటిపిల్లలను 6-7 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు అప్పచెప్పి పొలంలోకిపోయి వ్యవసాయం చేస్తుంటే మా ప్రాంతంలో భగవంతుడు కరుణించి వర్షం పడితే పంట పండుతుంది. లేకపోతే పంటపోవడమే కాకుండా వ్యవసాయం మదుపులుకూడా రావు. ఋణాలు తీర్చుకోలేరు. ఒక సంవత్సరం చేసుకున్న ఋణం ఇంకో సంవత్సరానికి పెరిగి మూడవ సంవత్సరం వచ్చేసరికి ఉన్న కాస్తపొలం కూడా జారిపోయే పరిస్థితులు మీకు తెలియని విషయాలు కావు. ఈరకమైన జీవంతో రైతాంగం నడుస్తున్నది. మనం ఎన్ని ప్రణాళికలు వేసినా ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎంత డబ్బు వినియోగం చేసినా సద్వినియోగం అవడం లేదని భావించవలసి వస్తుంది. ఇది ఏమయినా ఇతర దేశాలతోపాటుగా మనం అభివృద్ధికరంగా చేయలేమని అనుకుంటే సాంకేతిక నిపుణులు లేరనుకుంటే నిపుణుల కొరత లేదని తెలుస్తున్నది. వ్యవసాయ విశ్వవిద్యాలయాలలోగాని వ్యవసాయ డిగ్రీలు పొందినవారుగాని అనేకమంది నిరుద్యోగులుగా ఉన్నారు. అయినప్పటికి యితర దేశాలతో పోల్చి చూసుకొంటే భూమి మీద రాబడి తగ్గిపోతుంది. కారణం ఏమిటంటే వ్యవసాయ శాఖలో ఉండే

ఉద్యోగులు ప్రధానంగా రైతుకు చేస్తుండే సేవలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా రైతుకు అందజేయలేక పోతున్నారనే భావం కలుగుతుంది ఉదాహరణ చెబుతున్నాను. పెందుర్తి పంచాయతి సమితిలో గత సంవత్సరం రైతులకు సప్లయి చేయడంకోసం కొన్ని మామిడి మొక్కలు తీసుకువచ్చారన్నారు ఆరు మాసాలకు పైగా ఎక్స్టెన్షను ఆఫీసరు రైతులకు అందుబాటు చేయలేకపోవడంచేత మామిడి మొక్కలు ఎండిపోవడం జరిగింది ఈ రకమైన సలహా, ఈ రకమైన సహాయాన్ని రైతులకు చేస్తున్నప్పుడే రైతు పండించి అందజేయగలడు అనేది గుర్తించవలసినదిగా కోరుతూ యీ అవకాశం యిచ్చిన తమకు కృతజ్ఞత మనవిచేసుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్ ప్రతాపరుద్రరాజు (నాగూరు) :—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం తాలూకాలో ఇదివరకు అగ్రికల్చరు గురించి సభ్యులు మనవిచేశారు. పాడినపాటే పాడటం కంటె ఫారెస్టుగురించి చెప్పదలచాను పార్వతీపురం తాలూకా కురుపాం రేంజి ఇలాకాలో జరుగుతున్న చర్యలను గురించి చెబుదామని చాలా ఉత్సాహపడి నిరీక్షిస్తున్నాను. గోరి కురుపాం రేంజిలో ఉన్న అడివి 40-50 సంవత్సరాలు డిమార్కేషను అయి గెజిటు పబ్లికేషను అయిన రిజర్వు అడివిలో ఇక్కడ సుమారు 25-30 ఎకరములు కలిగినటువంటి ఒక చోట, 10-25 ఎకరములు కలిగినటువంటి ఒకచోట బోడి గొంబేతిగాడు అనేటటువంటి జిరాయితి రైతుకి ఇనాందారు మొఖసావారుడు అనే పేరు పెట్టి ఫ్రీగా కొట్టుకొనడానికి ఇచ్చివేసినందువల్ల దాదాపు 25 ఎకరాలు అటవిని కొట్టుకుపోతున్నాడు. ఎవరు చూశారో లేదో అర్థం కాకుండా ఉన్నది. ఇనాందారుడు క్రింద యిచ్చారని తెలిసినది హద్దులు ఎంత వరకు యిచ్చారు? హద్దులోనే ఉన్నాడా, హద్దులు మిగిలి ఉన్నాడా అని ఎవడూ చూడలేదు. అంతే కాకుండా గండికోటకు దగ్గరగా ఉన్న వట్టిగడ్డ అడవిలో చాలా వరకు గుగ్గింపు అడవులు తప్ప మరొకటి కాదు పది రూపాయలు విలువైన కర్రకూడా కనిపించలేదు కర్రపోతూ ఉంటే ఫారెస్టు వాచర్ను ఏమిచేస్తున్నారు? రేంజర్లు ఏమి చేస్తున్నారు. ఫారెస్టు ఆఫీసర్లు ఏమి చేస్తున్నారు దొంగకర్రలు కొడితే పెనాల్టీలు చేస్తారుకదా వందలకొలది కర్రలు పోతూ ఉంటే వారి చెవులు వినపడలేదా? ఆఫీసర్లు ఎందుకు విడిచిపెడుతున్నారో అర్థం కాలేదు. పులిమడ అరణ్యం ఒక మనిషి వెళ్లడానికి వీలులేని మహారణ్యం అక్కడ యిప్పుడు 10 రూపాయలు చేసే మొక్కకూడా రాలేదు. ఇలాంటివి ఇవన్నీ పోతున్నాయి కదా, శ్రద్ధ తీసుకొనక పోవడానికి కారణం తెలియకుండా ఉంది. అంతే కాకుండా ఆ ప్రాంతంలో చక్కనైన ప్రదేశాలలో ప్లాంటేషన్సు అని కొన్ని పెట్టారు. ప్లాంటేషన్సు అని చెప్పినటువంటివి 100 ఎకరాలు, 200 ఎకరాలు ఉండుకున్న చక్కనైన భూములు నీటి వసరులు లేని భూములు మహా మిక్కుటమైన చామలు కొట్టించి జీడిమామిడి వేయించారు. 15 సంవత్సరాలు పైన కావస్తున్నది. ఆ చెట్లు కాశాయా లేదా అర్థం కావడం లేదు 5 నిలువుల ఎత్తు చెట్లు కనిపిస్తున్నాయి. ఎందుచేత పండలేదు సర్కారుపెట్టిన పెట్టుబడికి లాభం ఎందువల్ల రావడం లేదని గమనిస్తే తెలుస్తుంది యింకా కొన్ని విషయాలు చెప్పడానికి మొన్నటి నుంచి

చాలా తొందర పడుతున్నాను. కొంత టైము ఇప్పిస్తే మరికొన్ని విషయాలు మనవిచేయగలను. కొన్ని ఎస్టేట్సులో గేట్సు వేలం పెట్టినప్పుడు ఈ ప్రాంతాలలో ఉండిన మైనరు ఫారెస్ట్సు వల్ల సర్కారుకి ఒక్కొక్క గేటుకి 10 వేలు 25 వేలు వచ్చేవి అవి విడిచిపెట్టినందువల్ల సర్కారుకి నష్టమేగాని లాభడి లేదు అంతే కాకుండా రైతులకు సదుపాయాలు మార్గాలు లేవు. ఏ రకంగా ఆలోచించాలి. ఎందుకోసం కట్టాలనేటటువంటి అసమానంగా ఉంది ఇటుపైన అయినా శ్రద్ధ తీసుకోవాలని, ఇన్నిచెట్లు పోయేవరకు ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫీసర్సు ఏమి చేస్తున్నారనేది గమనించాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ జి వి. చంద్రశేఖరరెడ్డి (పీలేరు):— అధ్యక్షా, వ్యవసాయశాఖామాత్యులు ప్రవేశపెటిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను ఈనాడు రైతుల సమస్యలన్నీకూడా మంత్రిగారికి తెలుసు ఎక్కువ పండించాలని చెబుతున్నాము ఇన్ని సంవత్సరాల తరువాతకూడా రైతుకు కావలసిన వస్తువులు సకాలములో అంది వ్వడములేదు ముఖ్యముగా మంచి విత్తనాలు సరఫరా చేయాలి సమితులు, పరిషత్తులు ఏర్పాటు చేసుకొన్నతరువాతకూడా సరఫరా చేయలేని పరిస్థితిలో వున్నాము అని మనవిచేస్తున్నాను. సమితిస్థాయిలో ఒక seed farm ని స్థాపించుకొన్నాము. అయినా సకాలములో విత్తనాలు సరఫరా చేయలేని పరిస్థితిలో వున్నాము. ఎందువల్ల అంటే న్యూక్లియస్‌సీడ్ ప్రతి సమితికి ఏ 3. 4 బస్తాలో ఇవ్వడం అవి కొంతమంది రైతులకే యివ్వడము. వారిదగ్గరనుండి తీసుకొనేటప్పుడు మార్కెటుధరకు మనము ఇవ్వాలని చెబితే సరియైన విత్తనాలు వారు యివ్వకుండా వుండటము చూస్తున్నాము పంపిణీ చేయడానికి వీలులేని పరిస్థితులలో వున్నవి. జిల్లాస్థాయిలోగాని, రాష్ట్రస్థాయిలో కాని వ్యవసాయ డిపార్టుమెంట్ seed farm ని నెలకొల్పి అక్కడనుంచి విత్తనాలు సరఫరా చేస్తే బాగుంటుంది.

క్రిమి సంహారక మందులు rate contract basis మీద సమితులనుంచి తెప్పించు కోవాలని ఉత్తర్వులు జారీచేశారు. Rate contract firm కి ఫిబ్రవరిలోనో, మార్చి లోనో ఆర్డర్సు వేసినపుడు అక్కడ rate contracts లో మందులు లేవని చెప్పడము పరిపాటి అయిపోయింది సకాలములో మందులు రాకుండావున్నవి అందువల్ల ఈ rate contract పద్ధతి తీసివేయాలని మనవిచేస్తున్నాను. భూసార రక్షణ సందర్భములో అక్కడ మెట్టభూములకు గట్లువేస్తున్నాము. ఈ గట్లువేయడములో మహారాష్ట్రలో ఒక లెజిస్లేషన్ pass చేశారు. మన రాష్ట్రములో అటువంటి లెజిస్లేషన్ లేదు అందరు రైతులు ఒప్పుకొంటేగాని కాంటూరు బండింగ్ వేయలేని పరిస్థితిలో వున్నాము ఈ లెజిస్లేషన్ ప్రభుత్వముముందు సుమారు 5 సంవత్సరాలనుంచి వుంది అది తొందరగా pass చేస్తే నూటికి 51 మంది ఒప్పుకొన్న ప్రదేశాలలో కాంటూరుబండింగ్ వేసి Revenue recovery Act క్రింద ఈ గట్లు అన్నీ సరియైనస్థితిలో రైతులు వుంచ కుండాపోతే రైతులదగ్గరనుంచి డబ్బు వసూలుచేసి repair చేసే అవకాశము కలుగు తుంది. చంద్రునిలో వున్న మచ్చమాదిరి ఆంధ్రదాష్ట్రానికి తీరని మచ్చ అయిన రాయలసీమ దుస్థితిని మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి పంపుసెట్లకు కేంద్రప్రభుత్వమునుంచి, రాష్ట్రప్రభుత్వమునుంచి సబ్సిడీలు యిస్తున్నారు. ప్రతి సమితిలోను ఏ 3, 4 మందికో యిచ్చే అవకాశము వున్నది. ఇవి ఇచ్చినందువల్ల అధికాహారోత్పత్తి చేయడము జరగడములేదు అందువల్ల సబ్సిడీలు తీసివేసి వెనుకపడిన ప్రాంతమయిన రాయలసీమలో Development Board ను సృష్టించి master plan తయారుచేయాలని కోరుతున్నాను. ప్రతి వర్ష బిందువుతు conserve చేయవలసిన పరిస్థితి రాయలసీమజిల్లాలలో వుంది. చిన్న ఏర్లు వర్షాకాలములో పారుతవి చిన్న చిన్న చెరువులెన్నో వెన్నాయి. వాటికి కావలసిన సప్లయి ఛానల్సున్నవి వాటిని కొంతవరకు repair చేసి చిన్న ఏర్లు పారేటప్పుడు d version bunds కట్టగలిగితే 4, 5 రోజులలో నిండే చెరువులున్నవి. అందువల్ల contour bunding తో Master plan తయారుచేసి, రాయలసీమ డెవలప్మెంటుబోర్డును సృష్టించి ఈ మచ్చ ఆంధ్రరాష్ట్రమునకు లేకుండా తీసివేయాలని మనవిచేస్తున్నాను.

మైనర్ ఇర్రిగేషన్ విషయములో బోరింగ్ సెట్స్ అని, rock blasting equipment అని వ్యవసాయ డిపార్టుమెంటులో వుంది దీనికి కష్టమైన ప్రొసీజరు అంతా ఇమడ్చడం జరిగింది. ఈ ప్రొసీజరును తీసివేస్తేనేగాని రైతులకు ఉపయోగకరముగా ఉండదు ఈ ప్రొసీజరు అంతా తీసివేసి రైతులకు ఉపయోగకరముగా వుండేలా తయారుచేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ వి. లింగారెడ్డి (మాచెర్ల) :— అధ్యక్షా, వ్యవసాయశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండు మన రాష్ట్రము ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులనుబట్టిమాస్తే ఎంతో సమర్థవంతముగా వుందని చెప్పడానికి ఎలాంటి సందేహము లేదని మనవి చేస్తున్నాను మన దేశము వ్యవసాయదేశము. అనేకరకాలైన భూములున్నవి. ఈ భూములన్నింటిని వ్యవసాయ డిపార్టుమెంటుద్వారా test చేయించి ఏ భూమిలో ఏ పైరు వేస్తే బాగా పండుతుందో రైతులకు తెలియజేస్తే పంటలు బాగా పండగలవని ఆశిస్తున్నాను. విత్తనాలు బాగా సప్లయి చేస్తున్నాము. కాని సకాలములో అందడము లేదు సకాలములో అందే ఏర్పాటు చేయవలసి వుంటుంది ఎరువులు ఎక్కువగా సప్లయి చేస్తున్నాము ప్రతి గ్రామానికి అందడములేదు ఏ గ్రామానికి ఎంత కోటా ఎలాట్ చేసినది గ్రామములోవున్న పెద్దలకు తెలియజేస్తే ఆ కోటాను సద్వినియోగము చేయడానికి వీలు కలుగుతుంది. ఇప్పుడు ఏ గ్రామముతో ఎంత కోటా allot అయినదీ తెలియకుండానే సొసైటీవారో, మరొక కొంతమందో allot అయిన సరుకు గ్రామాలకు చేరకుండానే దుర్వినియోగం చేయడమవుతోంది అని మనవిచేస్తున్నాను భూమిలోపల ఎక్కడో నీరు వున్న గ్రామాలున్నవి ఏయే గ్రామాలలో ఎక్కడ నీరు వున్నది యంత్రాలసహాయముతో తెలుసుకొని pump sets సరఫరా చేస్తే బావులద్వారా సాగు చేయడానికి ఎక్కువ అవకాశము వుంటుంది. వ్యవసాయం ఎంత ముఖ్యమో పశు సంపద అంత ముఖ్యము. వెటనరీ హాస్పిటల్స్ ఎక్కువచేశాము కాని కాని పశువులు ఇదివరకుకంటే తగ్గిపోతున్నవి అని చెప్పడానికి విచారకరముగా వుంది. నేను ఒక అడవిప్రాంతములో పుట్టిపెరిగినవాణ్ని. మా ప్రాంతములోని పల్లెలలో ఎక్కువ పశువులున్నవి. పశువులు ఎక్కువగావున్నచోట పల్లెప్రాంతాలు అయినప్పటికి అక్కడ

హాస్పిటల్‌ను నెలకొల్పితే, కనీసము కాంపౌండు అయినా ఏర్పాటుచేస్తే పశువులకు వైద్యసౌకర్యము కలుగజేయడానికి వీలవుతుంది. ఎక్కడో దూరములో వున్న హాస్పిటల్స్‌కు తీసుకుని వెళ్ళి వైద్యము చేయించటానికి చాల చిక్కులు పడుతున్నారు. సక్రమమైన మందులు పశువులకు అవసరమైనవి అందుబాటులో లేకపోవడంవల్ల రైతులు చాల కష్టపడుతున్నారు.

తరువాత, ఇదివరకు అడవి ప్రాంతంలో పశువులను మేపుకొనటానికి కొన్ని బ్లాకులు ఏర్పడ్డాయి. అలాగే గొర్రెలు మేపుకొనటానికి, ఎద్దులకు వేరువేరు బ్లాకులు వుండేవి. పొలాల్లో ఎంతో కష్టపడి దూరంగా ఎక్కడో మేపుకోవాలంటే కష్టం కనుక దగ్గరగా బ్లాకులు ఏర్పాటు చేయబడుతూ వుండేవి ఆ విధంగా పశువులకు ఇప్పుడు ప్రత్యేకంగా బ్లాకులు ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

శ్రీ జి. నారాయణరెడ్డి (దేవరకొండ) :— అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. తెలంగాణా వెనుకబడిన ప్రాంతమని వేరుగా చెప్పవలసిన అవసరంలేదు సకాలంలో వర్షం పడని ప్రాంతాలలో శాశ్వత కరువు నివారణ పథకాలను వేయాలి. దాదాపు 10 సంవత్సరాలనుండి ఈ శాశ్వత కరువునివారణ పథకాలు కాగితాలమీదనే చూస్తున్నాము కాని ఆచరణలో అమలు కావడంలేదు తెలంగాణాలో వర్షాలు పడని ప్రాంతాలలో బావులు త్రవ్వుకొని వ్యవసాయంచేసే రైతులు వున్నారు అలా బావులకు ఒక్కొక్క సమితికి 50 వేలు ఇస్తామంటే చాలదు. 50 లక్షలకు అప్లికేషనులు ఉంటాయి. అంతా ఆఫీసులచుట్టూ తిరిగి తిరిగి బేజారయి పోతున్నారు. డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలలో ఎక్కువ ఋణాలు ఇచ్చి బావులు త్రవ్వుకొనే అవకాశం కల్గిస్తే వారు ఆ ఋణంతో ఎద్దులు కొనుక్కొని వ్యవసాయం చేసుకోగలుగుతారు గ్రామాలలో ఎంతోమంది చిన్న రైతులు పశువులులేక వ్యవసాయం మానుకొన్నవారు వున్నారు. అటువంటి వారికి ఎక్కువ ఋణాలు ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. సమితులలో వ్యవసాయదారులకు విత్తనాలు, ఎరువులు సప్లయి చేస్తున్నారు. కాని అవి సకాలంలో ఇవ్వటంలేదు. సప్లయిచేసేవి రైతులకు అవసర సమయంలో చేస్తే వ్యవసాయానికి ఉపయోగించుకోటానికి అవకాశం వుంటుంది. దేవరకొండ ప్రాంతంలో ఆముదాల పంట ఎక్కువ. అక్కడ ఆముదాల పరిశ్రమ పెడతామని 12 లక్షల స్కీమును తయారుచేసి ఎన్ని సంవత్సరాలో అయింది అది ఇన్నాళ్ళవరకూ రాకపోవటంవల్ల అక్కడి రైతులు ఎంతో నిరుత్సాహపడుతున్నారు. బీద రైతులకు 10 రూపాయలలోపు శిస్తును ముఖ్య మంత్రిగారు మాఫీ చేసినందుకు వారికి నా కృతజ్ఞత. దానివల్ల ఎన్నో వేల మంది రైతులు సంతోషపడుతున్నారు.

(Mr. Speaker in the Chair)

పశువులు, మేకలు మేపుకొనే కాపరులకు ఏ పాపం తెలియదు వారు ఎండనక వాననక అడవులవెంట తిరుగుతూ మేపుకొంటూ వుంటున్నారు. కేవలం పశువుల పెంటను ఎరువులుగా వాడే రైతులు 75% మంది వున్నారు. పశువుల కాపర్లు పుల్లరి చెల్లించాల్సి వస్తోంది. 50 రూపాయల లోపు శిస్తు మాఫీచేసిన ముఖ్యమంత్రి

గారు ఈ పుల్లరి రద్దుచేస్తే వారు చాలా సంతోషిస్తారు. 2, 3 లక్షలు పోయినంత మాత్రాన ఏమీ నష్టంలేదు కనుక ముఖ్యమంత్రిగారు వారికి ఆ సహాయం చేయాలి.

(The Bell was rung)

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు:—అధ్యక్షా, అయిదు సంవత్సరాలు మార్కెటింగు కమిటీలు వుంటాయికదా మార్కెటింగు కమిటి డైరెక్టరుగావున్న ఆయన మార్కెటింగు వ్యవహారాలలో చేసిన గందరగోళం గురించి సభవారి దృష్టికి తేదలచుకొన్నాను. మంత్రిగారు వాటినిగురించి serious గా తీసుకొని ఆలోచించాలని కోరుతున్నాను

(1) 100, 150 మంది ఉద్యోగులను 200, 300, 400 రూపాయల స్కేల్స్‌పై ఎవరెవరినో ఎప్పాయింట్ చేశారు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు కాని, ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజ్‌కికాని సంబంధం లేకుండా సరాసరి డైరెక్టరుగారు తమకు సంబంధించిన వారిని appoint చేశారు ఆ విధంగా ఉద్యోగాలు ఇచ్చినందుకు ఒక్కొక్కరినుండి 3,000 రూపాయల వరకు లంచాలు తీసికొన్నారు. ఆ విధంగా లక్ష రూపాయలు సంపాదించారు. రుజువులుకూడా నా దగ్గర వున్నాయి.

(2) కరీంనగర్, వరంగల్లు జిల్లాలలో నాలుగైదు స్థలాలలో వాటర్‌కూలర్స్ తీసుకువచ్చారు. వాటికి 24 వేలు ఖర్చుపెట్టారు. రైతులు మార్కెటుకు వచ్చినప్పుడు వారికి త్రాగటానికి మంచినీరు వుంటే చాలు వాటర్‌కూలర్స్ అవసరంలేదు అంతేగాక పెరిషబుల్ గూడ్స్‌ను స్టోర్ చేయటానికి మరో కూలర్ కొన్నారు వరంగల్లు మార్కెటుకుకాని, కరీంనగర్ మార్కెటుకుగాని వడ్లు, ధాన్యాలు వస్తాయి కాని పెరిషబుల్ గూడ్స్ రావు కరీంనగర్ మార్కెటులో వాటర్‌కూలర్ 20 వేలు పెట్టి వరంగల్లులో 25 వేల రూపాయలు పెట్టి కొన్నారు. వాటిలో చాలా కమీషన్ సంపాదించటం జరిగింది.

(3) కరీంనగర్ మార్కెటుకోసం గవర్నమెంటు ఇచ్చినస్థలం 10 ఎకరాలు వున్నది. Up level లో విశాలంగా వుంది. కాని అది చాలదని యింకొంత స్థలం 15 వేల రూపాయలు ఖర్చు చేసికొన్నారు. మార్కెటింగ్ కమిటి ఇంజనీరు ఆది level సరిగా లేదు, వద్దని చెప్పినా వినకుండా ఆ స్థలాన్నికొని హైదరాబాదులోని బ్రోకర్ యొక్క డ్రైవరును కంట్రాక్టరుగా పెట్టి 21 వేల రూపాయలిచ్చి level చేయించారు కాని లెక్కలు తీయిస్తే 21 వేల రూపాయల పని జరగకపోయినా అతనికి 21 వేలు మంజూరు చేశారు మార్కెటింగు కమిటి అధ్యక్షుడు కాంగ్రెసు కార్యకర్తగా చెలామణి అవుతున్నారు ఆయన డైరెక్టరు, అసిస్టెంటు డైరెక్టరు, వారి అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి అంతా ఒక లక్ష 99 వేలు స్వాహా చేశారు. ఈ రకంగా మొత్తం 2 లక్షల రూపాయల దుర్వినియోగానికి కారకులు ఎవరు, ఎందుకు ఖర్చుచేశారు, ఎలా ఖర్చుచేశారు, ఆ డబ్బు రాబట్టటానికి ఏ ప్రయత్నాలు అయినా జరుగుతున్నాయా, వీటన్నిటికి బాధ్యులయిన వారిపై చర్య తీసికొంటారా అని మంత్రిగారిని ప్రశ్నిస్తూ వాటికి సరైన సమాధానం ఇవ్వాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ కె అంజనరెడ్డి (హిందూపూరు) — అధ్యక్షా, ఈ డిమాండు ఎన్నో కారణాలవల్ల కావలసిన వనరులను చేకూర్చుకోలేని డిమాండుగా ప్రవేశ పెట్టబడింది దాని విషపరిణామాలు మిగిలిన డిమాండ్సుమీదకూడ తప్పనిసరిగా పడ్డాయి దేశంలో అధికోత్పత్తి సాధించటానికి ప్రధానమైన వ్యవసాయానికి ఎక్కువ కేటాయించలేని పరిస్థితి ఏర్పడింది ముఖ్యంగా తరుచు క్షామానికి గురిఅయ్యే రాయలసీమ ప్రాంతంలో మైనర్ ఇర్రిగేషన్‌కుకాని, electricity rates విషయంలోకాని, ఆ ప్రాంతానికి న్యాయం జరగకుండా పోతున్నది ఒక్క సలహా చెప్పదలచాను మొన్న శ్రీ తిమ్మారెడ్డిగారు పర్యటన చేసినవిధంగానే, మంత్రులు ప్రతి మూడుమాసాలకు ఒకసారి పర్యటన చేసి, జిల్లాలలో క్యాంపులు వేసినట్లయితే, అక్కడ పని చేస్తున్న ఉద్యోగుల అలసత్వం పోతుంది కార్యక్రమాలు త్వరగా జరగడానికి వీలు ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను మీరు యిచ్చే సబ్సిడీలు క్రింది ప్రజలకు అందేటట్లు చేయాలని కోరుతున్నాను

శ్రీ జి. శివయ్య —అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రంలో జమీనులను, జాగీర్లను తీసుకొన్న తరువాత, అక్కడ ఉన్నటువంటి అడవులను resettlement లో సరిగా సర్వే చేయ లేదు. ఆ సర్వే సక్రమంగా జరుగలేదు గ్రామాలలో పశువుల సౌకర్యానికి, భూమిని వదలలేదు. గ్రామాలవరకు ఆ అడవులు వచ్చాయి. Forest-lines గ్రామాల దగ్గరనుంచే పోతున్నవి. చిత్తూరు జిల్లాలో ఎక్కువగా గ్రామాలు, యిదే పరిస్థితులలో ఉన్నవి. దీనిగురించి ఆలోచించాలని కోరుతున్నాను 33⅓% forest వారికి యిచ్చారు Deep forestation ఎక్కువగా చేయాలని కోరుతున్నాను

శ్రీ కె ప్రభాకరరావు (అమలాపురం):—అధ్యక్షా, అమలాపురం తాలూకాలో, వీరవల్లిపాలెం గ్రామం ఉంది అది గోదావరి ప్రక్కన ఉంది గోదావరికి వరదలు వస్తే ఆ గ్రామం మునిగిపోతుంది, గతములో వెంకట్రావుగారు, అక్కడ bank కట్టించారు దానికి సరియైన రిపేర్సు లేకపోవడంవల్ల, వరదలకు ఆ గ్రామం గురి అవుతోంది దానికి రిపేర్సు చేయించాలని కోరుతున్నాను. ఒక గౌరవ సభ్యుడు ఫిషరీస్ డిపార్టుమెంటుగురించి చెప్పారు అమలాపురం తాలూకాలో Fisheries Department వారు Master Plan పెట్టారు దానిగురించి వాస్తవ దూరంగాచెప్పారు. ఆ ప్లాను కొద్దిరోజుల క్రితమే అయింది. ఆ లారీలను ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఆ లారీలను ఉపయోగించడం లేదు Fish ప్రతిరోజు దొరకదు. సీజనల్‌గా దొరుకు తుంది. వర్షాలు పడినప్పుడు, వాతావరణం సరిగాలేనప్పుడు fish దొరకదు. అటువంటప్పుడు లారీలు కాళీగా వస్తాయి Fishermen కొరకు ఆ లారీలను ఉపయో గిస్తున్నారు Marketing Centres తీసుకొని వెడతారు fish కొరకు 25, 30 మైళ్లు వెళ్లవలసివస్తుంది. అటువంటప్పుడు, వాళ్లను తిరిగి ఇండ్లదగ్గర దింపుతారు ఆ మాత్రం facilities యివ్వకపోతే వారికి ఉత్సాహం ఉండదు, అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి మల్లారెడ్డి (పెద్దపల్లి) —ఆంధ్రాప్రాంతంలో మార్చిలో శిస్తు వసూలు చేస్తారు. తెలంగాణాలో జనవరిలో వసూలు చేస్తున్నారు. మార్చిలో వసూలు చేస్తేనే బాగుంటుంది అలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. పాండురంగారెడ్డి (గిద్దలూరు) :—అధ్యక్షా, 1967-68 వ్యవసాయ డిమాండును ప్రవేశ పెట్టారు 580.60 లక్షలు కేటాయించారు ఆ మొత్తం వ్యయం చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను మన రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం ఆంధ్ర దేశంలో రైతాంగం చాలా బాధ పడుతోంది మన రాష్ట్రం మిగులు రాష్ట్రం అని పదేపదే అంటున్నారు. అయినప్పటికి రాష్ట్రంలోని ఆహార పరిస్థితి చాలా శోచనీయంగా ఉంది మిగులు రాష్ట్రంలో ఆహారం దొరకకుండా పోతున్నది గత మార్చిలో హైద్రాబాదులో బియ్యం దొరకలేదంటే చాలశోచనీయమైన విషయం అదే విధంగా, రాయలసీమ, విశాఖ మెట్ట ప్రాంతాలలో ఆహారం కొరకు బాధపడుతున్నారు. ఆహార పంపిణీ విధానంలోనో, డీలర్సు దగ్గరో ఎక్కడో ఒక చోట లోపం ఉండవచ్చు. మొత్తం మీద ప్రజలు బాధపడుతున్నారు. వాస్తవానికి మన రాష్ట్రంలో ఆహార కొరతలేదు ఆహార ధాన్యాలు ఎక్కువగా పండించడానికి ప్రభుత్వం సహాయం చేయాలి అందుకు ప్రభుత్వం, యింకా కొన్ని కోట్ల రూపాయలను కేటాయించాలి. రైతులకు తగిన వసతులు కల్పించి, వారికి తగిన ప్రోత్సాహం యిచ్చిన నాడే, అధికోత్పత్తికి కృషిచేయగలరు కేంద్రం కూడ ముందుకురావాలి తగినంత ఫర్టిలైజర్సు,మన రాష్ట్రానికి వారు సప్లయిచేయాలి చాలినంత ఎరువులు సప్లయి కేంద్రంపై ఒత్తిడిచేయాలి వ్యవసాయశాఖా మాత్యులు శ్రీ తిమ్మారెడ్డిగారు తగుశ్రద్ధ వహించి, ఆహార స్వయం సమృద్ధి కొరకు పాటు పడాలని కోరుతున్నాను ప్లానింగు కమీషన్ కూడ మనకు కొంత అన్యాయం చేస్తున్నది. ప్లానింగు అవసరం గురించి తెలిసినవారు అందులో లేరు మూడు ప్రణాళికలు అమలు జరిపినా, మనం స్వయం సమృద్ధిని సాధించలేకపోయాము నిజంగా ఇది విచారకరమైన విషయం ఇతర రంగాలలో జరిగిన కృషితో పోల్చిచూస్తే వ్యవసాయరంగంలో జరిపిన కృషి చాల తక్కువ అని చెప్పవలసి ఉంటుంది రైతులకు credit facilities అందడం లేదు పరిశ్రమలు పెడతామని ఎవరైనావస్తే, వారికి పెట్టుబడి పెడుతున్నారు శాస్త్రీయమైన పద్ధతులలో వ్యవసాయాన్ని ప్రోత్సహించి, రసాయనిక ఎరువులు, అప్పులు మంజూరుచేసినచో పరిశ్రమలతో సమానంగా, వ్యవసాయాన్నికూడ అభివృద్ధిచేయవచ్చు. ముఖ్యంగా ప్రభుత్వ ఏజన్సీలనుండి తగిన సహాయం లభించటం లేదు. మార్టుగేజి బ్యాంకులు, సమితులద్వారా డబ్బుయిస్తున్నది, నాల్గవ ప్రణాళికలో దీనిని cut చేశారు ఇది రైతాంగాన్ని నిరుత్సాహపరుస్తున్నది ఈ సందర్భంలో నేను ఒక సూచన చేయదలచాను రైతుకు సకాలంలో credit facilities యివ్వాలంటే బ్యాంకులను జాతీయం చేయాలనికోరుతున్నాను. అప్పుడే వ్యవసాయాన్ని అభివృద్ధి చేయగలుగుతాము. బ్యాంకులు పరిశ్రమలకే అప్పులు యిస్తున్నాయి, స్టాకులను గోడౌనులలో పెట్టుకుని బీగాలువేసి అప్పులు యిస్తున్నారు బీగాలు వేయకుండాకూడ అప్పులు యిస్తున్నారు. ఇటువంటిది వ్యాపారస్తులకు యిచ్చినప్పుడు రైతు తన భూమిని తాకట్టుపెట్టినప్పుడే పరపతి లభిస్తుంది అట్లా జరిగితే రైతు ఏవిధంగా ముందుకు పోతాడు ముఖ్యంగా వ్యవసాయశాఖామాత్యులు రాయలసీమకు చెందినవారే। రాయలసీమ మొదటినుంచి క్షామ పరిస్థితులకు గురిఔతోంది మద్రాసు రాష్ట్రంలో వున్నప్పుడుకూడా Famine Board ఏర్పాటు చెయ్యాలని ఆందోళన చెయ్యడం జరిగింది ఇప్పటివరకుకూడా ఏర్పడలేదు ప్రతి సంవత్సరం శాసన సభ్యులు పదేపదే ఆందోళన వ్యక్తపరుస్తున్నా

ఎలాంటి చర్యతీసుకోలేదు కేంద్రం 40 కోట్ల రూపాయలు కేటాయించబోతుంది అన్నారు కానీ యిప్పుడుచూస్తే 10 కోట్లు కూడా లేదు రాయలసీమ, తెలంగాణా, విశాఖజిల్లా మెట్టప్రాంతాలకు ప్రత్యేకనిధి కేటాయించి క్షామానికి గురికాకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికివుంది అట్లా చేసినప్పుడే ఆహారకొరంతగానీ, పంపిణీలో లోట్లుగాని రావు రాష్ట్రంలో కంట్రోళ్ళు పెట్టవలసిన అవసరం లేదు కావలసిన ధాన్యం వుంది పంపకం సరిగా జరగక ఇటువంటి బాధలు పడుతున్నాము పెట్టుబడి దారులు black market చేస్తున్నారు. వారు ధాన్యాన్నికొని underground కి తీసుకు పోయి scarcity createచేస్తున్నారు అది ముఖ్యమైన కారణం అందువల్ల ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఆహార సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలి Planning Commission మీద వత్తిడితెచ్చి రాష్ట్రానికి కావలసిన ఎక్కువ నిధులను కేటాయిస్తే 6 లక్షల టన్నులు కాదు 15, 20 లక్షల వరకు ఆహార ధాన్యాలను పంపించవచ్చు వసతులు ఎక్కువగా ఏర్పాటు చెయ్యాలని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను

ఆహారకొరత తీర్చడానికిగాను వ్యవసాయదారులకు మంచి పద్ధతులమీద వ్యవసాయంచే సేవిధంగా నేర్పాలి. రైతు చాలావెనుకపడి వున్నాడు విద్యలేదు కొత్త పద్ధతిలో చేసే అలవాటులేదు కష్టపడమంటే 12 గంటలు కష్టపడతాడు Experimental farms ఏర్పాటుచేస్తే తప్ప అట్లా చెయ్యడానికి వీలులేదు Demonstration Officers సమితుల స్థాయిలో వున్నారు వారికి theoretical knowledge వుంది గాని practical knowledge లేదు. అందువల్ల farms ద్వారా రైతులకు experiment చేసి చూపించితే బాగుంటుంది గిద్దలూరు పరిసర 5, 6 గ్రామాలలో ఎకరానికి 700 రూ॥లు ఖర్చుపెట్టి హైబ్రీడ్ జొన్న వేశారు Demonstrator ను Extension Officer ను అడిగి వారు చెప్పినట్లువేసినా 10 బస్తాలు కూడా రాలేదు కావలసిన ఎరువులు వేశాము. నేనుకూడా 2 ఎకరాలలో వేశాను అందువల్ల నాకు బాగా తెలుసు. There is a process of cultivation also for every crop Extension Officers ను కూడా ఏమి అనడానికి వీలులేదు వారికి short term training యిచ్చినట్లయితే సమితులలో రైతులకు example గా చూపించగలరు. ఇచ్చట Agricultural University వుంది. అందువల్ల Extension Officers కు కూడా మంచి training యిచ్చి హైబ్రీడ్ జొవర్, లేదా మొక్కజొన్న వాటిని ఏ విధంగా పెంచాలో వారికి training యివ్వాలి. వారు రైతులకు చెప్పడానికి అవకాశం వుంటుంది. లేకపోతే నష్టం కలుగుతోంది వారికే తెలియనప్పుడు రైతులకు ఏమి సహాయం చేయగలుగుతారో అర్థం కావడంలేదు కనుక వెంటనే Extension Officers కు రాష్ట్రంలో వున్నటువంటి వారికి batches గా training యిచ్చినట్లయితే, హెచ్చు పంట పండించడానికి అవకాశాలు వుంటాయి. అటువంటి పరిస్థితులు కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. వ్యవసాయానికి మంచి విత్తనాలు అవసరం. హైబ్రీడ్ సీడ్సు కావాలి. వాటికి చాలా కష్టముగా వుంది వాటికోసం గన్నవరం పంపించి మామూలుగా రూ. 5/-లు కె.జి వుంటే రూ 15/-లు పెట్టి తెప్పించాము. హెచ్చు రేటులో తెప్పించడానికి రైతులు నిరుత్సాహపడుతున్నారు

తాలూకా స్థాయిలోను, జిల్లా స్థాయిలోను state farms ఏర్పాటుచెయ్యాలి మంచి విత్తనాలు రైతులకు supply చేస్తే బాగుంటుందని నా మనవి సాంద్రవ్యవసాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు ఇది సక్రమంగా పనిచేస్తున్నయా ? Assured water supply వున్నట్లు కృష్ణ మొదలైన ప్రాంతాలకు కావలసిన ఎరువులు సప్లయిచెయ్యాలి. అప్పుడు పంటలు ఎక్కువగా పండించడానికి అవకాశం వుంటుంది ఈ scheme మెట్ట ప్రాంతాలలోకూడా అమలుపరచడం మంచిదే మెట్ట ప్రాంతాలలో బావులు త్రవ్వకోడానికి ప్రస్తుతం 750 రూ॥లు subsidy యిస్తున్నారు రాయలసీమ ప్రాంతంలో hard rock పడుతుంది అందువల్ల power drills ఉపయోగించితే తప్ప నీరురాదు. రాయలసీమలలోను, ఎక్కడైతే hard rock పడుతుందో అక్కడ 1500 రూ॥లు subsidy యిప్పించాలి Electricity Oil Engines ద్వారా మెట్ట ప్రాంతాలలో కూడా పంటలు పండించవచ్చు అప్పుడు ఆర్థికపరిస్థితి రైతులకు బాగుపడుతుంది. రాయలసీమలో ఆ విధంగా subsidy యివ్వాలి. ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను నాగార్జునసాగర్ ప్రాంతంలో జూలైలో నీరు వదలాలి. మొదటికారు పంటపండుతుంది సాంద్ర వ్యవసాయంలో commercial crops పండిస్తామని, అందులో వ్రాశారు హైబ్రీడ్ తయారుచేసి పండిస్తే బాగుంటుంది. కొత్తపంటలు encourage చేస్తాం అన్నారు. గిద్దలూరు ప్రాంతంలో నల్లరేగడి భూమిలో పొగాకు పండుతుంది పోయిన సంవత్సరం ఎర్రరేగడిలో 5 వందల ఎకరాలలో experiment చేశారు గిద్దలూరులో మంచి దిగుబడి వచ్చింది. నాణ్యమైన పొగాకు వచ్చింది. 600 రూ॥లు పుట్టివుంటే 1200 రూ॥లు రేటు వేశారు ముఖ్యంగా scientific assistance యివ్వాలి ఈ ప్రణాళికలో 5 వేల ఎకరాలు సాగుచెయ్యాలని వుంది. Barns కట్టుకోడానికి రేకులుయిచ్చి, subsidy క్రింద ఎరువులు, పెస్టిసైట్సు యిస్తాం అన్నారు. ఎర్రరేగడి భూమిలో పొగాకు పండిస్తే foreign exchange కూడా రావడానికి అవకాశం వుంది. Results చాలా successful గా వున్నాయి. జూన్‌లో వేసిన పైరుకు ఎక్కువ ఆదాయం వస్తోంది. అందువల్ల యిది తప్పకుండా జయప్రదం అయే సూచనలు కనబడుతున్నాయి. ఈ schemes ను రాయలసీమ అన్ని తాలూకాల్లో ప్రవేశపెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. మరి fertilisers విషయం చాలా అధ్వాన్నంగా వుంది. మనరాష్ట్రంలో, మంత్రిగారు తెలవిచ్చినట్లు మొత్తం 30 లక్షలపైగా అమోనియం సల్ఫేటు కావాలి. మనకు పోయిన సంవత్సరం $7\frac{1}{2}$ లక్షలు వచ్చింది. ఈ సంవత్సరం 15 లక్షలు రావచ్చని అంటున్నారు. ఇది చాలా తక్కువ ఈ విషయంలో మంత్రిగారు కేంద్ర దృష్టికి తెచ్చి మనకు ఎక్కువ quota యిచ్చేలాగ ప్రయత్నంచేయాలని కోరుతున్నాను ఎందుచేతనంటే వారికి ఒక obligation కూడా వున్నది. మనం వారికి ధాన్యం, బియ్యం supply చేస్తున్నాం సుమారు 6 లక్షలనుంచి 10 లక్షల టన్నుల వరకు ధాన్యాన్ని supply చేస్తున్నాం అందుచేత మనం కొట్లాడి, మాకు యింత sulphate యిస్తేగాని, మేము బియ్యం యివ్వం అనే condition మనం పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను మంత్రిగారు తప్పకుండా ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, మనకు యింకా fertilisers వచ్చేలా చేస్తారని ఆశిస్తున్నాను. మన రాష్ట్రంలో కృష్ణా, గోదావరి delta కు నీరుపారుదల భూములువున్నాయి, నాగార్జున

సాగర్ కూడా రాబోతున్నది. కనుక మన రాష్ట్రంలో ఎవరైనా బయటనుంచి industrialists వస్తే, వారికి fertilisers factory పెట్టుకునే అవకాశం కలుగజేస్తే మంచిదని సలహాయిస్తున్నాను Tractors and engines కూడా ఎక్కువగా యివ్వాలని కోరుతున్నాను Agricultural Universities లో training ఎక్కువచేయాలి credit facilities కు Electricity Board వలె ఒక Statutory Board కు వేస్తే బాగుంటుంది. ఏందుచేతనంటె రైతుల సమస్యలు రకరకాలుగా వుంటాయి. ఒక Statutory Boardను వేస్తే ఒక Advisory Bodyని వేసినట్లయితే, యే ప్రాంతంలో రైతులకు యే అవసరాలు కావాలో ప్రభుత్వానికి తెలుపడానికి అవకాశం వుంటుంది. అటువంటి board కు వేయాలని నేను సలహాయిస్తున్నాను ఈ అనబ్‌షాహీ grades రాయలసీమ జిల్లాలో బాగావస్తున్నాయి మొట్టమొదట రైతులు కొంత నిరుత్సాహ పడినారు శ్రీ తిమ్మారెడ్డిగారె గిద్దలూరు farm లో ఆ మొక్కలువేసారు. అవి అన్నీ చచ్చిపోయినాయి, డబ్బులేక. ఇప్పుడు రైతులు అక్కడ 15 వేల ఎకరాలు స్వంతగా వేశారు. ఎకరానికి 15 వేలు, 20 వేలు ఆదాయం వస్తున్నది ఖర్చు ఎకరానికి 15 వేలు అవుతోన్నది అందువల్ల Land Mortgage Bank ద్వారా కనీసం 5 వేల రూపాయలైనా loans రైతులకుయిస్తే ఎక్కువ పంట పండించడానికి అవకాశం వుంటుంది అదిగాక రాయలసీమలో ఈ grapes పండించినపుడు వాటిని marketing చేయాలంటే చాలా కష్టంగావుంది. ఇదివరలో ఒక cold storage plant పెట్టిస్తామని చెప్పారు ఇప్పటివరకు యే యేర్పాటు జరగలేదు. మనదేశంలో పండే fruits ను tanning చేసి, యితర దేశాలకు ఎగుమతిచేస్తే మనకు foreign exchange రావడానికి అవకాశం వుంటుంది మరి scientific agriculture ను మరి యేర్పాటుచేయాలి Lift irrigation కు ప్రాధాన్యం యివ్వాలి రాయలసీమలో మాకు నీటివనరులు లేవు. చిన్న చిన్న వాగులువున్నాయి Perennial source of water వుంది. Electricity supply చేసినట్లయితే ఈ lift irrigation ద్వారా రైతులకు చాలా ఉపయోగపడుతుంది ఇటీవలనే కొన్ని estimates కూడా తయారుచేసారు. ఎకరానికి రూ. 60 లు betterment tax అడుగుతున్నారు అది చాలా ఎక్కువ వెనుకబడిన ప్రాంతం గనుక 10 రూపాయలుచేస్తే బాగుంటుందని సలహాయిస్తున్నాను అదికాకుండా ఈనాం tax వేసిన ఈనాం గ్రామాల్లో కూడా పన్నులు వసూలుచేస్తున్నారు అక్కడ చెరువులు గాని, బావులుగాని కావాలంటే మాకు rules permit చేయవని అంటున్నారు. అటువంటి యిబ్బందులు లేకుండా వెంటనే-వారు tax లు కట్టినారు రైతువారీగా పట్టాలు అయినందున వారికి కూడా యితర భూములతోపాటు సమానంగా చూడాలని కోరుతున్నాను ఈ forests విషయంలో చాలాచోట్ల పూర్వం British వారి time నుంచి forest దగ్గరవున్న గ్రామాల్లో forest లేదు తిమ్మారెడ్డిగారు forest మంత్రిగా వున్నప్పుడు, వారి హయాంలో కొన్ని deforest చేసి ఆ భూమిని అక్కడ రైతులకు బీదలకు, పేదలకు, పంచేట్లు యేర్పాటుచేసారు గిద్దలూరు వద్ద, రెండు కొండలమధ్యలో 500 ల ఎకరాలు సారవంతమైన భూమి వున్నది అక్కడ అడివికూడా లేదు. 1961వ సంవత్సరంలో Chief Conservator గారు నేను అక్కడ joint inspection చేశాము అపుడు వారు ఒకటి చెప్పారు Forest ఏమీలేదు కాని, నాటికి

30 వంతులు national forest programme క్రింద reserve చేయాలని చెప్పారు. అందువల్ల అది deforest చేయడానికి వీలులేదని చెప్పారు అయితే వారు ఒక సలహా యిచ్చారు ఇది ప్రభుత్వం చేయడానికి అవకాశం వుంటుందని, మంత్రిగారు వచ్చినప్పుడు చూపిస్తే అటువంటిది చేయడానికి అవకాశం వుంటుందని చెప్పారు. నాగులవరంలో కూడా మంచి పొలం ఉన్నది తరువాత విజ్ఞాన మందిరాలు కూడా ఖమ్మంలో యేర్పాటుచేశారు ఈ విషయమై యిటీవలనే ప్రశ్నోత్తరాల సమయంలో కూడా వచ్చింది దీనికి Central Government 10 వేల రూపాయలు యిచ్చింది. సమితి, అక్కడ వుండే ప్రజలుకలసి 40 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఒక విజ్ఞాన మందిరం కట్టినారు ఇపుడు దానిని maintain చేసే శక్తికూడా లేదు. కనుక దీనిని వెంటనే agriculture department స్వాధీనం చేసుకోవాలి. Building ఇంకా పూర్తి చేసినట్లయితే 50 వేల రూపాయలతో ఒక beautiful మందిరం తయారౌతుంది అక్కడ agriculture కు సంబంధించిన research literature పెట్టి, ఆ ప్రాంతం ప్రజల అభివృద్ధికి తోడ్పాడాలని కోరుతున్నాను ఎక్కువ మాట్లాడడానికి time లేదు అందువల్ల ఆఖరి point చెప్పి ముగిస్తాను మనం food problem విషయంలో చాలా బాధపడుతున్నాం మనకు సముద్రతీరాలు, ఒంగోలు, కావలి, కాకినాడ, Vizag వున్నాయి అక్కడ మనం mechanised fishing పెట్టినట్లయితే కొన్ని లక్షల టన్నుల fish ను export చేయడానికి అవకాశం వుంటుంది. దానివల్ల ప్రభుత్వానికి లాభం వస్తుంది ఆ విధంగా చేస్తే ఆహార dificit ను కూడా meet అవడానికి అవకాశం వుంటుంది దీనివల్ల ఎక్కువ ఖర్చు పెట్టేదిలేదు కాకపోతే machinery ని trained people ను పంపినట్లయితే మన food problem కొంత solve అవుతుంది ఇది దేవుడు యిచ్చిన fish మనం కొనేదిలేదు అందుచేత ప్రభుత్వం దీని విషయంలో అర్థం చేసుకుని, యిటువంటి potentiality మనకు ఎక్కడ వున్నదో, వాటిని అన్నింటినీ ఉపయోగించుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ పి తిమ్మారెడ్డి— అధ్యక్షా, దాదాపు 30 మంది గౌరవసభ్యులు అనేక సూచనలు, సలహాలు యిచ్చారు మిత్రులందరికి నా హృదయపూర్వక నమస్కారములు ఎందువల్లనంటే-సూచనలే వచ్చాయికాని అంతకంటే మిగతా విషయాలేమీ తీసుకొని రాలేదు

శ్రీ టి నాగిరెడ్డి — ఈదినం ప్రత్యేకంగా ఒక ఎగ్రికల్చర్ మినిష్టరుగారే కనపడుతూన్నారు మిగతావారు ఈరోజు సమాధానం యివ్వరా?

శ్రీ పి తిమ్మారెడ్డి.—Fisheries మంత్రిగారితరపున నేను యిస్తున్నాను

శ్రీ టి నాగిరెడ్డి.— అదెలా సాధ్యమవుతుంది When we have made certain important charges on him and on the Department, he will have to give his reply

Mr Speaker —That is true But he has written to me saying that he is indisposed I have permitted the Minister for Agriculture to move his Demand and naturally he will reply.

Sri T Nagi Reddy —That is true But the point is we made some general observations about the Demand and other things

Mr Speaker —For reasons of health, if he is not able to be present, we cannot help

Sri T Nagi Reddy —Atleast if we had known that he is not present, probably we would have taken another opportunity.

Mr Speaker —That is why, this morning I told the House and then he also said that he is not doing well

Sri T Nagi Reddy ,—But one thing, Sir There the responsibility was taken on his behalf by somebody else for quite a long time. But here the responsibility is taken only for this particular hour of the reply and nothing else How can he reply to the number of charges that were made?

Any way, we will hear him and then decide as to what should be done

Mr Speaker —I do no think there is any point of order involved in this

Sri T Nagi Reddy —He can give his reply to-morrow.

Mr Speaker —Once the Demand is taken up it cannot be postponed again The Demand has got to be passed

Sri T Nagi Reddy —It only means we have to take another opportunity on the same subject

Mr Speaker —If he wants to raise anything against him, and bring all these matters he may put short notice question

Sri T Nagi Reddy :—Ofcourse, that chance is there

Sri C V K Rao :—Under the rules for a Budget motion when a Minister moves the Demand for Grant he makes a statement explaining the policy under lying the Demand and he never deputes anyone to make a statement.

Mr Speaker —So far as the Ministry is concerned they have got a joint responsibility If one Minister is absent any other Minister can act on his behalf Supposing a Minister is not doing well then any other Minister can move on his behalf As a matter of fact, I may tell the hon Member that for one year or one and a half years Mr P V G Raju was sick and he did not even come to the House and all his demands were moved. He was not sent out of the Ministry or any thing

శ్రీ పి తిమ్మారెడ్డి . అధ్యక్షా, చాలా చక్కని సలహాలొచ్చాయి దాంట్లో తప్పుచేశారనీ, డిఫెండు చేసుకొంటున్నారనే విషయాలు లేవు. వ్యవసాయం చాలా ఎక్స్‌పోజ్‌డ్ లైఫ్ ఇది అందరికీ కనబడేదేకాని ప్రతి ఒక్కరి సహకారం కాంక్షించేది. ఫర్టిలైజర్సు సరిగా పంపకం కాలేదనేమాటలు యీరోజు వచ్చాయి. పంపకం సరిగా కాలేదంటే, ఎవరు కాదంటారు, అనేక విధాలుగా పంపకం చేశాము. డిపార్టు

మెంటుద్వారా, సహకార శాఖద్వారా, పంచాయతీలద్వారా, కలెక్టర్లద్వారా కూడా చేయడం జరిగింది. అందరినీ కలిపి చేస్తున్నాము అయినప్పటికీకూడా అది సక్రమంగా జరుగుతుందని అనడానికి అక్కడక్కడ అవాంతరాలు వింటూనేవున్నాము. చూస్తేనేవున్నాము ఈ పంపక విధానాలంలో అవలంభించిన పద్ధతులు మాత్రమే కాకుండా శాసనసభ్యులందరినీకూడా కలపబోతున్నాము ఎక్కడయినా పొరపాట్లు జరిగినచో, వాటిని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినచో, వాటిని టాకిల్ చేయవలసిన విధంగా చేయడం జరగగలదనేది నా ఉద్దేశ్యమని మనవిచేస్తున్నాను, విలేజి లెవెల్‌లో జరిగే పనులు ప్రభుత్వ దృష్టికిగాని, కలెక్టర్ల దృష్టికిగాని తీసుకొనివచ్చుటకుగాను ఒక ఏజెన్సీ వుండాలన్నారు ఒక మిత్రుడు మాట్లాడుతూ ఫారెస్టు వాచర్‌కు, ఫారెస్టు గార్డుకు ఉన్నంత గౌరవం గ్రామాలలో మరెవ్వరికి వుండదని చెప్పారు. అదే రకంగా యీ రోజు ఎరువుల పంపకంలో విలేజి లెవెల్ వర్కర్‌కు ఒక గ్రామంలో వున్నంతస్థానం కలెక్టరుకుగూడా లేదనిపిస్తున్నది. వారిలో చాలామంది బాగా పంపకం చేసేవారు వున్నారు పంపకంలో అక్కడక్కడ లోపభూయిష్టమైన విధంగావుంటే we need an agency అది ఫర్టిలైజర్సు గురించి మాత్రమేకాదని కొంతమంది మిత్రులు గ్రామాలలో చెప్పారు ఒక గ్రామంలో పైర్లకు గాని పశువులకుగాని రోగాలువచ్చినపుడు, ఆ విషయం ప్రభుత్వానికి తెలిసి, ప్రభుత్వంనుంచి సహాయం అందేలోపుగా అక్కడ పశువులూ వుండవు, పంటవుండదని మనవిచేస్తున్నాను వాస్తవంగా అంతే జరుగుతుంది అక్కడనుండి ఎవరైనా రిపోర్టు చేస్తే, అక్కడినుండి సమాచారం ప్రభుత్వానికి వచ్చేటప్పటికి రెండు, మూడు నెలలు అవుతుంది సహాయం అందేప్పటికి మరొక రెండు, మూడు నెలలుపడుతుంది. గ్రామాలలోవుంటే ప్రజానీకమునకుగాని, ప్రభుత్వమునకుగాని తోడుగా, సలహాదారుగావుండి, విషయాలన్నీ గ్రహించుటకు, తగిన చర్యతీసుకొనుటకు ఒక ఏజెన్సీ కావాలి. రైతులకు సంబంధించి ఒక యూనిట్‌వుంటే బాగుంటుందని వెంకటేశంగారు చెప్పారు. ఇతర దేశాలలో ఆ ఫార్మర్సు ఫోరమ్, ఫార్మర్సు యూనియన్ అనేవి వుండడం జరిగింది అలాగనే మనరాష్ట్రంలోకూడా వ్యవసాయోత్పత్తికి, రైతు రక్షణగూడా ఒక ఆర్గనైజేషన్ వుంటే బాగుంటుందని స్నేహితులు చెప్పారు మరికొందరు ప్రత్యేకంగా నన్ను కలుసుకొని సూచనలు యిచ్చారు. పాండురంగారెడ్డిగారు మాట్లాడుతూ, విత్తనాలు కావాలంటే దొరకకుండా పోయాయి, ఎవరికిచెప్పాలో తెలియకుండా పోయింది, చెప్పినప్పటికీ, వచ్చేవరకు పండవలసిన పంటకూడా పండేట్లుగావుందన్నారు. ఈ రోజు మనరాష్ట్రంలో సజ్జ, జొన్న హైబ్రీడ్ విత్తనములు యెక్కువగా వున్నాయి. కావాలనేవారు చాలామందివున్నారు కావాలనేవారు ఎక్కడవున్నారో తెలియకుండావుంది. అదితెలియనంతవరకూ పండించిన హైబ్రీడ్ విత్తనములు ప్రొక్యూరిచేయాలంటే చాలా యిబ్బందిగావుంది ఇంకా ఎన్నో బాధలున్నాయి కనుక ఒక ఏజెన్సీ వుంటే బాగుంటుందే అనే ఆలోచనలో ఒక నిర్ణయానికి రావాలని చెబుతున్నాను ఇలా వేసినట్లయితే మామూలుగావుంటే యిబ్బందులు తొలగించుకొనుటకు వీలుంటుంది నరసింహంగారికి రైతులతో పెద్ద సంబంధంవుంది చాలా చక్కని సలహాలు చెప్పారు, రైతుకు యిన్‌వెస్టుమెంటు కెపాసిటి ఎక్కడనుండి వస్తుందన్నారు ఈరోజు దానిని గురించి ఆలోచన చేసేవారులేరు. వారికి ఆ కెపాసిటీ కావాలి, వారికి

ఉత్పత్తి ఎక్కువ చేయుటకు కావలసిన యిన్‌వెస్టుమెంటు యిచ్చేదానికి ఉత్పత్తిని సక్రమంగా అమ్మకొనుటకుగాని ప్రభుత్వంనుండికూడా రిపోర్ట్సు, ఇన్‌వెస్టుమెంట్సు అనేవి వస్తున్నాయి. కాని రైతుకు అలాంటి పరిస్థితిలేదు ఈ శాసన సభలో కూర్చునివున్న వారిలో మూడువంతులు రైతులు సంబంధించినవారుగానే వున్నారు. కాని రైతులకు సంబంధించిన విషయాలుకాకుండా యితర విషయాలు మాట్లాడదానికి ఉత్సాహం వస్తుంది ఎందువల్లనంటే-మాట్లాడినప్పటికీ జరుగుతుందో, లేదో అనే నిరుత్సాహం కూడా వుంది జరగాలనే పట్టుదల ఒకటి వుండాలని సభ్యులందరినీ కోరుతున్నాను. ఇదేదో బడ్జెట్ సెషన్ అన్నారు. I will be happy if we have an agricultural session Now we are having the Budget Session, I would like to have an Agricultural Session where we may sit for 15 days or a month and discuss agricultural problems in full ఎందువల్లనంటే, వ్యవసాయాన్ని గురించి పెద్దలందరూ చెప్పారు ఇది వ్యవసాయ రాష్ట్రమనీ, ఇక్కడ వుండేవారంతా వ్యవసాయదారులనీ, మన ఆదాయం అంతా వ్యవసాయమేననీ చెప్పారు. అయినప్పటికీ యీ బడ్జెట్టులో యిచ్చినటువంటి డబ్బు చూస్తే ఎవరికీ కనపడని రకంగా వుంది

I must submit to the House that agriculture to-day is still a backward subject ప్రయారిటీ యిచ్చేవాటిలో యిదెక్కడవుందోకూడా నాకేతెలియకుండావుంది.

We must heighlight the problems of agriculture and I seek your help in future యీ రకంగా వ్యవసాయాన్ని గురించి, కరువుకాటకాలను గురించి కోరరాదు.

श्री बदरीविशाल पित्ती :—एग्रिकल्चर मिनिस्टर का सुझाव बहुत अच्छा है। एग्रिकल्चर सेशन के लिये कोई तारीख निर्धारित करदें तो उचित होगा।

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నేను చెప్పిన తరువాత చెబితే బాగుంటుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ఏదో ఒక తేదీ నిర్ణయించుకొంటే బాగుంటుందని వారు చెబుతున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— చూస్తాం. Whether it is an official session or a non-official session, I will have a non-official session. Let us sit, all of us for 15 days అందువల్ల మీ సలహామాత్రం చాలా అవసరమని మనవిచేస్తున్నాను. ఎగ్రికల్చర్ అంటే వట్టి ఎగ్రికల్చర్‌గా లేదు There is nothing in ordinary agriculture Agriculture is electricity, irrigation, and if properly done is Co-operation Agriculture is marketing and it is processing and industry ఈరోజు దేశంలో వున్నటువంటి కాటన్, ఆయిల్, కేక్ పరిశ్రమలన్నీకూడా వ్యవసాయంపై ఆధారపడివున్నాయి అందువలన వ్యవసాయం multi-phased and all-embracing దీనికి ప్రత్యేకమైన పోషణ, రక్షణ అవసరమని మనవిచేస్తున్నాను ఈరోజు నేను ఎక్కడనో మాట్లాడుతుంటే రైతు పక్షపాతి అనే టైటిల్‌కూడా యిచ్చారు. అది కొంచెం నెగెటివ్‌గా కనపడు

తున్నదని మనవిచేస్తున్నాను I am for agriculturists అందువలన నేను- రైతుకు యిన్‌వెస్టుమెంటు కెపాసిటీ కావాలని మనవిచేస్తున్నాను. నరసింహంగారు మరొక సందర్భంలో హైదరాబాదు చుట్టుప్రక్కల నున్నటువంటి ప్రదేశము రాతి ప్రదేశము, బావులు త్రవ్వితే నీరుపడింది ప్రపంచమంతా గర్వకారణంగా చెప్పుకునే తోటలు వేశారు, మిగతాచోట్ల యీ తోటలు వేస్తే——. ...అన్నారు త్రవ్వితే పడతాయి పెద్ద పెట్టుబడి పెడితే పడతాయి మీకు చూపిస్తాను. Each well has costed and the highest cost is Nineteen thousand rupees which feeds about 60 acres of grape ఎక్కడనుంచి వస్తుంది ఆ పెట్టుబడి. 750 రూపాయలు యిచ్చి వాళ్ళు త్రవ్వలేదు అని మరల వాడి ప్రాణం తీస్తున్నాము. 750 రూపాయలు చాలదని 1,250 రూపాయలు అప్పు యిచ్చి, అదికూడ బావి fail అయిందని అంటే వాళ్ళనాయన సంపాదించినది రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉంటే ఆ భూమి కూడ గుంజుకొని వేలంవేస్తున్నాము ఈ పరిస్థితులలో ఉంటే ఈ బావుల త్రవ్వకం దగ్గర హైదరాబాదు చుట్టుప్రక్కల ఉండే బావులను ఆదర్శంగా తీసుకోమంటే నరసింహంగారు ఎలా తీసుకొనేది? Grape అంతా బిర్లా grape ఉన్నట్లు ఉన్నదని మొన్న ఎవరో నన్ను అడిగినారు నేను చెప్పినాను. బిర్లా grape చాల పెద్దదిగాఉంటుంది అది size లోను పెద్దది ఎరువు బాగా వేస్తారు. రుచిగా కూడ ఉంటుంది ఎక్కడన్నా టీపార్టీలు అయితే పెద్దగా ఉండే కాయకు పోయే పెద్దమనిషి ఈయనే పండు పెద్దదిగా ఉండి చూచేదానికి బాగా ఉండి రుచిగా ఉంటే ఎవరి నోట్లో నీరు ఊరవు Grape పండించవచ్చు ఈ రాష్ట్రంలో ఒక్క ద్రాక్షే కాదు. ఏ పంటకు అయినాసరే, ఏ తోటకైనాసరే, తగినభూమి, అన్నివిధాల వాతావరణం, నీళ్ల అన్నీ మన రాష్ట్రంలో ఉన్నాయి. అరటి పండ్లు, మామిడిపండ్లు ద్రాక్ష ఏ పండు తీసుకున్నాసరే ఇండియాలో ఇప్పటికే మనకు first prize వస్తున్నది. Where land is concerned, do not bother about Capitalism, this ism or that ism Let investment come to the land. నేను అందుకనే అదే పనిగా చెపుతున్నాను సభ్యులుచేసిన ఉపన్యాసాలన్నీ జ్ఞాపకంపెట్టుకొని క్రోడీకరించుకొని చూచేటట్లుగా ఉంటే ముఖ్యమైన land reform ఏమంటే—భూమికి కావలసిన నీళ్ళు యివ్వండి భూమికి కావలసిన సత్తువ యివ్వండి బావులు యివ్వండి, కాలువలు యివ్వండి నేను వింటున్నాను ఇతర దేశాలలో సరైన భూమి లేకుండా పోతే, చవిటభూమి, గట్టిభూమి ఉండేటట్లుగా ఉంటే 10 మైళ్ల, 50 మైళ్ల, 200, 300 మైళ్ళనుంచి మట్టిని తీసుకవచ్చి రెండు అడుగులు, మూడు అడుగులు భూమి మీద కప్పి ఊసరక్షేత్రాలను సుక్షేత్రంగా చేస్తున్నారు వెట్టికి అవుతుంది యిది. ఏది భూమికి కావలసిన సంస్కరణ? ఏదిచేస్తే దానికి వన్నెలు, చిన్నెలు రూపము సుగుణాలు అన్ని వస్తాయో అది land reform కత్తిరించి వారగా పెట్టి ఈ కత్తిరింపులన్నీ ఒకటి కావాలనేటటువంటి collectivism కావాలనే పద్ధతిలో అదిఏదో రాజకీయాలు మనస్సులో పెట్టుకొని భూమినిగురించి మాట్లాడవచ్చు

శ్రీ టి. నాగిరెడ్డి —చిన్నవాళ్ళని తీసేసి పెద్దవాళ్ళకు యిచ్చేస్తే మంత్రిగారు చెప్పినట్లు బాగా సులభముగా జరిగిపోతుంది.

Sri P Thimma Reddy —Mr. Nagi Reddy, I would like it if it is going to increase the yield per acre

Sri T Nagi Reddy —It means..Much more bigger things than landlordism and it is concomittant

Sri P Thimma Reddy —The biggest landlord will be the State tomorrow if it is collectivised, అందువల్ల భూమి సరిగా పండాలిఅంటే the first land reform is to provide water for the maximum land, to provide maximum fertility to the maximum land ఇవన్నీ చేసినపొద్దు ధనికుల నరసింహంగారి కలలన్నీ ఫలితానికి వస్తాయి ఇటువంటివి చాల ఉన్నాయని మనవిచేస్తున్నాను. ఖర్చుపెట్టలేకపోయినారు అన్నారు ఖర్చుపెట్టలేకపోయినదానికి కారణాలు కొన్ని ఉన్నాయి. పోయిన సంవత్సరములో బ్లాకులకు యిచ్చి అప్పులు యివ్వమంటే అప్పులుయిచ్చి రైతులు కష్టాలలో ఉన్నారు అని వసూలుచేయకుండా, చేసిపారేసినారు మనవాళ్లు కొంతమంది Rules ప్రకారము వసూలుచేస్తే మరల యివ్వాలిగాని వసూలుకాకుండాపోతే ఏమిచేసేది. కొన్ని కారణాలను బట్టి allot చేసినడబ్బు ఖర్చుచేయలేక పోయినామేగాని ఖర్చుచేయకూడదనే ఉద్దేశ్యంకాదు అని వారికి మనవిచేస్తున్నాను Research programmes కొన్ని University కి యిచ్చినాము దానిపని అయిపోయినతరువాత research programmes withdraw చేయడంకూడ జరిగిందని మనవిచేస్తున్నాను. అనసూయమ్మగారి ఉపన్యాసము మరచిపోయే ఉపన్యాసముకాదు ప్రజాజీవితములో అనేకరకాల బాధలు పడుతూ ఉంటాము బెదరింపులు, అదరింపులు, పొగడ్తలు, తిట్లు అన్నీచూస్తూ ఉంటాము. కాని ఈ ప్రొద్దు అనసూయమ్మగారి దగ్గర పడిన మొటికలు మట్టుకు మరచిపోయేదానికి వీలుఉండదు. ఆమె స్త్రీ హృదయంతో, మాతృ హృదయంతో, సుహృదయంతో చెప్పిన మాటలన్నీ తల్లి బిడ్డకు చెప్పినట్లు ఉన్నది అవి నేను సూచనలు అని అనలేను. ఎందుకంటె అమె చెప్పినమాటలు వింటూఉంటే ఆమె బాధ ఆ voice లోనే ఉన్నది ఏమండీ, ఇది లేకపోయెనే, మా రాయలసీమ ఏమవుతుంది? వాళ్లుమటుకు మనుష్యులుకారా? వాళ్లు అన్నార్తులు కాదా? వాళ్ళకు బ్రతుకులో అవకాశాలు ఏమైన ఉన్నాయా లేదా? ఇది చేసి ఉంటే బాగాఉండేది. అదిచేసివుంటే బాగాఉండేది, కరువుఅని చెప్పుకోవలసిన పని ఏమివచ్చినది. నెహ్రూ వచ్చి చూచెనే, ఇందిరమ్మవచ్చి చూచెనే, అంతాయిది బాధగాఉన్నదని చెప్పితిరే, జరగక పోయినే, మీరు ఏమిచేస్తిరి, ఎందుకుచేయలేకపోతిరి మీకు మేము తోడుఉన్నామేనని చెప్పినారు అధ్యక్షా, మీకు మనవిచేస్తున్నాను ప్రభుత్వములో బాధ్యతకలిగిన వ్యక్తిగా ఉండి చేయలేకపోతిమి అనే మాటలు చెప్పుకోవడము కొంచెం యిబ్బందిగా ఉంటుంది. చేయలేకపోయినప్పటికి ఉన్నపరిస్థితి చెప్పుకోవడము మంచిదే. It may be come a confession It may be construed by the opposition as weakness on the part of the Government But I am prepared to confess that if it is something for the realisation of in the name of.

Sri T. Nagi Reddy —It is his inability·

శ్రీ పి. తిమ్మారెడ్డి —Inability మట్టుకు ఉన్నదని మనవిచేస్తున్నాను ఏమిచేయాలి? ఒకదిక్కుచూస్తామా పెట్టుబడికావాలి. నేను ఏమైన వ్యవసాయ

దారుని గురించి మాట్లాడితే ఈ revenue యివన్నీ controversies politics for politics sake లో వస్తున్నాయి. రూ. 1-2-0 అమ్మిన వేరుశెనగ బస్తా ఈ దినం 60, 70 రూపాయలు అమ్మినది చిన్నతనంలో నేను చదువుకొనేరోజులలో 2½ రూపాయలు అమ్మిన బస్తావడ్లు ఈరోజు white market 45 రూపాయలు black market 65 రూపాయలు ఉన్నది రూ 0-4-0 పన్ను రూపాయి అయ్యేటప్పటికి పెద్ద ప్రమాదంగా కనబడుతున్నది అది constitutional గా ప్రమాదంగాని యితరత్రా కాదేమోనని నేను అనుకుంటున్నాను ఈ దినానికి ఇందిరమ్మకూడ చెప్పినది నాకు చాల సంతోషము రైతుకూడ ఒక మనిషేనే. అతను పంటపండిస్తే ఖర్చులుపోను అతనికి ఎంత మిగులుతూ ఉన్నది. ఇతర మానవులమాదిరి అతనికికూడ అవసరాలు ఉన్నాయిగదా? అతనికి మిగిలే ఆదాయం అతని అవసరాలకు మించి ఉన్నదా, దానినిగురించి ఏమైన యోచనచేస్తున్నారా' అని ఆమె చెప్పినది, ఇంకా చాలమంది చెప్పినారు . Cost of production చూచినారాఅని, మీకు ఒక్కటే మనవిచేస్తున్నాను నేను యింద్కా Expert Officers ను అడిగినాను Cost of living index అంటున్నారు ఇది ఎంతమందికి సంబంధించినిది ఎవరికి సంబంధించినది 75, 80% ఉండే రైతాంగానికి గ్రామసీమలలో ఉండేవాళ్ళకు సంబంధించినదా అని. It does not seem to be so It only pertains to the 10 or 15% of the urban population. What kind of economics these are? These are vested calculations and readings I want these things to be revised and I want the help of the friends in these matters

శ్రీ ఎ మాధవరావు — Agriculture గురించి చెబుతున్నారు Minimum wages Act క్రింద questionnaire వచ్చినది. గవర్నమెంటు appoint చేసినదానికి ఎవేవో పెద్దవి వ్రాసిఉన్నాయి దానిని చూడండి అది చూస్తే సగం పని అవుతుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి. — వారు feel చేసినది వారు చూశారు. నేను feel చేసినది నేను చూశాను Let us compare data and details, If there is something which we can evolve, which is going to better the position, let us adopt it ఎందుకంటె cost of living index చూచేటట్లు ఉంటే ఇందిరమ్మ చెప్పినట్లు గ్రామాలలో ఉండేవారికి సంబంధించి, వాళ్ళ బ్రతుకునుగురించి ఏదైన index తీస్తున్నామా? Last year fertilizers 50% 60% devaluation పేరుతో పెరిగిందా? మనంవేసే ప్రతి పన్ను రైతుమీద reflect అవుతూ ఉన్నదా, general rise in the prices of other commodities అది reflect అవుతున్నదా, Electricity 50% rise చేస్తాము, అది reflect అవుతున్నదా, డీసెల్ ఆయిల్ మీద 6 నెలలకు ఒకతూరి కేంద్ర ప్రభుత్వము పన్ను పెంచుతూ ఉన్నది అది reflect అవుతున్నదా? ఇన్ని reflect అయ్యేటప్పుడు రైతు పండించే పంట గురించి, దానికి ఏ ధర ఉండాలనే విషయాన్ని గురించి వచ్చేటప్పటికి కన్స్యూమర్ రెసిస్టెన్సా? ఎక్కడిది consumer resistance అక్కడ black market జరుగుతున్నది The biggest black marketing is in urban areas and not in rural areas Let us analyse details. Let us discuss I want your co-operation It must reflect itself from time to time. అందుకే చెబుతున్నాను. I would like the friends

to sit with me to discuss the problems— రైతులకు సంబంధించిన సమస్యలు cost of production గురించి It must reflect itself from time to time పన్నులు వేయవలసిన అగత్యం ఉన్నది-ఎక్కడ ఖర్చుపెట్టాలనేటట్లుగా ఉంటే పెట్టవలసిన అగత్యం ఉంది. వచ్చినారు-మన ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు strike పెట్టారు విద్యుచ్ఛక్తి కార్మికులు సమ్మె చేయాలన్నారు.

శ్రీ పి వి కె రావు:— అది ఎందుకు?

శ్రీ పి తిమ్మారెడ్డి:— నిదానించండి రాఘవగారు! అధ్యక్షా, నేను చెప్పేది చెప్పుకుంటాను వారికి జీతాలు చాలకపోవచ్చును. దానినిగురించి వివరాలలోకి నేను పోవడంలేదు వారు 15 రోజులు సమ్మెచేసినందున ఫార్మర్సుకు నీరు ఇవ్వలేదు. నాకు తెలిసిన వివరాలనుబట్టి-The lo s to farmers was, between 3 to 5 crores Who is going to compensate for the loss to the farmers? Is the man who incited those people to strike, or is it the Government? I am happy, my friends here suggested there must be an insurance for crop and the cattle It may be the Government or political parties, institutions or individuals whomsoever that is responsible for the losses that are being experienced by the farmers, there must be an insurance and definitely it must be there అందువల్ల రైతుకు వచ్చే నష్టాలగురించి రైతులకు వచ్చే కష్టాల గురించి యిబ్బందులను గురించి-there must be a serious and detailed discussion in my opinion

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — రైతుకు పంటలమీద ఇన్సూరెన్సు స్కీముకు-అది తేవడానికి మీకు ఎవరు అడ్డం వచ్చారు? మీరు నిర్వహించలేకుండా ఉన్నారుగాని, మేము అడ్డం వచ్చామా?

శ్రీ పి తిమ్మారెడి —అధ్యక్షా, ప్రారంభంలోనే మనవిచేసుకున్నాను ఈ విఘ్నేశ్వరులు, కుమారస్వాములతో చచ్చిపోయినాము (నవ్వు) ఎందుకంటే యిది వప్పించుకోవలసినది మా కాంగ్రెసు పక్షమేకాదు. కాంగ్రెసుపార్టీలో వచ్చే నిర్ణయాలు డిస్కషన్సు చూస్తున్నారు, యితర రాజకీయపార్టీలలో వచ్చే డిస్కషన్సు, తీర్మానాలు చూస్తున్నాము-ప్రభుత్వ నిర్ణయాలు చూస్తున్నాము ప్రజల పరిస్థితి చూస్తున్నాము- ఇక్కడ ఒకరన్నారు- హైదరాబాదులో అసెంబ్లీ ఉంటే- our mentality, our way of discussion is one Supposing the same discusion is held in some rural area in the village, they dare not speak in this manner as some of them are speaking in the manner here, because there is a pressure విమానంలో కూర్చుంటే pressure వస్తుందిట- presure చేశారనే-

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మంత్రిగారికి విఘ్నేశ్వరులలో యిబ్బంది కనబడుతోందిగాని వారి వెంటఉన్న పోతరాజులు జ్ఞాపకం లేదు, మరచి పోతున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఈ స్వాములవారితో చచ్చేపని అవుతోంది (నవ్వులు) చాల చక్కని విషయాలు మిత్రులందరు చెప్పారు. ప్రొక్యూర్‌మెంట్ విచక్షణ లేకుండా చేస్తున్నారు. ఏమి చెప్పాలి. ప్రక్కన అనసూయమ్మ జ్ఞాపకం వస్తోంది.

ప్రభుత్వంలో కార్యక్రమం నిర్వహించే మనిషికి రైతుబ్రతుకులో ఉండే భారం, బాధ, చిక్కులు తెలిస్తే పనిజరగదు ప్రభుత్వం చేసింది రూల్సు ఎందుకు రూల్సుచేసింది? తాను ఉద్యోగస్థులను పూర్తిగా నమ్మలేక రూల్సు అన్నీ చేసిపెట్టుకొన్నది-బహుశా అదే అనుకుంటాను ఈ రూల్సు ప్రభుత్వం గొంతుకు కళ్లెములమాదిరి తయారవుతున్నది. గ్రామాలలో ప్రొక్యూర్ చేస్తున్నారు It may be something criticising the very Government and the rules of the Government for which we are responsible to-day. రైతు వ్యవసాయ ఖర్చుకు ఎంత అవసరం? విత్తనములకు ఎంత అవసరం? తిండికి ఎంత అవసరం? అది చూడటం లేదు ఆఫీసు కొన్నిచోట్లకు పోయేటప్పటికి జప్తుచేయాలి, వసూలుచేయాలి. ఎందుకు జప్తు చేయాలంటే యిచ్చేవారినికూడ యివ్వవద్దని చెప్పే మహానుభావులు మనదేశములో కొందరున్నారు అందుకోసము యివ్వగలిగిన వారివద్దకూడ జప్తులు చేయవలసి వస్తోంది వారిని అడుక్కొని మెల్లిగాచేయాలి కాని వీరి ఖర్మంకాలా—ఎద్దులను బయటకు తెస్తారు, తలుపులు ఊడపెరుక్కుపోతారు వీరికి—అనసూయమ్మ చెప్పినట్లు- మానవత్వం కొంచెము ఉండేట్లుంటే- యీపని చేసేట్లుంటే వ్యవసాయం జరుగుతుందా? నేను అనంతపురం వెళ్లినప్పుడు చెప్పవలసి వచ్చింది. ఎద్దును జప్తుచేసి తీసుకుపోతే యీదినం పడిన వానలో యీతేమలో రెండుమూడు రోజులు ఉండవలసి వస్తుంది ఎద్దును విడిపించుకు రావడానికి రెండుమూడు రోజులు పట్టుతుంది ఎందుకు యిట్లా? వారు పనులుచేసుకొనేది ఎట్లా? ఆలోచించినారా. అని ఉద్యోగస్థులను అడగవలసి వచ్చింది.

శ్రీ టి నాగిరెడ్డి:—మీరు చెప్పిపోయిన మూడురోజులకే పామిడివద్ద ఎద్దులను జప్తుచేశారు

శ్రీ పి తిమ్మారెడ్డి:—ఇప్పుడు వచ్చే కొత్త గవర్నమెంటు అక్కడక్కడ చేస్తున్నారు They are more serious ఈ బాధలు పోవాలంటే పరిపాలకులలో ఒక మానసిక మార్పురావలసిన అగత్యము ఉన్నదని మనవిచేస్తున్నాను గౌరవ సభ్యులు చాల సలహాలుయిచ్చారు చెరుకుపంటకు సంబంధించి విజయ నరసింహరాజు గారు, భాస్కరరావుగారు చెప్పారు. రైతుకు వచ్చే ఆదాయముకంటె ప్రభుత్వానికి ఎక్కువగా ఉన్నది, చెరుకుపండించే రైతుకు ప్రభుత్వము ఏమిచేసింది అన్నారు. నేను జవాబుచెప్పలేని పరిస్థితిలో ఉన్నానని మనవిచేస్తున్నాను చెరుకు పంటకు యీ దినము ఎర్రతెగులు రోగాలు వస్తున్నవి వెయ్యి; ఎనిమిదివందలు పెట్టుబడి పెట్టి చెరుకు పంట పండిస్తే యీ తెగుళ్లువస్తే ఆ వెయ్యి పోతోంది కేంద్ర ప్రభుత్వానికి ఆదాయము- Central Excise Duty on Sugar- ఎక్కువగా పోతోంది. Per acre, the Central Government is getting twelve to fourteen hundred rupees వారికి చెప్పుకొంటున్నాము- Research ఎక్కువ పెట్టితే బాగుంటుందని- as and when necessary there must be wholesale removal of the present kind of sugarcane seeds that are there and put the new seeds there. It is a very costly thing. పన్నులు వసూలుచేసే ప్రభుత్వము దీనికి సహాయపడాలని చెబుతున్నాము. కాని ఒకటి మనవిచేస్తున్నాను.

There must be presure upon some of those things I know that some people are able to gherao the Government and threaten the Government This word must be removed from the Dictionary and thinking కొంతమంది చేతుల్లో ఆయుధం, ఆ అవకాశం ఉన్నది. నిలిచిపోతే ప్రభుత్వం పరుగెత్తవలసి వస్తుంది విమానాలు నిలిచిపోతే ప్రభుత్వం పరుగెత్తవలసి వస్తుంది రోడ్లకు అడ్డంగా పడకుంటే ప్రభుత్వం పరుగెత్తవలసి వస్తుంది. ఎలెక్ట్రిసిటీ తీగెలు తెగ్గొట్టితే ప్రభుత్వం పరుగెత్తాల్సి వస్తుంది వారికి బుజ్జగించాల్సి వస్తుంది, అడుక్కోవాల్సి వస్తుంది. దుర్మార్గంగా చేసినపనులు, వారిమీద కేసులు withdraw చేయాల్సివస్తుంది. ఆ కేసులు withdraw చేయమని నిర్బంధంచేసే ప్రజలు, సంస్థలుకూడ కొన్ని తయారవుతాయి. ఎవరయ్యాదిక్కు- రైతుకు? వారినిగురించి మాట్లాడేదిక్కు, చూచేదిక్కు, యోచనచేసేదిక్కు, అయ్యోఅనేదిక్కు పోతోంది ఏమైనా మాట్లాడితే రైతులు conservatives, orthodox 'రైతు' శబ్దంవినబడితే వీరు anti-revolutionaries It is not only in Sugarcane Take tobacco, It is said in calculations, the Government of India is making Rs 100 crores on tobacco excise duty It is earning Rs 25 crores of foreign exchange To-day in our State we have monopoly for 95% of Virginia tobacco ఈ పొగాకు I L T D వారో, ఏజంట్స్, మిగతా వ్యాపారస్థులో- వారు కొనకుండాపోతే కాళ్ళుపట్టుకొని యివ్వవలసి వస్తుంది రైతులు తాము పండించే పొగాకు పెట్టుకునేదానికి నీడలేదు. No proper godowns, no scientific godown. It is highly sensitive commodity and a perishable commodity It cannot stand moisture and it cannot stand heat పంటతయారవగానే జాగ్రత్తపెట్టుకోవాలి ఇప్పుడు రైతు జాగ్రత్త పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్నాడు ఎన్ని కోట్లో మనము సెంట్రల్ గవర్నమెంటుకు యిస్తున్నాము నిన్న నేను మొరార్జీగారిని అడిగాను పంటను రైతులు ఆరేసుకోవాలంటే- వానపడింది, చెడిపోయింది- Excise duty rebate యివ్వాలంటే ఆయన కొంచెం తికమకపడ్డాడు ఇది ఆయనమీద complaint కాదు, నామీద, నాతోబాటు రైతుల అభివృద్ధికి కోరేవారందరిమీద ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి —ఈ హక్కులు తీసుకుపోయి కేంద్రప్రభుత్వానికి యిచ్చి 10 సంవత్సరాలైనది ఇప్పుడు కళ్లు తెరుస్తున్నారు.

శ్రీ పి తిమ్మారెడ్డి —అందువల్ల మనవిచేస్తున్నాను- ఎప్పుడైతే పన్నులు యిస్తున్నామో, వారి కనీస అవసరాలు చూడడానికి? దాని marketing, grading training, cold storage facilities అమ్మేవరకు నిలవచేసుకొనుటకు- రాష్ట్రప్రభుత్వము కావచ్చును, కేంద్రప్రభుత్వం కావచ్చును, ముందుకు రావలసిన అగత్యం ఉన్నది ఆ సందర్భంలో మనం నచ్చచెప్పాల్సిన అగత్యం ఉన్నది ఇవన్నీ చేయలేదని ఉద్యోగస్థులమీద విరుచుకుపడ్డాను, పొలిటీషియన్సుమీద పౌరుషంగా పడ్డాను, ఏమిప్రయోజనం కనిపించలేదు, ఎందుకంటే- it is ignorance ఎవరిదైనా మనస్సు అజ్ఞానంలో ఉన్నప్పుడు అతని హృదయ పరివర్తనం చేయడ కష్టం- ఉద్యోగస్తులు కావచ్చును, పొలిటీషియన్సు కావచ్చును. ఆ విషయాన్ని

వివరాన్ని మనస్సు గ్రహించుకోలేనివారికి కష్టం— he will be hard-headed. He thinks 'I am making unreasonable attempt to coerce the people.' ఇటువంటి ఉద్యోగస్థులతో మాట్లాడేటప్పుడు అనుకొంటాను— వారేమైనా misunderstand చేసుకొంటారేమోనని అక్కడున్న జర్నలిస్టుల వారితో కూర్చునేవాడిని అప్పుడప్పుడు వారు కలుసుకొని చెప్పండనేవారు — We shall discuss some agricultural subject I was very happy in the past I had the best co-operation from the Press in the past years కొంతమంది మారారు పాతవారు కొందరున్నారు We shall start our lessons once again

It is our imperative need to convince those friends, who are our rulers,—the official machinery and those friends who are obstructing the proper progress of agriculture because, I would warn friends, any strike in this country, anywhere is going to hamper production and thereby spell misery upon the population of the country

Sri T Nagi Reddy —But, lock-outs are good ?

Sri P Thimma Reddy —That also is equally bad and condemnable.

Sri T. Nagi Reddy :—That is what is happening.

ఈ మొలాసిస్ పశువులకు ఇవ్వకుండా చేసినారు అంటున్నారు. సారాయికి మొలాసిస్‌యే కావలెనా ? దానికి బెల్లము వాడుతారు. అవసరమైతే చక్కెరకూడ వాడుతారు మొలాసిస్ రైతాంగానికి వారి పశువులకొరకు ఉపయోగం పెట్టేదానికి ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా నేను కోరబోతున్నాను ఈ పరిశ్రమలను వ్యవసాయంగా గుర్తించాలి అని భాస్కరరావుగారు అన్నారు Yes All the factors of industry were in agriculture and more factors also. Either the Government or the Economists have to say that this is an industry. కొంతమంది చేసిన కేలిక్యులేషన్స్ చూస్తున్నాను భూమి విలువను నీవు లెక్కలోకి తీసుకోవాలి, నీవు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ కేలిక్యులేట్ చేసేటపుడు, ఈ దినము ఇక్కడ ఫ్యాక్టరీలు పెడుతున్నారు 2 కోట్ల రూపాయలు దాని మెషినరీ తెచ్చుకొంటే, 10, 20 లక్షల రూపాయలు భూమిని ఎక్వయిర్ చేయటానికి పెడితే—Does it not form part of the investment there ? మేము లెక్కలు ఇస్తున్నాము. ఇదేనా పద్ధతి అంటున్నారు. ఏదైనా—ప్రభుత్వం భూమి కొనుక్కొని అక్కడ వ్యవసాయక్షేత్రం పెట్టి పంటలు పండించిన తర్వాత లెక్కలుచూపి నష్టం అని చెబితే పరిహాసాస్పదంగా విమర్శలు వస్తున్నవి. ఎక్కడ వస్తున్నది నష్టము ? భూమి యొక్క విలువమీద వడ్డీ లెక్కవేసినపుడు అక్కడ సూపర్‌విజన్‌కు ఆఫీసర్స్‌ను పెట్టి చేసినపుడు మీకు నష్టం కనబడుతున్నది. Is it not present in agricultural production ? Is there not supervision ability and is there not investment on land ? Should it not be calculated ? లెక్కలు చేసేటపుడు అవన్నీ తీసుకోకూడదు అంటారు అందుకే నేను మనవిచేస్తున్నాను. A rethinking is necessary in agricultural economics and in calculation of agricultural production and cost of exchange గొడ్లు చచ్చిపోయిన తర్వాత మందులు పంపుతున్నారని జంగారెడ్డిగారు అన్నారు. నిజమే, ఇపుడు జరుగుతున్నది

అదే. ఇక మీదట ఏర్పాటు చేస్తాము ఈ పశువులకు డిసీజ్ వచ్చే స్పోట్స్ మనకు మామూలుగా తెలుసు ప్రతి సంవత్సరం వస్తూ ఉంటాయి నిన్న మా హెల్త్ మినిష్టర్‌గారు చెప్పినట్లు—ఆయన కలరా గురించికూడ జాగ్రత్త చేస్తున్నారు ఈ పశువులకు సంబంధించికూడ జాగ్రత్త చేస్తామని మనవిచేస్తున్నాను

శ్రీ సి జంగారెడ్డి —ఎయిర్ కూలర్స్ మొదలైనవి కొన్నారే—దాని విషయంలో కమిటీవేసి ఎంక్వయిరీ చేయమన్నాను.

Sri P. Thimma Reddy.—Let the hon Member speak to me separately. ఘంటాన సూర్యనారాయణగారు విత్తనాలు ఇతర జిల్లాలనుంచి తెచ్చుకో నివ్వాలని అన్నారు ఈ దినమే టెలిగ్రాఫిక్ ఆర్డర్స్ రెవిన్యూ మంత్రిగారు పంపించినారు. ఎవరైనా సరే దూరపు ప్రాంతాలనుండి అయినా విత్తనాలు తీసుకువెళ్లే దానికి అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను సి. హెచ్ వెంకటరత్నంగారు క్రాప్ పేట్రన్ కావాలి అన్నారు. Permission to get seeds from other Districts is very essential నాకు మనసులో ఉన్నదిగాని చెప్పాలంటే జంతు విజ్ఞాన్నిగురించి చెప్పేదానికికూడ ఒకతూరి భయపడవలసివస్తుంది. ఈ ప్రొద్దున కేరళలో పరిస్థితి ఏమిటి? Land which can yield good paddy, good food-grains, it is going for commercial crops and comercial crops can go elsewhere also నేను చాలా రోజుల క్రితమే చెప్పాను పండిట్ జవహర్లాల్ నెహ్రూగారి దగ్గర ఒక చిన్న మీటింగ్ జరిగింది నంబియార్, అప్పుడు ఫుడ్ మినిస్టర్‌గా ఉన్న జార్జి అనే ఆయన, సెంట్రల్ మినిస్టర్ జైన్, అప్పుడు సెక్రటరీగా ఉన్న ఘోష్. నేను పండిట్‌జీ దగ్గర గంటన్నర సేపు కూర్చోవలసివచ్చింది నేను ఆ దినం పండిట్‌జీతో చెప్పాను,—అయ్యా యీ నంబూద్రిపాద్‌గారిని, జార్జిగారిని— Let them stop extending further coconut cultivation except those commercial crops which cannot be grown elsewhere Other commercial crops can be grown elsewhere నేను చెప్పాను ఆ ప్రొద్దు, ఈయన రైతు కొబ్బరికాయలు పండించుకొని ఎకరానికి వెయ్యి రూపాయలు ఆదాయం తెచ్చుకోవచ్చు, నా రైతు వరి పండించుకొని 300 రూపాయలతో తృప్తిపడమంటారు, ఎక్కడ న్యాయమని నేను అడగవలసివచ్చింది

శ్రీ టి నాగిరెడ్డి ·—అయితే మనం టీ ప్రొడక్షన్, కాఫీ ప్రొడక్షన్ ఇవన్నీ ఎక్కడెక్కడ ఉన్నదంతా స్టాప్‌చేసి అంతా ధాన్యమే ప్రొడ్యూస్ చేద్దామా? ఎందుకు వచ్చింది యీ బాధంతాను? Economic production is a totality of production in the whole country ఇపుడు మనం టొబాకో ప్రొడ్యూస్ చేస్తున్నాము; వరి పెడదామా? We cannot say that we should do

Sri P Thimma Reddy —I mentioned about coconut, coffee, tea and pepper Those things can be grown onl at certain areas I told Pandit Nehru that coconut will be grown with better profit and better yield The yield per acre is better, copra and oil contents is better కాని ఏదో మనవాళ్లు గింజలు పండించుకొనేదానికి వాడుక పడ్డారు. నేను ఇక్కడ ఉన్నాను రెండుసార్లు బియ్యం ఇంటివద్దనుండి తెచ్చుకొన్నాను. నేను లెక్క వేసి చూశాను ఇంటి దగ్గరనుంచి బియ్యం తెప్పించుకొనేదానికంటె ఇక్కడ

కొనుక్కొంటే సరిపోతుంది మా అమ్మ రెన్నాళ్లు నాదగ్గర ఉంది ఏమమ్మా— ఇంటి దగ్గరనుండి తెప్పుకోవటం ఎందుకు, అక్కడ అవి అన్నని అమ్మమని చెబుదాము, ఇక్కడ బియ్యం తీసుకొందాము అంటే—కాదురా, మన చేనులో, మన మడిలోనివే తెప్పుకొందాం అంటుంది అది ఒక ఖర్మ రైతుకు, పీడి పొలములో ఉన్న బియ్యమే పీడుతినాలి, ఆ సెంటిమెంటల్ ఎటాచ్‌మెంట్ రైతుకు వచ్చింది. ఈ రైతు తన భూమిలో ఉన్న బియ్యమే, తన భూమిలో ఉన్న పెసలే, తన భూమిలో పండే కందులే, ఏని అవుపాలే ఏమి యీ రైతులకు . .

శ్రీ టి నాగిరెడ్డి —మిడిల్ ఏజెస్ ఎకానమీ.

శ్రీ పి తిమ్మారెడ్డి :—ఏదైనా పేరు పెట్టండి, పెద్దలు ఉన్నారు, విజ్ఞాన ధనులు ఉన్నారు మీ దగ్గర అంతర్జాతీయ విజ్ఞానం ఉంది. ఏదైనా దీనికి చెప్పేదానికి వీలుంటుంది

శ్రీ టి నాగిరెడ్డి —ఫేక్ట్ అంతేనండి, కేపిటలిస్ట్ ఎగ్రికల్చర్ వచ్చిన తర్వాతనే కొని తినటం నేర్చుకొంటున్నాడు రైతు మిడిల్ ఏజెస్ ఎకానమీలో పండించిందే తినేది రైతు అది వారికి తెలియకపోతే నన్నేమి చేయమంటారు ?

శ్రీ పి తిమ్మారెడ్డి —నాకు తెలుసును. సి హెచ్ వెంకటరత్నంగారు చెప్పినట్లు గోపేటి జోగిరాజు పంతులుగారు తెలుగులో కొన్ని పుస్తకాలు వ్రాశారు. ఆ పుస్తకంలో కొన్ని ఛాప్టర్స్—రివైజ్ చేయించో, వ్రాయించి తెలుగులో రైతులకు శాస్త్రీయవిజ్ఞానాన్ని పంపకం చేయవలసిన అగత్యం చాలా ఉన్నది దానినివెంటనే టేకప్ చేస్తున్నాము వెంకటేశంగారు రైతుకు రికగ్నిషన్ కావాలి అన్నారు పాస్‌బుక్ కావాలి అన్నారు ఇది ఏదన్నా చేస్తారేమోనని చూస్తున్నాము. డాక్టర్ చెన్నారెడ్డిగారు రఘోత్తమ రెడ్డిని కటక్ చేసి-దీనికేదో మన రిజర్వు బాంక్ వారినో, మన ఆంధ్ర బాంక్ వారినో మన ఆఫీసర్స్ అందరితో ఆయన ఆరు నెలలు బాధపడి యీ పాస్‌బుక్ పెట్టేది ఎట్లా అని ఆలోచించినారు. మన ఆఫీసర్స్ అంతా తయారుచేసినారు. దానికి ఏమన్నా అదృష్టం ఉండి—అది వచ్చేటట్లుగా ఉంటే రైతులకు క్రెడిట్‌కు సంబంధించి కొంచెం అవకాశం ఉంటుంది ఈ మధ్యనే ప్రపంచమంతా ఇపుడే తెలుసుకొంది ఫర్టిలైజర్స్ కావాలి అన్నారు ప్లాంట్ ప్రొటక్షన్ కావాలి అన్నారు. ఎలుకలను చంపాలి అన్నారు పాములను చంపాలి అన్నారు ఈ దినానికి ఎక్కడకు వచ్చారంటే— farmers require credits అన్నారు నిజమే, క్రెడిట్ కావాలి మొన్న ఢిల్లీ కాన్‌ఫరెన్సులో గట్టిగా దానిమీద చీఫ్ మినిస్టర్స్ అందరు చెప్పినారు, రిజర్వు బాంక్, ఎల్ ఐ. సి అందరు ఉన్నారు ఎవరు ఉన్నాసరే, లేకపోయినా సరే, రైతులకు క్రెడిట్ కావాలి అన్నారు. ఈ పాస్‌బుక్‌ను గురించి మరి కొంచెం ప్రెషర్ చేస్తామని చెబుతున్నాను గోవర్ధనరెడ్డిగారు షార్ట్‌కోర్సెస్ ఫర్ ఎగ్రికల్చరిస్ట్సు కావాలి అన్నారు నేను మంత్రి అయినప్పటినుండి ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఈ చదువులు చదివితే—ఇపుడు ఉద్యోగాలు లేకుండా పోతున్నాయి, రైతు అనేవానికి వ్యవసాయం మీద కొంచెం అభిమానం పుట్టేటట్లు వ్యవసాయంలో కూడ మంచి బ్రతుకు ఉన్నది అనేటట్లు షార్ట్‌కోర్స్ ఏమన్నా నీవు పెట్టించు-నీవు కొన్ని స్కీమ్సు తీసుకో—అని

చీఫ్ మినిస్టర్‌గారు యీ నాలుగైదు నెలలలో ఐదారుసార్లు చెప్పినారు గోవర్ధన రెడ్డిగారి సలహా చాలా బాగుంది. ఏ రకంగా చెప్పాలో—చూస్తాం నాకు మనస్సులో ఒక బాధ ఉన్నది. Our education is British-oriented There is nothing like teaching the child to love his motherland There is complete absence about patriotism వ్యవసాయం కూడ గౌరవమైన వృత్తి అని చెప్పే పాఠం ఒక్కటీ లేదు ఇపుడు ఉన్న చదువులలో ఈమధ్య నేను ఎగ్రికల్చర్ యూనివర్శిటీవారికి చెప్పాను ఎగ్రికల్చర్ కాలేజీలో — You put some Agricultural Economics ఆ కమర్షియల్ సెన్స్ కొంత ఎగ్రికల్చరల్ కాలేజీలలో పెట్టండి అని చెప్పాను ఈ దినం మీకు ఒకటే మనవిచేస్తున్నాను 15, 20 ఎకరాలు ఉన్న రైతు 400, 500 రు ఉండి టెక్నికల్‌గా తనకు సహాయపడే దానికి ఒక ఉద్యోగస్థుని పెట్టుకొనే దానికి అవకాశం ఉంది కాని పెద్ద రైతుల బిడ్డలుకూడ ఉద్యోగాలకు పోతున్నారు. I am not in favour of that నిన్న నేను ఎగ్రికల్చర్ యూనివర్శిటీ వారితో మాట్లాడాను ఇది ముఖ్యమైన విషయం, మీ నోటీసుకు తెస్తున్నాను. ఈమధ్య నేను డైరక్టర్‌గారిని, యూనివర్శిటీ వారిని అడిగాను, వచ్చే నాలుగు సంవత్సరాలలో 16 వందలమంది ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ తయారవుతున్నారు, ఇపుడు ఉద్యోగాలు కావలసినవారు 200, 300 మంది ఉన్నారు నాలుగేండ్లనాటికి 1800 మంది తయారవుతారు నేను డైరక్టర్‌ను ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ ఎట్లా ఉంది అని అడిగితే-రిటైర్ అయ్యేవారు, కండెం అయ్యేవారు, చచ్చిపోయేవారు అంతా లెక్కతీస్తే 300 మందిని మనం తీసుకొనే దానికి వీలుంటుందేమో - అన్నారు. యూనివర్శిటీ వారిని అడిగితే — మా పొటెన్షియల్, ఇండస్ట్రియల్ పొటెన్షియల్ అంతా 300 ఉంటుంది అన్నారు నాలుగవ సంవత్సరం నాటికి మనకు 600, 700 మందికి మటుకే ఎంప్లాయిమెంట్ ఉంటుంది దాదాపు వెయ్యిమంది ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ రోడ్స్‌మీద ఉంటారు వీరు లోయర్ డివిజన్ క్లర్క్స్‌గా పోవాలా ? 1954 లో ఏజ్ ఎగ్జంప్షన్ ఇచ్చి వీరిని తీసుకోవలసి వచ్చింది. అందువల్ల ఇపుడు ఎగ్రికల్చర్ కాలేజెస్‌లో సీట్స్ తగ్గించుదామనే ప్రపోజల్ వచ్చింది I am not in favour of reducing the strength in the agricultural colleges. Because there are many number of farmers who want to get their children educated They will not search for jobs. They will not go for a job They want that their children have some agricultural technical education ఈ ప్రొద్దు ఉండే విధానంలో marks ప్రకారం selection చేసుకోవాలి ఎవరికైనా చేయకుండా పోయేటట్లుగా ఉంటే గవర్నమెంటు మీద రాయి వేసినట్లు ఉంటుంది ఖర్చులు యిచ్చి writ వేయించే మహానుభావులు ఉన్నారు ఈ దేశంలో. Government మీద writ అంటే free-గా వేచ్చే వకీళ్లు ఉన్నారు I seek the help of every body Agriculture college admissions కు సంబంధించి విధానాన్ని మార్చాలి అది మీ noticeకు తీసుకు వస్తున్నాను మీరు సరైన సలహాలు యివ్వాలి B A, B Com, B Sc. అయ్యేటట్లుగా ఉంటే రెండువేలు చిల్లర ఖర్చు పెట్టాలి అతనే Agriculture Graduate అయితే 6 వేలు 7 వేలు ఖర్చు అవుతుంది ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి చదివించి ఎందుకూ పనికిరాని వాడిని చేసి వీధులలో త్రోసేదానికంటె ప్రతి రైతు

demonstration agency గా తయారు అవుతాడు. తాను చదువుకొని తన స్వంత వ్యవసాయానికి పోయేటట్లుగా ఉంటే self employment ఉంటుంది. దీనికి సభ్యులందరి సహాయం కావాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Denmark లో పెట్టిన people's high schools మాదిరిగా యిక్కడ పెట్టేటట్లయితే agriculturists కు ఉపయోగ పరచడానికి వీలు అవుతుంది. Degree తో ప్రయోజనం లేదని మేము చెపితే పనికి రాదు అన్నారు.

శ్రీ పి తిమ్మారెడ్డి :— ఎవరూ చెప్పలేదు.

శ్రీ టి నాగిరెడ్డి — వావిలాల గోపాలకృష్ణయ్యగారికి తెలియదు ఎవరైనా చెబితే వినే గవర్నమెంటు కాదు యిది దెబ్బతిన్న తరువాత అనుభవం మీద, ఎప్పుడైనా తనకు యిష్టం వస్తే, వింటే వింటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — మేము చెప్పాము.

శ్రీ పి తిమ్మారెడ్డి —వారు చెపితే వారికి తెలిసి ఉంటుందని జనం అనుకోరు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నన్ను ఏమి చేయమంటారు? వారి అజ్ఞానానికి నేను బాధ్యుడినా?

శ్రీ పి తిమ్మారెడ్డి —Agencies లో ఎరువులు సరిగా ఇవ్వటంలేదని అన్నారు. అది నేను కష్టంగా వింటున్నాను మా డైరక్టరు దానిని గురించి ఏర్పాటు చేస్తారని మనవిచేస్తున్నాను చంద్రశేఖరరెడ్డిగారు చాల మంచి సలహాలు చెప్పినారు. Utilization of water is the thing which needs immediate attention మాగాణికి ఒక ఎకరాకు అయ్యే నీటితో 4 ఎకరాల వేరుసెనగ అవుతుంది. మూడు తళ్ళతో ప్రత్తి పండుతూఉన్నది అనేక పంటలు ఉన్నాయి Irrigable dry crop కు సంబంధించినది అదే కాదు ఇతర దేశాలలో వచ్చినది. Spray irrigation కర్నూలు జిల్లాలో విజయభాస్కరరెడ్డిగారు చాల ఏళ్ళ క్రితం ఒక స్నేహితుడిద్వారా పెట్టించారు మిగతా జిల్లాలో పెట్టించుదామని నాకు ఆశ ఉన్నది పెద్ద పెట్టుబడి పెట్టుకొనేవాళ్ళు ఎవరైనా ఉంటే అప్పుయిచ్చి ప్రోత్సహించుదామని ఉన్నది ఒక ఎకరా మాగాణికి అయ్యే నీళ్ళతో 10 ఎకరాలలో ఏదో పంటపండించే దానికి మన State లో అవకాశం ఉన్నది. Utilization of water is a very essential necessity 72 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తూఉన్నవి. 4½ కోట్ల ఎకరాలు ఉన్నది dry land It is a shadow area మోడాలు కనబడతాయి గాని వర్షాలు పడవు. పడినా సమయానికి పడవు Water utilization గురించి చంద్రశేఖర రెడ్డిగారు చెప్పిన సలహా బాగా ఉన్నదని మనవి చేస్తున్నాను Training in oil engines and electric motors, it is an immediate necessity మీ అందరి సలహాలు కావాలి. ఎక్కడెక్కడ పెడితే బాగా ఉంటుంది? మా దగ్గర యిక్కడ కొంతమంది ఉద్యోగస్థులకు ప్రారంభం చేసినాము. Plant protection training,

కొన్ని machines training పెట్టాము. Simultaneous గా జిల్లాంలోకూడ పెట్టం వాలని ఉద్దేశ్యం ఉన్నది. ఇంకా కొన్ని సలహాలు చెప్పినారు బాగారెడ్డిగారు, agriculture కు మిగతా departments కూడ తోడు రావాలి అన్నారు. ఈ దినం మన రాష్ట్రంలో co-operation, electricity, commerce అన్ని departments కలిసి పని చేస్తున్నాయి. ఎక్కడైనా చేతకాని తావున అన్ని ఒక చేతిలో ఉంటాయి. Dictatorship వస్తే చెప్పకుండానే అన్నీ ఒకనిచేతిలో ఉంటాయి. Democracy లో మట్టుకు 10 మంది కలిసి తలాయింత బరువు పంచుకొని బాధ్యతను ఎక్కువగా మీద వేసుకొంటే co-ordination వస్తున్నది. Democracy లో ఒకని చేతిలో రెండు మూడులేవు అని ఆలోచన చేయవలసిన అవసరం లేదు. తెలిసిన దానిని తెలియనివాళ్ళతో కూర్చుని అన్నీ మాట్లాడడానికి యిబ్బంది లేదు. అందువల్ల ఆ బాధ లేదు అని మనవి చేస్తున్నాను. ఆయన చెప్పినట్లు ఆయకట్టు development కు boring sets ఏర్పాటు చేస్తున్నాము. బాగారెడ్డిగారు చెప్పిన యింకొక మంచి సలహా tractors on hire purchase అది నా మిత్రులు కోఆపరేషన్ మినిస్టర్‌గారు చూస్తారని ఆశిస్తున్నాను. మొన్న ఢిల్లీ conference లో scheduled banks బాగా మొత్తడం జరిగింది. They transact Rs 3,600 crores. మంత్రులంతా చేసినవాళ్లు వీళ్ళ సంగతి తేల్చు కోవాలి. Scheduled Banks యిచ్చే 3,600 కోట్ల రూపాయలు వ్యాపారస్తులకు, ఈ industries కు పనికి వస్తుంది. కాని రైతుకు పనికిరావడం లేదు. వీళ్ళ సంగతి తేల్చుకోవాలని చెప్పినారు. దానిమీద కొంచెంకదలిచ్చేటట్లుగా ఉన్నది. బావులు ఎంత మందికివస్తే అంతమందికి యివ్వాలి అన్నారు. కాని సాధ్యాసాధ్యాలు ఉన్నాయి. తల్లి దండ్రులకు పిల్లలు నిద్రపోతూ ఉంటే చూచి నా బిడ్డలకు చదువుచెప్పిస్తే బాగాఉండును అనిపిస్తుంది. తలా ఒకయిల్లుకట్టిస్తే బాగాఉండును అనిపిస్తుంది. తలా 4 ఎకరాలుభూమి యిస్తే బాగాఉండును అనిపిస్తుంది. ఎన్నెన్నో పుడతాయి. ఈ తల్లితండ్రులకు పిల్లలను చూసినప్పుడు అదికావాలి యిదికావాలి అని రైతుమీద అనుభవంఉండే మనకందరకు రైతుకు అది ఉంటే బాగా ఉండును. యిదిఉంటే బాగా ఉండును అని చాల ఆశలు ఉన్నాయి.

శ్రీ టి. నాగిరెడ్డి :—తల్లికిలేని కొడుకుకు యిస్తాము అని ఉంటుంది గాని ఉండేవారికి యిస్తామని ఉండదు. అది ప్రభుత్వానికి ఎప్పుడు వస్తుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అంత discriminate చేసే తల్లులు కాదు. ఆ రైతుల తల్లులు రాజకీయ తల్లులకు ఆ discrimination ఉంటుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—రైతుల తల్లులకుకూడ లేనివాడికి యిస్తామనే ఉంటుంది.

శ్రీ ఎ. మాధవరావు :—మంత్రివర్యులు ఈ అభిప్రాయాలన్నీ వెలిబుచ్చితే వారందరు ఒప్పుకుంటున్నారా ?

Sri P. Thimma Reddy :—It is running on one voice one mind at one decision. అందువల్ల మనవిచేస్తున్నాను. అక్కడ యివన్నీ చర్చిచేస్తున్నాము కాకపోతే వచ్చిన యిబ్బందల్లా ఏది సాధ్యము, ఏది అసాధ్యము ప్రస్తుత పరిస్థితులలో ఆదాయాలలో, వాతావరణంలో. మీకు ఒకటే మనవిచేస్తున్నాను. స్వాయంత్రం పోయే టప్పటికి నాకు చెప్పే స్నేహితులు ఉంటారు. నీవు అది మాట్లాడితివి, యిది మాట్లా

డిటివి. Opposition వారు advantage తీసుకుంటారేమో, నీవు అన్నీ మాట్లాడు తావు అనే స్నేహితులు ఉన్నారు నాకు గడ్డం నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ గొఱ్ఱెలకు, మేకలకు పుల్లరి తీసివేస్తే బాగా వుంటుందని చెప్పారు It has been discussed already అది తీసివేస్తే బాగా ఉంటుందనే ఆలోచన చీఫ్ మినిస్టర్ కు ఉన్నది కాని యింకా నిర్ణయం చేసుకోలేదు నేను ఏదో రైతు బాంధవుడు, రైతు రక్షకుడు అనుకుంటున్నారు కాని నేను కాదు అన్నింటిపెట్టే మనిషి చీఫ్ మినిష్టర్. He is more liberal, more particular about the farmers than myself ఈ ప్రొద్దు ఎవరైతే రైతులనుగురించి చాలా critical గా ఉన్నారో, రైతుదొరికితే నవులుదాము అని ఉన్నారో వాళ్ళుకూడ, భారత దేశానికి సంబంధించి, రైతులను దేహి అనకపోతే రాజకీయాలలో నిలవలేరు అనిమటుకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి నాగిరెడ్డి :—ఏ రైతు? చల్లపల్లి జమీందారువంటి రైతా? లేక మామూలుగా క్రిందఉండే రైతా?

శ్రీ పి తిమ్మారెడ్డి :—మహానంద రైతుల కార్యకర్త రైతు డొక్కలో నిద్ర పోయే మనిషి రైతాంగానికి ఏమి కావాలని అది సాధ్యాసాధ్యాలతో లెక్కలేని మనిషి. ఎవరు కనబడితే వారిముందరపోయి ఎందుకు చెయ్యరు అని అడిగే మనిషి. మనిషి దగ్గర హృదయం ఎంతసేపు, ఎందుకు చేయలేకపోతిమి? ఎంత చేయలేకపోతిమి అని ఆక్రందన చేస్తుంది మనిషి దూరానికి పోలేకపోవచ్చు పోగలిగిన భక్తుడు అంతరిక్షానికి పోయి దేవేంద్రుని సన్నిధిలో కూర్చుని పరమాత్మను ప్రార్థన చేస్తాడు లేనివాడు ఎక్కడైనా అడవిలో కూర్చుని అక్కడనుంచే ప్రార్థన చేసుకుంటాడు. మహానంద శక్తి ఢిల్లీదాకా పోలేకపోవచ్చు లేకపోతే నాగిరెడ్డి మాదిరి అంతర్జాతీయంగా మాట్లాడలేకపోవచ్చును. రైతులగురించి మాట్లాడే సత్తా అతనికి ఉన్నది. నేను అందుకనే మనవిచేస్తున్నాను రైతాంగాన్ని గురించి పార్టీ వివక్షత లేకుండా ఎవరు మాట్లాడినాసరే రైతు సంతోషిస్తాడు రైతుకు చేయవలసిన బాధ్యత మనందరికి ఉన్నదని మనవి చేస్తున్నాను

శ్రీ జి. లచ్చన్న — 'మాటలే చివరకు మిగిలింది' అనే సారాంశానికి మంత్రిగారు తమ ఉపన్యాసాన్ని తీసుకువచ్చారు. మాటలు విని కడుపు నిండి పోయిందని సంతోషించే రోజులు పోయాయని వారికి చెబుతున్నాను

శ్రీ పి. తిమ్మారెడ్డి —ఈ మధ్య మా లచ్చన్న కొంచెం ఇంటర్ప్రిటేషన్ బాగా నేర్చుకున్నాడు. అతనిపై సావాస దోషాలు చాలా వున్నాయి. మొదట చాలా pure గా వుండేవాడు ఈ మధ్యనే ఇదంతా (నవ్వులు) ఈ మధ్యన కొంచెం దొడ్డు సావాసాలు చేశాడు అందువల్ల ఇంటర్ప్రిటేషన్ ఇంకొక రకంగా పోతున్నది నా ఉద్దేశం మనవి జేస్తాను చెప్పినదంతా చేయగలిగిన మానవుడెక్కడా కనిపించడం లేదు. దేవుడు కూడా చేయవలయునను కున్నదంతా చేయలేక పోయినాడంటున్నాం. అయితే నా చేతికి ఇస్తే నా తడాఖా చూపిస్తాను అంటాడు ప్రతి మానవుడూ ఇందాక నాగిరెడ్డి చెప్పాడు 'నువ్వు అనుకున్న target reach కాలేదు' అని, reach అవుతానని నేను చెప్పలేదు చెయ్యాలనే సంకల్పం. దీక్ష.

శ్రీ టి నాగిరెడ్డి:— దీక్షలేని సంకల్పం

శ్రీ పి తిమ్మారెడ్డి :— ఇది మన రైతుల మాటలు. సైంటిఫిక్ టెక్నాలజీ మన మిత్రుడు ఎప్పుడూ మాథమెటికల్ కాలిక్యులేషన్ మోస్తరు చెబుతాడు అందులో ఆయన లెఫ్ట్

అధ్యక్షా, కమాలుద్దీన్‌గారు, కుముదినీదేవిగారు, మైనర్ ఇరిగేషన్ గురించి, ఎలక్ట్రిసిటీ గురించి చాలా చెప్పారు తెలంగాణా చాలా వెనుకబడిన ప్రాంతం ఇక్కడ బ్రతుకు చాలా కష్టంగా వున్నది, ఇక్కడ ఎలక్ట్రిసిటీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలి అన్నారు. మైనర్ ఇరిగేషన్ విషయంలో చాలా difficulties వున్నాయి. ఆంధ్రలోవలె కాదిక్కడ. ఇక్కడ రూల్సు ప్రత్యేకంగా వున్నాయి వాటి విషయంలో సవరణలు జరుగుతాయని మనవి జేస్తున్నాను

సి వి.కె రావుగారు ఏమి చెప్పారో నాకు సరిగా వినబడలేదు. (నవ్వులు)

ఇంక, రాజగోపాలరెడ్డి, బహుశా ఈయన నాకు సక్సెసర్ అవుతాడేమో' రాయలసీమ, రాయలసీమ అని రామ రామ, మరా, మరా అన్నట్లుగా జపం చేస్తూ వస్తున్నాము ఎందుకంటే— ఈ సంవత్సరం బీహార్‌లో వచ్చిన క్షామం ప్రపంచాన్ని కలచివేసింది. మీకొక విషయం మనవిజేస్తాను ఇది మామూలు అయిపోయింది కాబట్టి చెప్పుకోలేక పోయినారు. రాయలసీమలో మూడేళ్లకు, అయిదేళ్లకు వచ్చే కరువు బీహార్ క్షామానికి ఏ మాత్రం తీసిపోదని మనవిజేస్తున్నాను చెప్పుకుని చెప్పుకుని నిరాశా నిస్పృహలతో ఆదేహాలు అట్లా అయిపోయినవి పస్తులు పడిపడి చావలేక పడివున్నారు అక్కడ. ఇంకొక చోట అయితే ఆ బాధలకు ఆ వాతావరణానికి మనుషులు చచ్చిపోతారు జవహర్‌లాల్ అన్నాడు '52 లో అక్కడికి వచ్చినప్పుడు— రాయలసీమ అంతా తిరిగి తెల్లవారి లేచి చూసేటప్పటికి పడమటగా చూస్తే కొండలన్నీ తెల్లగాను నల్లగాను కారు మేఘాలుగా కలిసి బయలు దేరుతుంటే ఆయనలో poetry ఉబికి వచ్చింది ఈ కొండలన్నీ నాలుగైదు రోజులు తిరిగి చూశారు సద్ది ముంతలు చేతపట్టుకుని సంపన్న కుటుంబాల నుండి చదువుకున్న కుటుంబాల నుండి వచ్చి ముంతలు చూస్తే ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోననుకునే మనుషులను పలకరిస్తే ఏడ్చేసిన వాళ్లను నేను చూశాను 'ఎట్లా బ్రతుకుతున్నాడీ మనిషి యిక్కడ ? మట్టిలో, నీళ్లలేనిచోట, గడ్డికూడా మొలవని తావున యీ పశువులు, యీ మనుషులు ఎట్లా బ్రతుకుతున్నారు ?' అన్నాడు నెహ్రూ అక్కడ నుండి వచ్చిన వారు ఏడుస్తూ మాట్లాడుతున్నారు అంటే అందులో ఆశ్చర్యమేమీ లేదు. దేశంలో వెనుకబడిన ప్రాంతాలకు, కరువు ప్రాంతాలకు ప్రత్యేకమైన పోషణ, ఆదరణ కావాలి మొన్న విజయభాస్కరరెడ్డి ఢిల్లీ వెళ్లినప్పుడు ఎవరో మెషినరీస్ కనబడితే కె ఎల్. రావు గారిని ఆధారం చేసుకుని డ్రిల్లింగ్ రిగ్స్ త్రాగడానికి మంచినీళ్లు అయినా ఏర్పాటు చేసుకొనడానికి అడిగాడు రాయలసీమలో కొన్ని గ్రామాలలో పరిస్థితి మహా దుర్భరం నాగిరెడ్డికి తెలుసు. ఆ గ్రామాలకు ఆడపిల్లను యివ్వాలంటే, ఎవరూ దొరకకపోతే ఆ వూరి పెళ్లి కొడుక్కు ఇస్తారు. మూడు నాలుగు మైళ్లు కడవనెత్తి పెట్టుకొని పోయి నీళ్లు తెచ్చుకోవలసిన గ్రామాలు

వున్నాయి. అందుకని విజయభాస్కరరెడ్డి వాళ్ళని అడిగినాడు. వారు పంపుతా మన్నారు. అందువల్ల, రాయలసీమ విషయంలో నాకూ అంతో యింతో అనుభవం వుంది కాబట్టి వేరుగా చెప్పనక్కర లేదు. మన ఆక్రందనలకు కలిసివచ్చే పరిస్థితి వస్తుందని ఆశతో నేను వున్నాను. కేంద్ర ప్రభుత్వానికి కూడా వారి బాధలు వారికి వున్నాయి. 40 కోట్లు యిస్తాము అన్నారు. ఆ తరువాత దేశానికి ఎన్ని ఇబ్బందులు వచ్చాయో మీకు తెలుసు. ఈడిసరి ప్రొడక్షన్ పర్పసెస్‌కు వినియోగించ వలసింది. మిలిటరీ ట్రెయినింగ్ కొరకు పోవలసివస్తున్నది. ఇప్పుడు వాటి కారణాలలోనికి నేను పోదలచుకోలేదు.

శ్రీ టి. నాగిరెడ్డి:—1962 కి ముందు ఏ మిలిటరీ కారణాలు లేవు. అప్పుడు ఏమి చేస్తువున్నారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కొంత మంది పైరు పండిన తరువాత—గింజ కుదిరిన తరువాత కోసుకుంటారు. కొంత మంది కర్రనాటినప్పటి నుండీ కోస్తాం కోస్తాం అంటూ వుంటారు. ఏమి వస్తుంది. గట్టి కూడా రాదు. 20 సంవత్సరాలు కాదు, 50 సంవత్సరాల క్రిందట స్వాతంత్ర్యం తెచ్చుకున్న దేశాలైనా దేహీ అని అప్పు కొరకు తిరగవలసి వస్తున్నది. అందువల్ల దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలు అయినంత మాత్రంచేత దేశానికి కావలసిన పెట్టుబడి అప్పుడే ఉత్పత్తి అయిపోతుందనుకోవడం పొరబాటు. ఇటువంటి సమయంలో, వెన్నుపోట్ల సమయంలో కుండను బద్దలుకొట్టే పెద్దమనుషులను చూసి ప్రపంచం ఏమనుకోవాలి?

శ్రీ టి. నాగిరెడ్డి:—అప్పటికే క్రైసిస్ వచ్చిందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యిచ్చిన ఎకనామిక్ రిపోర్టులోనే వున్నది.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఎవరో సన్యాసులు వ్రాశారు. (నవ్వులు) ఇంకా మిత్రులు చాలా మంది మాట్లాడారు. పాండురంగారెడ్డిగారు యీ చర్చను ముగిస్తూ చక్కని సలహాలు యిచ్చారు. ఇంకొకటి రెండు డిమాండ్లు నా పేరనే వున్నాయి. హైబ్రిడ్ జొన్న, సజ్జ వాటి గురించి పాండురంగారెడ్డిగారికి హామీ యిస్తున్నాను— రాష్ట్రంలో ఏమూల, ఏ రైతు కావాలని కోరినా అతనికి దొరికే ఏర్పాటు చేస్తాం. మన రాష్ట్రంలో కావలసినంత పండించు కుంటాం. ఈ దినం కే జి. 7 నుండి 10 రూపాయల వరకు వుంది. అలా గాకుండా ఆ విత్తనం కావాలన్న వారికి కొంచెం తగ్గించి యివ్వడం జరుగుతుంది. లిఫ్ట్ యిర్రిగేషన్ క్రింద ఎర్రనేలలో వర్జీనియా పండించడానికి ప్రభుత్వం పరిశోధన చేయిస్తున్నది. దీనిని విస్తరణ చేయాలని వుంది. అగ్రికల్చర్ డిమాండు పై నా మనవి ఒక్కటే—We are beginning to do something. బడ్జెటులో పెద్దపెద్ద అంకెలు కనబడవచ్చు. కాని ఎర్రనేలలో దంగుళాలు తిరగవేసినట్లయితే రాయలసీమ ప్రాంతమంతా virgin land అవుతుంది. 10 మంది రైతులకు బుల్‌డోజర్లు యివ్వలేని స్థితిలో వున్నాం. ట్రాక్టర్లు యివ్వలేక పోతున్నాం. ఎలక్ట్రిసిటీ, ఆయిల్ ఇంజన్లు ఇవేవిలేక యింకా ఎద్దులతోనే సాగు చేయవలసి వస్తున్నది. ఇదంతా beginning కాకపోతే end అని ఎవరైనా అనగలరా?

శ్రీ టి నాగిరెడ్డి.—మీరు వున్నన్నాళ్లూ అట్లాగే వుంటుంది.

శ్రీ పి తిమ్మారెడ్డి —మార్కండేయుడు బ్రతికినట్లు బ్రతుకురాదు. రైతుకు ముదురుతనం లేదు రాముడు వచ్చినప్పుడూ వున్నాడు. కృష్ణుడు వచ్చినప్పుడూ వున్నాడు. కాంగ్రెసు వచ్చినప్పుడూ వున్నాడు. రేపు కమ్యూనిస్టులు వచ్చినా వుంటారు వ్యవసాయం నిరంతరమైన వృత్తి. దీనికి మీ అందరి సహకారం కావాలని కోరుతున్నాను.

Animal Husbandry గురించి ఎక్కువగా చెప్పవలసిన అగత్యంలేదు ఇంతో అంతో చక్కని పని సాటిస్ఫాక్టరీగా కూడ జరుగుతోందని మనవిచేస్తున్నాను. ఇంకా కొన్నిచోట్ల ఫారమ్స్ పెట్టాలని వున్నది. ఇకనామిక్‌గా నడపడానికి కొన్ని అంతరాయాలు వస్తున్నాయి. అక్కడ వారి సలహాలు, సంప్రదింపులు కావాలని మనవిచేస్తున్నాను ప్రశ్నలలోకూడ వచ్చింది, అక్కడ మందు ఆగడం అవుతోంది అందుకు కారణాలు కూడ చెప్పాను తగు చర్యలు తీసుకుంటామని కూడ మనవిచేశాను. పశుగ్రాసానికి సంబంధించి జనరల్ డిస్కషనులో చెప్పారు గ్రేజింగు లాండ్స్ సెపరేటుగా వుంటే బాగుంటుందని చెప్పారు కొన్ని ఏండ్ల క్రితం నేనే చేశాను—ఫారెస్టులో కొత్తరకం సీడ్ తీసుకువెళ్ళి గ్రేజెస్ బ్రీడ్ చేయడానికి ప్రయత్నం చేశాము అప్పుడు పశువులకు యింకా కొంచెం గడ్డి దొరకడానికి అవకాశం వుంటుంది. అడవులలోనుంచి గడ్డి తెచ్చి గ్రెయిన్ స్టోరేజి మాదిరిగా పెట్టుమని నల్లగొండ, రాయలసీమ అటువంటి చోట్ల పెట్టాలని వుంది. క్రిందటి సంవత్సరం కరువు వచ్చినప్పుడు బెయిలింగ్ మెషీన్స్ కోసం ఇండియా అంతా వ్రాస్తేకూడ బెయిలింగ్ ఆపరేటస్ దొరకలేదు ఆ ప్రయత్నాలన్నీ చేస్తాము ఫిషరీస్ గురించి గౌరవనీయ రామస్వామి గారికి సుస్తీగా వున్నందువల్ల నేనే ఆ డిమాండు మువ్ చేశాను, ఫిషరీస్ యీజ్ ఎ వెరీ పొటెన్షియల్ సబ్జక్ట్ ఇన్ అవర్ స్టేట్. పది ఏండ్లు క్రితం నాకు కొంతమంది అమెరికన్ స్పెషలిస్టులు చెప్పారు. ఆంధ్ర కోస్టులో దాదాపు 40-50 మైళ్ళ వెడల్పులో చక్కని చేపలు వున్నాయని చెప్పారు. తెలివిగలవారు—కొంత మందికి భక్తితో, కొంత మందికి భయంతో, కొంతమందికి లౌకికంతో పనులు జరుగుతాయి. లౌకికంతో మదరాసు కోస్టులో పని జరిగింది డీప్ సీ ఫిషింగ్ వచ్చింది. భయంతో కేరళ కోస్టులో జరిగింది అక్కడకు నార్వేమున్నగు ప్రాంతాలనుంచి సలహాలు వచ్చాయి. అంతకంటే ఎక్కువ చేపలు వుండే కోస్టు ఆంధ్ర కోస్టు. ఇక్కడికి యింకా రాలేదు. బెదిరించేవానికి, లౌకికంగా వుండేవానికి ముందరపంక్తిలో తిండి పెడితే కడపటివారికి కూడ రానీయండి—వస్తుంది. ఈ కోస్టులో ఫిషింగు ఫెసిలిటీస్—విస్తారంగా వున్నాయి. దానిని డెవలప్ చేయడానికి యీ ఏడెనిమిదేండ్లనుంచి ప్రభుత్వం ప్రత్యేక ప్రయత్నాలు చేసింది కేంద్ర ప్రభుత్వం కూడ సహాయపడిందని మనవిచేస్తున్నాను. నైలాన్ నెట్స్, పవర్ బోట్స్—నేను వున్నప్పుడు పవర్ బోట్స్ కట్టాలని బిల్ట్ చేయిస్తే వాటికి మెరీన్ ఇంజన్స్ కావలసివచ్చింది. అవి మన దేశంలో ఆనాడు మాన్యుఫాక్చర్ అయ్యేవి కావు ఇతర దేశాలనుంచి రావడానికి రెండు మూడు సంవత్సరాలు పట్టింది. ఈదినం మెరీన్ డీసిల్ ఇంజన్లు యీ దేశంలోనే తయారవుతున్నాయి. ఇట్ హాజ్ జస్టు టు పేక్ ఎస్పీడ్ నౌ, ఎక్కువ బోటులు బిల్డ్ చేయిం

చాలి. ఆ వృత్తి చేసుకునేవారు నిరాధార జీవితంలో వున్నారని మనవిచేస్తున్నాను. సముద్రం మీద ఏ కాలమైనా, ఏ ఋతువైనా గోచీ పెట్టుకొని పసిబిడ్డల దగ్గర నుంచీ సముద్రం మీద నాలుగైదు మైళ్లుపోయి ఇంటికి తిరిగివచ్చేవరకు ఏమైనాదో తెలియని పరిస్థితిలో వారు వృత్తి సాగిస్తున్నారు. వారి జనాభా ఏమి అవుతోందో కూడ తెలుసుకోడానికి వీలులేకుండా వుంటున్నది. కొంచెం వయస్సు వున్నవారికి తెలుస్తుంది — ఇదివరకు చేపలు పట్టుకునేవారు బ్రతికారా, చచ్చారా అనే న్యూస్ కూడ వుండేది కాదు. ఈ మధ్యనే సముద్రంమీద నాల్గు బోట్లు వెడితే పదిమంది కనబడటం లేదని అప్పుడప్పుడు వార్తా పత్రికలలో వార్తలు వస్తున్నాయి. భారత ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రభుత్వం కాని ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నది. మన స్టేటులో 10-18 లక్షల మంది చేపలు పట్టే జనాభా వుంది. ఈనాడు చేపలు పట్టే కులం నుంచి కూడ మనం ఒక శాసనసభ్యుని యిక్కడ పెట్టుకోగలిగాము. అందుకు నేను గర్వపడుతున్నాను. కాంగ్రెసు సంస్థ చేపలు పట్టుకునే కులంనుంచి కూడ ఒక అభ్యర్థిని ప్రజానీకం సౌహార్ద్రితతో శ్రీ లక్ష్మణరావుగారిని గెలిపించారు. నాకు చాల సంతోషంగా వుంది. మత్స్య పరిశ్రమకు ప్రత్యేకమైన సహాయం చేయాలనే ఆలోచన వుంది. ఇన్‌లాండ్ ఫిషరీస్‌కు ట్రిమెండస్ పొటెన్షియాలిటీస్ వున్నాయి. చేపలు తినడం అందరికీ తెలిసినదే కాని చేపల అభివృద్ధికి ఎట్లా తోడ్పడాలనే సంగతి స్వరాజ్యం వచ్చేవరకూ ఎవరికీ లేదు. చేపలు తినడానికి సంబంధించినవారు అభివృద్ధి చేయాలనే ప్రయత్నం ప్రారంభం చేసిన తరువాత, ఏమి చేయాలి, ఎట్లా చేయాలనేది తెలుసుకోడానికి కొంత కాలం పట్టింది. చేస్తున్నాము. ఇంకా ఎక్కువ చేయాలనే వుద్దేశం. పొరపాట్లు ఏమైనా వుంటే — గౌరవ సభ్యులు కొన్ని సలహాలు యిచ్చారు. వ్యక్తిగతంగా వుండే వాటిని గురించి నేను జవాబు చెప్పదలచుకోలేదు. దానికి బహుశః వేరేసైపు కావచ్చు గాక. ఈ ఫిషరీస్‌కు సంబంధించి చేయవలసిన కార్యక్రమం కూడ చాలవుందని మనవి చేస్తూ రామస్వామిగారు యీ డిపార్టుమెంటును నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి ఏమి చేయాలి, ఎంత యివ్వాలనేది కాబినెట్‌లో మా అందరికీ తెలిసిన విషయం కాబట్టి మనవిచేస్తున్నాను. మన ప్రభుత్వం యీ ఫిషరీస్‌కు సంబంధించి పెద్దెత్తున అభివృద్ధికి తీసుకురావాలని, ఆ వృత్తిలో బ్రతికేవారికి ప్రత్యేక సౌకర్యాలు కలుగ జేయాలని, వారికి నెట్స్, బోట్సు మున్నగునవి కల్పించాలని, వారికి ఒక కార్పొరేషను పెట్టాలని, ఇతర దేశాలనుంచి సహాయం సంపాదించుకొని, మన స్టేటులో కాకినాడ కావచ్చు మచిలీపట్టణం కావచ్చు వాడ్రేవు దుగ్గపట్టణం, విశాఖపట్టణం, కళింగపట్టణం కావచ్చు — ఏదైనా యీ ఫిషరీస్ అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పెద్ద సంకల్పంలో వుందని మనవిచేస్తున్నాను. అగ్రికల్చరుకు, పశుశాఖకు, ఫిషరీస్‌కు సంబంధించి చెప్పవలసిన జవాబు కాదు యిది. వారు చేసిన సూచనలకు కృతజ్ఞతా పూర్వకంగా, ప్రభుత్వం చేయదలచుకున్న పనులగురించి తమ ఎదుట చెప్పడం జరిగింది.

శ్రీ టి నాగిరెడ్డి:— జనరల్ ఉపన్యాసము, బాగానే వుంది. కాని మేము చేసిన కొన్ని సీరియస్ క్రిటిసిజమ్స్‌కు అయినా కనీస సమాధానం రాకపోతే — మినిమం ఆఫ్ రిప్లయి — యీ డిమాండు మీద మేము యిచ్చిన క్రిటిసిజంగాని, అడ్మినిస్ట్రేటివ్

లాప్సెస్‌గాని, జరుగుతున్న కొన్ని ప్రధానమైన లోపాలగాని-యీ సీరియస్ క్రిటిసిజం మీద ప్రభుత్వ అభిప్రాయం ఏమిటి? What is its opinion? For example, we have placed before you as to how a Director who was once Director, was removed and another I A S Officer was put in as Director, because there were some criticisms against him There was some enquiry going on certain malpractices ఎంక్వయిరీ జరుగుతూ వుండగానే ఆ ఐ ఎ ఎస్. ఆఫీసరును తీసేసి యీయన మళ్ళా ఎట్లా డైరెక్టరు అయ్యారని ఒక డైరెక్టు క్వశ్చను వేస్తే—ఆయనను తీసేసినది కొన్ని కారణాలు ఎంక్వయిరీ అవుతుండగానే ఆయన మళ్ళా డైరెక్టరు అయిపోయాడు. ఎట్లా అయ్యాడు? ఇంత పెద్ద ఉపన్యాసం మత్స్య పరిశ్రమగురించి, దాని డెవలప్‌మెంటు గురించి యిచ్చినంత మాత్రాన, ఎట్లా డెవలప్ అవుతుందని మా ప్రశ్న. దానికి సమాధానం కావాలి కదా

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఒక ఉద్యోగస్థుడే కాదు, అసలు మేము డబ్బు యివ్వాలి కదా.

శ్రీ టి నాగిరెడ్డి :—హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు, ఒక ఉద్యోగస్థుడు కాదు

శ్రీ పి తిమ్మారెడ్డి:—ప్రభుత్వం నెససరీ ఫినాన్సెస్ ప్రొవైడ్ చేయాలి కదా ప్లానులు, స్కీములు .

శ్రీ టి. నాగిరెడ్డి:—ప్రొవైడ్ చేస్తే తినేస్తారు, ఏమిటి ఉపయోగం?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—దీనికి కావలసిన పథకాలు తయారుచేశారు ఉద్యోగుల మీద అంటే శాసన సభలో ఏదో అకిృసు పెట్టుకొని రక్క-సిమాదిరి కూర్చొని మామూలు మానవ మర్యాదలకూడ పాటించకుండా వ్యక్తులను గురించి .... .

Sri T Nagi Reddy .—I protest very seriously, Sir.

నేను రెండు విషయాలు చెప్పాను. ఇప్పుడు ఒకటే తమదృష్టికి తెచ్చినది. రెండవది. ఒక అసిస్టెంటు డైరెక్టరు మీద చార్జెస్ వుండగా 1965 అక్టోబరులో-ఛార్జెస్ డిపార్టుమెంటుకు వచ్చివుండగా, ఆ విషయంలో ఏమీ చర్య తీసుకోకుండా ఆయనను డైరెక్టరుగా ప్రమోట్ చేశారు. ఎట్లా చేశారని అడగవద్దా? ఇంతకంటె సీరియస్ డిఫాల్కేషన్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీ ఏమైనా వుందా? డైరెక్టరు అయితే నేమి, అసిస్టెంటు డైరెక్టరు అయితేనేమి—రెండు పోస్టులు యిట్లాగే వుంటే చార్జీసు నిజమో, కాదో, అలాంటి ఛార్జస్ వున్నాయా, లేదా, ఎంక్వయిరీ జరిగిందా లేదా, రిపోర్టు వచ్చిందా లేదా, వచ్చివుంటే నిర్ణయం తీసుకున్నారా తీసుకోకుండానే ఎందుకు ప్రమోట్ చేశారనేది చెప్పకుండా—ఒకరి మీద ఎంక్వయిరీ జరుగుతూ వుండగానే ఆయనను తీసుకువచ్చి డైరెక్టరుగా ప్రమోట్ చేసిన యీ సంగతి చెప్పకుండా కోటి రూపాయలు యిస్తామంటే ఎందుకు గంగలో పోయనా? ఇవ్వవద్దు అని చెబుతున్నాము ఇస్తే ప్రమాదమని చెబుతున్నాము.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అనేక కారణాలతో ఎలిగేషన్స్, కంప్లయింట్స్ వస్తూ వుంటాయి. ప్రైమాఫేసి అనుమానం వున్నప్పుడు యాంటి కరప్షనువారో,

డిపార్టుమెంటువారో ఎంక్వయిరీ చేయడం జరుగుతూ వుంటుంది. వచ్చినవాటి నేరమును బట్టి ఒకసారి సస్పెండు చేయవలసిన అగత్యం వుంటే సస్పెండు చేయడం జరుగుతూ వుంటుంది ఉద్యోగస్తుని కంటిన్యూ చేసి విచారణ చేయాలంటే, కంటిన్యూ చేసి, తప్పులు వుంటే తగు చర్య తీసుకోవడం జరుగుతోంది. Traitors అని చెప్పేసి వ్రాతలు వ్రాస్తున్నా, చేతల్లో చూస్తున్నా కూడా ఆ మనుష్యులను కూడా మనం ఈ దేశంలో అధికారంలోనికి వచ్చేదానికి అవకాశం ఇచ్చినాము. ఎందుకంటే - అది రుజువయ్యేంత వరకు—అధ్యక్షా, మీకు మనవిచేస్తున్నాను—రుజువయ్యేంతవరకు —.

శ్రీ టి నాగిరెడ్డి:—మీరు ఒక enquiry committee వేసారు. 1961 లో enquiry జరిగింది దాని ఫలితంగా depromote చేసారు. Warning ఇచ్చారు తరువాత డైరక్టరు అయినారు, కాగానే charges వచ్చాయి మరొక I A S ఆఫీసరును పెట్టి ఈయనను తీసుకువెళ్లి కాకినాడ పోస్టు వేసారు ఎందుకు ఇక్కడ enquiry జరుగుతూండగా ఇక్కడ ఉంటే ప్రమాదమని, Enquiry జరుగుతూండగానే ఆయనే మరల డైరక్టరుగా వచ్చాడు. మీరు traitors సంగతి మాట్లాడారు - ఇంత corruption, nepotism, favouritism ఉంటూంటే ఒకటిన్నర గంటలసేపు అభివృద్ధి గురించి చెబుతూంటె ఎట్లా? నేను చేసిన charges రైటా, రాంగా?

If they are wrong, you give me a punishment, haul me up before the Assembly, if I am right, give me an answer.

శ్రీ పి తిమ్మారెడ్డి.— శాసనసభలో వచ్చే సూచనలు, విమర్శలు...

Mr Speaker —The Agriculture Minister has promised to hold one non-official session

Sri T Nagi Reddy —That will be no use It is no good The non-Official section, if it does not go into cases of nepotism, favouritism and corruption, with a bang, I can tell them that everything will be a waste Not only that I gave an example. వారి రిపోర్టునుంచే తీసి చెప్పాను. చేపలపట్టి ఒకచోటినుంచి మరొకచోటికి తీసుకుపోవలసిన vehicles కు సంవత్సరానికి పది రోజులు మాత్రమే చేపలు తీసుకుపోయారు; మనుష్యులను 95 రోజులు తీసుకుపోయారని లెక్కవేసి చూపించాను. ఆ లెక్క రైటా, రాంగా? ఇంత కరప్షన్ జరుగుతూంటే కోట్లు ఖర్చు చేస్తామంటే ఎందుకు? Why should we give you a chance to spend another crore of rupees?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—సూచనలు, సలహాలు, విమర్శలు ఎన్నో చెప్పారు, వెంటనే ఏమి చర్య తీసుకుంటామో ఇక్కడే జవాబు చెబుతామా? కాగితాలు మూసుకుని మీ మొగము ఎప్పుడూ చూడకుండా ఇంటికి పోతామా? మీ విమర్శనలను పరిశీలన చేయించి correct చేసుకోవలసినది ఉంటే correct చేసుకుని ఎవరి తప్పు ఉంటే వారిపై చర్య తీసుకుని మరల కలుసుకున్నపుడు ఏమైనా ఉంటే చెప్పడానికి తయారుగా ఉన్నాము.

శ్రీ టి నాగిరెడ్డి:—వారి బడ్జెటు డిమాండులోనుంచే వారు ఇచ్చినదానిలో నుంచే ఒక్కొక్కటి వేరువేరుగా subject by subject అందులో జరిగే ప్రమాదకరమైన ధోరణులు చూపించాను. Seed collection గురించి చూపించాను వాటి లెక్కలలో ఉండే ప్రమాదం చూపించాను. లైసెన్సింగ్ స్కీములో ఏ విధంగా అంచనాలున్నాయో ఆదాయం increase కావడం లేదో చూపించాను, ఏ విధంగా కరప్షన్ హెచ్చుగా ఉన్నదో దృష్టాంతం ఇచ్చాను, Transport సంగతి చెప్పాను రెఫ్రిజిరేటర్ల సంగతి చెప్పాను, ఇంత చెప్పిన తరువాత, ఎంత కరప్షన్, nepotism ఉన్నదో example after example చెబితే ఒక్కటి right అని కాని అబద్ధం అని కాని చెప్పవచ్చును కదా, అసత్యమనండి—that is good, నేను చెప్పినదానిలో సత్యం ఉంటే ఏమి చర్య తీసుకుంటారో కనీసం చెప్పండి

శ్రీ పి తిమ్మారెడ్డి:—చిన్న విషయం మనవిచేస్తాను ప్రభాకరరావుగారు చెప్పబోయారు చేపలు అమ్ముకునేవారు చేపలతో పాటు మనుష్యులను తీసుకుపోయేట్లు, మరల తీసుకు వచ్చి ఇంటికి వదిలేట్లు ఉన్నది.

శ్రీ టి నాగిరెడ్డి:— అందుకే answer ఇవ్వాలని అడిగింది. ఇది మీరు నిజమని నమ్ముతున్నారా? 17 vehicles లో—

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:—తమరు చెప్పారు; బాధ్యతతో చెప్పారు బాధ్యతతో చెప్పినపుడు విషయం చూడాలి కదా.

శ్రీ టి నాగిరెడ్డి —ఈ ఉదయం చెప్పాం కదా.

Can't the Department give us even figures? Why is the department in existence? Throw it out

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి·— అంత సులభంగా ఎట్లా ఇటువంటి allegations? మామూలు criticisem అంటే అది వేరు Particular Director పై కొన్ని allegations చేశారు. Why should Mr Nagi Reddy feel that we do not look into that?

Sri T Nagi Reddy —I agree I have given certain facts which are there in his demand After all, every departmental head is here. They can in a matter of few minutes say whether what I have said is right or wrong, so far as my figures are concerned.

Sri K Brahmananda Reddy —They will be helpful Certainly when the hon Member has given facts and figures they will be help-ful in processing it. ఎంత చెప్పినా, వాటికి ఇప్పుడు ఉన్న అధికారం కంటే ఇంకా ఎక్కువ అధికారం ఇచ్చినా he cannot straightway say anything. It is not possible. Even if he says something in a hurry, we may not be able to implement it Therefore, what we should do is, when hon Members allege certain things with some responsibility, naturally, it is for the department an dfor the Minister concerned .

Sri T Nagi Reddy —Not this Department please. This department will not be able to do any justice to anything that I have spoken I would like an independent department to enquire into the whole question నేను ఎవరి మీద నేరం ఆరోపించానో ఆ డిపార్టుమెంటుకిచ్చినా నేరాల మీద జడ్జిమెంటు ఇస్తుందా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — నేరస్తుణ్ని enquiry చేయాలని అంటామా — అనము. ఎవరిపై నేరాలు ఆరోపించారో, ఆయనే enquiry చేయాలని అనము.

శ్రీ టి నాగిరెడ్డి — ఆయనను పెట్టిన మంత్రిగారిని enquire చేయాలి అంటారు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మరొకమంత్రిగారే చేస్తారు; అందులో ఏమి ఉన్నది?

Mr Speaker —The hon Member made some serious legations against the conduct of a particular officer

Sri T Nagi Reddy —Not only against the officer. I made serious allegations even subject-wise, on a number of administrative factors-

Mr Speaker·—That is what I say. In support of his allegations, he has quoted certain figures and some facts What is it he wants the Minister to do?

శ్రీ టి నాగిరెడ్డి:—కనీసం ఒకటి, రెండు విషయాలలో ఇమీడియట్‌గా డిపార్టుమెంటు వారిని అడిగి చెప్పలేరా? నేను లెక్క ఇచ్చాను. ఆ లెక్క రైటా, కాదా? రైటయితే సమాధానం ఏమిటో అడిగి రెండు నిముషాలలో అది చెప్ప లేరా?

Mr Speaker —When he raises all these complaints and makes allegations, naturally he makes allegations with the object of bringing to the notice of the Government the serious lapses on the part of the officer

Sri T Nagi Reddy —I would not have done..

Mr Speaker —And the hon Member expects the Government to take action immediately. That is his object

Sri T Nagi Reddy —Yes, that is the object.

Mr Speaker —If that is so, the Minister is saying · 'I will certainly go through all these allegations and have an enquiry conducted into the whole thing and come before the House again'. He says he will place the whole information before the House. What else does he want him to do?

Sri T. Nagi Reddy —I want them to give answer at least for one thing 1961 లో 1965 లో వరుసగా ఒక దాని ప్రకారం ఒకటి జరిగే సందర్భంలో దానిపై enquiry జరుగుతూంటే—This is probably a

second enquiry—అక్కడ ఉండే ప్రమాదకరమైన పరిస్థితిలో ఎందుకు ఆయనను తిరిగి తెచ్చి పెట్టారో చెప్పలేరా? మంత్రి వర్గం చేసిన పనే కదా?

That is what the Minister ought to have done and not the Department My charge is against the Minister that has been ruling this Department

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Agriculture, forests, animal husbandry ఇటువంటి స్పెషల్ డిపార్టుమెంట్స్ విషయంలో competent officer ఉంటే డిపార్టుమెంటు వాడయితే మంచిదనే అభిప్రాయం ఉంది. వెనుకటి కాలంలో Director of Agriculture కూడా I. A S. వాడుండే వాడు. I. A. S. is not a panacea for all the ills.

Sri T Nagi Reddy -He had been to Japan as a special trainee.

Sri K Brahmananda Reddy —He has been Director for sometime, for more than 2 years It is not as if with a view to-before that, the present gentleman was the Director.

Sri T Nagi Reddy —For how many months ?

Sri K Brahmananda Reddy —I do not know for how many months.

Sri T Nagi Reddy —Immediately he became Director, there were charges against him and he was removed and somebody else was put.

Sri K. Brahmananda Reddy —He may say hundred things What is the use of merely alleging certain things Now I can only say, whatever the hon Member said will be borne in mind by the Minister and the Department and they will see what should be done

శ్రీ టి నాగిరెడ్డి:—ఆయన డైరక్టరుగా ఉంటే తీసివేసి ఎవరిపై charges ఉన్నాయో వానిని డైరక్టరు చేస్తారా? ఆయనను జపాన్ ఎందుకు పంపారు? ట్రయినింగ్ ఎందుకు ఇప్పించారు?

Sri K. Brahmananda Reddy —But here in this country, there is no system of bringing a man into an arena and punishing the man in public There is nothing like that, whatever he may say.

శ్రీ టి నాగిరెడ్డి:—మీరు strictures పాస్ చేసి మీ గవర్నమెంట్ ఎంక్వయిరీ పెట్టి జరుపుతూండగా మీరే ఆయనను ప్రమోట్ చేస్తారా? అది ఒక పద్ధతేనా?

I do not know whether in this country alone there is such a method as this.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మీరికి ఎన్నిసార్లు మాట్లాడినా అదే.

శ్రీ టి. నాగిరెడ్డి:—ముఖ్యమంత్రిగారికి తెలియదు—ప్రశ్నలను పంపి 12 రోజులైనది—తమ ద్వారా పంపాను.

Mr Speaker —What is it he wants the Minister to do ? Does he want him to make an enquiry ?

Sri T Nagi Reddy —I may tell Sir, what type of work is being done ప్రశ్నలు పంపించి 12 రోజులైనది ఇక్కడనే యీ డిపార్టుమెంటులోనే దొరికే అంకెలేనా ? మీరా ? మీరు అనంతపురం పంపించి యెంక్వయిరీ చేసి తెప్పించారు ఎక్కడకో కడపకు పంపించి తెప్పించారు. ఖమ్మం పంపించి తెప్పించారు. ఈ దినమే కదిరినుంచి యిన్ఫర్మేషను తీసుకువచ్చి ఆన్సరు యిచ్చారు ఈ డిపార్టుమెంటులో దొరికే ఆన్సరుకు 12 రోజుల వరకు యిక్కడికి ఆన్సరు రాదా ? అంటే యేమి గూడుపురాణీ జరుగుతుందని, యెన్ని ఫైల్సు అక్కడ నుంచి లేపుతున్నారని. Why did it not come ? That is why I am very much surprised that the answer did not come I am very much surprised even now, after this debate, they could not give me simple answers Why should they not ? Therefore, చాలా పెద్ద గూడుపురాణీ జరుగతున్నది కనుక తాత్కాలికంగా నైనా సరే డబ్బు శాంక్షను చేయవద్దు. యెంక్వయిరీ అయినాక తరువాత చేయండి అంటున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —యేదో చెబుతారే ఎవరిపైననో అలిగి యేదో చేసినట్లు ఒకవేళ డైరెక్టరు చెడ్డవాడు అనేటటువంటి అభిప్రాయం తమకు ఉండవచ్చు మీ అభిప్రాయాన్ని నేను కాదనడం లేదు. దానిలో కొంత నిజం వుండవచ్చు. కొంత నిజం లేకపోవచ్చు యేదయినా అది విచారణ చేస్తామని చెప్పాను. దానికి ఫిషరీసు డెవలప్‌మెంటు డబ్బుకు సంబంధం యేమిటి ? కాబట్టి నేను మనవి చేసేది మీరు చెప్పినారు మేము వింటున్నాము కదా వింటున్నప్పుడు నేచురలుగా ప్రభుత్వం యేమి జరిగింది, యేమి జరగలేదని ఆలోచన చేస్తాము కదా. చేస్తామని కూడా మంత్రిగారు చెబుతూండిరి. మరి అదే పట్టుకుని యిప్పుడే నరకండి, కొట్టండి అంటే యెట్లా ? అది ఒప్పుకాదండి. ఒకవేళ తిమ్మారెడ్డిగారు నరకాలన్నా ....

శ్రీ టి. నాగిరెడ్డి —యాంటీ కరప్షను జరుగుతున్న యెంక్వయిరీ కూడా నీరు అధికారంలో ఉంటే సక్రమంగా జరగదు, ఫైల్సు సక్రమంగా రావు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అవన్నీ కూడా ఆలోచిస్తారండీ.

శ్రీ టి నాగిరెడ్డి —థాంక్యూ.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇంతసేపు యీ సమస్య వచ్చిన తరువాత వ్యవసాయ మంత్రిగారు ఒకసారి తేల్చిపారేశారు చీఫ్ మినిష్టరుగారు ఆలోచిస్తామని చెప్పారు. మళ్ళా దానిని న్యూట్రలైజు చేసి పారేశారు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —యేమి చేశాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఉండవచ్చు, ఉండకపోవచ్చు, గవర్నమెంటు యేమయినా చేయవచ్చుఅని లైటరు వెయినులో అంటే అసలు యీ హవుసుకు సీరియసునెస్సు ఉందా ?

Sri K Brahmananda Reddy.—Certainly

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మేము చెప్పినవాటికి యేమయినా విలువ ఉందా ? చార్జెసు తీసుకువచ్చి చూపిస్తూ ఉంటే యాంటీ కరప్షను డిపార్టుమెంటు యెంక్వయిరీ చేస్తుంటే ఆ ఆఫీసరునే కంటిన్యూ చేయడానికి కావలసిన వ్యవహారం అంతా ఆర్గ్యుమెంటు చెబుతూంటే మేము యిక్కడ మాట్లాడడం యెందుకు ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి .—వారికి తెలియక చెబుతున్నారు. యే సి బి యెంక్వయిరీ ఉందో లేదో నాకు తెలియదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఉన్నదండి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఒకవేళ ఉంటే. What the A C B does is they send a preliminary report ఆ ప్రెలిమినరీ రిపోర్టును బట్టి Whether the officer should be continued or suspended and all that will be determined ఉన్నటువంటి పద్ధతి యేమిటంటే యెక్కడైనా యెలిగేషన్సు వచ్చినప్పుడు దే ఆర్ సెంట్. ఎ సి బి యెంక్వయిరీ చేస్తుంది. ప్రెలిమినరీ యెంక్వయిరీ చేసి ఒక రిపోర్టు పంపిస్తారు. అట్లా ఒక్క పేరే కాదనుకోండి, అనేకమంది దానిని యేమి చేస్తారు ? నేచరాఫ్ ది రిపోర్టును బట్టి. యెలిగేషన్సు, వారికి వచ్చినటువంటి ప్రూఫు వగైరాలను బట్టి This is a matter in which the officer has got immediately to be suspended and put out of work, whoever it is.. అనేది చెబుతూంటారు. అది చెప్పినప్పుడు యిమ్మీడియటుగా సస్పెండు అయిపోతాడు. Whoever he is. లేకపోతే ఊరికే సీరియసుగా లేకపోయినప్పుడు The other departmental enquiry will go on My submission is, it all depends on what the A.C B. report reveals

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మీరు చెప్పిన మాట మా చుట్టాన్నే వేస్తే. యేసీబీ లో నా చుట్టాన్నే వేస్తే ? నామీద యెంక్వయిరీ చేయడానికి నా చుట్టాన్ని వేస్తే ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ·—అట్లా యేమీ ఉండదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మీరు కొంత యెంక్వయిరీ చేయండి Please enquire ఆ మాట అంటే వదిలేస్తాము

Sri K Brahmananda Reddy —I will also look into—whether a special relative of his is put to enquire I will see. That matter also I will see into it.

Sri T Nagi Reddy —When there is an enquiry going on against 3 or 4 people, he is a relative of one them

Mr. Speaker .—If the man who is enquiring into the matter is a relative of the officer, please see that the matter is entrusted to some other person.

Sri K Brahmananda Reddy ·—Most certainly, Sir I will look into that, Sir.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు :—అధ్యక్షా, వ్యవసాయ పద్దుమీద సమాధానం యిస్తూ వ్యవసాయమంత్రి గారు చాలావరకు బాలెన్స్డుగా సమాధానం యిస్తున్నారని వింటూనే ఉన్నాము ఆ సందర్భంలో నాగిరెడ్డిగారి ఒక యింటరుపిటేషనుకు సమాధానం చెబుతూ వారు దేశంలో ట్రెయిటర్స్ను పవరులోనికి రానివ్వడం జరిగింది అని యాక్స్ప్రెషను వేశారు అన్నారు. స్పష్టంగా అన్నారు ఈ దేశంలో ట్రెయిటర్సునుకూడా పొలిటికలు పవరులోకి తీసుకురావడం "They have been allowed to come into political power" అన్నారు సరే వారు బాలెన్సు తప్పి అని ఉంటారు యే పార్టీ ట్రెయిటరు, యెవరుకాదు, అనే సమస్యలోకి పోనక్కరలేదు ఒక పార్టీకి సంబంధించిన ప్రభుత్వంగా ఉన్నారు వారు, తక్కిన పార్టీలు కూడా ఉన్నాయి. కాని మీరు అనేటటువంటిది ఒక పొలిటికలు పవరులోకి వచ్చినట్లు అయితే దేశంలో సోదర ప్రభుత్వంగానే ఉన్నారుకదా ఈ భారతదేశంలో సోదర ప్రభుత్వానికి లీడింగు పార్టీగా ఉన్నటువంటి ఒక పార్టీని ట్రెయిటర్సును కూడా రాజకీయ అధికారంలోకి తేవడం జరిగింది అనే పద్ధతిలో కామెంటుచేయడం అది మన పార్లమెంటరీ సాంప్రదాయానికి సరిగా ఉండదనిచెప్పి. యిది మన పద్ధతికి, మన రూల్సుకి హౌసుకు ఉండవలసిన హుందాతనానికి భిన్నంగా, భంగంగా జరిగిందని భావిస్తున్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—వారు అన్న ఉద్దేశ్యము అట్లాకాదు

Sri G Sivayya —It is not his interpretation, Sir. It is on record

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి .—మీరు కూర్చోండి, వింటూనే ఉన్నాను. ఫర్ యిన్‌స్టెన్స్ యీ దేశంలో మహాత్మాగాంధి లాంటి మహనీయుని ఇన్ని వేలమంది సభలో ఒకడు వచ్చి చంపినప్పటికి 5 సంవత్సరాలు విచారణచేయవలసి వచ్చింది. అట్లాగే యీ దేశంలో కొంత మరి యే పద్ధతి యెవరికి మనం యెట్లా ఉన్నప్పటికిని యీ దేశంలో యీ పద్ధతి ఉంది, ప్రజాస్వామికం ఉంది అనేమాట మాట్లాడేదే గాని వేరే యేమీలేదు

Mr. Speaker :—Let us hear from the Minister వారు యే ఉద్దేశ్యంతో చేశారో వారిని అడిగే తెలుసుకుందాము

శ్రీ పి తిమ్మారెడ్డి —అధ్యక్షా, నేను మనవిచేసినది అయ్యా, ఎలిగేషన్సు పెట్టినంతమాత్రాన అతను తప్పుచేసినాడు అనుకోవడం పొరపాటు నాగిరెడ్డి గారు యేదో యీ దేశంలో కొంతమంది అధికారానికి వచ్చిన వారందరిని ట్రెయిటర్సు అని ఇట్లా అని అట్లా అని అంటున్నారు I would like even the record to be gone into I said in this country some people are called traitors and even such people also are in power That is what I said Some people are saying and writing

Sri T Nagi Reddy —I am not worried of what others think of other people, because the truth of every statement will be proved in future. But that statement certainly ought not to have come from the Minister. It is for him to do, as he likes.

Thimma Reddy —I must submit that when it concerns an officer and when the matter is under enquiry, I am only sorry, such serious discussion should go on If he is proved to be clean and if it has been outside, he would to have sued for damages

Sri T Nagi Reddy :—Nothing, Sir. That has taken place in 1961 Government itself has passed strictures against him and even after that he became Director They removed him from power as Director Their own record proves as to what I am saying I am not talking from my hat I am basing myself on the record.

Sri K Brahamananda Reddy — It is not said that he is talking from his hat

ఆ మాటలన్నీ చెప్పడం జరిగింది. దానికి సమాధానం ఇవ్వడం జరిగింది. మళ్ళా అదే అప్పీలు చేసుకోవడం యెందుకు? వారు యేమీ అనలేదు. వారు అన్నది జనరలు ఒపిన్నిపులు.

శ్రీ టి. నాగిరెడ్డి.—అట్లా ఉంటే నా అభ్యంతరం యేమీలేదు అనుకొండి అది రికార్డులో ఉంటేనే మంచిది

It is good that such statement as these should be on record for me to speak in future.

Mr Speaker —I will go through the entire record I will also hear the tape-recorder If there is anything objectionable, I will get it expunged Meanwhile, I will request the Press people not to publish in tomorrow's paper. Are you satisfied? It will not be published in papers. In the meantime, I will go through the proceedings and hear the tape-recorder If there is anything objectionable, I will expunge it. You need not worry about that.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, మన మంత్రిగారు యిప్పుడు యేదయితే రైతుల గురించి చెప్పారో చాలా బాగా ఉండినది మేము యెంతో సంతోషించాము. వారి యొక్క కష్టాలను అదంతా కూడా నిజంగా బాధగా ఉన్నట్లుగా మాట్లాడారు దానిలో చెప్పేది యేమిటంటే నిజంగా యెప్పుడైతే మంత్రిగారికి అటువంటి ఆవేశము ఉన్నప్పుడు గవర్నమెంటు వేస్టులాండ్సు, పోరంబోకు, గైరాను యేవయితే ఉన్నాయో అవన్నీ యిచ్చి, వారికి అప్పు యేదయితే యిచ్చారో అది యివ్వడానికి చాతకావడం లేదు రైతులకు కావలసినది యిచ్చి పంటలు పండించడానికి సహాయం చేస్తే బాగుంటుంది

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—అధ్యక్షా, ఫారెస్టు డిమాండు మీద దాదాపు 10 మంది గౌరవసభ్యులు అనేక సలహాలిచ్చారు వుండే కొన్ని ఇబ్బందులను గురించి తెలవిచ్చారు. అందరికి నా కృతజ్ఞతలు తెల్పుతున్నాను కొన్ని విషయాలు మాత్రమే వారు ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చారు. Reserve forests చేసేటప్పుడు గ్రామాలకు దగ్గిరగా boundary line వేస్తున్నారని, ప్రజలనుఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. Estates abolish అయిన ఏరియాస్‌లోనే reserve forests వేయడము

జరుగుతుంది వెంకటగిరి జమీందారీ ఏరియాలోను, పుత్తూరు ఏరియాలోను చిత్తూరు లోని సెటిల్‌మెంటు ఆఫీసరు ఇవన్నీచూస్తూ, Settlement Officer, District Forest Officer ఇద్దరు కలసి దీన్ని గురించి వచ్చిన ఆక్షేపణలు విచారించి గ్రామ వసతులకు కావలసినంత మినహాయించి చేయడము జరుగుతోంది. సామాన్యముగా జిల్లాపరిషత్తుల వారికి, పంచాయతీసమితుల వారికి పంచాయతీ సర్పంచ్‌లకు, గ్రామాధి కారులకు అందరికి నోటీసులు ఇచ్చి ఏమైన ఆక్షేపణలువుంటే తెల్పుకోవాలని చెబు తున్నారు. అలా తెల్పుకోడానికి అవకాశము వుంది. ఈ కార్యక్రమము ఇంకా పూర్తికాలేదు ఆ అవకాశాన్ని పురస్కరించుకొని ఆక్షేపణఉంటే వారికి తెల్పుకో వచ్చు అక్కడకూడ జరగకపోతే ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తే ఆ ఇబ్బందులను సవరించడానికి ప్రభుత్వము వెనుకాడదని మనవిచేస్తున్నాను అడవి సంపద కొంత వరకు దొంగతనముగా పోతున్నది. పీరు, అడవికి సంబంధించిన అధికారులు షరీకయి సంపదను బయటకు పంపిస్తున్నారని కొంతమంది సభ్యులు చెప్పారు అటువంటిది కొంత జరిగితే జరగవచ్చు అట్లా జరగదు అని చెప్పడానికి వీలులేదు. గడచిన సంవత్సరం కొన్ని cases పట్టుకొని జరిమానాలు తీసుకొనడం జరిగింది. ఈ విధంగా సంవత్సరము, సంవత్సరము ఆదాయము ఎక్కువ చేస్తున్నారు. అడవి సంపద పోకుండా వుండడానికి కట్టుదిట్టాలు చేస్తున్నారు పూర్తిగా అధికారుల మీద ఆధారపడితే ఈ కార్యక్రమము జరిగేదికాదు ప్రజల సహకారము వుంటే అడవి సంపద బయటకు పోకుండా వుండడానికి వీలుంటుంది అందువల్ల ప్రజల సహకారము వుండాలని మనవిచేస్తున్నాను

మేకలు అడవిలో మేయకుండా నిషేధిస్తున్నారని, దానివల్ల చాల బాధాకరముగా వుంటుందని, గ్రామప్రజలకు ఈ మేకలు చాల లాభదాయకముగా వున్నవి కాబట్టి మేకలను మేపుకోవలసిన అవసరము వుంటుందని ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చారు. అడవిలో మేకలను వదలితే అడవి అనేది వుండదు. అడవి సంపద క్రమేపేక్షీణ దశకు వస్తున్నది ఎక్కువ చేసుకోడానికి అవకాశము లేకుండా పోతున్నది. ఇతర పశువులను రానివ్వడానికి అవకాశము వుంటుంది. కాని మేకలను రానివ్వడము సాధ్యమయ్యే పనికాదని మనవిచేస్తున్నాను మేకలను allow చేయడానికి ప్రభుత్వము అనేకవిధాల ఆలోచించినది Allow చేస్తే అడవి సంపద క్షీణిస్తుందని ఆ కార్య క్రమము నిల్పివేయడం జరిగింది ఎక్కడయితే చెట్లులేకుండా గట్టలుగా వుండే ప్రదేశాలు ఉంటాయో అలాంటిచోట allow చేయడానికి వీలుంటుందేమో ఆలోచించాలిగాని సాధారణముగా మేకలను allow చేయడము సాధ్యముకాదని మనవిచేస్తున్నాను అడవి సంపదను ఎక్కువ చేసుకో వలసిన అవసరంవుంది అడవిలో ఎక్కువగా మొక్కలను నాటి అడవులను వృద్ధిచేసుకోవలసిన అవసరమువుంది గడచిన 2 సంవత్సరాలు పుల్లరి లేకుండా పశు జాతికి ఉచితముగా ఏర్పాటుచేయడం జరిగింది ఈ సంవత్సరము క్షామ పరిస్థితులు లేని కారణంగా ఈ సంవత్సరము ఇదివరకువున్న రేట్ను ప్రకారము వసూలుచేయాలనే సంకల్పముతో ఉత్తర్వులు ఇవ్వడము జరిగింది సామాన్యముగా పుల్లరి వసూలు చేయడముగాని, ఎరువులకు పెర్మిట్సు ఇవ్వడముగాని ఇవన్నీ పంచాయతీ అధ్యక్షులకిస్తే

బాగుంటుందని కొందరు సభ్యులు సూచించారు వెనుకటి ఉత్తర్వుల ప్రకారం పంచాయతీ అధ్యక్షులకే అధికారము వుంది అవేమీ రద్దు చేయలేదు కాని కొంతమంది పంచాయతీ అధ్యక్షులు ఈ కార్యక్రమము నిర్వర్తించడం కష్టమని ఈ బాధ్యతను స్వీకరించకుండా వున్నారు. ఇష్టమున్నవారు ఈ బాధ్యతను స్వీకరించి చేయవచ్చు కొంతమంది ఈ కార్యక్రమము చేస్తున్నారు ఇష్టము లేక చేయనిచోట్ల forest subordinates ఈ కార్యక్రమము చేస్తున్నారు అందువల్ల వున్నరూల్సు ప్రకారం పంచాయతీ అధ్యక్షులు చేయడానికి ఎలాంటి ఆటంకములేదు. అనేకచోట్ల చెట్లులేవు గుట్టలుగా వున్నవి గుట్టలుగా వున్నచోట సేద్యము చేయడము మంచిది అసలే ఆహార కొరతవుంది. బీద ప్రజలకిస్తే ఆహారోత్పత్తి చేయడానికి ఉపయోగపడుతుందని చాలమంది విజ్ఞప్తి చేస్తున్నారు మనకు మూడవవంతు భూమి అడవిగా వుండాలని మనపాలసీ అయివున్నది అంతభాగమువున్నా లేకపోయినా reserve lands నుంచి వ్యవసాయానికి ఇవ్వవలసి వచ్చినప్పుడు బాగా ఆలోచించి, సాగుకు యోగ్యతగా వుంటుందా లేదా, నీటివసతి వున్నదా లేదా అని అధికాహారోత్పత్తి చేయడానికి అవకాశము వున్నదో లేదో పరిశీలన చేయమని అధికారులకు చెప్పడం జరిగింది అది ఆదరణ యోగ్యముగా వుండి, రైతులకు ఉపయోగకరముగా వుంటే అటువంటి ఏరియాస్‌ను లీజ్ పద్ధతిమీద ఇవ్వడానికి యోచనచేస్తున్నారు అధికాహారోత్పత్తి చేయడానికి వసతి అయిన భూములు వున్నప్పుడు చెట్లు లేకుండా, పైరులు లేకుండా వుంచడము మంచిదికాదు. తాత్కాలికముగా అయినప్పటికి ఆహార పదార్థములు పండించడానికి అవకాశం కల్పించాలని యోచిస్తున్నది ఇప్పుడు అడవి క్రింద వున్న భూమే చాల తక్కువగావుంది. అందువల్ల తీవ్రముగా ఆలోచించి ఎంతవరకు చేయడానికి వీలయితే అంతవరకు చేయడానికి ప్రభుత్వము గట్టిగా ఆలోచిస్తుంది. గౌరవసభ్యులు చెప్పిన సూచనలు పరిశీలనచేసి ఎంతవరకు ఆచరణ యోగ్యముగా వుంటుందో అంతవరకు చేయదానికి ప్రయత్నము చేస్తామని విన్నవిస్తూ, అడవి సంపదను వృద్ధిచేయడానికి అందరూ సహకరించాలని కోరుతూ ఈ డిమాండును ఏకగ్రీవముగా అమోదించాలని మనవిచేస్తున్నాను

శ్రీ పి. గున్నయ్య: —అధ్యక్షా, కృష్ణా జిల్లా జగ్గయ్యపేట ప్రాంతములో కొన్ని వేల ఎకరాల అడవి భూమి సాగుకు యిచ్చారు అది కుమిడి కల్టివేషన్ క్రింద ఒక సంవత్సరమే lease కి ఇస్తున్నారు. తరువాత సంవత్సరం ఇస్తారో లేదో అని ఆ భూమిని సరిగా సాగుచేయడములేదు 5 సంవత్సరాలు లీజ్‌కు అయినా పెంచితే అడవి వృద్ధిచెందుతుంది. ప్రజలు బ్రతుకుతారు. ఆ విధమైన ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్. చెంచురామనాయుడు —కుమిడి కల్టివేషన్ క్రింద యిచ్చినపుడు సంవత్సరముకాదు 5 సంవత్సరాలకే lease కి ఇస్తారు అంతకు తక్కువ ఇవ్వరు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఒక్క సంవత్సరానికే lease కి ఇస్తున్నారు.

శ్రీ ఎన్ చెంచురామానాయుడు — ఒక సంవత్సరం వరకు టెంపొరరీ పెర్మిషన్ ఇచ్చారేమోకాని కుమిడి కల్టివేషన్ క్రిందకాదు అనుకొంటాను.

శ్రీ యస్ ప్రతాపరుద్రరాజు:—అధ్యక్షా, ఇంచాక అన్ని విషయాలు మనవి చేశాను అడవిలో ఖాళీగావున్న భూములను అక్కడి ప్రజలకు సాగుచేసుకోడానికి ఇస్తే ప్రజలు బాగుపడతారు అడవిలోవున్న చెట్లను ఎవరిమట్టుకువారు కొట్టుకొని పోతున్నారు ఆ భూములను అయినా ఎవరికైన ఇస్తే సాగుచేసుకొంటారని మనవి చేస్తున్నాను

శ్రీ యన్ చెంచురామనాయుడు·—సభ్యులుచెప్పిన విషయముప్రభుత్వ దృష్టికి వస్తే పరిశీలిస్తాము

శ్రీ జి లచ్చన్న —ప్రభుత్వ దృష్టికి రావాలనే చెప్పారు ఇంకా రాలేదు అంటే ఏమిటి?

శ్రీ యన్, చెంచురామనాయుడు — ఇంతకుముందు రాలేదు ఇవాళనే కదా సభ్యులు చెప్పారు.

DEMAND NO. XX—AGRICULTURE

Mr. Speaker — The question is

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

In as much as the Government failed to collect the loans from rich and well to do persons, to whom it was advanced, as laid down under the conditions

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

Since the Government is not able to supply fertilizers even according to the minimum needs of a Ryot

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

Since the Govrnment is not able to supply tractors for the farmers for hire at cheap rates and also because the common farmer is not able to get at it without exerting influence

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

Since the Government failed to take any steps for introducing Crops insurance, though the crop in Nellore District is failing often

To reduce the allotment of Rs 5,80,60,000/ 1,29,33,000 for Agriculture and Labour by Rs 100

Since the Ryots are troubled by the Government by calling upon them to maintain the registers under the Minimum Wages Act, which ordinary ryot is not able to do because he is illiterate.

The cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

రైతులకు సకాలములో ఎరువులు, క్రిమి సంహారక మందులు సరపరా చేయనందున ప్రభుత్వమును విమర్శించుటకు గాను

రైతులకు మేలురకమైన విత్తనములు సకాలములో సరఫరా చేయనందుకు ప్రభుత్వమును రైతు విమర్శించుటకు గాను

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

ఎరువులు విత్తనములు నిలవచేయుటకు సరియైన ఆధునిక పద్ధతులలో గోదెన్ను నిర్మించనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

The cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs. 5.80,60,000 for Agriculture by Rs 100

Failure of the Government to provide seeds to the ryots, and also non-supply of fertilizers in time

The cut mot on was negatived

Mr. Speaker — The question is

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs. 100

For failure to distribute chemical fertilizers to the ryots in time, faulty distribution

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

For not raising the restrictions on the plying of Tractors by owners,

For not allowing the owners of tractors to use it for any purpose of their own

The cut motions were negatived.

Mr Speaker — The question is

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs. 100

For enchancing the prices of Fertilizers and for the repeated failure of the Government in supplying the fertilizers to the ryots in time.

The cut motion was negatived.

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

To demand the Government that corruption & blackmarketting in the distribution of fertilizers be put an end to and to demand an Agricultural College to be set up near Kakinada

The cut motion was negatived

Mr. Speaker —The question is

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

రైతులకు సకాలములో విత్తనములు, ఎరువులు, క్రిమి సంహారక మందులు సప్లయి చేయక పంటలు పూర్తిగా దెబ్బతినుచున్నవి

The cut motion was declared negatived

Sri G. Latchanna pressed for division.

The House then divided

Ayes–37, Noes–80

The cut motion was negatived

Mr Speaker — The question is

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs. 100

వ్యవసాయాభివృద్ధికి-పంటలు యితోధికంగా పండించుటకు తగిన విధంగా ఎరువులు సరఫరా కావడంలేదు-ఎరువులు బ్లాకు మార్కెటు ఎక్కువగావుంది. అది కట్టడంలో పూర్తిగా విఫలమయినందుకు చర్చించుటకు గాను

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs 100

To criticise the Government for its failure to protect the plants and crops.

To reduce the allotment of Rs. 5,80,60,000 for Agriculture by Rs 100

ఆధునిక వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుటకుగాను ట్రాక్టర్లు-బుల్ డోజర్లు రెంట్లు తగ్గించాలి-ప్రతీ రైతుకు ఉచితంగా సప్లయి కావాలి-యిందు తగిన చర్యలు లేనందున

The cut motions were negatived

Mr. Sp..ker —The question is .

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

To criticise the Government for not helping the tobacco ryots of Guntur District to sell that Country tobacco damaged by recent rains

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 5,80,60,000 for Agriculture by Rs 100

To criticise the Government in not improving agricultural production in the State and in not supplying fertilizers to ryots

The cut motion was negatived

DEMAND No XXI - FISHERIES

Mr Speaker — The question is :

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

కొల్లేరులో చేపలు వృత్తిమీదనే బ్రతికే అనేకవందల కుటుంబాలు వున్నప్పటికీ వారి పురోభివృద్ధికి ఏ విధమైన ఆధునిక సౌకర్యములు కలిగించనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

కొల్లేరులో వున్న గ్రామాలకు ఫిషరీస్ గ్రాంట్సునుండి రహదారి సౌకర్యములు కల్పించనందుకుగాను ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

బంటుమిల్లి ప్రాంతములో చాపల అభివృద్ధికి అవకాశము వున్నప్పటికి ప్రభుత్వము సరియైన సహాయక రవాణా సౌకర్యములు కల్పించనందుకు ప్రభుత్వమును విమర్శించనందుకు గాను

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

To criticise the Government in not leasing out P W D , tanks, and for introducing license system which is uneconomical under

The cut motions were negatived.

Mr Speaker — The question is .

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

మత్స్య పరిశ్రమ యితర రాష్ట్రములలో పోల్చిచూసిన మన రాష్ట్రములో చాలా తక్కువగా అభివృద్ధి చెందినది

The cut motion was negatived,

Mr Speaker —The question is:

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

To urge the Government that a master-plan for fisheries for the entire sea and inland fisheries of the State be evolved and implimented and the conditions of fishermen be improved by Social and economic security measures

The cut motion was declared negatived

Sri C V K. Rao pressed for a division

The House divided :

Ayes–37, Noes–80

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs 100

పశ్చిమ గోదావరీ నర్సాపురం నియోజకవర్గంలో పేరుపాలెం - కె సి. పాలెం పూర్వ తాళ్ళు, పేములదీవి, ముత్యాలపల్లి, కాశీపట్నం, వెంప గ్రామాల్లో సుమారు 3 వేలమంది మత్స్య పారిశ్రామికులకు ఏవిధమైన సౌకర్యములు లేవు కనీసం మంచి నీటి సౌకర్యాలు కూడా కలుగచేయలేదు. దీనికి సత్వర చర్యలు తీసుకోనందున

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 86,06,000 for Fisheries by Rs. 100

మత్స్య పారిశ్రామికుల కలర్ట్లపై పన్నులు విధించినందుకు నిరసనగా

The cut motion was declared negatived.

Sri G Latchanna pressed for division

The House divided

Ayes–37, Noes–80.

The cut motion was negatived

DEMAND No XXII – ANIMAL HUSBANDRY

Mr. Speaker —The question is

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs. 100

కృష్ణా జిల్లా కైకలూరులో జాతుల విస్తరణ కేంద్రం స్థాపించి దానిని అభివృద్ధి పరచకుండా సదరు కేంద్రములను స్థాపించేవారికి నిరాశను కలిగించినందుకు ప్రభుత్వ మును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs, 3,59,71,300 for Animal Husbandry by Rs 100

To criticise the Government for not supplying medicines and modern scientific equipment needed for the hospitals.

The cut motions were negetived

Mr. Speaker —The question is

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs. 100

To criticise the Government as there is no sufficient provision for improving milk production in the State

The cut motion was negatived

Mr. Speaker —The question is

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs 100

యానిమల్ హజ్‌బెండరీ పేరుతో కోళ్ల పరిశ్రమ నిరుపయోగంగా వుంది. దీని విషయం చర్చించుటకు గాను.

The cut motion was negatived.

Mr. Speaker —The question is

To reduce the allotment of Rs 3,59,71,300 for Animal Husbandry by Rs 100

To urge that Governmental Milk Projects be set up at Kakinada.

The cut motion was negatived

Mr Speaker .—The question is ·

To reduce the allotment of Rs. 3,59,71,3C0 for Animal Husbandry by Rs 100

Government failed to start a sheep breeding unit in Vallela Reserve Forest area in Darsi Taluk Nellore District, as there is ample area and as there are thousands of sheep in the Taluk.

The cut motion was negatived

DEMAND XXXVIII - FOREST DEPARTMENT
Rs. 2,45,22,200

Mr. Speaker .—The question is

To reduced the allotment of Rs 2,45,22,200 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా కావలి గ్రామస్థులు గత 15 సంవత్సరములనుండి అట వీశాఖవారి భూమిలో నివాసమేర్పరుచుకొని వుంటున్నప్పటికీ వారికి ఆయాస్థలములు మంజూరు చేయుటలో ఆలస్యము చేసినందులకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 2,45,22,200 for Forest Department by Rs 100

అడవులలో దొంగతనముగా కొట్టి కొట్టుకొనిపోవుచున్న వారిని అరికట్టలేక పోవుటయు తగినంత అదాయము రావటంలేనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

The cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the attotment of Rs. 2,45,22,200 for Forest Department by Rs 100

To criticise the Government for not taking steps to order for resurvey of Forests in Chittoor Dist, as there are no sufficient forests for grazing purposes and in particular the Puttur Taluq is worst affected

To reduce the allotment of Rs 2,45,22,200 for Forest Department by Rs 100

To criticise the Government as the Forest department included the fertile land in the reserve forest and refuses to deforest the same in Puttur Taluq.

The cut motions were negatived.

Mr. Speaker —The question is :

To reduce the allotment of Rs 2,45,22,200 for Forest Department by Rs 100

To criticise the Government in not stopping pilferage of timber etc , from Reserve Forests of Nallamala Hills in Kurnool District

The cut motion was negatived

Mr Speaker —Now, the question is

"That the Government be granted a sum not exceeding Rs 5,80,60,000 under Demand No XX – Agriculture".

"That the Government be granted a sum not exceeding Rs 3,59,71,300 under Demand No XXII – Animal Husbandry".

"That the Government be granted a sum not exceeding Rs 86,06,000 under Demand No XXI – Fisheries"

"That the Government be granted a sum not exceeding Rs 2,45,22,200 under Demand No XXXVIII – Forest Department"

The motions were adopted.

DEMAND NO XXIII - COOPERATION - Rs 2,03,37,000

The Minister for Co-operation (Sri K Vijaya Bhaskara Reddy). Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs 2,03,37,000 under Demand No XXIII - Co-operation"

Mr. Speaker —Motion moved

Now I request the hon members to move their cut motions

Sri Kaza Ramanatham,
Sri B Niranjanarao —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

జిల్లా మార్కెటింగు సొసైటీలు ఎరువులను సక్రమంగా సకాలములో సరియైన రేటుకు సరఫరా చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను

Mr. Speaker —Cut motion moved.

Sri N Ramulu
Sri S Jagannadham
Sri K Krishnamurthy - Sir, I beg to move

To reduce the allotment of Rs 2 03,37,000 for Co-operation by Rs. 100

To criticse Government for its interference in the Co-operative field at every stage, in the matter of elections etc

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

To criticise the Government for not taking steps to conduct elections to the Sugar Factory, Amadalavalasa in Srikakulam District

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

Failure of the Government to take the steps to conduct enquiry into the allegations against Sri B. Rajagopalarao when a memorandum is filed by District Congress M L A, and Samiti Presidents of Srikakulam District.

Mr. Speaker —Cut motions moved.

Sri C V K. Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs. 1

To demand the Govt that mal-practices in Co-operative movement be put an end to and co-operative movement be rapidly improved

Mr Speaker —Cut motions moved.

A note on Demand No XXIII - Co-operation is printed at the end as appendix.

Sri R Satyanarayanaraju
Sri V Malsoor } —Sir, I beg to move ·

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Re 100

వహాకార సంఘాలలో పేదకుల సరైన ఋణ సౌకర్యములు కలుగుచేయ నందున — నిరసనగా

Mr Speaker —Cut motion moved

Sri K Krishnamurthy
Sri M Ch. Nagaiah } —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

To criticise the Government for abolishing rebate hitherto given to encourage hand-loom industry in the State

Mr Speaker :—Cut motion moved

Sri Y Venkatrao —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

As the Co-operative Department failed to run the Societies efficiently and many of them exist on paper

Mr Speaker :—Cut motion moved

Sri Ch Rajeshwara Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

For the failure of State Government in discharging its duties to see that the co-operative marketing societies really transact the marketting business, instead of acting as the private businessmen

Mr Speaker ·—Cut motion moved.

Sri C Vengaiah —Sir, I beg to move :

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

To criticise the Government in not taking steps for functioning Marketing soaiety at Bestavaripet, in Giddalur Taluk selecting all credit societies for dealing with chemical fertilizers

Mr. Speaker —Cut motion moved

Sri P. Venkatesan
Sri T C. Rajan } —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs. 100

Nothing is mentioned about the improvement of Weavers' Co-operative Societies The Loans provided to the Agriculturists through Central Bank, and Land Mortgage Banks are quite inadequate.

Mr Speaker —Cut motion move.

Sri Kaja Ramanadham } —Sir, I beg to moved
Sri B. Niranjana Rao }

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

సహకార రంగంలో పంచదార మిల్లులు, నూలు మిల్లులు సక్రమముగా పనిచేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs 2 03,37,000 for Co-operation by Rs 100

సహకార రంగంలో రైసు మిల్లులలో సక్రమముగా పనిచేయనందుకు ప్రభుత్వమును విమిర్శించుటకుగాను

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

కృష్ణా జిల్లా కైకలూరులో మార్కెటింగు సొసైటీ తరపున నిర్మించిన రైసు మిల్లుకు లక్ష పదివేలు రూపాయాలు ఖర్చుకాగా రాష్ట్రములోని మిగతా నూటతొమ్మిది (109) మిల్లులకు లక్ష ఎనుబదివేల చొప్పున వృధాగా ఖర్చుచెనినందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

Mr Speaker —Cut motions moved

HALF AN HOUR DISCUSSION

ON QUESTION NO 377 (1475 E) REGARDING THE ARREARS OF PROPERTY TAX IN HYDERABAD MUNICIPALITY.

Mr Speaker —Now, the House will take up Half-an-Hour discussion on Question No 377 (1475 E) regarding the arrears of property tax in Hyderabad Municipality It is already 7 40 P M now If the hon Members are all agreeable, we shall take up this discussion now If they want to adjourn, it will be taken up on some other day I shall leave it to the House We can finish it within fifteen to twenty minutes and close it, I think

Sri G Latchanna —This half-an-hour discussion should be taken up on some other date, Sir

Sri K Brahmananda Reddy :—We need not adjourn it for some other date, Sir If the Minister tells the House what action has been, taken that would be enough, I think We shall take it up now itself and finish it off, Sir,

శ్రీ ఎస్. వెంచురామానాయుడు — అధ్యక్షా 112 మంది నెలకు ఐదు వేలకు పైగా టాక్సు ఎరియర్సు కట్టవలసిన వారు ఉన్నారు 1950 నుంచి 1960 వరకు ఉన్న కేసులు ఇందులో ఎక్కువ మొత్తాలు ఉన్నవి 5,6 కేసులు ఉన్నవి. ఇందులో కొన్ని హైకోర్టుకు పోయి stay తెచ్చుకొన్నవిఉన్నాయి. కొన్నిటి విషయంలో మాత్రం మొదట prompt గా Collect చేసి ఉన్నట్లయితే ఈ difficulty వచ్చి ఉండేద కాదు delay అయింది, అందుచేత accumalate అయింది. మూడు నెలలు అయిన తరువాత House కు report యిస్తాకుండేయిస్తారు

Mr Speaker —They want the Government to take immediate steps and collect it

శ్రీ జి లచ్చన్న — ఈ సమాధానము ఇదివరకు యిచ్చినదే. ఈ రోజున సభవారు కోరేది ఏమిటి అంటే, ఎంతెంత మొత్తాలు ఎవరెవరు యివ్వవలసి ఉన్నది? ఎంతకాలంనుంచి యివ్వవలసి ఉన్నది. ఆ వివరాలను అడిగారు కాలదోషము పట్టినది ఎంత? ప్రభుత్వము అడిగి వసూలుచేయడానికి వీలైనది ఎంత? ఆ బాకీల మీద ఏమిచర్యలు తీసుకొన్నారు. మొదలైన లిస్టు యిచ్చినట్లయితే, దీనిమీద చర్చించడానికి వీలు ఉంటుంది.

శ్రీ టి నాగిరెడ్డి. ఈ ప్రశ్నను next time తీసుకొంటే బాగుంటుంది Complicated issue ఇప్పుడు చర్చించినందువల్ల much more complicated issue అవుతుంది అందుచేత లైబ్రరీస్ విషయము తీసుకుంటే బాగుంటుంది. I think we shall take up the matter a little later, Sir We shall take up the Rules under the Public Libraries Act and finish it now.

Mr Speaker —Yes, we shall now take up the amendments to the Rules made under the Public Libraries Act, 1961.

(Interruption by Shri Vavilala Gopalakrishnayya)

Mr Speaker —The Minister may place on the Table of the House the names of the persons concerned and the amounts pending

CONSIDERATION OF THE AMENDMENT TO RULES MADE UNDER THE PUBLIC LIBRARIES ACT, 1961

Sri Vavilala Gopalakrishnayya —I beg to move

(1) " In rule 1 for the words 'six months' substitute the words 'two years' wherever it occurs "

(2) " In rule 3 for the words 'three months' substitute the words 'one year' "

Mr Speaker —Amendments moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — గ్రంథాలయాల శాసనం ప్రకారం Establishment Rules లో payment of arrears గురించి యిచ్చారు వారి T A బిల్సు మూడుమాసాలలోగా యివ్వాలని ఉంది ప్రభుత్వ రూల్సు ప్రకారం T A,

Bills మూడునెలల లోపుగా పంపకపోతే lapse అయిపోతోంది 3 నెలలోగా A G కు పంపాలి. అందుచేత ఆరునెలలు ఉన్నచోట రెండు సంవత్సరాలు అని, మూడు నెలలు ఉన్నచోట సంవత్సరం ఉండాలని కోరుతున్నాను

శ్రీ టి వి. రాఘవులు — గౌరవసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు రెండు అమెండుమెండ్స్ move చేశారు మొదటిది, 6 months అన్నచోట రెండు సంవత్సరాలు పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు రెండవది మూడునెలలది one year చేయడానికి ఒప్పుకోవడం లేదు T A Bills 3 months లోపల submit చేయాలి ఉద్యోగస్తులు త్వరగానే T A పుచ్చుకోడానికి చూస్తారు కాబట్టి ప్రస్తుతము ఉన్నదే ఆర్డరులో ఉన్నది.

Mr Speaker —In the case of Members of the Legislature six months

శ్రీ టి వి. రాఘవులు:— ఇది ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగస్తులగురించి మాట్లాడుతున్నాను. తమరు non-officials గురించి మాట్లాడుతున్నారు. అందుచేత మొదటి సవరణ ఒప్పుకొంటున్నాను

శ్రీ సి జంగయ్య —పంచాయతీసమితులలో 6 మాసాలలోపులో T A Bills పంపుకోవచ్చు

Sri T V Raghavulu —It says· "No claim for travelling allowance will be entertained if it is made after three months from the date of completion of the journey to which it relates " వారు Members గురించి మాట్లాడారు నేను officials గురించి మాట్లాడాను

మిస్టర్ స్పీకర్ —Employees గురించి మాట్లాడుతున్నారు. So, he accepted the first amendment

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య·—రెండవదానిగురించి వారినే ఆలోచించుకోమంటున్నాను. I am not pressing for vote

Mr. Speaker —I take it that the hon. Member is withdrawing the second amendment.

(Pause)

Sri Vavilala Gopalakrishnayya —I beg leave of the House to withdraw my second amendment

The amendment was, by leave of the House withdrawn.

Mr Speaker —The question is

" In Rule I for the words ' six months ' substitute the words ' two years ' wherever it occurs "

The motion was adopted

The House then adjourned till Half-past Eight of the Clock on Friday, the 21st July 1967.

అనుబంధం

1967-68 బడ్జెటు డిమాండు నెం. XX వ్యవసాయం
మార్కెటింగ్, గిడ్డంగులను గురించిన వివరణ.

	1965-66 వాస్తవమైన లెక్కలు	1966-67 సవరించిన అంచనాలు	1967-68 బడ్జెటు అంచనాలు
మార్కెటింగు			
"31 వ్యవసాయం కె భారతదేశంలో మార్కెటింగు"			
ప్రణాళికేతర పథకాలు ...	5,45,180	11,10,500	13,07,500
ప్రణాళికా పథకాలు ...	4,98,886	3,00,000	2,00,000
గిడ్డంగులు (ప్రణాళికాపథకాలు) "96. పారిశ్రామికాభివృద్ధిపై పెట్టుబడి వినియోగం—ఆంధ్రప్రదేశ రాష్ట్ర గిడ్డంగి సంస్థకు వాటా మూలధన విరాళం"	—	2,00,000	1,00,000
మొత్తం	10,44,066	16,10,500	16,07,500

ఎ. మార్కెటింగు శాఖ

(మార్కెటింగు, గిడ్డంగులు)

బడ్జెటు వివరణ

ఎ మార్కెటింగు

ఏ దేశంలోని ఉత్పత్తిదారుల శ్రేయస్సుకైనా వ్యవసాయోత్పత్తుల మార్కెటింగు ప్రధానమైనది జనాభాలో 70 శాతంకంటె ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడివుండి వినియోగదారు అంతిమంగా చెల్లించే ధరకు, ఉత్పత్తిదారు మొట్టమొదట రాబట్టుకొనే ధరకు మధ్య ఎక్కువ వ్యత్యాసంవున్న మనదేశములో మార్కెటింగు అత్యంత ప్రధానమైనది

ఉత్పత్తిదారు ఉత్పత్తికి అంతిమంగా లభించే ధరలో ఆయనకు రావలసిన న్యాయమైన వాటాను లభింపజేయడానికితోడు మార్కెటింగు పద్ధతులను అభివృద్ధిపర్చే నిమిత్తము మనరాష్ట్రంలో ఈ క్రింది విషయాలపై అధికంగా శ్రద్ధవహించబడుతున్నది:

1 మార్కెట్లను క్రమబద్ధం చేయటం
2 ఇంజనీరింగు సర్వీసులు
3. గ్రేడింగు, ప్రమాణీకరణ
4. ప్రచారం, విస్తరణ
5. మార్కెటు సమాచారం
6 ఎగుమతులు
7. మార్కెటు పరిశోధన, సర్వే

1. మార్కెట్లను క్రమబద్ధం చేయటం :

వ్యవసాయోత్పత్తి క్రయవిక్రయాలను ఉత్తమపద్ధతిని క్రమబద్ధంచేయడంకోసం తద్వారా వ్యవసాయదారుకు మంచి ధరలు లభింపచేయడానికి అక్రమమైన తగ్గింపులు లేకుండా తూకం సక్రమంగా జరిగేటట్లు చూడడానికి వీలుగా రాష్ట్రములో క్రమబద్ధమైన మార్కెట్ల స్థాపనను ప్రోత్సహించడంకోసం నిబంధనలు చేయడమే మార్కెట్ల శాసనంయొక్క ముఖ్య ఉద్దేశం

ఆంధ్రప్రదేశ్‌లో 247 వ్యాపారకేంద్రాలు వున్నాయి వాటిలో 67 తెలంగాణా ప్రాంతంలోను మిగతా 180 ఆంధ్రప్రాంతంలోను వున్నాయి 1930, వ్యవసాయ మార్కెట్ల చట్టం తెలంగాణా ప్రాంతంలోని 61 వ్యాపారకేంద్రాలలో అమలులో వుండగా, 1933, ఆంధ్రప్రదేశ వాణిజ్య పంటల మార్కెట్ల చట్టం ఆంధ్రప్రాంతము లోని 55 వ్యాపార కేంద్రాలలో అమలులో వున్నది.

హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాల్లో పళ్లు, కూరగాయల క్రయవిక్రయాలను 1930, హైదరాబాదు వ్యవసాయమార్కెట్ల చట్టం క్రింద క్రమబద్ధం చేయడం జరుగుతున్నది.

ఉభయప్రాంతాలలో అమలునందున్న రెండు చట్టాలు 1966 లో ఏకీకృతం చేయబడ్డాయి ఆంధ్రప్రదేశ వ్యవసాయోత్పత్తి, పశుగణ మార్కెట్ల చట్టాన్ని శాసనమండలి ఆమోదించింది దానికి భారత రాష్ట్రపతి ఆమోదంకూడా లభించింది. ఏకీకృత చట్టంక్రింద ముసాయిదా నియమావళికి తుదిరూపం ఇవ్వబడుతున్నది ఈ చట్టము 1967 లో అమలుపరచబడగలదు. ఈ క్రొత్త చట్టముక్రింద అన్ని వ్యవసాయ పంటలు, పశుగణం, పశుగణ ఉత్పత్తులు, మత్స్యపరిశ్రమ, కోళ్ళ పెంపకము, అటవీ ఉత్పత్తులు మున్నగు వాటి వ్యాపారము క్రమబద్ధం చేయబడుతుంది ఆంధ్ర ప్రాంతంలోని వ్యాపార కేంద్రాలను సరియైన పద్ధతులలో క్రమబద్ధం చేయడానికి ఈ క్రొత్త చట్టం అధికముగా తోడ్పడగలదు.

2. ఇంజనీరింగు సర్వీసులు :

మార్కెటు యార్డుల నిర్మాణానికి వీలు కల్పించడానికి, ప్రణాళికా బద్ధమైన కార్యక్రమముద్వారా వాటిని అభివృద్ధి పరచడానికి రెండు ఇంజనీరింగ్ విభాగాలు-

ఒకటి తెలంగాణా ప్రాంతములోను, రెండవది ఆంధ్రప్రాంతంలోను-ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ విభాగాల సాంకేతిక సిబ్బందిలో ఒక అసిస్టెంట్ ఇంజనీరు, పర్యవేక్షక సిబ్బంది వుంటారు. వీరు ప్లానులు, అంచనాలు తయారుచేస్తారు నిర్మాణాలను పర్యవేక్షిస్తారు పనులను తనిఖీ చేస్తారు పనుల అమలులో మార్కెటు సంఘాలకు అవసరమైన సాంకేతిక సహాలన్నింటిని అందజేస్తారు

3. గ్రేడింగు :

వ్యవసాయోత్పత్తియొక్క గ్రేడింగు, ప్రమాణీకరణల నిమిత్తం ఈ శాఖ ప్రస్తుతం ఈ క్రింది పథకాలను అమలుపరుస్తున్నది

(ఎ) రైతులస్థాయిలో గ్రేడింగు, ఇందులో పొగాకుకూడా చేరుతుంది.

(బి) క్రమబద్ధ మార్కెట్లలో గ్రేడింగు.

(సి) ప్రభుత్వ ప్రయోగశాలల్లో నెయ్యి, నూనెల గ్రేడింగు

(ఎ) నాణ్యతకు అనుగుణమైన లాభసాటి ధరను ఉత్పత్తిదారుకు లభింపచేయటానికి తోడ్పడుతున్నందున వ్యవసాయోత్పత్తి మార్కెటింగులో వ్యవసాయోత్పత్తుల గ్రేడింగు ప్రధాన పాత్రవహిస్తున్నది పంటదార్లలో గ్రేడింగు దృష్టిని పెంపొందించడానికిగాను రైతుల స్థాయిలో వ్యవసాయోత్పత్తియొక్క వాణిజ్య గ్రేడింగు, ప్రమాణీకిరణ పద్ధతిని ప్రతి జిల్లాలో ప్రవేశపెట్టడం జరిగింది రాష్ట్రంలోని వివిధ గ్రామస్థాయిలలో బెల్లం, మిర్చి, నార, పసుపు, వేరుసెనగ, ఆముదాలు, పొగాకు, జనుము మొదలైన అనేక వస్తువులు గ్రేడింగు చేయబడుతున్నాయి. ఇంతవరకు 21 5లక్షల క్వింటాళ్ల సరుకు గ్రేడింగుచేసి విక్రయం నిమిత్తం క్రమబద్ధ మార్కెట్లకు ఇవ్వడం జరిగింది దీనివల్ల అమ్మకం దార్లకు క్వింటాలు ఒక్కింటికి 0 50 పైసలనుండి 1 00 రూపాయవరకు లాభం చేకూరింది

(బి) వ్యవసాయ ఉత్పత్తిని వాణిజ్య సరళిలో గ్రేడింగుచేసి, ప్రమాణీకరణ చేసే విధానం తొలుతలేదు క్రమబద్ధమైన మార్కెట్లలో అనగా వరంగల్లు, బాదేపల్లి, భువనగిరి, ఖమ్మం, భైన్సాలలో మాత్రమే ప్రవేశపెట్టడింది కర్షక క్రయదారులకు గణనీయమైన లాభాలు చేకూరుతున్న కారణంగా ఈ విధానాన్ని మరి ఆరు కేంద్రాలకు విస్తరించడం జరుగుతుంది ఇంతవరకు 2,37,500 లక్షల క్వింటాళ్ల ఆముదాలు, వేరుసెనగ, ఇతర సరుకులు ఈ కేంద్రాలలో గ్రేడింగు చేయబడ్డాయి రైతులకు ఈ విక్రయాలమూలంగా మామూలుగా వచ్చేరాబడి కన్నా లక్ష రూపాయల అదనపు ఆదాయం చేకూరింది

(సి) రాష్ట్రంలోని ప్రధానమైన కుటీర పరిశ్రమలలో నేతి పరిశ్రమ ఒకటి మన గ్రామాలలో పది లక్షలకు మించిన కుటుంబాలకు ఈ నేతి వృత్తిలో సంబంధమున్నది. ఒక్క ఆంధ్ర ప్రాంతంలోనే ఏడాది ఒక్కంటికి 10 కోట్లకు పైగా విలువచేసే నెయ్యి తయారు అవుతున్నది. ఇందులో 3 నుంచి 4 కోట్లదాకా విలువ చేసే నెయ్యి గ్రేడింగు చేయబడి, పశ్చిమ బెంగాలు, ఉత్తర ప్రదేశ్, బొంబాయి మొదలైన ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయబడుతున్నది. అగ్ మార్కు క్రింద నేతిని గ్రేడింగు చేయడంకోసం తగిన ప్రయోగశాల సదుపాయాలను కల్పించటానికి ఇతర ప్యాకర్లతో సమతుల్యంగా చిన్న తరహా ఉత్పత్తిదారులకు వర్తకులకు మంచి ధర రాబట్టటానికై వారి నేతిని గ్రేడింగు చేయడానికి కడప జిల్లా ప్రొద్దుటూరులోను, కృష్ణా జిల్లా విజయవాడలోను, తూర్పు గోదావరి జిల్లా సామర్లకోటలోను స్వయంగా ప్రభుత్వమే ప్రయోగశాలలను ప్రారంభించింది. చిన్న తరహా ఉత్పత్తిదార్లు, వర్తకులు ఈ సమీక్షా సంవత్సరంలో సుమారు 3,927 00 క్వింటాళ్ల నెయ్యిని, వెన్నను గ్రేడింగు చేయించుకోటానికి, వారు మంచి ధరకు అమ్ముకోటానికి ప్రభుత్వ యాజమాన్యంలోని ఈ ప్రయోగశాలలు తోడ్పడ్డాయి. ఇతర ముఖ్యమైన నేతి ఉత్పత్తి కేంద్రాలలో చిన్నతరహా ఉత్పత్తిదార్ల, వర్తకుల అవసరాలను తీర్చే ఉద్దేశ్యంతో కర్నూలు జిల్లా గిద్దలూరులో ఈ ఏడాది ఒక ఉపకేంద్రం పని ప్రారంభించింది.

మార్కెటింగు విస్తరణ–ప్రచారం

1964-65లో ఈ మార్కెటింగు విస్తరణ పథకం అమలులోనికి వచ్చింది. వ్యవసాయ ఉత్పత్తులను క్రమబద్ధమైన మార్కెట్లలో అమ్మడంవల్ల చేకూరే ప్రయోజనాలను గురించి, మార్కెటింగులోని మేలైన విధానాలను గురించి ఉత్పత్తిదార్లకు తెలియజేయడం ఈ పథకంయొక్క ఉద్దేశం. స్వయంగా కలుసుకోవడం ద్వారాను, బహిరంగ సభలు, కరపత్రాలు, బుర్రకథలు మొదలైన ఏర్పాట్లు చేయడంద్వారాను అన్ని జిల్లాలలోను అవసరమైన ప్రచురణ, ప్రచార కార్యక్రమం తీవ్రతరంగా కొనసాగింపబడుతున్నది. శాఖాధికార్లు ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాల నుంచి ఉపన్యాసాలు, సంభాషణలు ప్రసారం చేయడమే కాకుండా పెక్కు పత్రికల లోను ప్రత్యేక సంచికలలోను వ్యాసాలుకూడా ప్రకటించారు.

మార్కెటు సమాచారం

కొనుగోలుదారు, విక్రయదారు ఉభయులు మార్కెటు సమాచారం గురించి తెలుసుకోవడం చాలా అవసరం. అమ్మకం చేసే ఉత్పత్తిదారు తన ఫలసాయాన్ని తనకు అనుకూలమైన పరిస్థితులలో ఎప్పుడు, ఎక్కడ విక్రయించుకొంటే ప్రయోజన

కరంగా వుండగలదో అతను నిర్ణయించుకోగలందులకై శాఖవారు మార్కెటు వివరాలను అందచేస్తూవున్నారు శాఖవారు ఈ లక్ష్యాన్ని అనుసరించి రాష్ట్రంలోని 132 వర్తక కేంద్రాలలో ప్రధానమైన వ్యవసాయ సరుకుల ధరలు ఎలా వున్నదీ, ఏవేవి మార్కెట్లలోనికి వస్తున్నదీ మొదలైన వివరాలను ధరలను రిపోర్టర్లద్వారా సేకరించి ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాలద్వారా ప్రసారం చేయటానికి ఏర్పాటు చేయబడింది. ఆకాశవాణిద్వారా ప్రసారమయ్యే మార్కెటు సమాచారం, శాఖవారు విడుదలచేసే వారంసరి, నెలసరి బులిటెన్లు—అమ్ముకొనే ఉత్పత్తిదారుకు ఉపయోగపడడమే కాకుండా, రాష్ట్రం, కేంద్రం తమతమ ధరల విధానాన్ని రూపొందించుకోవడంలోనూ, ఉత్పత్తి ఎగుమతి కార్యక్రమాలను నిర్ణయించుకోవడంలోను ఉపయోగపడగలవు.

ఎగుమతి విభాగం

ఎక్కువగా ఎగుమతి చేయదగ్గ మిగులు ఫలసాయాలు ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నాయి ఒక్క మనరాష్ట్రంనుంచే ఏటా 16 నుంచి 18 కోట్ల రూపాయల విలువగల పొగాకు ఎగుమతి అవుతున్నది అది మన దేశానికి చెప్పుకోదగిన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్నది మన రాష్ట్రము నుండి ఎగుమతి చేయడములో యీ శాఖ తీసుకున్న చర్యలఫలితంగా మచ్చుకు ఆంధ్రదేశంలోని మామిడిపండ్లు, అనాబ్-ఇ-షాహీ ద్రాక్ష విదేశాలకు పంపబడ్డాయి వీటి విషయంలో ముఖ్యంగా బ్రిటన్ చూపిన ఆసక్తి ఎంతో ప్రోత్సాహకరంగా వున్నది భారత ప్రభుత్వం ఈ పండ్ల ఎగుమతి కోసం ప్రస్తుతమున్న వైమానిక రవాణా చార్జీలలో తగ్గింపుచేసి ఇంకను ఇతర ప్రోత్సాహాలను కల్పించినట్లయితే బెనిషాను మామిడిపండ్లను ఎక్కువ ఎగుమతి చేయడానికి వీలవుతుంది

అంతేకాకుండా మనరాష్ట్రంలో విస్తారంగా మిగులుగావున్న అరటి తదితర పండ్ల ఎగుమతిని ప్రోత్సహించే నిమిత్తం మద్రాసులో స్థాపించబడిన అరటి తదితర పండ్ల అభివృద్ధి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వం రూ 1.27 లక్షల పెట్టుబడి పెట్టింది మన రాష్ట్రంనుండి, ఇతర దక్షిణాది రాష్ట్రాలనుండి పండ్ల ఎగుమతికోసం ఈ సంస్థ విదేశీ మార్కెట్లను అన్వేషిస్తున్నది

మార్కెటు పరిశోధన, సర్వే

వ్యవసాయ సరకుల నిల్వ, రవాణా, వ్యాపార పద్ధతులలో అనుసరించదగు మెరుగైన విధానాల విషయంలో సిఫార్సు చేయడానికీ, ఇతర వినియోగ కేంద్రాలలో వర్తక అవకాశాలను సూచించడానికి సవివరమైన, సమగ్రమైన సర్వేచేసే నిమిత్తం మార్కెటు పరిశోధనా విభాగం ఉద్దేశించబడింది ఈ సమీక్ష సంవత్సరంలో ఆంధ్ర

ప్రదేశ్‌లోని బియ్యం మార్కెటింగుపై నివేదిక తయారు చేయబడింది. మిర్చి, వేరు సెనగ మార్కెటింగుపై నివేదిక తయారవుతూ వున్నది జీడిపప్పు, జనపనార,నిమ్మ, పసుపు ఉల్లిపాయలు, బెల్లం, వర్జీనియా పొగాకు- ఈ ఏడు సరుకులకు సంబంధించిన వివరాలు సేకరించబడి, క్రోడీకరించబడుతున్నాయి

బి. గిడ్డంగులు :

ఉత్పత్తిదారులకు శాస్త్రీయ పద్ధతులలో నిల్వచేసుకోటానికి వసతులు కల్పించటానికి, గిడ్డంగి రసీదుల కుదువపై బ్యాంకుల ద్వారా తాత్కాలిక ఆర్థిక సహాయం కల్పించటానికి, సొమ్ము వడ్డీకిచ్చే వర్తకుల స్వార్థ ప్రయోజనానికి వారు గురికాకుండా కాపాడటానికిగాను 1958-59 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగి సంస్థ నెలకొల్పబడింది. ఈ సంస్థయొక్క అధికృత వాటా మూలధనం రెండుకోట్ల రూపాయలు 1966 మార్చి మాసాంతానికి మొత్తం రూ 29 7 లక్షల వాటా మూలధనం జారీచేయబడింది ఇందులో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర గిడ్డంగి సంస్థ చెరి రూ. 14 8 లక్షలకు వాటాలు తీసుకొన్నాయి ఈ ఆర్థిక సంవత్సరాంతం లోగా మరి రెండు లక్షల రూపాయల మొత్తం రాగలదని ఆశించబడుతున్నది.

1967 మార్చి మాసాంతానికి ఈ సంస్థ క్రింద 37 గిడ్డంగులు, 162 ఉప గిడ్డంగులు పని చేస్తున్నాయి 1967 జనవరి నెలాఖరు నాటికి, 12,070 మెట్రిక్ టన్నుల నిల్వశక్తి గలిగిన గిడ్డంగులను 11 కేంద్రాలలో నిర్మించడం, ఇంకను 2,500 మెట్రిక్ టన్నుల నిల్వశక్తి గలిగిన గిడ్డంగులను కొనడం జరిగింది 7,800 మెట్రిక్ టన్నుల నిల్వశక్తి కలిగిన మరి ఆరు కేంద్రాలలోని పని కొనసాగుతున్నది ఈ విధంగా మొత్తం 22,370 మెట్రిక్ టన్నులను నిల్వచేయగల స్థితిలో ఈ సంస్థ వున్నది. 3,900 మెట్రిక్ టన్నుల నిల్వశక్తి గలిగిన మూడు గిడ్డంగులను నిర్మించటానికి 1967-68లో రు 5 50 లక్షల మొత్తాన్ని ఖర్చుచేయడానికి వుద్దేశించబడింది ఈ సంస్థ వ్యవసాయ వుత్పత్తిని నిల్వ చేయడానికై గడచిన సంవత్సరం 14.66 లక్షల క్వింటాళ్ళను అనుమతించగా ఈ 1967 జనవరి మాసాంతానికి 13 67 లక్షల క్వింటాళ్ళను స్వీకరించింది. ఈ సంస్థ ఇదివరలో వచ్చిన నష్టాలను అన్నిటిని పూడ్చుకొని మొదటిసారిగా లాభాలు పొందినదని తెలపటానికి ఎంతో సంతోషంగా వున్నది

పై పథకాల అమలుమూలంగా క్రమబద్ధమైన మార్కెట్లను ఏర్పాటు చేయటం ద్వారాను, గ్రేడింగు, మార్కెట్ సమాచార సౌకర్యాలను కల్పించడం ద్వారాను, గిడ్డంగి సంస్థమూలంగా నిల్వసదుపాయాలను సమకూర్చడంద్వారాను ఉత్పత్తిదారు సంక్షేమార్థం వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగులో అభివృద్ధి సుగమం కాగలదని ఆశించబడుతున్నది.

Agriculture Demand 1967-68.

SPEAKER SIR,

Budget estimates for 1967-68 provide for a gross demand of Rs 580 60 lakhs under Revenue Account of Agriculture of which Rs 289 018 lakhs is under Plan and Rs 291 582 lakhs under Non-plan

The activities of Agricultural Department are broadly classified under five heads of development namely Agricultural Production, Land Development, Minor Irrigation, Soil Conservation and Development of Ayacuts

Agricultural Production —We have entered the second year of the Fourth Five-Year Plan which is a crucial year of the plan from the point of view of production in the present context of increasing demands for foodgrains from the deficit States Due to the increasing population as also unfavourable seasons during the past two years, our surpluses have dwindled considerably However, the position during 1966-67 has shown a favourable trend in Agricultural practices and with a good Agricultural season in the year 1967-68 we hope to achieve better results

The Planning Commission has laid down that "the central objective of the Fourth Five-Year Plan, amongest other things, is to introduce a new farm strategy of Agricultural development which aims at high coverage with High Yielding Varieties in the Intensive Agricultural Programme areas with assured irrigation facilities, without at the same time neglecting the non-intensive areas in the supply of inputs"

According to the tentative targets fixed (for Andhra Pradesh) by Government of India in the Fourth Five-Year Plan, additional production of 40 28 lakh tonnes of foodgrains, 2 97 lakh tonnes of Oilseeds, 1 11 lakh bales of cotton and 15 00 lakh tonnes of sugarcane are programmed The targetted additional foodgrains production potential for 1966-67 was 12 27 lakh tonnes which includes the programmes implemented by the Director of Agriculture and other Heads of Departments such as Chief Engineers incharge of Major, Medium and Minor Irrigation. It is anticipated that the achievement of additional foodgrain potential in 1966-67 will fall short of the target mainly due to non-supply of fertilisers by the Government of India in time In the case of commercial crops, it is anticipated that the targets of additional production will be achieved except in the case of

cotton. The short-fall in achievements under Cotton is due to non-supply of irrigation water in time to Krishna delta for raising cotton after 1st crop of paddy

During 1967-68 the additional production targets envisaged under these essential agricultural commodities are 10 60 lakh tonnes of foodgrains, 0 50 lakh tonnes of oilseeds, 0 22 lakh bales of cotton and 3 00 lakh tonnes of sugarcane The additional production targets for foodgrains are possible of achievement only (1) when timely supply of fertilisers are ensured as targetted, (2) the high yielding varieties respond as expected to the various input factors, and (3) if the seasonal conditions are favourable throughout the plan period

The following are the important programmes that will be continued during 1967-68 for furtherence of the Agricultural production programmes —

High Yielding Varieties Programme —The new farm strategy set forth by the Government of India for taking the country to self-sufficiency in foodgrains, envisages among other measures, coverage with High Yielding Varieties in an area of nearly 38 34 lakh acres in Andhra Pradesh These High Yielding Varieties respond to higher levels of fertilisation and yield 2 to 3 tonnes per acre especially in the case of rice. During 1966-67, an approximate area of 8 09 lakh acres was covered with High Yielding Varieties. The programme in 1967-68 is to cover 15.95 lakh acres To ensure the success of the programme, the key inputs like seeds, fertilisers, pesticides and credit are guaranteed to the participants

Marketing the produce of the exotic or Hybrid Varieties under this programme at a reasonable price is a factor to be kept in view in the popularisation of these varieties.

Of late, the State Department of Agriculture has been receiving requests from the starch factories for the supply of Hybrid maize. Hence discussions were held recently with the representatives of farmers and starch manufacturers and it was agreed upon that the starch manufacturers will purchase a minimum quantity of 20,000 tonnes of Hybrid maize per year at Rs. 75 per quintal This is a new venture of developing Agricultural Production by linking the same with Industry.

Seed Farms —The Department has established 27 State Seed Multiplication Farms in various districts for the production of foundation seed over an area of 2,459 acres wet and

2,787 acres dry (including irrigated dry). Most of the small sized seed farms which were found to be uneconomical have been closed down or given on lease during the year 1967-68. Besides, the Andhra Pradesh Agricultural University has agreed to supply Nucleus and Foundation seeds of 500 M Tons of paddy seed and 300 M Tons of millets, pulses and vegetable seed It is targetted to distribute a quantity of 17,430 tonnes of seed under High Yielding Varieties of paddy hybird maize, jowar and bajra and 22,720 tonnes of seed under normal improved varieties of paddy, millets and pulses.

Intensive Area Schemes.

(*i*) *Intensive Agricultural District Programme.*— This scheme was started in 1960-61 in West Godavari district with a view to demonstrate on a large scale the feasibility of achieving substantial increase in agricultural production in areas with assured water supply and minimum natural hazards by adoption of package of practices and making inputs available in time and in required quantities The crops chosen for this purpose were paddy, sugarcane, chillies, banana, vegetables, fruits, tobacco, groundnut and cotton The scheme was implemented in the entire district and the target was to cover cent per cent of the area under the crops chosen which was fulfilled even by the end of 1964-65 As a result of the implementation of this scheme, an increase in production of 21 6 per cent in paddy yields and of about 16 to 30 per cent in other crops, over the levels reached before the implementation of the scheme was achieved by the end of 1965-66 The evaluation results of rice furnished in the table below give an idea of the progress of the programme under normal conditions

Average yield of paddy in bags/acre.

Year	*Khariff Season*	*Rabi Season*
1961-62	13.7	15.4
1962-63	13 0	14.7
1963-64	14.0	15.5
1964-65	14 6	15 5
1965-66	18 7**	16.7
1966-67	17.6	—

** This does not include tankfed area where all the fields were subjected to drought.

1. Survey of River Godavari for locating breeding grounds.
2. Training of 20 fishermen, 20 Graduates and 16 Departmental candidates.
3. Running of ice-*cum*-cold storage plants at Tadepalligudem and completion of the plant at Nellore. Completion of Deep Freezing Plant at Visakhapatnam and running of walk-in-cooler at Rajahmundry and shell-ice-making plant at Hyderabad
4. Putting on road 4 Refrigerated Vans and two more transport vehicles.
5. Commissioning of Canning Plant at Kakinada.
6. Continuation of intensive development of Fisheries in 23 Blocks.
7. Improving and expanding some of the nurseries in the existing fish farms to increase the rearing area for producing 140 lakhs of fingerlings.
8. Construction of 35 hulls and mechanising them with marine Diesel Engines.
9. Purchase of one imported Trawler.
10. Commissioning of first fisheries harbour at Kakinada and commencing of second harbour at Narsapur.
11. Grant of Rs. 4 00 lakhs as loan to the Apex Societies for purchase and distribution of fishery requisites,

అనుబంధము

అటవీశాఖ డిమాండుపై వివరణ

ఆదాయ వ్యయాలు

1 1966-'67 బడ్జెటులో 480 లక్షల రూపాయల ఆదాయం ఆశించగా మనకు లభించింది 537 లక్షల రూపాయలు. ఈ సంవత్సరం అంటే 1967-'68 బడ్జెటు ఆదాయం 560 లక్షల రూపాయలు

2. ప్రణాళిక, ప్రణాళికేతర పథకాలక్రింద అడవుల నిర్వహణ, అభివృద్ధుల కోసం గత సంవత్సరం రూ 262 12 లక్షలు ఖర్చుచేయగా 1967-'68 లో రూ. 253 47 లక్షలు వ్యయం చేయదానికి ఉద్దేశించబడింది. ప్రణాళిక పథకాలపై గత సంవత్సరం వెచ్చించింది రూ 68.35 లక్షలు కాగా ఈ సంవత్సరం రూ. 70 27 లక్షలు మొత్తం ఖర్చు పెట్టబడుతుంది.

ఈ ఖర్చు వివరాలు క్రింది విధంగా వున్నాయి · --

		1966-'67	1967-'68
1	అడవుల పెంపకపు పథకాలు ..	35.25	39 00
2	భూసార రక్షణ పథకాలు ...	25.33	23.00
3.	పెట్టుబడి వ్యయం .	7.77	8 27
		68 35	70.27

ఈ విధంగా 1967-'68 లో ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయంలో తరుగుదల కనిపిస్తుంది.

3. గత సంవత్సరం మన అడవులనుండి షుమారు రూ. 4 70 లక్షల ఘనపు మీటర్ల కలప, 4 76 లక్షల టన్నుల వంటచెరకు 2 50 లక్షల టన్నుల వెదురు పొందగలిగాం. బీడి ఆకు కొళ్ల నుండి ఒక కోటి రూపాయలకు పైగా ఆదాయం లభించింది.

అభివృద్ధి, సంరక్షణ, పరిరక్షణ చర్యలు

రాష్ట్రంలోని అటవీ సంపదను క్రమపద్ధతిలోను, శాస్త్రీయంగాను పరిరక్షించి అభివృద్ధిపరచే ఉద్దేశంతో క్రమవినియోగం, కృత్రిమ పునరుత్పత్తికోసం తగుచర్యలు తీసుకోబడుతున్నాయి. ద్రవ్య సంబంధమైన ప్రయోజనం అటుంచి వర్షపాతం, భూసార రక్షణ మొదలైన సాధారణ కార్యములకు తోడ్పడడం అడవుల ప్రధాన ప్రయోజనమన్న విషయం అందరికీ తెలిసిందే దానిని గురించి విపులీకరించవలసిన అవసరంలేదు.

అటవీ ప్రాంతాలు

మనకు 66,500 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం వున్నది ఇందులో స్వాధీనపరుచుకొన్న ఎస్టేటు అడవులు కూడా చేరి వున్నాయి అయితే జాతీయ అటవీ విధానం ప్రకారం మొత్తం భూమి విస్తీర్ణంలో కనీసంగా 33⅓ శాతం అటవీ ప్రాంతం వుండాలని నిర్ణయించబడింది కాగా పై తెలిసిన మన అటవీప్రాంతం సుమారు 24 శాతం మాత్రమే అటవీ ప్రాంతాన్ని ఈ కనీస ప్రమాణానికి పెంచడంలో ఎదురౌతున్న ముఖ్యమైన ఇబ్బందులేవంటే :

(1) నదీలోయ ప్రాజెక్టులలో ఏర్పాటు చేసిన కృత్రిమ సరస్సుల్లో అటవీ ప్రాంతాలు అనేకం మునిగిపోవడం,

(2) పరిమితంగా అయినప్పటికీ అటవీ ప్రాంతాల్లో ఆయకట్టు నిర్ణయం,

(3) మునిగిపోయే ప్రాంతాలనుండి నిర్వాసితులైనవారిని మరొకచోట అడవులను కొట్టి బాగుచేసిన భూములపై స్థిరపరచడం.

గత కొన్ని సంవత్సరాలలో పై కారణాలలో దేనిమూలంగా నైతేనేమి మనము దాదాపు 2 4 లక్షల ఎకరాల అడవిని కోల్పోయాం

కాఫీ తోటలు

మనం సాంప్రదాయకం కాని ప్రాంతాల్లో కూడా కాఫీతోటల పెంపకాన్ని ప్రవేశపెట్టాం దేశంలోని ఈ భాగంలో మన రాష్ట్ర ప్రభుత్వం కాఫీ ఉత్పత్తిలో అగ్రగామిగా కొనసాగుతూనే వున్నది 1961 నుండి 967 (31-3-67) వరకు 1,149⅓ ఎకరాల ప్రాంతంలో కాఫీ తోటలు వేయబడ్డాయి. తూర్పుగోదావరి, విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతములలోని అనువైన అటవీ భూముల్ని కౌలుకివ్వడం ద్వారా ప్రయివేటు రంగాలకు దీనిని లభింపజేసేందుకు ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకొన్నది వివరాలు రూపొందించవలసి వున్నవి.

1961 లో వేసిన 175 ఎకరాలనుండి, 1962 లో వేసిన 132 ఎకరాలనుండి 1963 లో వేసిన 102 ఎకరాలనుండి, 1966-67 లో 67 టన్నుల శుభ్రమైన కాఫీ గింజలు లభించాయి ఈ గింజలవల్ల సుమారు రూ. 3.02 లక్షలు లభించగలదని ఆశించబడుతున్నది

ఆంధ్రప్రదేశ్‌కు కాఫీ చట్టం విస్తరణ

భారత ప్రభుత్వం, 1942 కాఫీ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వర్తింపజేస్తూ 13-2-1967 వ తదీన ప్రకటనను జారీచేసింది. ఆ ప్రకటన నెం, 26 (2 ప్లాంటు) (బి) 64 ఆంధ్రప్రదేశ్‌కు ఈ కాఫీ చట్టం యొక్క విస్తరణవల్ల ఈ క్రింది ప్రయోజనాలు చేకూరతాయి.

1. మనరాష్ట్రం కాఫీబోర్డు వారి పరిశోధనశాఖ నుండి, సన్నిహిత సహకారావగాహనలను ఆశించవచ్చు. మన రాష్ట్రానికి సాంకేతిక సహకారాన్ని అందజేయవలసిన బాధ్యత పరిశోధన శాఖకు ఏర్పడుతుంది.

ఈ సాంప్రదాయేతర ప్రాంతపు ప్రత్యేక సమస్యల పరిష్కారంకోసం మినుములూరులో ఒక పరిశోధన కేంద్రాన్ని స్థాపించాలని భారత ప్రభుత్వమును కోరడంకూడా జరిగింది.

2. ప్రయివేటు కాఫీ ఎస్టేట్లు రిజిస్టరు అయినమీదట కాఫీబోర్డు నుండి ఆర్థిక సహాయం అందుకోవడానికి అర్హతపొందుతాయి.

3. ఎరువులు సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఏమైనా ఏర్పడినట్టయితే వాటిని సరఫరాచేయడంలోనూ ప్రాసెసింగు పరికరాలను కొనుగోలుచేయడానికి కావలసిన విదేశీమారకాన్ని విడుదలచేయడంలోను, కాఫీబోర్డు తోడ్పడుతుంది.

4. కాఫీబోర్డు ఉత్పత్తి విక్రయబాధ్యత వహించి రాబడిని ఉత్పత్తిదారుకు జమకడుతుంది.

5 ఏజెన్సీ ప్రాంతాల్లోని చిన్న తరగతి ప్రయివేటు పెంపకందార్ల నుండి పంటను సేకరించడంకోసం కాఫీబోర్డు విశాఖపట్నంలో ఒక కాఫీ సేకరణ ఇన్స్పెక్టరును నియమిస్తుంది.

టేకు మొదలైన తోటలు

అటవీ సంరక్షణకు బదులు అడవుల అభివృద్ధికోసం కృషిచేయాలన్న ఆశయాన్ని పురస్కరించుకొని, నానాటికి తగ్గిపోతున్న సహజమైన కలప సంపదను కాపాడుకోవడంకోసం కేటాయించబడిన నిధులలో ప్రణాళిక క్రింద టేకు, సరుగు మొదలైన తోటల పెంపకాన్ని చేపట్టడం జరిగింది 1966-67లో 7,072 ఎకరాల టేకుతోటలు, 1,627 ఎకరాల సరుగుతోటలు వేయబడ్డాయి.

కాగితపు గుజ్జుకు అవసరమైనట్టి ముడిసరుకు వసర్లను అధికంచేయడం కోసం పూర్తి కేంద్ర ప్రతిపాదిత పథకంగా సుమారు 3,900 ఎకరాల్లో యూకలిప్టసు, వెదురు, తుమ్మ తోటలను వేయడం జరిగింది.

మాచ్‌ఖండ్ బేసిన్‌లో భూసారపు రక్షణ పనులు

ఆరగాణీ ప్రాంతంలో నేల కోతను అరికట్టేందుకు మూడవ ప్రణాళిక నుంచి మాచ్‌ఖండ్ బేసిన్‌లో భూసారరక్షణ పనులు సాగుతున్నవి. వీటి మూలంగా ప్రాజెక్టు జీవితకాలం పెంచడం, చెట్లుకొట్టిన కొండప్రాంతాల్లో తిరిగి చెట్లు పెరగడం జరుగుతుంది. వీటివల్ల ఆదివాసులచే హానికరమైన పోడు సాగుపద్ధతిని మాన్పించడానికి కూడా వీలవుతుంది. 2,743 హెక్టార్ల ప్రాంతంలో అడవుల పెంపకపుపనులు 7,917 హెక్టార్ల ప్రాంతంలో వ్యవసాయ భూములలో భూసార రక్షణ పనులు 1966-67 వరకు కొనసాగించబడ్డాయి.

ప్రస్తుత అనావృష్టి పరిస్థితులలో అటవీశాఖ చేసిన సేవ

1966-67లో అనావృష్టి ప్రాంతాలలో అవసరమున్నవారికి పశుగ్రాసం పంపిణీ చేసేందుకుగాను పశుసంవర్ధన శాఖవారిచే పశుగ్రాసపు బ్యాంకులు ప్రారంభించడానికి కర్నూలు జిల్లాలోని నల్లమలలో, చిత్తూరు జిల్లాలోని మామండూరు లోయలలో వాగా పండే బలవర్ధకమైన గడ్డి ముఖ్యాధారం.

పచ్చి ఎరువు ఆకు పర్మిట్లను అమ్మే బాధ్యతను పంచాయతీలే నిర్వహిస్తున్నాయి

ఇదివరలో 1-12-1965 వరకు ఉచితంగా మేపుకొనడానికి తెచ్చిన అనుమతిని రాష్ట్రమంత్రిటా 30-6-'67 వరకు పొడిగించడం జరిగింది.

ఇంటివాడుక కోసం వర్షాకాలపు గడ్డిని ఉచితంగా కోసుకుపోవడానికి అనుమతి ఇవ్వబడింది

సహకార సంఘాలు

అటవీశాఖ కౌళ్ళను తీసుకొని, తమ సభ్యుల ప్రయోజనార్థం వాటిని చేసుకొనేటట్లు సహకార సంఘాలను ప్రోత్సహించడం ప్రభుత్వ విధానంగా వున్నది. ఈ విధానాన్ని అనుసరించి 1962-'63 లో 25 కౌలు యూనిట్లు, 1963-'64 లో 28 కౌలు యూనిట్లు, 1964-65లో 49 కౌలు యూనిట్లు 1965-66 లో 55 కౌలు యూనిట్లు, 1966-67లో 84 కౌలు యూనిట్లు సహకార సంఘాలకు మంజూరు చేయబడినాయి కౌలు యూనిట్లు విషయంలో క్రమాధికమైన యీ పెరుగుదల సహకార ఉద్యమానికి యిస్తున్న ప్రోత్సాహానికి తార్కాణం.

ఏజెన్సీ అభివృద్ధి

1959 నుంచి విశాఖపట్నం, తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన ఏజెన్సీ ప్రాంతాలలోని చిన్న తరహా అటవీ ఫలసాయపు యూనిట్లు అన్నిటినీ అటవీశాఖ విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థకు కౌలుకు ఇస్తూయున్నది.

ఈ సంస్థ కార్యకలాపాలు తెలంగాణా ప్రాంతంలో ఖమ్మం జిల్లాకు విస్తరింపజేయబడ్డాయి 1965-66 సంవత్సరం నుంచి ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, వరరామచంద్రపురం డివిజనులలో లభ్యమయ్యే చిన్నతరహా అటవీ ఫలసాయాలు అన్నిటిని (బీడి ఆకు, వెదుళ్ల మినహా) బహిరంగ వేలం లేకుండా అంగీకరించిన ధరపై ఈ సంస్థకు మంజూరుచేయడం జరిగింది.

మాచ్‌ఖండ్ అరగాణి ప్రాంతాలలోని వివిధ భూసార రక్షణ పథకాలను, కాఫీ తోటల పథకాలను అమలుపర్చడం ద్వారా క్రొత్త పనులు కల్పించి ఆదివాసుల జీవన ప్రమాణాలను పెంచడానికి సంకల్పించబడింది ఈ కాఫీ పథకాలే సగటున నెలకు సుమారు 12,000 పనిదినాలు కల్పిస్తున్నాయి.

కర్నూలు జిల్లాలో నివసిస్తున్న చెంచుల ఉపయోగార్థం దోర్నాలలో ఒకటి. ఆత్మకూరులో మరొకటి మొత్తం రెండు సహకార క్రయ, విక్రయ సంఘాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఈ సంఘాలు, చెంచులు సేకరించిన అటవీ ఫలసాయాన్ని సబబైన ధరలకు కొనుగోలుచేసి, చిన్నతరహా అటవీ ఫలసాయానికి

విక్రయ సౌకర్యాలను కలుగజేస్తాయి. సరసమైన ధరలపై చెంచులకు నిత్యావసర వస్తువులను కూడా యీ సంఘాలు విక్రయిస్తాయి.

ఇతర శాఖలకు సరఫరా

1966-67లో (1967 సెప్టెంబరు ఆఖరునాటికి) రైల్వేలకు, 8,000 బి.జి. యూనిట్ల సరఫరా చేయడానికి అంగీకరించబడింది. సరిఫరా చురుకుగా సాగుతున్నది రాజమండ్రి, జన్నారం దిగువ సీలేరు టింబరు డిపోల నుండి ప్రభుత్వశాఖలకు 1966-67 లో 71,529 ఘనపుటడుగుల కలప సరఫరా చేయబడింది అంతే కాకుండా పై డిపోలనుండి 1,116 టెలిఫోను, టెలిగ్రాఫ్ స్తంభాలు సరఫరా చేయబడ్డాయి.

దిగువ సీలేరు వద్ద రంపపు మిల్లు

దిగువ సీలేరు ప్రాజెక్టు అధికారుల అవసరాలను తీర్చడానికి గాను కోసిన సరుకును, ట్రీట్ చేసిన నాన్ టేక్ సైజులను సీలేరు ప్రాజెక్టు అధికారులకు సరఫరా చేయడంకోసం దిగువ సీలేరు ప్రాజెక్టు వద్ద ఒక రంపపుమిల్లు ట్రీట్‌మెంటు ప్లాంటు నెలకొల్పబడింది

1967-68 కి వార్షిక ప్రణాళిక

1967-68 సంవత్సరానికి ప్రభుత్వం అడవుల పెంపకపు పథకాలకు రూ. 32-27 లక్షలు భూసార రక్షణపథకాలకు రూ. 8.00 లక్షలు, వార్షిక ప్రణాళిక వ్యయంగా నిర్ణయించడం జరిగింది. కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద మాచ్ ఖండ్ బేసిన్‌లో భూసార రక్షణ పనులపై రూ. 15 00 లక్షలు, గుజ్జుకు పనికివచ్చే రకాల చెట్లను 7,500 ఎకరాల ప్రాంతంలో పెంచడానికి రూ. 15 లక్షలు ఖర్చు పెట్టడానికి తలపెట్టబడింది.

మూడవ పంచవర్ష ప్రణాళికలో అడవుల పెంపకంపై పెట్టుబడి తగినంతగా లేదు. అడవుల పెంపకపు పథకాలపై ఎక్కువ మొత్తాలు పెట్టుబడి పెట్టవలసిన అవసరముు ఉన్నప్పటికీ ఆర్థిక క్లిష్టపరిస్థితి దృష్ట్యా నాల్గవ పంచవర్ష ప్రణాళికలో కూడా ఎక్కువ మొత్తాన్ని కేటాయించలేకపోయాం. ఆదివాసులు నివసించే ప్రాంతాల్లో అటవీ పథకాలు ఎక్కువగా అమలు జరుపబడుతున్నందున, అడవుల పెంపకపు పథకాలన్నీ శ్రమ ప్రధానమైనవని, చిన్న మొత్తపు పెట్టుబడితో కూడినవని గ్రహించడం అరుదు ఆదివాసులకు ఉద్యోగవసతి సమకూర్చడానికి అడవుల పెంపకపు పథకాలు ప్రధానమైనవి. కాబట్టి, ఆదివాసుల అభివృద్ధి సంక్షేమాల దృష్ట్యానైనా అడవుల పెంపకపు పథకాలకు తగిన నిధులను కేటాయించడం అవసరం. కాని ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితి దృష్ట్యా ఇది సాధ్యంకాదు. నాల్గవ పంచవర్ష ప్రణాళికలోని మొదటి రెండు సంవత్సరాలలో అడవులపై పెట్టుబడి చాలా తక్కువగా ఉంది.

APPENDIX

NOTE ON THE FOREST DEMAND FOR THE YEAR 1967-68 REVENUE AND EXPENDITURE

1 During 1966-67 against the budgeted revenue of Rs 480 lakhs we realised Rs 537 lakhs. During the current year i e., 1967-68 the budgeted revenue is Rs 560 lakhs

2 An outlay of Rs 253 47 lakhs for the management and improvement of forest during 1967 68 is proposed both under Plan and Non-Plan against Rs. 262 12 lakhs spent last year Of this amount Rs 70 27 lakhs will be spent on the plan schemes as against Rs. 68 35 lakhs spent last year as shown below —

		1966—67	1967—68
Forestry Schemes	..	35 25	39 00
Soil Conservation Schemes	.	25 33	23 00
Capital Outlay	..	7.77	8 27
		68.35	70 27

There is thus a short-fall in expenditure under Plan and Non-Plan during 1967-68

3 We extracted last year about 4 70 lakhs cubic metres of timber, 4 76 lakhs tonnes of firewood and 2 50 tonnes of bamboo from our forests A revenue of more than one crore rupees was realised from Beedi leaf leases

Development, Protection and Preservation measures:

To preserve and augment the Forest Wealth of the State systematically and scientifically, suitable measures are being taken for sustained exploitation and artificial regeneration. Apart from the monetary aspect, the basic utility of forests for the general purposes rainfall, soil conservation etc , is too well known to need any eleboration

Forest areas

We have a Forest area of 66,500 sq Kms (including taken over Estate Forests) which forms roughly 24 per cent of the land area as against a minimum of 33 1/3 per cent laid down in the National Forest Policy The main difficulties in the way of increasing the area under forests to the minimum envisaged in the National Forest Policy are —

(i) Submergence of large chunks of forests in the artificial lakes created in river valley projects;

(ii) Location of ayacut in the forest area even though on a very restricted scale, and

(iii) Settlement of displaced persons from submergeable areas, on lands obtained by clearing forests elsewhere

During the past some years we lost nearly 2.4 lakhs acres forest for one or the other of the above reasons.

Coffee Plantation ·

Having pioneered introduction of coffee in the non-traditional tracts, our State Government continues to be the biggest coffee grower in this part of the country. An area of 1,119½ acres was planted with coffee during 1961-1967 (31st March 1967) The Government have taken a policy decision to throw this open to private sector by leasing out suitable forest lands in the agency tracts of East Godavari and Visakhapatnam. The details have to be worked out.

During 1966-67, 67 tonnes of clean coffiee seeds have been harvested from 175 acres of 1961 plantation, 135 acres of 1962 plantation and 102 acres of 1963 plantation and this is expected to fetch about Rs. 3.02 lakhs.

Extension of Coffee Act to Andhra Pradesh,

The Government of India issued a notification No 26 (2 Plant) (b) 64, dated 13th February 1967 bringing the Andhra Pradesh under the purview of the Coffee Act, 1942. By this extention of Coffee Act to Andhra Pradesh the following advantages will accure:—

(1) The State can look forward to closer understanding and co-operation from the Research Department of the Coffee Board and it will become obligatory for the Research Department to extend its technical co-operation to this State Government of India, have already been addressed to establish a Research Centre at Minumulur to tackle the problems peculiar to this Non-Traditional Tract.

(2) After the private coffee estates are got registered they will become eligible for financial assistance from the Coffee Board

(3) In case any difficulty is experienced in securing fertilisers the Coffee Board will assist in arranging the supply as also for the release of foreign exchange for the the purchase of processing equipment.

(4) The Coffee Board will undertake the handling produce through its pool and credit the proceeds to the producer.

(5) The Coffee Board will employ a Coffee Collecting Inspector at Vizag to pool-up the produce from the small private growers in the agency areas.

Teak, etc., Plantations.

In consonance with the trend for switching over from conservancy forestry to development forestry and to replenish the steadily depleting natural timber resources, we have been raising plantations of teak, casuarina etc., under plan within the funds alloted. During 1966-67, 7,072 acres of teak and 1,627 acres of Casuarina were planted

As a fully centrally sponsored Scheme, plantations of Eucalyptus, Bamboo and Acacia-auriculiformis over an area of about 3 900 acres were raised to augment the resources position as regards raw material for paper pulp,

Soil Conservation works in Machkund Basin ·

Soil Conservation works are being executed in the Machkund basin from the Third Plan to reduce soil erosion in the catchment thereby ensuring the expected life of the project, to reclothe the denuded hilly areas with vegetation and to wean the tribals away from the pernicious practice of podu cultivation

Afforestation works over an area of 2,743 Hectares and Soil Conservation works in agricultural lands over an area of 7,917 Hectares have been carried out till 1966-67.

Services rendered by the Forest Department in the context of the prevailing drought conditions.

The luxurious and nutrient grasses of the Nallamalias of Kurnool district and Mamandur valley in Chittoor district were the source of raw material for the starting of fodder banks by the Animal Husbandry Department for supply of hay to the needy in the drought affected areas during 1966-67

The Panchayats continue to be in charge of selling green manure leaf permits

Free grazing concession originally allowed from 1st December 1965 has been extended up to 30th June 1967 throughout the State

Removal of monsoon grass has been allowed free of charge for bonafide domestic use.

Co-operative Societies.

The policy of the Government is to encourage Co-operative Societies to take leases of Forest Department and to work them for the benefit of the members of the societies In pursuance of this, 25 lease units during 1962-63, 28 during 1963-64, 49 during 1964-65, 55during 1965-66 and 84 durina 1966-67 were granted to Co-operative Societies The progressive increase in the number of lease units given to the societies indicates the measure of encouragement being given to co-operative movement

Agency development

The Forest Department has been leasing since 1959 all the Minor Forest Produce units in the agency areas of Visakhapatnam, East Godavari and West Godavari districts, to the Andhra Pradesh Scheduled Tribes Co-operative Finance and Development Corporation Visakhapatnam

The activities of the Corporation have been extended to Telangana Region in Khammam district and the Corporation has been granted all Minor Forest Produce (except Beedi leaves and bamboos) of Khammam, Kothagudem, Polvancha, Bhadrachalam and Vararamachandrapuram divisions since 1965-66 on a negotiated rate without public auction

Through the implementation of various soil conservation schemes in the catchment areas of the Machkund Basin and the Coffee Plantation Schemes, it is proposed to raise the living standard of the tribals by creating new avenues of employment The Coffee Schemes alone provide an employment of about 12,000 man days per month on an average.

Two co-operative purchase and sale societies are being run by the Government for the benefit of the Chenchus living in Kurnool district' one at Dornal and the other at Atmakur These societies purchase the forest produce collected by the Chenchus by offering reasonable price and find market for the minor forest produce These societies also sell provisions to the Chenchus at fair price

Supply to other departments

During 1966-67 it was agreed to supply 8,000 B G Units to railways (up to the end of September 1967) and the supply in progress

During 1966-67, 71,529 cft. of timber was supplied to Government Department from the Timber depots at Rajahmundry, Jannaram and Lower Sileru. Besidese 1,116 telephone and telegraph poles were supplied from the above two depots.

Saw Mill at Lower Sileru

To Cater to the needs of Lower Sileru Project authorities a Saw Mill-cum-Treatment Plant was established at Lower Sileru Project to supply sawn material and treated non-teak sizes to the Sileru Project authorities

Annual Plan, 1967-68.

The Government fixed the plan outlay of the department for 1967-68 as follows· Rs 32.27 lakhs towards Forestry Schemes and Rs 8 00 lakhs towards Soil Conservation works. Under centrally sponsored schemes an amount of Rs. 15.00 lakhs is proposed to be spent on Soil Conservation works in the Machkund Basin and Rs 15 00 lakhs on raising pulp wood plantations over an area of 7,500 acres.

The investment on Forestry Sector has been very inadequate in the Third Plan. Even in the Fourth Plan, we have not been able to provide more for investment in Forestry Schemes due to general financial stringency, even though there is dire necessity to invest definitely more amounts on Forestry Schemes. It is rarely realised that all Forestry Schemes are labour oriented and involve very little of capital investment, since most of the forest operations are carried out in areas inhabitated by the tribals. The Forestry Schemes have been a major source of providing employment to the tribals. Therefore, even as a measure of tribal development and tribal amelioration, provision of adequate funds for forestry development is essential. But due to over-all financial stringency this has not been possible and the investment on the forestry sector during the first two years of the Fourth Plan has been very low,

అనుబంధము

సహకార శాఖ

అభివృద్ధిచెందుతున్న ఒక దేశ ఆర్థికవ్యవస్థలో, ముఖ్యంగా సామ్యవాద సమష్టి శ్రేయోరాజ్యమే ధ్యేయంగాగల మనదేశ ఆర్థికవ్యవస్థలో సహకారోద్యమం యొక్క పాత్రనుగురించి ప్రత్యేకముగా వివరించవలసిన పనిలేదు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొనే 'సహకారం' విషయములో రాష్ట్రప్రభుత్వ విధానాన్ని రూపొందించడము జరిగింది అయితే 'సహకారం' డిమాండును మాత్రము యావదాంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికవ్యవస్థను దృష్టిలోవుంచుకొని రూపొందించవలసి వచ్చింది

రాష్ట్ర ప్రణాళికలో 'సహకారం' అనే అభివృద్ధి శీర్షికక్రింద సహకార చక్కెర ఫ్యాక్టరీలు మినహా ఇతర పథకాలకు 1966-67 లో కేటాయించిన మొత్తము రూ. 56 31 లక్షలు కాగా ఆయేడు ఖర్చుచేసిన మొత్తము రూ 45.32 లక్షలు. సహకార చక్కెర ఫ్యాక్టరీలతోసహా 1967-68 సంవత్సరానికి కేటాయించిన మొత్తము రూ 66 లక్షలు

మూడవ పంచవర్ష ప్రణాళికాంతాన 15292 వ్యవసాయ పరపతి సంఘాలు ఉండేవి. వాటి మొత్తము సభ్యత్వం 24 27 లక్షలు 1966-67 లో 23 కొత్త సంఘాలను ఏర్పాటుచేయడం ద్వారా సభ్యత్వాన్ని 25 88 లక్షలకు పెంచడం జరిగింది. ఈ సంఘాల క్రిందకు తేబడిన గ్రామాల శాతము మూడవ ప్రణాళిక అంతాన 89కాగా ఇప్పుడది 90 5 కు పెరిగింది స్వయంపోషక సంఘాల ఏర్పాటుదృష్ట్యా 1967-68కు లక్ష్యం ఏదీ నిర్ణయించలేదు.

1966-'67 లో స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలు ఇచ్చేందుకు రూ 33 కోట్లు లక్ష్యంగా పెట్టుకోడం జరిగింది కాని ఆఏడు పంపిణీ చేసిన ఋణాలు రూ. 17.82 కోట్లు మాత్రమే. ఈ తరుగుదలకు పంటలు దెబ్బతినడము, కేంద్ర బ్యాంకుల్లో బకాయిలు అధికంకావడము కారణాలు

సహకార కేంద్ర బ్యాంకులను, వ్యవసాయపరపతి సంఘాలను పటిష్ఠం చేయడంకోసము రాష్ట్రప్రభుత్వముపై సంస్థలలో వాటా మూలధనంగా వరుసగా రూ. 13 లక్షలు, రూ. 5 92 లక్షలు మదుపుపెట్టింది

అధిక దిగుబడి రకాల కార్యక్రమముక్రింద కర్షకులకు సమస్త వసతులు-నగదు, ఎరువులు మొదలైనవి సమకూర్చే పథకాన్ని పురస్కరించుకొని 1966-'67 లో ఖారిఫ్ సీజనులో రూ. 34 లక్షలు, రాబీసీజనులో రూ 35 లక్షలు పంపిణీ చేయడం జరిగింది.

దీర్ఘకాలిక పరపతి యావత్తూ భూమి తనఖా బ్యాంకులద్వారా అందజేయ బడుతున్నది. దీనికితోడు ఈ బ్యాంకులు నాగార్జునసాగరు, కడెం, కె సి కాలువ వంటి ప్రాజెక్టు ప్రాంతాలలో ఆయకట్టు అభివృద్ధికోసము ప్రత్యేక పథకాలు చేపట్టాయి. 178 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులద్వారా దీర్ఘకాలిక ఋణాలు అందజేయడానికి పెట్టుకొన్న లక్ష్యం రూ. 15 కోట్లుకాగా రూ 10 22 కోట్లు మాత్రమే ఇవ్వడము

జరిగింది ఈ లక్ష్యాన్ని సాధించలేకపోవడానికి గల ముఖ్య కారణం-నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో అమలు జరుగుతున్న పథకానికి అగ్రికల్చరల్ రీ ఫైనాన్స్ కార్పొరేషను ద్రవ్య సహాయము అందజేయక పోవడమే 1967-'68 లో దీర్ఘకాలిక ఋణాల పంపిణీకి నిర్ణయించుకొన్న లక్ష్యం రూ 18 కోట్లు.

సహకార మార్కెటింగు సంస్థలు సమర్థవంతముగా పనిచేసేటట్లు చూడటము కోసం రూ 68.72 లక్షల మేరకు వాటికి ఆర్థిక సహాయము అందజేయబడింది. 1966-'67 ఆఖరున రాష్ట్రములోగల మండి కేంద్రాలన్నింటికి కలిపి 272 ప్రాథమిక మార్కెటింగు సంఘాలు, 20 జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు పనిచేస్తున్నాయి 1967-'68 లో 17 ప్రాథమిక మార్కెటింగు సంఘాలను ఏర్పాటు చేయాలన్నది మన లక్ష్యం.

గత సంవత్సరము సహకార రంగంలో సాధించిన ప్రగతిని గురించి కార్యక్రమాలను గురించి ఈ దిగువ విపులీకరించడము జరిగింది.

వ్యవసాయ పరపతి కార్యక్రమము, ప్రగతి

వ్యవసాయ పరపతి రంగంలో గణనీయమైన ప్రగతి సాధించబడింది. రెండవ పంచవర్ష ప్రణాళికాంతాన రాష్ట్రములో 84 శాతము గ్రామాలకు వ్యాప్తమైన 14,000 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు వుండేవి. వాటి సభ్యత్వం 15.89 లక్షలు. అంటే రాష్ట్ర గ్రామీణ జనాభాలో 25 శాతం. ఉత్పత్తి ఋణాలుకాక ఋతుకాల కలాపాలకోసము వ్యవసాయదారులకు ఇచ్చిన స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలు 1960-61 లో రూ. 16.50 కోట్లకు పెరిగాయి.

మూడవ పంచవర్ష ప్రణాళికాంతాన రాష్ట్రములో 89 శాతం గ్రామాలకు వ్యాప్తమై 15,299 సంఘాలు వుండేవి. వాటి సభ్యత్వం 24.27 లక్షలు, అంటే రాష్ట్ర గ్రామీణ జనాభాలో 43 శాతం. ఉత్పత్తి ఋణాలుకాక ఋతుకార్యకలాపాల కోసము వ్యవసాయదారులకు మంజూరుచేసిన స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలు 1965-66 నాటికి రూ. 17 కోట్లకు పెరిగాయి.

సహకారసంఘాలను 100 శాతం గ్రామాలకు, గ్రామీణ జనాభాలో 60 శాతానికి వ్యాప్తంచేయడము, సభ్యత్వాన్ని 45 లక్షలకు పెంచడము, రూ. 46 కోట్ల మేరకు స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలు జారీచేయడము నాలుగవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు.

కాగా 1967-68 సంవత్సరానికి నిర్ణయించిన భౌతిక లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి.

సంఘాలు వ్యాప్తం చేయబడే గ్రామాలు-94 శాతం.

గ్రామీణ కుటుంబాలు	51 శాతం
సభ్యత్వం	36 లక్షలు

స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలజారీ రు.36 కోట్లు

సహకార పరపతి అభివృద్ధికోసం తీసుకొన్న చర్యలు (పునర్జీవనం)

గ్రామ సహకార సంఘాలు సేవాసంఘాలుగా సమర్థవంతముగా పనిచేయగలిగేట్లు చూడటమే పునర్జీవన పథకంయొక్క ఉద్దేశం. ఈ పథకంక్రింద పరపతి సంఘాల లెక్కలు నిర్వహించడానికి వాటి వ్యాపారాన్ని అభివృద్ధిచేయడానికి పార్టుటైము గుమస్తాలను నియమించుకోవడంకోసము వాటికి సబ్సిడీ ఇవ్వబడింది మొదటి సంవత్సరం రూ 300 ల చొప్పున, తరువాత రెండు సంవత్సరాలు ఏటా రూ 200ల చొప్పున, నాలుగవ, ఐదవ సంవత్సరాల్లో ఏటా రూ 100 ల చొప్పున మూడవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుదాకా ఈ సబ్సిడీ ఇవ్వబడింది 1-4-1966 నుంచి ఏటా ఒక్కొక్క సంఘానికిచ్చే ఈ సహాయము రూ 1,800 లకు పెంచబడింది, అది ఆ తేదీనుంచి 3 నుండి 4 ఏళ్ళదాకా యివ్వబడుతుంది మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి 1,044 సంఘాలకు రూ. 16 97 లక్షల మేరకు సహాయం ఇవ్వబడింది నాలుగవ ప్రణాళికా కాలంలో ఇంకా రూ. 10.55 లక్షలు సహాయము అందజేయాలని తలపెట్టబడింది.

1966-67 లో సంఘాలకు రూ. 55,335 ల సబ్సిడీ ఇవ్వబడింది. 1967-68 లో ఈ పథకం క్రింద ఈ సంఘాలకు రూ. 1 50 లక్షల మేరకు సబ్సిడీ ఇవ్వాలని సంకల్పించబడింది

ప్రాథమిక సహకార పరపతి సంఘాల్లో ప్రభుత్వ వాటా

ఖారీ సహకార సంఘాలు, గ్రామీణ బ్యాంకులతో సహా గ్రామీణ సహకార సంఘాల ఆర్థిక వనరులను పటిష్ఠంచేసే ఉద్దేశముతో వాటి వాటా మూలధనం క్రింద ప్రభుత్వము ఇప్పటికి రూ 64,74,661 లు అందజేసింది.

సహకార కేంద్ర బ్యాంకులకు సహాయము

ప్రణాళిక బడ్జెటు క్రింద ఈ క్రింది కార్యాలకోసము శ్రేణీకృత ప్రాతిపదికపై సహకార కేంద్ర బ్యాంకులకు సబ్సిడీ రూపములో ధనసహాయము అందజేయబడుతున్నది.

మూడవ ప్రణాళికాకాలములో సహకార కేంద్ర బ్యాంకులకు, సంఘాలకు వసూలుకాని అప్పుల ప్రత్యేక నిధి క్రింద 1964-65 దాకా పూర్తి విరాళాలు ఇవ్వబడ్డాయి నిధులకొరత వలన 1965-66, 1966-67 సంవత్సరాలలో ఈ విరాళాలు మంజూరుచేయలేదు. ఈ సంవత్సరము నుంచి ఈ విరాళాలు మంజూరు చేసే విషయాన్ని పరిశీలించగలమని కేంద్రప్రభుత్వమువారు ఇటీవలే తెలిపారు. 1967-68 లో ఈ కేటాయింపుకు వినియోగించుకొనేందుకు కృషి జరుగుతుంది.

దుర్బల సహకార కేంద్ర బ్యాంకుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి అవి సమర్థవంతముగా పనిచేసేటట్లు చూడటంకోసము వాటికి ఋణ సహాయము కూడా యివ్వబడుతుంది.

మూడవ పంచవర్ష ప్రణాళికలో ఒక్కొక్క పథకముక్రింద చేసిన సహాయము నాలుగవ ప్రణాళికలో తలపెట్టిన కార్యక్రమము మొదలైన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి·

1. సంఘాలపై సన్నిహిత పర్యవేక్షణ కలిగివుండడము కోసము ఒక్కొక్క సూపరువైజరు అజమాయిషీలో కొద్దిసంఘాలను మాత్రమే వుంచడానికి వీలుగా అదనపు సూపరువైజర్లను నియమించడము.

2. సహకార కేంద్ర బ్యాంకుల పరిపాలనను, సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసము శాఖనుండి డిప్యూటి రిజిస్ట్రార్/చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసరు సేవలను అప్పు తీసుకోవడము

3. గ్రామీణ ప్రాంతాలలోని పొదుపు మొత్తాలను సేకరించి, వ్యవసాయదారులకు బ్యాంకింగు సౌకర్యాలను కల్పించేందుకు వారికి బ్యాంకింగు అలవాట్లు కలిగించేందుకుగాను బ్రాంచీలు తెరవడము వాటికి సిబ్బందిని నియమించడము.

సహకార కేంద్ర బ్యాంకులకు సబ్సిడీ	మూడవ పంచవర్ష ప్రణాళిక	నాలుగవ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమం	1966-67లో చేసిన సహాయం	1967-68 సంవత్సర కార్యక్రమము
	(రూపాయలు లక్షలలో)			
1 అదనపు సూపరు వైజర్లు	1.97	3.60	0 67	0.70
2. సహకార కేంద్ర బ్యాంకుల బ్రాంచీలు	1 33	1.28	0.13	0 50
3. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు	1.70	—	0.06	0 02
4. సహకార కేంద్ర బ్యాంకులకు వసూలుకాని అప్పుల ప్రత్యేకనిధికి పూర్తి విరాళాలు	3.80	5.00	—	—
5. దుర్బల సహకార కేంద్ర బ్యాంకులకు ఋణ సహాయము	1 00	30.00	—	4.00

1 ద్రవ్య సహాయం చేసే బ్యాంకుల వనర్ల పెరుగుదల

ద్రవ్య సహాయ సంస్థలుగా వున్న అపెక్సు, సహకార కేంద్ర బ్యాంకులు ప్రణాళిక క్రింద పరపతి లక్ష్యాలను సాధించడంలో గణనీయమైన పాత్ర వహిస్తున్నాయి. 1966

జూన్ 30 తేదీనాటికి అపెక్సు, కేంద్ర సహకార బ్యాంకుల మొత్తం నిర్వహణ వాటా మూలధనం క్రమంగా రూ 21 కోట్లు, రూ 36 కోట్లుగా వున్నాయి అవి డిపాజిట్ల రూపంలో రూ. 18 45 కోట్ల మేరకు పొదుపు మొత్తాలను సమీకరించ గలిగాయి

2. ద్రవ్య సహాయం చేసే బ్యాంకులలో ప్రభుత్వవాటా, రిజర్వు బ్యాంకువారి నుండి పరపతి సౌకర్యం

అపెక్సు, కేంద్ర సహకార బ్యాంకులు తమ స్వంత నిధులను పెంచుకొని గరిష్ఠ రుణ సేకరణశక్తిని అధికం చేసుకొని రిజర్వు బ్యాంకు నుండి విస్తృత పరపతి సౌకర్యాలు పొందడానికి వీలుగా వాటి వాటా మూలధనంక్రింద ప్రభుత్వం 1966 జూన్ 30 తేదీ నాటికి రూ. 2 43 కోట్ల మొత్తం అందజేసింది 1966-67 లో 4 సహకార కేంద్ర బ్యాంకులవాటా మూలధనంక్రింద రిజర్వుబ్యాంకువారు జాతీయ వ్యవసాయపరపతి (దీర్ఘకాలిక కార్యకలాపాలు) నిధినుండి మరో రూ 0 13 కోట్లు మంజూరుచేశారు దానితో 1967 మార్చి ఆఖరునాటికి సహకార కేంద్ర బ్యాంకుల వాటా మూలధనం క్రింద ప్రభుత్వం యిచ్చిన మొత్తం రూ 2 56 కోట్లు అయింది.

3. ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాలు

(ఎ) పంట రుణం పద్ధతి:— రాష్ట్రంలోని సహకార కేంద్రబ్యాంకులు ఈ సంవత్సరం పంట రుణం పద్ధతిని ప్రవేశపెట్టినాయి

ఈ పద్ధతిక్రింద, ఒక్కొక్క పంటకు ఎంత ద్రవ్యం కావలసి ఉంటుంది అనే విషయం, బ్యాంకులో లభ్యమయ్యే వనరులనుబట్టి క్షేత్రస్థాయి కార్యకర్తల సమావేశంలో నిర్ణయించబడుతుంది సంఘ సభ్యులు పండించదలచిన పంటలనుబట్టి వారి అవసరాలు పొందుపరచబడిన రుణపరిమితి వివరణలు ముందుగానే తయారుచేయబడి, సహకార కేంద్రబ్యాంకులచే మంజూరు చేయబడతాయి ఆ విధంగా వ్యవసాయదారు తన వ్యవసాయ కార్యకలాపాల నిమిత్తం సకాలంలో తగు ద్రవ్యాన్ని సమకూర్చుకోడానికి ఈ పథకం తోడ్పడుతుంది.

(బి) అధిక దిగుబడి రకాల కార్యక్రమం — ఆహారోత్పత్తికి సంబంధించి జరిపే బృహత్తర కృషిని అధిక దిగుబడి రకాల కార్యక్రమముపై కేంద్రీకరించాలని ఆహారోత్పత్తికి సంబంధించిన సంస్థలన్నీ జరిపే కృషిని ఈ ప్రాజెక్టులో పూర్తిగా వినియోగించుకోవాలని అన్ని స్థాయిలలోను నిశ్చితాభిప్రాయం ఏర్పడింది. అధిక దిగుబడినిచ్చే రకాల కార్యక్రమంలో పాల్గొనేవారి రుణ అవసరాలను సహకార సంఘాల ద్వారా తీర్చాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈ పథకం రాష్ట్రంలో 1966 ఖరీఫు కాలంనుంచి అమలు పరచబడింది 1966 ఖరీఫుకాలంలో సుమారు 1,00,000 ఎకరాలకు కార్యక్రమం రూపొందించబడింది ఈ కార్యక్రమంలో పాల్గొనేవారికి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలద్వారా ద్రవ్య సహాయం అందజేయడానికిగాను 1966 ఖరీఫు కాలంలో రూ 155 లక్షలు, రాబీకాలంలో రూ. 382 లక్షల మేరకు రిజర్వుబ్యాంకు సహకార కేంద్రబ్యాంకుల తరఫున హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకారబ్యాంకుకు ప్రత్యేక రుణ సౌకర్యాలను మంజూరు చేసింది. అయితే సహకార కేంద్ర బ్యాంకులు 1966

ఖారీఫు కాలంలో రూ. 33 52 లక్షలు, 1966-67 రాబీకాలంలో రూ. 34 53 లక్షలు మాత్రమే తీసుకోగలిగారు ఆయేడు వర్షాలు ఆలస్యంగా ప్రారంభం కావడంవల్ల లక్ష్యంగా నిర్ణయించుకొన్న ప్రాంతానికి ఈ కార్యక్రమాన్ని విస్తరింపజేయలేకపోవడమే ఈ తరుగుదలకు కారణం.

1967 ఖారీఫు కాలానికి రూపొందించిన కార్యక్రమం సుమారు 9 లక్షల ఎకరాలు, అధిక దిగుబడి కార్యక్రమం అవసరాలనుకూగా బ్యాంకు మామూలు పరిమితి దరఖాస్తుదార్లలో చేర్చవచ్చుని, అవసరమైనప్పుడు అనుబంధ ఋణపరిమిత్యాలు మంజూరు చేయబడతాయని రిజర్వుబ్యాంకు సూచించింది. బ్యాంకుల మామూలు ఋణపరపతి దరఖాస్తులు (అధిక దిగుబడి కార్యక్రమంక్రింద అవసరాలతో చేరి) రిజర్వుబ్యాంకుకు సిఫారసు చేయబడినాయి.

(సి) మహారాష్ట్రలో సహకార కేంద్రబ్యాంకుల నిర్వహణలో కనుగొన్న కొన్ని ముఖ్యాంశాలను అవలంబించడంద్వారా రాష్ట్రంలో సహకార కేంద్రబ్యాంకుల నిర్వహణను మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలను పరిశీలించే ఉద్దేశంతో 1967 జనవరిలో సహకార కేంద్రబ్యాంకుల సమావేశం ఒకటి జరపబడింది. ఈ క్రిందివాటిని అమలుపరచాలని సమావేశంలో తీర్మానించబడింది.

(i) క్రొత్తసభ్యులకు ఇచ్చిన మొత్తంలో పది శాతం చొప్పున, ప్రస్తుత సభ్యులకు ఇచ్చిన ఋణాల విషయంలో మూడు శాతం చొప్పున వాటా మూల ధనం సేకరించడం,

(ii) సభ్యులకు ప్రతిసారి ఇచ్చే ఋణాలలో రెండు శాతం చొప్పున పొదుపు ధరావతులను సేకరించడం;

(iii) అన్ని తాలూకా ప్రధాన కార్యస్థానాలలోను సహకార కేంద్రబ్యాంకులచే బ్రాంచీలను ప్రారంభింపజేయడం.

ఈ తీర్మానాలను కట్టుదిట్టంగా అమలుపరచేందుకు అవసరమగు చర్య తీసుకోబడుతున్నది

సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం

ప్యాకేజి పథకమని వ్యవహరింపబడుతున్న సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం పశ్చిమ గోదావరి జిల్లాలో అమలు పరుచబడుతున్నది. ఏలూరు, రాజమండ్రి, కృష్ణా సహకార కేంద్ర బ్యాంకులు ఈ పథకం క్రింద రైతులకు అవసరమైన అధికోత్పత్తి పరపతి అవసరాలను తీర్చడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఈ ప్రాంతంలో పంటఋణం పద్ధతి అమలు పరచబడుతున్నది. 1966-67 లో పథకం క్రింద రైతులకు ఉత్పత్తి ఋణాలను జారీచేసే నిమిత్తం రిజర్వు బ్యాంకు ఏలూరులోని సహకార కేంద్ర బ్యాంకుకు రూ. 200 లక్షల మేరకు ఋణ పరిమితిని మంజూరు చేసింది 1966-67లో పథకం క్రింద సహకార సంఘాలు రైతులకు రూ. 172 94 లక్షల ఉత్పత్తి ఋణాలు జారీచేశాయి. కాగా 1965-66 లో సహకార సంఘాలు అందజేసిన మొత్తం ఉత్పత్తి ఋణాలు రూ. 150 99 లక్షలు.

సాంద్ర వ్యవసాయ ప్రదేశ కార్యక్రమం

మార్పుచేసిన ప్యాకేజిపథకం అని వ్యవహరింపబడుతున్న సాంద్ర వ్యవసాయ ప్రదేశ కార్యక్రమం పదిజిల్లాలలో అంటే 1 కృష్ణా, 2 గుంటూరు, 3 తూర్పు గోదావరి, 4 నెల్లూరు, 5 కర్నూలు, 6. చిత్తూరు, 7 నిజామాబాదు, 8 కరీంనగరు, 9 వరంగల్లు, 10. మహబూబునగరు జిల్లాలలో అమలుపరచ బడుతున్నది ఈ పథకం క్రింద, రైతులకు అవసరమైన అధికోత్పత్తి ఋణాల నందజేయడంలో సహకార సంఘాలు ప్రముఖపాత్ర వహిస్తున్నాయి

ఈ పథకం అమలుపరచబడిన పదిజిల్లాలలో 14 సహకార కేంద్ర బ్యాంకులు పనిచేస్తున్నాయి అవి పంట ఋణాల పద్ధతిని అమలుపరుస్తూ కర్షకుల పరపతి అవసరాలను తీరుస్తున్నాయి పంట ఋణాల పద్ధతి క్రింద ఋణాలలో 'బి' భాగం క్రింద వ్యవసాయదార్లకు అవసరమైన రసాయన ఎరువులు, చీడ మందులు, విత్తనాలు మొదలైనవి సరఫరా చేయబడుతున్నాయి 1966–67లో ఈ జిల్లాంలో సహకార సంఘాలు జారీచేసిన మొత్తం ఉత్పత్తి ఋణాలు రూ. 442.02 లక్షలు

ఈ పథకం క్రింద రాష్ట్రస్థాయిలోను, జిల్లాస్థాయిలోను పనిచేస్తున్న సహకార శాఖ సిబ్బందికయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది

దీర్ఘ కాలిక పరపతి

మూడవ ప్రణాళిక అంతంనాటికి రాష్ట్రంలో 173 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు పనిచేస్తుండేవి ప్రతి తాలూకాకు ఒకటి చొప్పున భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటుచేసే ఉద్దేశంలో, ఈ యేడు మరో ఐదు బ్యాంకులు ఏర్పాటుచేయబడినాయి తద్వారా రాష్ట్రంలో 189 తాలూకాలు ఉండగా ఈనాడు పనిచేస్తున్న బ్యాంకుల సంఖ్య 178 అయింది. ప్రతి తాలూకాకు ఒకటి చొప్పున భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటుచేయాలన్న లక్ష్యాన్ని సాధించే నిమిత్తం, మిగతా తాలూకాల్లో స్వయంపోషకమైనపుడు ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి ప్రస్తుతం ప్రత్యేక బ్యాంకులులేని మిగతా 11 తాలూకాలను ఇపుడున్న భూమితనఖా బ్యాంకులలో ఇదివరకే చేర్చడం జరిగిందని తెలుపడం అప్రస్తుతం కాబోదు.

భూమి తనఖా బ్యాంకులు ఏటా ఇచ్చే మామూలు రుణాలు క్రమంగా పెరుగుతున్నాయి అవి 1960–61 లో రూ. 62 00 లక్షలు కాగా 1965–66 లో రూ 1.122 లక్షలకు పెరిగినాయి 30–6–1966వ తేదీనాటికి ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులనుండి రావలసిన రుణాల మొత్తం రూ 2 832 08 లక్షలు

పరపతి సౌకర్యం

ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు రుణాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుపరచేందుకు వీలుగా, రాష్ట్రప్రభుత్వం ఏటా రూ 42.00 లక్షల స్వల్పకాలిక పరిపతి సమకూరుస్తున్నది స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా మామూలు రుణ కార్యకలాపాల నిమిత్తం రూ. 20 లక్షలు, ప్రత్యేకాభివృద్ధి రుణ కార్యకలాపాల నిమిత్తం రూ. 300 లక్షల తాత్కాలిక సహాయం అందజేస్తూ ఉండేది కాని ఇప్పుడా మొత్తాలను మామూలు పథకాలకు రూ. 100

లక్షలకు, ప్రత్యేకాభివృద్ధి పథకాలకు రూ. 100 లక్షలకు తగ్గించింది. ఈ తగ్గింపు వల్ల, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు భారీ రుణ కార్యక్రమాన్ని చేపట్టి, దీర్ఘకాలిక తక్కావీ రుణాల పంపిణీ బాధ్యతకూడా దానికే అప్పగించబడివున్న ఈ తరుణంలో దాని కార్యకలాపాలకు భంగాలేర్పడినవి.

హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు

జారీచేసిన డిబెంచర్లకు ప్రభుత్వ హామీ

స్వల్పకాలిక పరపతి సౌకర్యంక్రింద తీసుకొన్న రుణాలు, ప్రతి సంవత్సరం డిబెంచర్ల జారీ ద్వారా నిధులను సేకరించిన తరువాత తిరిగి చెల్లించబడతాయి. ఈ డిబెంచర్లు ఆమోదిత ట్రస్టు సెక్యూరిటీలుగా వున్నాయి. వీటికి ప్రభుత్వం హామీ కూడా వుంటుంది. 31-1-1967 వ తేదినాటికి రూ. 33.70 కోట్ల డిబెంచర్లు సర్క్యులేషనులో ఉన్నాయి. కాగా సింకింగు నిధికి జమ అయిన మొత్తం రూ. 5.77 కోట్లు. 1966-67లో డిబెంచర్ల విషయంలో ప్రభుత్వ హామీ రూ. 35.00 కోట్ల నుండి రూ 50.00 కోట్లకు పెంచబడింది.

నీటిపారుదల ప్రాజెక్టు క్రింద భూమి అభివృద్ధి పథకం

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు తన మామూలు రుణ కార్యకలాపాలకు తోడుగా, ప్రాథమిక భూమితనఖా బ్యాంకుల ద్వారా మూసి, నాగార్జునసాగరు, కె.సి. కెనాలు, కడం ప్రాజెక్టులో ఆయకట్టు అభివృద్ధికి ప్రత్యేక పథకాలను చేపట్టింది. మూసీ ప్రాజెక్టులోని కర్షకులకు అవసరమైన స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలను తెలంగాణా ప్రాంతంలోని గ్రామీణ సహకార సంఘాల ద్వారాను, పాలక భూమి తనఖా సహకార సంఘాల ద్వారాను అందజేసే పూర్తి ద్రవ్య సహాయ పథకం పూర్తి చేయబడింది. 30,000 ఎకరాలను సాగుక్రిందికి తేవడానికిగాను రూ. 75 లక్షలను దీర్ఘకాలిక రుణంగా అందజేయడానికి ఈ పథకం ఉద్దేశింపబడింది. అది 1964లో జయప్రదంగా పూర్తి చేయబడింది.

ఈ క్రింది పథకాలు చురుకుగా అమలు పరుచబడుతున్నాయి. నాగార్జున సాగరు ప్రాజెక్టు పథకం రూ 831 లక్షల ఖర్చుతో 2.90 లక్షల ఎకరాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశిస్తున్నది. ఈ పథకం క్రింద ఇప్పటివరకు రూ. 183.80 లక్షలమొత్తం పంపిణీ చేయబడింది. కె. సి. కెనాలు పథకం రూ. 165 లక్షల ఖర్చుతో 0.50 లక్ష ఎకరాలను అభివృద్ధి చేయుడానికి ఉద్దేశిస్తున్నది ఈ పథకం క్రింద ఇప్పటివరకు రూ 114.03 లక్షల మొత్తము పంపిణీ చేయబడింది. కడం పథకం రూ. 75 లక్షల వ్యయంతో 0.25 లక్ష ఎకరాలను అభివృద్ధి పర్చడానికి ఉద్దేశిస్తున్నది. ఈ పథకం క్రింద ఇంతవరకు రూ. 52.41 లక్షలు పంపిణీ చేయబడింది. మధ్య పెన్నారు పథకం రూ 80.00 లక్షల వ్యయంతో 0.21 లక్షల ఎకరాలను అభివృద్ధి పర్చడానికి ఉద్దేశిస్తున్నది. ఈ పథకం క్రింద ఇప్పటికి రూ. 46.85 లక్షల మొత్తం పంపిణీ చేయబడింది. నిజామాబాదు జిల్లా రామదుర్గం, కర్నూలు జిల్లా జుర్రేరు, రామభద్రుని పల్లి, గుంటూరుజిల్లా తోట వారిపాలెం, ఎమ్మిలేరు వంటి తదితర చిన్న పథకాలను కూడా ఆంధ్ర ప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు చేపట్టింది. ఈ పథకాలు

రూ. 32 26 లక్షల వ్యయంతో 8,393 ఎకరాల అభివృద్ధికోసం ఉద్దేశించబడినట్టివి. వాటి క్రింద ఇప్పటికి రూ 21 52 లక్షల మొత్తం పంపకం చేయబడింది

పై పథకాలకు కావలసిన నిధులను ఆంధ్ర ప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు ప్రత్యేకాభివృద్ధి డిబెంచర్లను జారీచేయడం ద్వారా సేకరిస్తుంది నాగార్జునసాగరు ప్రాజెక్టు, కె సి కాల్వ, కడం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రత్యేకాభివృద్ధి డిబెంచర్లకు అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషను 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం ద్రవ్యసహాయం చేస్తాయి. తదితర పథకాలకు అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషను 75 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం ద్రవ్య సహాయం చేస్తాయి. 1965-66లో రూ 500 74 లక్షల మొత్తానికి ప్రత్యేకాభివృద్ధి డిబెంచర్లు జారీ చేయబడ్డాయి. పై పథకాలకు తోడు అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషను ఆమోదించిన మీదట ఈ క్రింది రెండు పథకాలు త్వరలోనే అమలు పరచవలసివుంటుంది. కార్పొరేషను వాటిని పరిశీలిస్తున్నది.

(1) రూ 90 లక్షల వ్యయముతో 23,500 ఎకరాలను అభివృద్ధిపర్చే మధ్య పెన్నారు రెండవదశ పథకం.

(2) రూ 15 లక్షల వ్యయంతో 13,756 ఎకరాలను అభివృద్ధి పర్చడానికి కె సి కాల్వ రెండవదశ పథకం.

పై పథకాలకు తోడు రూ. 730 లక్షల వ్యయంతో 64,800 ఎకరాలు అభివృద్ధికై అమలు నిమిత్తం బ్యాంకు ఈ క్రింది ప్రాంత అభివృద్ధి పథకాలను తయారు చేసింది. 11,850 బావులు త్రవ్వడానికి, 5,623 ఆయిల్ ఇంజన్లు, 5,580 ఎలక్ట్రిక్ మోటార్లు నెలకొల్పడానికి రూ. 730 లక్షల మొత్తం పంపిణీ చేయబడుతుంది

(1) గన్నవరం గొట్టపు బావుల పథకం

(2) తిరువూరు బోర్ బావుల పథకం

(3) పెద్దాపురం గొట్టపు బావుల పథకం

(4) జహీరాబాదు పథకం

(5) నూజివీడు గొట్టపు బావుల పథకం

(6) శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలో చెరకు పండే ప్రాంత అభివృద్ధి పథకం.

(7) భీమసింగి

(8) తాండూరు పథకం

(9) మహబూబునగరు సాంద్ర ప్రాంత అభివృద్ధి పథకం

పై పథకాలు ఆహారోత్పత్తిని అధికం చేయడానికి ఉద్దేశించబడినట్టివి ఈ పథకాలన్నీ నాలుగవ ప్రణాళిక కాలంలో పూర్తి చేయబడగలవని ఆశించబడుతున్నది. వీటి నన్నిటిని జయప్రదంగా అమలుపర్చినట్లయితే బీదరైతుల, మధ్య తరగతి రైతుల ఆర్థిక పరిస్థితి తప్పకుండా మెరుగుపడగలదు.

దీర్ఘకాలిక తక్కావీ కార్యక్రమం

ఆపదలో ఇచ్చే తక్కావీ రుణాలు ప్రత్యేక పనులకోసం ఇచ్చే అప్పులుమినహా దీర్ఘకాలిక రుణాలన్నిటిని భూమితనఖా బ్యాంకుల ద్వారా ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళికాశాఖ సంయుక్త కార్యదర్శి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది ఈ సంఘం ఈ విషయాన్ని పరిశీలించి కొన్ని సిఫార్సులు చేసింది. ఈ లోగా ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు చేసిన ప్రతిపాదనలను అంగీకరించి, తక్కావీ రుణాలను భూమి తనఖా బ్యాంకులకు బదిలీ చేయాలని 17-9-1965 తేదీ. మిస్. నెం 2367 గల ఆహార, వ్యవసాయ శాఖ జి ఓ. లో ఉత్తరువు చేసింది. ఈ ఉత్తరువుల ప్రకారం భూమితనఖా బ్యాంకులు రుణాలు మంజూరు చేసి పంపకంచేసే అంతిమ అధికార వర్గంగా వుంటాయి పంచాయతీ సమితిగాని, దానికి సంబంధించిన స్థాయి సంఘంగాని రుణాల దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించవలసి వుంటుంది

1965-66 లో వివిధ పనులకు దీర్ఘకాలిక తక్కావీ రుణాలు ఇవ్వడం కోసం పంచాయితీ సమితులు భూమి తనఖా బ్యాంకులకు రూ. 110.09 లక్షల మొత్తము అప్పగించాయి పంచాయతీ సమితులు నిధులను ఆలస్యముగా అప్పగించినప్పటికీ బావులు త్రవ్వడానికి, ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, ట్రాక్టర్లు కొనడానికి భూమి తనఖా బ్యాంకులు రూ. 133.76 లక్షల మొత్తాన్ని పంపిణీ చేశాయి. రూ. 6.33 లక్షల మొత్తం మిగిలింది. పై పనులకోసం హైదరాబాదు లోని ఆంధ్ర ప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు లిమిటెడువారు తమ నిధులనుండి అంతే మొత్తాన్ని ఇచ్చారు.

1966-67లో తక్కావీ రుణాల క్రింద వివిధ పనులకోసం ప్రభుత్వం రూ.141.81 లక్షల మొత్తం కేటాయించింది. 31-3-1967 వరకు రూ. 101.00 లక్షల మొత్తం పంపిణీ చేయబడింది.

ఈ విధంగా రాష్ట్రంలోని ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు అవసరమున్న దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడంలోను, ఆహారోత్పత్తిని అధికం చేయడంలోను ప్రధాన కర్షకులకు పాత్ర వహిస్తున్నాయి

సహకార వ్యవసాయం

ఆహారోత్పత్తిని అధికం చేయడం కోసం రాష్ట్రంలో ఉమ్మడి లేక సమిష్టి తరహా సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయాలని సహకార వ్యవసాయ పథకం ఉద్దేశిస్తున్నది. ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో ప్రత్యేక ప్రాధాన్యం వహిస్తున్న వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేయడంకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాయశక్తులా కృషి చేస్తున్నాయి.

1967 మే 31వ తేదీనాటికి రాష్ట్రంలో 418 సహకార వ్యవసాయ సంఘాలు వున్నాయి వాటిలో 94 సంఘాలు పైలటు ప్రాంతాలలోను, ప్రత్యేక పైలటు పథకం క్రింద ప్రారంభించబడ్డ 135 సంఘాలు తూర్పు గోదావరి జిల్లా కోనసీమలలోను,

బృహత్ ప్రణాళిక క్రింద ప్రారంభించబడ్డ 73 సంఘాలు కృష్ణా జిల్లా దివి సీమ ప్రాంతంలోను మిగిలిన 116 సంఘాలు పైలటు ప్రాజెక్టుకు చెందని ప్రాంతాలలోను వున్నాయి ఈ సంఘాలలో 30,000 మంది సభ్యులున్నారు వీటికి చెల్లించిన వాటా మూలధనం రూ 14 00 లక్షలు, ఈ సంఘాల క్రింద సుమారు 32,000 ఎకరాల భూమి వున్నది వీటికితోడు ప్రభుత్వం ఆమోదించిన బ్రహత్ప్రణాళిక క్రింద దశలవారీ కార్యక్రమం తాలూకు మొదటి రెండు సంవత్సరాల కార్యక్రమాన్ని అమలు జరపడంకోసం కృష్ణాజిల్లా దివిసీమ ప్రాంతంలో 31-3-1968 తేదీ నాటికి మరో 205 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకోబడు తున్నాయి తూర్పు గోదావరి జిల్లా కోనసీమ ప్రాంతంలోని లంక భూములన్నిటిని పది సంవత్సరాల వరకు, కృష్ణా జిల్లా దివి సీమలోని లంక భూములన్నిటిని ఒక సంవత్సరము వరకు, ప్రభుత్వ బంజరు భూములను 10 సంవత్సరాల వరకు కౌలు కివ్వడానికి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

1967-68లో రూ. 8.67 లక్షల వ్యయంతో మనరాష్ట్రంలో 250 సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయడానికి సంకల్పించబడింది ఈ వ్యయంలో 75 శాతం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చగలదు

సహకార వ్యవసాయ సంఘాలకు ఆర్థిక సహాయం

సహకార వ్యవసాయ సంఘాలకు 1966-57లో రూ 15 23 లక్షల కేటాయింపు మొత్తంనుండి రూ 7 67 లక్షల మేరకు ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది కేంద్ర ప్రభుత్వంవారు తమ వాటాక్రింద రూ. 6 50 లక్షలు మాత్రమే విడుదల చేసి నందుకు మిగతా మొత్తం ఖర్చు చేయడానికి వీలుకాలేదు.

వెనుకటి సంవత్సరాల మాదిరిగానే 1967-68లో ప్రారంభింపబోయే సహకార వ్యవసాయ సంఘాలకు, ఇప్పుడున్న పాత సంఘాలకు రూ 8 67 లక్షలమేరకు ఆర్థిక సహాయం అందజేయడానికి సంకల్పించబడింది ఈ మొత్తంలో రాష్ట్ర ప్రణాళిక గరిష్ఠ పరిమితి లోపల రాష్ట్ర వాటా రూ 2 17 లక్షలు వుంటుంది మిగతా మొత్తాన్ని రాష్ట్ర ప్రణాళిక గరిష్ఠ పరిమితి వెలుపల నాలుగవ పంచవర్ష ప్రణాళికకోసం ఉద్దేశించిన ఆర్థిక సహాయ పద్ధతిననుసరించి కేంద్ర ప్రభుత్వంవారు సమకూర్చవలసి వుంటుంది

ప్రభుత్వ బంజరు భూములు

అనంతపురం, కరీంనగరు, నెల్లూరు, శ్రీకాకుళం, కర్నూలు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో బంజరు భూములను సర్వేచేసి సేద్యార్హం చేసే విషయమై ఏర్పాటైన సంఘం (ఉప్పల్ సంఘం) సూచించిన ప్రకారం 17 ప్రభుత్వ బంజరుభూమి బ్లాకుల్లో ఇంతవరకు 33 సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి ప్రభుత్వ బంజరుభూమి బ్లాకుల్లో మరో 28 వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

రాష్ట్రంలోని గ్రామదాన, భూదాన ప్రాంతాలలో గల సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అందజేసే పథకం

వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి తోడ్పడే కార్యాలకోసం గ్రామదాన, భూదాన ప్రాంతాలలోని సహకార సంఘాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసే నిమిత్తం ఈ పథకం ఉద్దేశించబడింది. ఈ పథకం అమలు పరచడానికి అవసరమయ్యే నిధులన్నింటిని కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద భారత ప్రభుత్వమే సమకూరుస్తుంది

1967 మే 31వ తేదీనాటికి మన రాష్ట్రంలో 130 గ్రామదాన సర్వోదయ, భూదాన అభివృద్ధి సహకార సంఘాలువున్నాయి ఇవి సేవాసహకార సహకార సంఘాలు వీటిలో 71 సంఘాలకు 1964-65, 1965-66, 1966-67 సంవత్సరాలలో రూ. 9.36 లక్షల మేరకు ఆర్థిక సహాయం అందజేయబడింది.

1967-68లో గ్రామదాన, భూదాన ప్రాంతాల్లో క్రొత్తగా మరో 57 సంఘాలు ఏర్పడగలవని ఆశించబడుతున్నది. ఈ పథకానికిగాను 1967-68 బడ్జెటు అంచనాలో రూ. 2.80 లక్షల మొత్తం కేటాయించబడింది.

పరిశీలనలో ఉన్న ప్రత్యేక పథకాలు

ఆదివాసుల సాంఘిక ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతాలలోను, గుంటూరు జిల్లాలో ఆ ప్రాంతపు వందలాది వ్యవసాయ కూలీలకు లాభదాయకమైన పనిని కల్పించడానికి ఉమ్మడి వ్యవసాయ సంఘాలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసేందుకుగాను బృహత్ ప్రణాళికలను రూపొందింప చేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు

వ్యవసాయం విధానంలో సహకార చక్కెర ఫ్యాక్టరీల స్థాపన అనేది ఒక ముఖ్య విశేషం వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది మరింత ముఖ్యమైన విషయం రాష్ట్రంలో 10 సహకార చక్కెర ఫ్యాక్టరీలున్నాయి. అందులో 8 ఫ్యాక్టరీలు ప్రస్తుతం చక్కెర ఉత్పత్తి చేస్తున్నాయి. జహీరాబాదు (మెదక్ జిల్లా), భీమసింగి (విశాఖపట్టణం జిల్లా) లలోని మిగిలిన రెండు చక్కెర ఫ్యాక్టరీలకు రోజు ఒక్కొంటికి 1,250 మెట్రిక్ టన్నులను గానుగాడించు శక్తిగల చక్కెర యూనిట్లను నెలకొల్పడానికి అనుమతి పత్రాలు మంజూరు చేయబడ్డాయి యూనిట్లను స్థాపించడానికి అవసరమైన చర్యలు తీసుకోబడుతున్నాయి.

2. ప్రస్తుత సహాయ విధానాన్ని అనుసరించి, రాష్ట్ర ప్రభుత్వం సహకార చక్కెర ఫ్యాక్టరీల వాటా మూలధనంలో భాగస్వామ్యం వహించడంద్వారాను బ్లాకు, నిర్వహణ మూలధన అవసరాలకుగాను ఫ్యాక్టరీలు తీసుకొనే ఋణాలకు హామీల నివ్వడం ద్వారాను వాటికి సహాయం చేస్తున్నది. ఇప్పటివరకు సహకార చక్కెర ఫ్యాక్టరీ వాటాలలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 145 లక్షల మొత్తాన్ని పెట్టుబడి పెట్టింది. కాగా హామీ ఇవ్వబడివున్న ఋణాల మొత్తం రూ. 401.00 లక్షలు. 1965-66 గానుగాడుకాలం వరకు ఈ ఫ్యాక్టరీలు క్రమాభివృద్ధి చెందుతూ వచ్చాయి. కాని

దురదృష్టవశాత్తు 1966-67 లో ఫ్యాక్టరీల ప్రాంతాల్లో తీవ్రమైన అనావృష్టి పరిస్థితులవల్ల, బెల్లం ధరలు అధికంగా ఉన్నందువల్ల చెరకు సరఫరాల కొరత మూలంగా చెరకు గానుగాడించడం తీవ్రంగా కుంటుపడింది 1965-66 గానుగాడు కాలంలో 9 12 లక్షల టన్నుల చెరకును గానుగాడించి 0 83 లక్ష టన్నుల చక్కెరను ఉత్పత్తి చేయగా ఈ ఏడు 3.87 లక్ష టన్నుల చెరకును మాత్రమే గానుగాడించి 0 35 లక్ష టన్నుల చక్కెరను ఉత్పత్తి చేయగలిగాయి

3. పని అభివృద్ధిని సమీక్షించడానికి, రాబోయే మరియు తదుపరి కాలాల్లో ఈ ఫ్యాక్టరీలు పూర్తిగా గానుగాడించ గలగడానికి తీసుకోవలసిన చర్యలను గురించి పరిశీలించడానికి, 14-4-1967 వ తేదీన సహకార చక్కెర ఫ్యాక్టరీల, సంబంధించిన జిల్లా కలెక్టర్ల సమావేశం జరుపబడింది చక్కెర ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సవివరంగా చర్చించడం జరిగింది చెరకు అభివృద్ధికీ, ఫ్యాక్టరీలకు తగినంత చెరకును సక్రమంగా సరఫరా చేయగలగడానికి వివిధ చర్యలను సూచించడం జరిగింది. ఆ సూచనలను ప్రభుత్వం వారు తీవ్రంగా పరిశీలిస్తున్నారు.

సహకార మార్కెటింగు అభివృద్ధి

మధ్య దళారీలను తొలగించడంద్వారా ఉత్పత్తిదారు తన వ్యవసాయ ఉత్పత్తికి తగిన ధరను పొందేట్లు చూడటం, పంపకం ధరను తగ్గించడం ఈ సహకార మార్కెటింగుయొక్క ముఖ్యోద్దేశం ఈ లక్ష్యాన్ని సాధించడంకోసం పరపతిని మార్కెటింగుతో జోడించడానికి సంబంధించిన పథకం ఒకటి అమలుజరపబడుతున్నది రాష్ట్రంలోని 14,839 వ్యవసాయ పరపతి సంఘాలలో 10,948 సంఘాలు ఇదివరకే సహకార మార్కెటింగు సంఘాలతో అనుబంధం కలిగి ఉన్నాయి. మిగిలిన పరపతి సంఘాలను గూడ సహకార మార్కెటింగు సంఘాలకు అనుబంధించడానికి చర్య తీసుకోబడుతున్నది నేరుగా కొనుగోళ్లు జరిపే నిమిత్తం లేదా ఉత్పత్తి తనఖాపై ఋణాలను జారీచేసే నిమిత్తం సహకారం మార్కెటింగు సంఘాలు సందర్భాను సారంగా స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా, లేదా స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాదు నుండి ఋణాలను తీసుకోవడానికి వీలుగా ఈ సంఘాలకు హామీ ఉండే నిమిత్తం సెంట్రల్ బ్యాంకులన్నీ తమ నిబంధనలను సవరించాయి. సహకార మార్కెటింగు సంఘాలు తమ సభ్యుల ఉత్పత్తిని సమర్థవంతంగా మార్కెటింగు చేయగలగడానికీ, పరపతిని మార్కెటింగుతో జోడించే పథకాన్ని విజయవంతంగా అమలుపరచడానికీ, సభ్యుల ఉత్పత్తిని వాస్తవంగా విక్రయించేందుకు ముందుగా ప్రాసెస్ చేయడం అవసరం అందువల్ల సహకార మార్కెటింగు సంఘాలు మొదలైనవి తమ సభ్యుల ఉత్పత్తిని ప్రాసెస్ చేయడానికిగాను బియ్యం మిల్లు, వేరుశనగ డెకార్టికేటర్లు, ప్రతి మిల్లులు మొదలయినటువంటి ప్రాసెసింగు ప్లాంట్లు ఎంతైనా అవసరం.

ఏలూరులోని పశ్చిమ గోదావరి జిల్లా సహకార మార్కెటింగు సమాఖ్య లిమిటెడుకు మంజూరు చేయబడిన ఆధునిక బియ్యం మిల్లు రూ 30.00 లక్షల వ్యయంతో తాడేపల్లిగూడెంలో స్థాపించబడింది. అది ఉత్పత్తిని కూడ ప్రారంభించింది. భారత ప్రభుత్వంవారి పూర్తి సహాయంతో సహకార రంగంలో భారత దేశంలో

నెలకొల్పబడిన ఆధునిక బియ్యం మిల్లులు ఆరింటిలోను ఇది ఒకటి. 1965-66లో జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషనుయొక్క సరళీకృత పథకం క్రింద సహకార సంఘాలకు 104 బియ్యం మిల్లులను మంజూరు చేయడం జరిగింది ఇందుకుగాను జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషను రూ 152.95 లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది పైన తెలిపినవే కాకుండా మామూలు ప్రణాళికా పథకాల క్రింద 39 బియ్యం మిల్లులు, 23 వేరుశనగ డెకార్టికేటర్లు, 16 ఆయిలు ఎక్స్పెల్లర్లు, 4 ప్రత్తి జిన్నులు, 3 పప్పు మిల్లులు, 1 కాటను ప్రెస్సు, 2 జనపనార బేలింగు ప్రెస్సులు మొదలయినవి సహకార సంఘాలకు మంజూరు చేయబడ్డాయి. ఈ యూనిట్లను స్థాపించడానికిగాను ఇంతవరకు దాదాపు రూ 63.44 లక్షల మొత్తం మంజూరు చేయబడింది.

ఈ సహకార సంఘాలు తమ సభ్యుల ఉత్పత్తులు, ప్రాసెసు చేయబడిన పదార్థాలు, రసాయనిక ఎరువులు మొదలైన వాటిని నిలవచేయడానికిగాను తగిన గిడ్డంగి సదుపాయాలు అవసరమని కూడా గుర్తించడం జరిగింది సహకార మార్కెటింగు అభివృద్ధికి సంబంధించిన పథకం క్రింద ఈ సహకార సంఘాలకు ప్రత్యేకాభివృద్ధి కార్యక్రమం, మామూలు పథకాలు-ఈ రెంటి క్రింద ఇంతవరకు 1,093 గిడ్డంగులను మంజూరు చేయడం జరిగింది. ఇంతే కాకుండా పండ్లు, కూరగాయలు నిలవచేయడానికి గాను హైదరాబాదులో చలువగిడ్డంగి యంత్రాలను నెలకొల్పడానికిగాను జహీరాబాదు బంగాళదుంపల ఉత్పత్తిదార్ల సహకార మార్కెటింగు సంఘానికీ, హైదరాబాదుజిల్లా కూరగాయల ఉత్పత్తిదార్ల సహకార సంఘానికీ ఒక్కొక్క దానికి రూ 4.00 లక్షల రుణాన్ని మంజూరు చేయడం జరిగింది. కృష్ణా కూరగాయల ఉత్పత్తిదార్ల సహకార మార్కెటింగు సంఘానికి కూడ చలువగిడ్డంగి యంత్రాన్ని నెలకొల్పే నిమిత్తం రూ. 8.00 లక్షల ఋణాన్ని మంజూరు చేయడం జరిగింది. రూ 4.00 లక్షల మొత్తాన్ని ఇదివరకే ఆ సంఘానికి ఇవ్వడం జరిగింది.

సహకార మార్కెటింగు సంఘాలు తమ వ్యాపార కార్యకలాపాలను అభివృద్ధి చేసుకోవడాన్ని ప్రోత్సహించే నిమిత్తమూ, మార్కెటింగు లక్ష్యాన్ని నెరవేర్చే నిమిత్తమూ, ధరల హెచ్చు తగ్గుల నిధికి సంబంధించిన పథకం ఒకటి 1964-65 నుండి ప్రవేశపెట్టబడింది, సంఘాలు తమ నికర లాభాలనుండి ఇచ్చిన విరాళాలతోను, ప్రభుత్వ విరాళంతోను ఏర్పాటుచేయబడిన ఈ నిధినుండి, నేరుగా చేసే కొనుగోళ్ళ వ్యాపారం వల్ల సహకార మార్కెటింగు సంఘాలకు వచ్చిన నష్టాన్ని కొంతవరకు పూర్తి చేయడం జరుగుతుంది కాని దురదృష్టవశాత్తు అనేక సంఘాలు నేరుగా కొనుగోళ్లు జరపడం ద్వారా ఈ పథకపు ప్రయోజనాన్ని పొందడానికి ముందుకు రావడం లేదు.

